

# సుదర్శనం

## ఆత్మ ప్రవచనం





డా. ఎన్.బి సుదర్శన్ఆచార్యగారి జీవితం

భారతదేశానికి అంకితం

శ్రీ రాముని అనుగ్రహం

## ఒక మాట ఒక మనిషిని మారుస్తుంది.

- “ నేనే దేశం నేను మాట్లాడుతున్నానంటే, దేశం మాట్లాడుతున్నట్లే నేను పని చేస్తున్నానంటే , దేశం పని చేస్తున్నట్లే ” అన్నారు స్వామి రామానంద తీర్థ .
- “ దేశం నాకేమి ఇచ్చింది కాదు , నేను దేశానికి ఏమి ఇచ్చాను” అని ఆలోచించమన్నాడు జాన్ ఎఫ్ కెనడి,మాజి అమెరికన్ అధ్యక్షుడు .
- “ ఋణాను బంధ రూపేణాం పశు పత్ని సుతాలయ ” అన్న వేదం మాటలు ఆచార్యగారిని ఆలోచనచేయించాయి . దేశం కోసం అవదులు లేకుండా పని చేయించాయి .
- ఒకనాడు ఫీజ్ కట్టలేని ఒక పేద విధ్యార్థి అయిన ఆచార్యగారిని రాష్ఠపతి అబ్దుల్‌కలాంగారికి స్నేహితుడిగా , సన్నిహితునిగా దగ్గరకు తీశాయి. కలాంగారు వారిని అధ్యక్ష్యునిగా దేశానికి పరిచయం చేసి భారతీయులందరు కూడా సహాయపడ వలసిందిగా అర్థించారు .

నాటి నుండి ఆరంభమైనది లీడ్ ఇండియ ఉద్యమం .

## ఒక సంఘటన ఒక జీవితాన్ని మారుస్తుంది.



“ ఆంగ్లేయులు దక్షణ ఆఫ్రీకాలో గాంధిగారిని నల్లవాళ్ళు తెల్లవాళ్ళతో సమానంగా రైల్లో ప్రయాణించడానికి వీలు లేదని , బయటకు గెంటేశారు ”

ఆ సంఘటన గాంధీజీ అనే వ్యక్తిని ఒక శక్తిగా మార్చింది. ఆయన క్విట్ ఇండియ పిలుపునిచ్చి , దేశానికి మొదటి జాతీయ ఉద్యమం నడిపి దేశానికి స్వాతంత్ర్యన్ని తెచ్చారు.

అలాగే ఆచార్యగారికి “ జాతికి కలాం పిలుపు ” అనే పుస్తకంతో పరిచయం అయిన ఆనాటి రాష్ఠపతి అబ్దుల్‌కలాంగారు “ లీడ్ ఇండియా 2020” ని రెండవ జాతీయ ఉద్యమంగా ప్రకటించారు . మరియు దానికి నాయకత్వం వహించారు.



1947 - 2020



నాటి ఉద్యమం క్విట్ ఇండియా నేటి ఉద్యమం లీడ్ ఇండియా

ఈ పుస్తకం చదవే ప్రతి వ్యక్తిని శక్తిగా మారుస్తుంది.
నీతో నీ కుటుంబం, నీ ప్రాంతం, నీ దేశం.
సర్వ మానవాళి ఎదుగుదలకు ప్రేరణ కల్గిస్తుంది.
ఆచార్య అనుభవాల మాలిక ఒక ఉపకరణంగా
ఉపయోగపడుతుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఏర్పడుతుంది.



ఒక నాడు ఆచార్య గారు అమెరికాకు చేరగానే మిద్దెల రమాకాంత్,వారి పాదాలు పట్టుకుని పది నిముషాలు ఎడతెగక ఏడుస్తు ..! ఆచార్య " నేను ఇక్కడ ఉన్నా మీరు అక్కడ ఉన్నా , నన్ను నడిపించే స్వామి మీరు, మీ వల్లనే నా జీవితం ఎంతో ఎదిగింది. నా తల్లి దండ్రులు, ఎంతో మంది గురువులు ఉన్న , మీరే నాకు దేవుడు .మీరు అమెరికాలో ఉన్నన్నాళ్ళు మీ పాదాల వద్ద కూర్చొని మీ మాటలు వింటాను" అని అన్నారు. మీరు లీడ్ ఇండియా ఆచార్యగా అందరికి తెలుసు , కాని మీ లోతు ఏమిటో ..! మరియు అంతర్యమేమిటో నాకు తెలుసు.ఈ లోతు మీ ఆలొచనలు అందరికి అర్ధమైనప్పుడు అందరు నాలాగ ఎదుగుతారు.
మీ ఉద్ధేశం సఫలీకృతం అవుతుంది" అన్నారు రమాకాంత్ .
ఈ సంఘటన ఈ ఆత్మ కథకు ప్రేరణ .

## తల్లిదండ్రులకు మరియు విద్యాలయములకు ప్రేరణ .



ఈనాడు భగవంతుడు భారతదేశంను మళ్ళీ విశ్వగురువుగా మారుస్తున్న సంది సమయం .
ఈనాడు జనాభాలో అధికంగా 12-24 సం. ల మధ్య ఉ[illegible]శాలలో చదువుతున్న విధ్యార్ధులే. మన దేశ భవిష్యత్తును నిర్మాణం చేసే నవ యుగనాయకులు విధ్యార్ధులే. వీరిని నడిపించే నావ విధ్యావ్యవస్థ .
ఆచార్యగారు ఈ విద్యావ్యవస్థలో ఉన్న అసమానతలను గుర్తించడం జరిగినది . ఈ రోజు చదువుతున్న పట్ట బద్రులను సర్వే చేసి
" నీవు ఎందుకు చదువుతున్నావు " అని వారిని ప్రశ్నించినప్పుడు 90% మంది ఉద్యోగం కొరకు అని సమాధానం ఇచ్చారు.

ఆనాటి ఆంగ్లేయ జనరల్ ,




లార్డు మేకాలే మహాశయుని కుతంత్రం ఇది.
ఈ ఉద్యోగానికి ⇨ ఈ డిగ్రీ ,
ఈ చదువుకి ⇨ ఈ సర్టిఫికెట్ ,
ఈ సిల్‌బస్ ⇨ ఈ పరీక్ష ,ఈ మార్కులు,
అని ప్రవేశపెట్టారు. అదే విధానం ఈనాటికి కొనసాగుతుంది. ఆంగ్లేయులు వెళ్ళిపోయినా..? స్వాతంత్ర్యం వచ్చినా...? ప్రతివాడు స్వతంత్ర్యమైన భావాలతో స్వతంత్ర్యమైనటువంటి పని చేయలేక పోతున్నారు. చదువు ఉద్యోగాల కొరకే కాకుండా నలుగురికి ఉద్యోగాలు ఇచ్చేవారిగా వారు మారలేకపోతున్నారు. ప్రభుత్వం ఎన్ని స్కిల్ డెవలప్ మెంట్ పథకాలు చేపట్టినా ఫలించలేక పోతున్నాయి .

అంతేకాకుండా ఇంట్లో తల్లి దండ్రులకు పిల్లలకు మధ్య చిన్నపాటి వ్యత్యాసాలు వచ్చినా, పిల్లలు పెట్రేగిపోతున్నారు. వాళ్ళు అన్నట్లు నడుచుకోవలిసిందే అనే విదానం నడుస్తుంది.అంతేకాదు కుటుంబాలలో సుఖసంతోషాలతో ఆలుమగలు ఆనందంగా ఉండలేక చాల మంది భార్య భర్తలు విడాకులు తీసుకుంటున్నారు. వృద్ధులకు వృద్దాశ్రమాలు పెరిగిపోతున్నాయి వీటి అన్నిటి కట్టడికి ఈ పుస్తకం మంచి ఉపకరణం .



ఈ పుస్తకం చదవడం మూలంగా విద్యార్థులు భవిష్యత్‌లో వారి తల్లిదండ్రుల భాద్యత వహిస్తారు. తల్లిదండ్రులు పిల్లలను గొప్పవారిగా తీర్చిదిద్దే విదానానికి ఇది ఒక మార్గదర్శిని. ప్రతి ఒక్కరి జీవిత సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ఆత్మ స్థైర్యం పెంపొందుతుంది.

నమ్మండి ...! మీ బిడ్డలు మీ బిడ్డలే కాదు భరతమాత బిడ్డలు కూడా; వారు భారతదేశానికి గొప్ప సంపద . వారిని తీర్చి దిద్దడం మన అందరి బాధ్యత .

ఆచార్యగారి జీవితం మీ బిడ్డలకోసమే, మీ బిడ్డలందరిని విలువలతో, నైపుణ్యాలతో విశ్వనాయకులుగా చేసి , తిరగి భారత్‌ను విశ్వనాయకురాలుగా తీర్చిదిద్దుటకు ఈ పుస్తకంలోని ప్రతి సంఘటన ప్రేరేపించుటకు సమకూర్చబడినది . ఇది మీ ఇంటికి ,మీ పాఠశాలకు మంచి మార్గదర్శిని . శ్రద్దతో చదవండి పూర్తి లాభం పొందండి.

" లోకాసమస్తా సుఖినో భవంతు " .

# ఆచార్య నా పరమగురువు రమాకాంత్ మిద్దెల

ప్రియమైన లీడ్ ఇండియ సోదరి సోదరిమణులకు

నేను , రమాకాంత్ మిద్దెల (43 సం.లు)

అమెరికాలో ఎం.ఎస్ చేసి ,

సాఫ్ట్‌వేర్ మెనేజర్‌గా , మరియు యోగా గురువుగా ,

డల్లాస్ హనుమాన్ దేవస్థానంలో పని చేయుచున్నాను.

నేను సిద్ధ సమాధి యోగా అకాడమి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ , రేఖి గురువుగా సేవచేస్తుంటాను . చైనా ఆక్యూప్రెషర్, ఫ్లావర్ తెరఫీ , ఇత్యాది పరిశోధనలు చేస్తుంటాను. ఆచార్యగారికి లీడ్ ఇండియా పరిశోదన సంచారకులుగా పనిచేయుచున్నారు. " ఆఫ్ బఢో దేశ్ కో బఢావో "ట్రైనర్స్ ( శిక్షకులు ) ట్రైనింగ్ కేవలం మొదటి భాగం మాత్రమే ఆచార్యగారు అందించినారు . కాని మీరు శిక్షకులనుండి ఆచార్య స్థాయి ఎదుగుదలకు 7 స్థాయిల్లో పరిశోదనా విభాగములను అభివృద్ధి చేస్తుంటాను . ప్రస్తుతం అమెరికాకు నా సోదరుడు మరియు సోదరితో పాటు 20 కుటుంబంలను అమెరికాకు తీసుకు వచ్చాను .

ఈ రోజు నా జీవితంలో ఆచార్య వేసిన ముద్రలు వాటి వల్ల జరిగిన ప్రగతి ప్రయాణం అనుభవాలను మీతో కొన్ని పంచుకోవలసిన అవసరం ఉన్నది.మీ అందరికి ఆచార్య ఒక లీడ్ ఇండియా 2020 ఉద్యమం వ్యవస్థాపకులుగా, గౌరవనీయులైన కలాంగారితో కలిసి తిరిగిన వ్యక్తిగానే మీకు పరిచయం ఉన్నది. కాని మీకు తెలియని, వారి వ్యక్తిత్వంలో దాగిన అనేక విషయాలు చాల ఉపయోగకరమైనవి.



" సూర్యుని అనంత కోటి కాంతి పుంజములలో ఆచార్యగారు వారు మీకు అందించిన లీడ్ ఇండియా 2020 ఉద్యమం " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " శిక్షణ ఒక్క కాంతి పుంజమం మాత్రమే " వారు నాకు గురువు , నాతో మాట్లాడుతూ నడిచి నడిపించే దైవము . ఒక అఖండ సూర్య కాంతి, నడిపించే శక్తి జ్ఞాన మూర్తి . నాకు వారిని వదలి అమెరికాకు వెళ్ళడం ఇష్టం లేకపోయినది. కాని " నీవు లీడ్ ఇండియా వివేకానందుడువై అమెరికాకు వెళ్ళాలి; మన ఆధ్యాత్మిక జ్ఞానం వారికి పంచాలి; వారి భవితక , సాంకేతిక పరిజ్ఞానం భారతదేశ అభివృద్ధికి అందించాలి అని, నన్ను బలవంతాన అమెరికాకు పంపించినారు. కాబట్టి ఇప్పుడు లీడ్ ఇండియన్స్ అందరికి, కొన్ని మీ అందరి అభివృద్ధికి ఉపయుక్తమగు మంచి ఆణిముత్యాలైన నా మదుర స్మృతులను అందించుచున్నాను .

**అజ్ఞాన చీకటిని పార ద్రోలే విజ్ఞాన జ్యోతి గురువు.**

# ఆచార్యగారి మొదటి దర్శనం.

నేను అమెరికా రాక మునుపు బి.టెక్ మొదటి సం.నుండి 1991 నుండి 1996 వరకు ఆచార్యగారి సన్నిదిలో కొన్ని వారములు ,నెలలు, సంవత్సరములు , రాత్రి ,పగలు వారితో తిరిగాను . అవి ఎన్నో జన్మలనుండి వచ్చుచున్న , నా జన్యువులను (డి.ఎన్.ఎ), నా ఆలోచనా సరళిని, నా నడవడి ,నా మాట తీరు తెన్నలు నా జీవన విధానాన్ని సంపూర్ణంగా మార్చివేసింది.

ఆచార్యగారి కుమారుడు , నేను జె.ఎన్.టి.యూ లో ఇ.సి.ఇ లో సహ విధ్యార్ధులం ఒక రోజు పుస్తకములు తిరిగి ఇచ్చుటకు వారి ఇంటికి వెళ్ళాను. ఆ సమయంలో ఆచార్యగారు వరండాలో పొడువు నామాములు అడ్డనామాములు(వైష్ణవ , శైవ తిలకములను ) ధరించి, " హరే రామ హరే కృష్ణ " శాలువ కప్పుకొని, చిన్ ముద్ర వేసుకుని గాఢమైన ధ్యాన స్థితిలో దర్శనం ఇచ్చారు . వారిని చూసి వీరు ఒక చాదస్థపు బ్రాహ్మణులు అని అనుకున్నాను .



నేను ఈ దృశ్యం వారి ఇంటికి వెళ్ళిన ప్రతి సారి ఉ.8 గం. నుండి 11 గం.ల మధ్య చూసేవాడిని. భగవత్ ప్రేరణతో వీరిని నేను దగ్గరగా పరిశీలించాలి, వీరి గురించి తెలుసుకోవాలనే కుతుహులం ప్రారంభమైనది . వారు ప్రతిరోజు ఉదయం వెళ్ళి అర్ధరాత్రి తిరిగి ఇంటికి రావడం గమనించాను. వారు పని చేసే జి.పుల్లారెడ్డి విద్యా సంస్థలలో, పుల్లారెడ్డిగారితో సన్నిహిత సమాలోచనలను , ఉపాధ్యాయులను దేశ నిర్మాతలుగా ప్రభావితం చేసే ప్రభోదనలను విన్నాను . పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్‌లలో తల్లిదండ్రులకు కర్తవ్యం కూడా బోధించడం చూశాను . విధ్యార్ధులకు జీవిత లక్ష్యాలాను నిర్ధేశించడం విన్నాను .



అంతేకాదు పండుగ వేళలల్లో జి పుల్లా రెడ్డి మిఠాయి దుకాణంలో వారు నమ్మిన బంటుగా డబ్బులు లెక్క పెట్టడం చూశాను . వీటి అన్నిటికి అతీతంగా వారి కుటుంబంతో వారిని 24/7 వారిని పరిశీలించాను .

ఆచార్య గారి మొదటి దర్శనం మా ఎన్నో జన్మల అనుబంధ ప్రదర్శనం

నేను మెల్లిమెల్లిగా వారితో సన్నిహిత సంబంధం ఏర్పరుచుకున్నాను . ఇది అడగవచ్చు అడగకూడదు అనే తారతమ్యం లేకుండా, నా వ్యక్తిగత సమస్యల దగ్గర నుండి చదువు ,ఉద్యోగం, పెళ్ళి , కుటుంబము , దేశం, ప్రకృతి , పరమాత్మ ఇలా కణము నుండి అణువు నుండి అటంబాంబ్ వరకు , 360 డిగ్రీల ప్రశ్నలను అడిగే వాడ్ని ,



వారు దేనికి అభ్యంతరం తెలుపక , అలుపు సొలుపులు లెక అర్ధరాత్రి అయినా , ఓపికతో తన కుమారుడిలా , మిత్రునిలా , ప్రేమతో ఒకటి అడిగితే పది రకాలుగా అర్ధం చేప్పేవారు . ఎప్పుడు నేను వారిలో విసింగించుకోవడం, కోపపడటం ఇప్పటి వరకు చూడలేదు . వారి సమాదానాలు నాకు ఒక జ్ఞానంతో కూడిన గుణపాఠాలు, సృజనాత్మకతతో ఆలోచనలు కలిగించేవి. కేవలం వారి నిత్య పూజ ధ్యాన సమయాలల్లో మాత్రం నాకు సమయం ఇచ్చేవారు కాదు .

అందరికి నా ప్రశ్నలు , నా పరిశీన, ఆచార్య యొక్క ప్రభోదనలు వారి గుణగణాలు చాల ఉపయోగపడతాయి అని అనుకుంటున్నాను . " ఆప్ బఢో దేశ్ కో బఢావో " మీ అభివృద్ధే దేశాభివృద్ధి శిక్షణ లో మీకు తెలిసినవి కొన్ని ఉండ వచ్చును కాని ఎంత లోతు తెలుసుకున్నట్లైతే అంత అధికమైన లాభం పొంద వచ్చును.



## 1. చిరునవ్వు

లీడ్ ఇండియా శిభిరాలలో చిరునవ్వు ద్వారా కోపము , సమస్యలను , అంధోళనను అదిగమించవచ్చును. మరియు అనుభవపూర్వకంగా స్ఫూర్తి , శక్తి , సానుకూలత సాదించ వచ్చును అని నేర్చుకుంటాము . ఇవన్ని నేను ఆచార్య సన్నిహితంలో ప్రత్యక్ష్యంగా గమనించి, నా జీవితంలోకి అన్వయించుకొని అభివృద్ధి చెంది,ఆనందంతో ఉన్నాను.

తల్లి యశోధర తనయుడు శ్రీ కృష్ణుడి నోటిలో విశ్వం చూసినట్లు , నేను ఆచార్య చిరునవ్వు తో విశ్వమంతా మాయ " బ్రహ్మ సత్యం జగత్ మిధ్య " అన్న ఆచార్య చెప్పిన నానుడిని తలచుకుని ఈ విశ్వాన్ని చూసి నవ్వుకునే జ్ఞానం పొందాను.



చిరునవ్వు సకల సమస్యలను జయిస్తుంది.

## 2. ఆయస్కాంతంలా ఆకర్షించే వారి దర్శనం



చిరునవ్వుతో పాటు చిందించే వారి వర్చస్సు , ప్రేమ , ఆశీస్సులతో వారి చూపులను పరిశీలించాను. వారు కదులుతు మెదులుతున్న పరిస్థితులను, మనుషులను , వారిలో ని మార్పులను గమనించాను. కొన్ని సందర్భాంలలో కొంతమంది వారిని పరోక్షంగా విమర్షించేవారు , బయట వాదించేవారు, ఎంత కోపోద్రిక్తులైనా వారి దగ్గరకు రాగానే , వారిని చూడగానే చల్లబడేవారు. వారి ఎదుట ఏమి మాట్లాడలేక పోయేవారు. వారు చెప్పిన దానికి ఒప్పుకుని వెళ్ళిపోయేవారు. కార్యాలయాలలో లంచం అడిగే వాళ్ళు సైతం, ఆచార్యగారి పనుల గురించి తెలిసి లంచం అడగకపోవడమే కాకుండా వారి ఆశీస్సులు ఉంటే చాలు అని అనేవారు. దీనిని బట్టి ఆయనలో ఉన్న చరిష్మా నేను కళాశాలకు వెళ్ళినా, నాముఖ్యమైన పనులకు వెళ్ళినా,ఆచార్యగారిని సందర్శంచి, సంభాషించి, ఆశీర్వాదములు పొందే వాడిని. వారే సుదర్శనం సు అనగా మంచి,సుదర్శన అనగా శుభ దర్శనం. ప్రతి రోజు ఎంతో మంది వారిని చూసి పలకరించి ఆనందించి వెళ్ళిపోయేవారు.

### వారిని ఆచార్య అని ఎందుకు అంటారు...?




మొట్ట మొదటి రోజులల్లో నేను వారి గురించి విమర్శణాత్మకంగా ఆలోచించే వాడిని . నలుగురు పిల్లలు ఉండి , ఉద్యోగం చేసుకుంటు, సాయంకాలం చదువులతో సతమతమౌతు ఇంకా బాలభారతి, లీడ్ ఇండియ శిభిరాలు నిర్వహిస్తు , నిత్య పూజలు , నిశ్శబ్ద సాధన , ధ్యానము ఇన్ని ఈ మనిషికి అవసరమా ..? అని అనుకునే వాన్ని . నాలో నేనే ప్రశ్నించుకునే వాన్ని . కాని నాకు ఆశ్చర్యం కలిగించిన విషయాలు ఎన్నో .వీటన్నీటిలో వారు " సత్యమేవ జయతే " లా హరిశ్చంద్రుని గురించి, గాంధీజీ గురించి , విలువల గురించి చెప్పేవారు. నేను వారిలో ఆ సత్యము మరియు ధర్మము గమనించాను. భారతీయ సంస్కృతికి విలువలను పెంపొందించుటకు తన ఆచరణనే ఆచార్యగా ప్రచారంగా ఆచరిస్తూ ఆచార్యగా మూర్తిభవించారు. తల్లి దండ్రులు పెట్టిన పేరు సుదర్శన్ మాత్రమే. కాని మన అందరికి ఆయన సుదర్శన్ ఆచార్య .

# సత్యం నా జీవిత అనుభవం

ఆచార్యగారి సత్య వాక్ పరిపాలన నా జీవితాన్ని కూడా ప్రభావితం చేసింది. మరియు సత్యవంతంగా మార్చింది . నా సత్య జీవన విదానమే కాకుండా చాల మంది జీవన విధానాల్ని సత్య మార్గంలో ప్రయాణించేలా మార్చింది.



ఒక కుటుంబంలోని భార్యభర్తలు తగువులాడుకుని విడిపోవాలని నిర్ణయించుకున్నారు . వారిద్దరి వాదనలను నాకు వినిపించారు. నేను భార్య మాటలు విని , ఆమె పక్షము వహించి , భర్తనుండి విడిపొమ్మని సలహాఇచ్చాను . దానితో భర్త మనసు వికలమై పోయింది. తరువాత రోజు ఈ విషయాన్ని



నేను ఆచార్యగారితో చర్చించాను . వారు వెంటనే " జోష్ మే హొష్ ఖోనా నహి " అనగా ఉద్వేగంలో వివేకం కోల్పోకూడదు. నీవు సత్యంగా మాట్లాడినప్పటికి , ఇతరుల మనసు హింసించకూడదు , భార్య భర్తలను విడదీయకూడదు అని చెప్పారు.

ప్రతి ఒక్కరం యుక్త వయసులో, సహజంగా ఉద్వేగానికి లోనౌతాము . తమకు అన్ని తెలుసుననుకుంటాము. తమ నిర్ణయమే సరియైనది అనుకుని చైతన్యంతో ముందుకు వెళ్తాము. ఈ పరిస్థితులలో నిగ్రహం , వివేకం చాల ముఖ్యం అని గ్రహించలేము. ఒక కుటుంబాన్ని కలపడం చాల కష్టం, విడదీయడం చాల సులువు. అనే సత్యం చెప్పి ఆచార్య గారు నాకు కనువిప్పు కలిగించారు.






ఆదర్శదంపతులు

" జోష్ మే హొష్ ఖోనా నహి "

## సత్యం భ్రూయాత్ ప్రియం భ్రూయాత్ , నభ్రూయాత్ సత్యం

సత్యం భ్రూయాత్ అనగా సత్యమే పలక వలెను. ప్రియం భ్రూయాత్ అనగా ప్రియంగా పలకవలెను .కాని ఎట్టి పరిస్థతిలోను , సత్యం పలికినప్పటికి , ఎవరి మనసును నొప్పించరాదు. ఈ పరిస్థితులలో మాట్లాడవలసి వస్తే ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండవచ్చును. ఇతరుల మనసుని కష్ఠ పెట్టరాదు అని, ఆచార్య గారు నేను చేసిన పొరపాటుని సరిదిద్దారు.



వెంటనే నేను చేసిన పొరపాటుకు భర్తతో క్షమాపణ కోరాను. ఆ భార్యాభర్తలతో మాట్లాడి , నా శక్తి యుక్తులతో సమస్యను పరిష్కరించి, వారిద్దరి కలుపగలిగాను . వారిద్దరు ఆనందంతో సంతానం కని సంతోషంగా సహజీవనం చేయుచున్నారు. వారు కూడా ఆచార్యగారికి అనుయాయులై తలచుకుంటారు. అప్పటి నుండి సత్యం నా నిజ జీవితంలో భాగమై పోయింది. నా జీవకణముల గుణములను (డి.ఎన్.ఎ) మార్చివేసింది.సత్యమే నా ప్రవృత్తిగా మార్చింది.




నేను ఒక మార్కెటింగ్ రిప్రజెంటెవ్‌గా పని చేస్తున్నప్పుడు, నాతోటి వారు ఎన్నో అసత్యములు పలిక వ్యాపార లక్ష్యాలు సాధించేవారు. కాని నేను మాత్రం ఆ వృత్తిలో కూడా సత్య ప్రవృత్తితో నిలిచిన ఆనందం పొందేవాడిని ఈ విషయం ఇప్పటికి నాకు గర్వకారణం .



ఆచార్య గా నిజజీవితంలో సత్యము, ధర్మము అనే విలువలకై ప్రాణాలను సైతం తెగించి, వారి ఉద్యోగ భాధ్యతలను నిర్వహించిన సంఘటనలు పాఠకులకు గగుర్పాటు కల్గిస్తాయి




మీ జీవితంలో కూడా ఈ విలువలు నిలిచిపోతాయి.

ధర్మం మనిషిని దేవుని వైపు నడిపించే నావ

# ధర్మ నిరతి

ఆచార్య జీవనంలో ధర్మం ప్రగాఢమైనటు వంటి నడిపించే నావ . ఆచార్య జీవనాన్ని ధర్మము ప్రగాఢంగా ప్రభావితం చేసింది. ఆయన జీవనానికి ధర్మం చుక్కాని వంటిది. ఆలోచన , మాట , పనిలో ధర్మమే వారికి దిక్ష్యుచి. వారు సనాతన ధర్మంలో ప్రభోదించిన "ధర్మార్ధకామమోక్షానాం" అన్న సిద్ధాంతము, వారి వృత్తి , కుటుంబ , సామాజిక, ఆధ్యాత్మిక కోణాలలో ప్రతిబింబిస్తుంది .




" రామా నీ దయ " అనే వారి నిత్య స్మరణంలో " రామో విగ్రహవాన్ దర్మ : " అన్న రాముని జీవన ధర్మాలు, ఆచార్య జీవితంలో చూశాను.



వారి విలువలు , వారి సంతానంలో , వారుతో కలిసి పని చేసిన వారిలో , ఓయాసిస్ స్కూల్ , లీడ్ ఇండియా వ్యవహారాలలో మీరు ఈ పుస్తకంలో పరిశీలించ వచ్చును.



## ఆచార్య ధర్మ ప్రవృత్తికి నా అనుభవంలోని కొన్ని సంఘటనలు

**1వ సంఘటన :** 2001 లో నేను భారతదేశం తిరిగి వద్దామని, ఇక్కడి పరిస్థితులు పరిశీలించి , తుది నిర్ణయం తీసుకుందామని, కొన్ని రోజులు సెలవులో వచ్చాను. ఆచార్యగారికి ఈ విషయాన్ని తెలిపాను. వారి నుండి నేను నేర్చుకున్న విషయాలు చెప్పి పొగిడాను . వారికి నేను బాలభారతి లీడ్ ఇండియా విషయాలలో అండగా ఉంటానని ఆశ పెట్టాను . ఎన్ని చెప్పినా



వారు నన్ను అనుమతించలేదు. నేను వారిని ఒప్పించలేక పోయాను. ఒక నిర్దిష్ఠమైన ప్రణాళిక లేకుండా ఇండియా తిరిగి రావడం వలన , కుటుంబం ఇబ్బంది పడుతుంది. ఏ పని చేయకుండా ఉండి సంపాదనను ఖర్చు పెడుతు , నాకు తోడుగా ఉండటం అధర్మం అని , నన్ను తిరిగి అమెరికాకు పంపించి వేశారు.

**2వ సంఘటన :** ఒక రోజు ఆచార్యగారు నాకు మైసూర్‌పాక్ స్వీట్ ఇచ్చారు. నేను తినకుండా మాట్లాడుతూ ఆ ప్లేట్ ప్రక్కకు పెట్టాను. వారు అది గమనించి ఒక మనిషి నీ వద్దకు వచ్చినప్పుడు , అతనిని ఎక్కువ సేపు వేచి ఉంచడం ఎంత సరియైనది కాదో..! అలాగే ఒక పదార్థం నీ ముందరకు వచ్చినప్పుడు తినకుండా వేచి ఉంచడం సరియైనది కాదు . వెంటనే తినాలి అన్నారు.



నేను తిని ఆ ప్లేట్ ప్రక్కకు పెట్టాను.
ఆచార్య గారు ఆ ప్లేట్‌ను గమనించి,
మొత్తం తినమన్నారు.
నేను మొత్తం తిన్నాను కదా..! అనుకున్నాన
కాని ఆ ప్లేట్‌ని గమనిస్తే , కొద్దిపాటి మిఠాయి మిగిలిపోయింది.



ఈ సమాజంలో కొంత పదార్థం వదిలిపెట్టడం అనేది ఒక ఫ్యాషన్. కాని నేను వారు తినమన్నందుకు తినేసి , ఆ మాత్రం ముక్కను వదిలి పెట్టడంలో తప్పేంటి..? అని అడిగాను.

ఆచార్యగారు చెప్పారు " కోటి తిప్పలు కూటి కొరకే " మనందరం కష్టపడేది ఈ ఆహారం (అన్నం ) కొరకే కదా..!అని అన్నం " పరబ్రహ్మ స్వరూపం" . అన్న విషయాన్ని వివరించారు . ఇది అన్ని ప్రాణులు జీవించాలని ప్రకృతి అందిస్తున్న ప్రసాదం. కాబట్టి ఏ మాత్రం వదల కుండా తినాలి , తినేముందు ఆ పదార్థం పెట్టిన వారికి , వడ్డించిన వారికి , వండిన వారికి , కష్టపడి శ్రమించి, కొని తెచ్చిన వారికి , ఆ పదార్థం పండింఛిన రైతులకు , భూమి , గాలి, నీరు,ప్రకృతికి పరమాత్మకు ,

బ్రహ్మార్పణం బ్రహ్మహవిః
బ్రహ్మాగ్నౌ గ్రహ్మణాహుతమ్ ।
బహ్మైవతేన గన్తవ్యం బ్రహ్మ కర్మ సమాధినా ॥

అని ప్రార్ధన చేసి తినడం పద్ధతి.






మనం ఏ వస్తువునైనా ఇచ్చి , తీసుకున్నప్పుడు థ్యాంక్స్ చెప్పడం సమాజ మర్యాద కదా..! ఈ విధంగా భోజనం చేసే ముందర అందరికి దన్యవాదాలు చెప్పి తినడం, సనాతన భారతీయ సాంప్రదాయం అని తెలిపారు. అప్పటి నుండి నాతో సహా నా కుటుంబం మరియు అమెరికాలో ఉంటున్నా .. నా మిత్రులు అందరము ఈ పద్ధతిని ఆచరిస్తున్నాము.



3వ సంఘటన :

ఒక రోజు నేను ఆచార్యగారి తో మాట్లాడుతున్నప్పుడు మా చెల్లెలు వచ్చి " నేను ఒక విందుకి వెళ్తున్నాను, ఫుడ్ కొట్టి వస్తాను " అని అన్నది .



వెంటనే ఆచార్య గారు ఫుడ్ కొట్టడం కాదు తల్లి తినడం అనాలి. ఆ తిండి పైననే నీవు జీవిస్తున్నావని గమనించు . నీవు వెళ్ళి భోంచేసి గౌరవంగా వారికి ధన్యవాదాలు చెప్పిరా..! అని ప్రేమగా తెలిపినారు. ఆనాడు ఆయన మాటలతో కూడా మనుషులను మార్చగలరని నాకు అర్థమైయినది.

## సహనము ఒక పరీక్ష



నేను 18 సంవత్సరాల యుక్త వయసులో , ఇంజనీరింగ్ కళాశాల ప్రభావంలో , ఆధునిక భావజాలంతో, ప్రతీది, విమర్శించి, నెగిటివ్‌గా ప్రశ్నించి, అనేక అరుదైన పెద్దలను అడగరాని ప్రశ్నలు , అడగరాని సమయాలల్లో , అనేక సార్లు అడిగి, వారి సహనాన్ని పరీక్షించాను ఆచార్యగారు ఎప్పుడు వారి ఓపికతో వారే గెలిచేవారు చిరునవ్వుతో ప్రతిదానికి సమాధానం చెప్పేవారు.

ప్రశ్నించలేని వాడు పనికిరాడు

## ఈ ప్రశ్నలను గమనించండి ..!





మనిషి ఎందుకు శాకాహారమే భుజించాలి..? ఎందుకు ఒక మతస్తులు ఒక్క భార్యతోనే జీవితం అంటారు . మరోక మతస్తులు అనేక భార్యలతో జీవితం అంటారు. ఇంకొందరు భార్యాభర్తలెందుకు, అసలు బ్రహ్మచర్య, గృహస్థ , వానప్రస్థ , సన్యాస ,ఆశ్రమాలు ఎందుకు ఉంటాయి ..? మతాల మధ్యన ఘర్షణలు ఎందుకు వస్తున్నాయి..? సముద్రం నీలంగా అందుకు ఉంది , రాముడు , కృష్ణుడు కూడా నీలంగా ఎందుకు ఉంటారు..? అన్నటువంటి మౌళిక ప్రశ్నల



దగ్గర నుండి, కను రెప్పలు ఎందుకు కొట్టుకోవాలి..? . అనే అర్థం లేని, కారణం లేని ప్రశ్నలు ఎన్నో అడిగే వాన్ని. ఆచార్య చిరునవ్వుతో అడిగిన ప్రతి ప్రశ్నకు , శాస్త్రోక్తంగా , పురాణాలు , వేదాలు ఉపనిషత్తులు ఆధారంగా తత్వ విచారణతో, గణాంకాలతో , చరిత్ర సంఘటణలతో, మంచి చెడ్డలతో అన్వయిస్తు వినసోంపుగా చెప్పేవారు.

ఒక విషయాన్ని అర్థం చేయించడంలో వారికి వారే సాటి అని నా ప్రగాఢ నమ్మకం. ఈ విధంగా ధైర్యము, కరుణ, క్రమశిక్షణ ఇత్యాది

శ్రీరామ చంద్రుని షోఢస గుణ సంపదను దాదాపు ఆచార్యగారి ఆచరణలో చూశాను.



పరిక్షీంచాను , పరిశోధించాను .

ఈ విధంగా నేను వారికి ప్రియ శిష్యుడనై నాను . కాని వారు నాకు ఒక ఫ్రెండ్ , ఫిలాసఫర్ , గైడ్‌గా నా గుండెల్లో గూడు కట్టుకున్నారు.



నేను ఎప్పుడు వారి గురించి, వారు నిర్వహించే ఈ లీడ్ ఇండియా ఉద్యమం గురించి, నేను ఏమి చేయగలనా ..? అని ఆలోచిస్తుంటాను.

# ఆచార్యగారి దృశ్యశక్తి నా జీవితంలో ప్రవేశించింది

నేను ఆచార్యగారికి సన్నిహితుడనై వారిలో శక్తి యుక్తులను గమనిస్తు గ్రహించాను. వారి లోని చిరునవ్వు చిందిస్తూ వారి దృష్ఠ ప్రత్యేకంగా ఉండేది.



దృష్ఠతో ప్రేమను కేవలం వారి దృశ్య శక్తి ప్రసారం, నాలో ఒక వినూత్న అనుభూతిని కలిగించేవి.

ఒక రోజు తెల్లవారు జామున బ్రహ్మముహూర్త సమయంలో ఒక కల వచ్చింది.ఆ కలలో నేను ధ్యానానికి ప్రేరణ కలిగించే “ క్యాసెట్ ” కొనడానికి సికింద్రాబాద్‌లోని “ సంగీత సాగర్ ” లోకి ప్రవేశిస్తూ ఎందుకో ..! వెనక్కి తిరిగి చూశాను. ఎదురుగా మా గురుదేవులు ఆచార్యగారు..!చిరునవ్వుతో తదేకంగా నాకళ్ళలోకి కళ్ళు పెట్టి చూశారు.




ఒక్కసారిగా ఆ తీవ్రత నేను తట్టుకోలేక పోయాను. ధ్యాన సమాధికి వారి ఆశిస్సులు పొందినట్లు అనుభూతి కలిగింది. ఆ దివ్య ప్రేరణతో వెన్నుపూసలో గగుర్పాటు కలిగించే శక్తి ప్రేరణ కలిగింది.

నాలోని షట్‌చక్రాలు శక్తిపుంజములుగా మారాయి . 72వేల నరాలు నాలో ఉత్తేజాన్ని కలిగించాయి. అది నన్ను ఒక వ్యక్తిని శక్తిగా మార్చిన దివ్య ప్రేరణ.




నా భార్య నా కదిలికలను , కాళ్ళు చేతులు బిగుసుకుపోవడం గమనించి, నన్ను తట్టి లేపింది. నేను వెంటనే మేల్కొన్నాను . ఆనాటి నుండి ఈనాటి వరకు వారి దృశ్యశక్తి నన్ను మేల్కొల్పుతూనే ఉంది.



భగవాన్ రమణ మహర్షి మౌనంగా నవ్వుతూ సమ్య క్ దృష్టి ప్రసారం చేసి తన భక్తుల ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం, వారి సమస్యలను పరిష్కరించడం, గమనించాను. అవే అనుభూతులు ఆచార్యగారి ద్వారా పొందాను.

వారు పుల్లా రెడ్డి విధ్యాసంస్థలలో పని చేస్తున్నప్పుడు వారి దృశ్యసాధన ద్వారా మరణం నుండి ఏవిధంగా తప్పించుకున్నారనే ఉధంతాలు ఈ పుస్తకంలో చదివి మీరుకూడా నా లాగే ఈ సనాతన దృశ్యసాధన శక్తిని పొంది శక్తివంతులౌతారని ఆశీస్తున్నాను.

## ఆచార్య వాక్ శక్తి నాకు ప్రత్యేక్ష ప్రమాణం



తల్లిదండ్రులు చిన్న పిల్లవాడ్ని ఒక చోటు నుండి మరో చోటుకి వ్రేలు పట్టుకుని జాగ్రత్తగా తీసుకు వెళ్ళినట్లు ఆచార్యగారి ఆశీస్సులు, వాక్ శక్తి నా జీవితంలో జరుగుతున్న ప్రతి సంఘటణలోకి తీసుకు వెళ్ళాయి. వారి ప్రతి వాక్ నాకు గొప్ప ప్రయాణం .

నా చదువు , అమెరికా ప్రయాణం, నా వివాహం , నా సంతానం , నా గృహ నిర్మాణం, విషయాలు ఏవైనా వారు ముందుగానే అన్న మాటలన్ని నాకు జరుగుతుంటాయి. వారు నాకు గురువులే కాదు దైవము అని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహంలేదు.

**1వ సంఘటన:**




మా అమ్మ నాన్న ఆచార్యగారి కుమారుడిలాగా నేను కూడా అమెరికా వెళ్ళాలని పట్టుపట్టారు . వీసా కొరకు అమెరికా కాన్సిలేట్‌కి తీసుకు వెళ్ళారు. కాన్సిలెట్‌లో వీసా రిజెక్టు అయింది.

బాధతో వాళ్ళు నన్ను ఆచార్యగారి దగ్గరకు తీసుకొచ్చారు.

ఆచార్యగారు ఏమి మాట్లాడకుండా సూటిగా నా వంక చూస్తు ,

మళ్ళీవెళ్ళు , ఈ సారి వీసా తప్పకుండా వస్తుంది అని అన్నారు . వారు అన్నట్లుగానే అమెరికా కాన్సులెట్ వారు నన్ను ఏమి ప్రశ్నించకుండా వీసా ఇచ్చారు. ఆ సంఘటన మమ్ములనందరిని ఆశ్చర్యములో మరియు ఆనందంలో ముంచెత్తినవి. ఈ సంఘటన వారి వాక్ శక్తి అన్నారు మా అమ్మానాన్న అప్పటి నుండి వారు ఆచార్యగారి శిష్యగణంలో చేరిపోయారు.

నేను వీసా తీసుకుని ఆచార్య గారి దగ్గరకు వెళ్ళాను.




ఆ సమయంలో వారు విధ్యార్థులతో
లీడ్ ఇండియ శిక్షణలో ఉన్నారు.
వీసా వారికి ఇచ్చి పాద నమస్కారాలు చేశాను.
వారు తట్టి పైకి లేపి "మన రమాకాంత్ మన లీడ్ ఇండియా వివేకానందడు" అని పరిచయం చేశారు.

ఆ విధముగా నేను 1996లో అమెరికాకు వచ్చాను.ఆనాటి నుండి నేను విభిన్నమైనటువంటి సంస్కృతులతో విభిన్నమైనటువంటి బృందాలతో, కంపిని మేనేజర్లతో, సామాజిక ఆధ్యాత్మిక సేవల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారితో , హనుమాన్‌దేవస్థానం వారితో ఆచార్యగారి గురించి నా అనుభవాలను పంచుకుంటుంటాను. వారు ఆచార్యగారి గురుంచి అడిగిన ప్రశ్నలకు జవాబులు చెపుతుంటాను.



ఆచార్య గారు మనందరితో కలిసిపోతు సామాన్యుడుగా కనిపించినా అసాదారణమైన దివ్య శక్తి సంపన్నుడు , ఆయన వేసుకునే దుస్తులు కాశాయం రంగులో లేకున్నా , పవిత్రమైన తెల్ల దుస్తులల్లో కనిపించే శాంతి కపోతం. కర్మ , భక్తి , జ్ఞాన ప్రదాత . అని గ్రహించాను.







త్రికరణ శుద్ధిగా జీవించువారి మాట పొల్లుపోదు.

**2వ సంఘటన:** 2014 సం.లో ఒక రోజు తెల్లవారు ఝామున ఆచార్యగారు కలలో కనిపించారు. ఆయన మా సద్గరువులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చితానంద స్వామి , దత్త గురు పరంపరలో ఉన్న వారిగా గొప్ప హెూమం చేస్తున్నారు.



అందులోని మంటలు పసుపు కుంకుమలతో ఆకాశాన్ని అంటుతున్నాయి . వేధఘోష మారుమ్రోగుతుంది. నెయ్యి సుగంధ ద్రవ్యా వాసనలతో ఆవరణం ఘుమఘుమలాడుతుంది. అక్కడ అనువణువు దివ్యత్వం ఆవరించుకుంది. ఆచార్యాల వారి ముఖం ప్రకాశవంతంగా , కాంతిపుంజంలా మెరుస్తుంది. వారు నన్ను ప్రేమగా తన దగ్గరకు పిలిచి ఆశీర్వదిస్తు దత్త ప్రసాదాన్ని అందించారు . నీకు ఒక గొప్ప ఋషి కుమారునిగా జన్మించబోతున్నాడు అని అన్నారు .



ఆ తరువాత నెలలో నా భార్య గర్భం దాల్చింది మేము కుమారుడ్ని కన్నాము.

శ్రీ శరణ దత్త అని పేరు పెట్టాము .

ఈ విధముగా ఈనాటికి సద్గురు ఆచార్యగారు, సద్గురు శ్రీశ్రీశ్రీగణపతి సచ్చిదానంద స్వామిగారు మా ఇంటా వెంటా ఉంటూ మా ఆనంద అనుభూతులను అందిస్తు మమ్ముల్ని నడిపిస్తున్నారు.



ల్లవి: ఓ గురుదేవరావా మము ఏలుకోవా..!

ఆనాటి నుండి ఈ నాటి వరకు

తల్లిదండ్రుల కన్న గురువు గొప్ప నంటా...

దైవానికన్నా గురువు గొప్ప నంటా.......!

" ఓ గురుదేవరావా "

1 : నీ వున్న కొండ నేను ఎక్కలేను ...

ఎక్కించు శక్తి మాకివ్వు తండ్రి....

" ఓ గురుదేవరావా "



2.చరణం: పాదాలు నీవి కన్నీళ్ళు మావి ....

కడిగేను మా తండ్రి పూజింతుమయ్యా..

" ఓ..గురుదేవ రావా.."

3. చరణం: మా చిత్రమందు మీ చిత్రం ఉంచి...

హృదయంలోకి దిగిరా తండ్రి....

" ఓ గురుదేవరావా "

ఈ పాట మా గురువుగారైన ఆచార్యగారు ఎప్పుడు వారి గురువుగారిని తలచుకొని కంటతడి పెట్టి , తన్మయం చెందే ఈ భజన , నన్ను ఎప్పుడు తన్మయత్నం చేస్తుంది.



ఒకనాడు ఆచార్యగారితో యోగాచార్య సీతారామయ్యగారు " సుదర్శన్ నీ సామాజిక సేవలు, ఉపన్యాసాలు అందరికి ప్రేరణ కలిగిస్తాయి . నీ నిజ జీవితంలో యోగ సాధన చేసినచో ఇంకా ఎక్కువ సేవ చేయవచ్చు " అని అంటూ కంట తడి పెట్టుకుని బుజ్జగించిన సందర్భం ఆయన మనసులో శాశ్వత ముద్ర వేసుకుంది . అందుకే ఆచార్యగారు ప్రతి రోజు ఎట్టి పరిస్థితులల్లో నైనా సూర్య నమస్కారాలు ధ్యానం చేస్తుంటారు. "వారి సాధన నాకు యోగ విద్య ప్రేరణ" . వారు నా యందు చూపే కరుణ, నా తల్లిదండ్రులను మరిపిస్తుంది. నన్ను అమెరిక పంపించుట కొరకు వారి మిత్రులు జ్యోతిష్యరత్నం డా. నూకల సోమేశ్వరరావు గారి దగ్గరికి పంపారు .



నాకు బాల రామాయణం , సాయి సత్ చరిత్ర ఇత్యాది పారాయణాలను ప్రభోదించేవారు.



మేము మా తల్లి దండ్రుల కన్నా, దైవం కన్నా ఆచార్య గారి ఆశీస్సులు పొందే వాళ్ళం. ఆయన చెప్పినట్లు నడచుకునే వాళ్ళం. ఆచార్య నలుగురి కొరకు నడిచే ఒక పవిత్ర ఆత్మ . ఆ ఆత్మ మనతో తీపిగా మాట్లాడుతుంది. కలిసి పనిచేసే నాయకుడౌతుంది

ఒక్క చూపుతో మనసుల్ని మనుషులని మార్చే ఆధ్యాత్మిక గురువౌతుంది.



గోపికలు ,కృష్ణుని చెంత తుమ్మెదల్లా చుట్టు ముట్టినట్లు , ఎక్కడ ఆచార్యగారు ఉంటే అక్కడ , పిల్లలందరు చుట్టు ముడతారు.ఆ పిల్లలకు తెలియకుండా ఆచార్యగారు వారికి ఏ విధంగ.చూపులతో ఆశీస్సులు అందిస్తుండేవారో నేను గమనిస్తుండేవాడ్ని.

## 4. జీవితంలో మందిర నిర్మాణం–ఒక గొప్ప మలుపునిస్తుంది.

ఆచార్య గారి జీవితంలో ఎప్పుడైనా ,ఎక్కడైనా , ఏ విధంగా నైనా ఏ మందిర నిర్మాణంలో నైనా, అవకాశం దొరికినచో..! నావంతు సేవ దీక్షా దక్ష్యతలతో పని చేయమన్నారు. అది ఏడుతరాల వెనుక వారికి , ఏడుతరాల ముందు వారికి బంధ విముక్తి కల్గిస్తుందని చెప్పారు.



View of Hanuman Cultural Center Facing Independence Pkwy

నేను అమెరికా వెళ్ళగానే, డల్లాస్ హనుమాన్ దేవస్థానం శంకుస్థాపన ప్రారంభము అయ్యింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఉడతా భక్తిగా నా వంతు భాద్యతలను, సేవలను మనస్ఫూర్తిగా అందిస్తుంటాను. ఈ రోజు ఆ దేవస్థానం “కార్యసిద్ధి హనుమాన్ దేవస్థానం”గా , సంపూర్ణ రామపరివారంతో , అమెరికాలోనే సనాతన అగ్రహారంగా ప్రఖ్యాతి చెందినది.అక్కడకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు వస్తుంటారు. అందులో



మా బోధ గురువులు కృష్ణయ్యగారితో దగ్గరి సంబంధాలు ఏర్పడటం, నేను ఒక యోగ గురువుగా గుర్తింపు పొందడం, ఇవన్ని ఆచార్యగారి ఆశీస్సులు అని నమ్ముతాను.

**శ్రీరామునిపై హనుమంతునికి గల భక్తి ప్రతి విధ్యార్ధికి గురువుపై ఉండాలి.**

## 5. లక్ష్మి ప్రసన్నం – కరుణ కటాక్షం



2012 సం.లో; ఆచార్యగారు అమెరికా వచ్చినప్పుడు, మా ఇంటికి వచ్చారు. (తన జీవితం గురించి) తన తల్లిదండ్రులకు వారు దేవుని వరపుత్రునిగా, ఏవిధంగా జన్మించారో విశదీకరించారు. ఆ సమయంలో మీ ఇంటిలో మీ బాబు శ్రీశరణ్ కు తోడుగా తోబుట్టువు రాబోతుంది. లక్ష్మి ప్రసన్నం జరగబోతుంది .మీరు ఒక కొత్త ఇల్లు కొనుకుంటారు అని ఆశీర్వదించారు. ఆయన చెప్పినట్లుగానే ఒక నెలలోపు నా భార్య గర్భంధరించి అమ్మవారి స్వరూపంతో నా కూతురు జయలక్ష్మి జన్మించింది. ఆచార్యగారు అన్నట్లుగానే మేము అమెరికాలో, అందమైన భవనాన్ని కట్టుకో గలిగాము. ఈ విదంగా వారి వాక్ శక్తి మా నిత్య అనుభంలోకి వస్తుంటుంది.

## 6. గీతా ప్రభోదం




ఆచార్యగారు మా శ్రీశరణ్‌కు భగవత్‌గీత నుండి రోజుకి ఒక శ్లోకం నేర్పించే టీచర్‌ని చూడమన్నారు. సంపూర్ణ భగవత్ గీత నేర్చుకుంటాడు, గీతాచార్యుడు అవుతాడు అన్నారు. నేను అప్పుడు గీత చెప్పే టీచర్ ఎక్కడ దొరుకుతాడు మాకు ఇది ఎలా సాధ్యం అవుతుంది అనుకున్నాము. సద్గురు శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారు, శ్రీ కాంత్ అనే టీచర్ ద్వారా పిల్లలకు భగవత్‌గీత నేర్పించే ఒక ప్రణాళికను ప్రవేశ పెట్టారు. దాని ద్వారా మా బాబు ఒక సంవత్సరంలో సంపూర్ణ భగవత్ గీత 701 శ్లోకాలను నేర్చుకున్నాడు.





2016 సం.లో గీతా జయంతి పర్వదినాన పిల్లలనందరిని పరిశీలించి సన్మానించుటకు దేవస్థానం వారు, అమెరికాలో ఉన్న ఆచార్యగారిని ప్రేమ పూర్వకంగా ఆహ్వానించారు.

## భగవంతుని దయ.

ఆచార్య ద్వారా మా బాబుకు గీతాచార్యగా సన్మానం చేశారు.
ఆ సమయంలో ఆచార్యగారిని
సద్గురు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి
లీడ్ ఇండియ మిషన్ 2020
విజయం తధ్యం అని ఆశీర్వదించారు.
ఇది ఒక అనిర్వచనీయమైన ఆనందకరమైన సంఘ



ఆచార్యగారు నన్ను కూడా భగవత్ గీత నేర్చుకోమన్నారు . ఈ వయసులో సంస్కృతం రాని నాకు, కంఠస్థం చేయడం ఏవిధంగా సాధ్యం అవుతుంది అనుకున్నాను. వారి ఆశీస్సులు స్వామిజీగారి ఆశీస్సులతో ఇప్పటికే దాదాపు 8 ఆధ్యాయాలు నేర్చుకున్నాను. ఇప్పుడు నాకు మిగతా 10 ఆధ్యాయాలు త్వరలోనే నేర్చుకుంటాననే నమ్మకం కుదిరింది.



ఈ విధంగా ఏది అసాధ్యం అనుకుంటే వారి ఆశీస్సులతో అన్ని సాధ్య ం అవుతున్నాయి. ఇప్పుడు మా ద్వారా భవిష్యత్‌లో గీతా ప్రభోదాలు ప్రపంచానికి అందించే అవకాశాలు వస్తాయి . ప్రపంచంలో గీతా ప్రభోదనలు లీడ్ ఇండియ ఉధ్యమంలా నడపవలసిన అవకాశాలు అందిపుచ్చుకోవాలి అని అంటున్నారు .

ఆచార్యగారు. ఈ విధంగా ఆచార్యగారి ద్వారా లీడ్ ఇండియా 2020 " మీ అభివృద్ధే దేశాభివృద్ధి " శిక్షణద్వారా నాలో , నా కుటుంబ సభ్యాలలో , నా మిత్రులు , వారి కుటుంబాలలో అనేక మార్పులు ఏర్పడినవి.




1. మా ఆలోచనలు, మాట పని తీరు మారిపోయింది.
2. మేమంతా మాంసాహారం మానేసి
   శాఖహారులుగా మారినాం.
3. అనవసరంగా మాట్లాడటం తిరగడం మానేశాము
4. భగవంతుని మీద నమ్మకం పెరిగింది.
   శ్రద్ధతో ప్రార్ధనలు, ధ్యానం చేయడం అలవాటైనది.
5. తల్లిదండ్రులపై ప్రేమ, కుటుంబం పట్ల , దేశం పట్ల భాధ్యత పెరిగింది.

ఈ విధంగా ఆచార్యగారి లోతులను వారి అనుభవాలతో తెలుసుకోవడం అందరికి అవసరం. వారి జీవితం ఒక అపురూపమైన, అద్భుతమైన, అరుదైన పుస్తకం.

నేను వారి దగ్గర అనేక సందర్భాలల్లో విన్నవాటిని గుర్తు చేసి, అనేక విషయాలు ప్రశ్నించి, మీ అందరి అభివృద్ధికి ఇవి ఉపయోగపడతాయనే నమ్మకంతో, ఈ పుస్తకరూపంలో తీసుకు వచ్చాము. ఇది తప్పకుండా మీ పిల్లలకు, మీ కుటుంబాలకు, విధ్యాలయాలకు, అందరి జీవితాలకు స్ఫూర్తిని ఇస్తుంది. సంపూర్ణ జీవినాభివృద్ధికి పునాదులు వేస్తుంది ఇదే ఆచార్యగారి ఆకాంక్ష .....



గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరంబ్రహ్మ
తస్మైశ్రీ గురవే నమః ॥

మీ
– మిద్దెల రమాకాంత్

మిత్రుడు రమాకాంత్ చూపిన కారణము, ఆచార్య జీవితము లోతులు మాకు తెలిసినట్లు అందరికి తెలియవు. అవి అందరికి తెలిపినచో ..! వారివారి జీవితాలల్లో వారు ఇంకా అభివృద్ధిలోకి వస్తారని నేను నా అమెరికాలోని మిత్రులు రవి కృష్ణ.ఎం అట్లాంటా వ బిందు లాస్‌వెంగాస్, మిత్రులందరు ఆచార్య ద్వారా పొందిన లాభాలను తెలుపుతు ఆచార్య ఆత్మకథ సంకలనం చేయుటకు శ్రీనివాస్ కొత్తురు ఫిలడల్పియా ఈ బాధ్యతలను అప్పగించారు. ఆయన సంకలనం చేశాడు దాన్ని ఇప్పుడు తెలుగులో మీ ముందు ఉంచుతున్నాము.

# ప్రతి ఒక్కరి జీవితం ఒక ప్రత్యకమే..!



ప్రతి ఒక్కరి జీవితం తమతమ ఆలోచనలు , కోరికలు , చర్యలు , ప్రవృత్తులు,పరిస్థితులు మనషులు , వారి ఆకారాలు జీవిన గమనం అన్నీ ప్రత్యేకమే. ఈ జీవితాన్ని ఎవరు ఏ విధంగా అర్ధం చేసుకుంటే ఆ విధంగా జీవిస్తుంటారు. కాని ఆఖరికి ఏది మనతో బాటు తెచ్చేది లేదు, ఏది తీసుకుపోయేది లేదు. ఉన్నన్ని రోజులు జీర్ణించుకున్నంత పట్టెడు అన్నం తప్ప ఏమి తినలేము , ఏమి త్రాగలేము. వయసుని బట్టి ప్రకృతికి అందరు తలవంచవలసినదే. అందరిని నడిపించేవి ఒకే ప్రకృతి ధర్మాలు.

మీ జీవనాన్ని కూడ ఒక ఆత్మకథలా వ్రాయవచ్చు, సినిమా తీయవచ్చు . అసలు జీవితం అంతరార్ధము కూడా తమ కొరకు తాము జీవించడం కాదు,

" పరోపకారార్ధం మిదం శరీరం "



మనం ఈ శరీరం ధరించింది జీవిస్తుంది కేవలం మన కొరకు మన భార్య బిడ్డలు అనే మన కుటుంబం కొరకే కాదు . మన కుటుంబంఅనేక కుటుంబంల పైన , సమాజంపైన, దేశంపైన , ప్రపంచం పైన , ప్రకృతిపైన ఆధారపడి జీవిస్తుంది.

ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువు, ప్రతి ప్రాణి, ప్రకృతిలో పంచభూతాలతో నీరు, అగ్ని, వాయువు, ఆకాశం తో మాత్రమే నిర్మాణం అయ్యింది.

ఈ జీవితం లో నుండి ప్రాణం వెళ్ళిపోయేటప్పుడు ఆఖరి శ్వాస గాలిలో కలిసిపోతుంది , నవరంధ్రాలల్లో (ఏ రంధ్రం దారా ప్రాణం వెళ్ళి పోతుందో అక్కడ కళ్ళు చెవులు ముక్కు , నోరు మలమూత్ర ద్వారాలల్లో )



కొద్దిగా రక్తము నీరు చిమ్మి నీటిలో కలిసిపోతాయి . శరీరంలోని ఉష్ణము ఉష్ణోగ్రతతో కలిసిపోతుంది.

ఎముకలు కాల్చినా – పూడ్చినా భూమిలో కలిసిపోతాయి. మిగతావి ఆకాశంలో కలిసిపోతాయి.

పద్యం : చంచలంబగు జగతిలోన శాస్వితంబోకటే దిరా ..



కన్ను మిన్ను కలిసేలోపల, కలిమిలేములు మారురా..
రాజు రౌతు అనెడి భేదము బ్రతికిఉండే వరకురా
సచ్చిపోయి పోయేటప్పుడు వెంటరారు ఎవరురా..
" చంచలంబగు "

మంత్రులైనా , మాంత్రికులైనా , పండితులైనా, పామరులైనా , దనికులైనా , పేదవాడైనా , ఏ మతము ఏ కులము వాడైనా కుక్క అయినా, నక్క అయినా, ఏనుగైనా ఎలుక అయినా అన్ని జీవితాలు పుట్టుట జీవించుట చావుట అన్ని వాటి వాటి ప్రకృతి ధర్మాల అనుసారంగా జీవించవలసినదే కాని ఒక్క మనిషి మాత్రం తన మనసుతో తనదైనటువంటి కోరికలు ప్రవృత్తులతో విధి విలాసాన్ని సృష్టిచుంకుంటారు.



ప్రతి ఆలోచన కర్మకు కారణమౌతుంది.
ప్రతి మాట అవతలి వారి మనసుపై ప్రభావం చూపిస్తుంది. ప్రతి చేత మంచికో చెడుకో దారి తీస్తుంది. కళ్ళు తెరిస్తే ఆలోచనలు , కోరికలై మాయం చేస్తాయి.ఏది తీసుకున్నా ఋణగ్రస్తులను చేస్తుంది. కాబట్టి ధర్మంతో జ్ఞానంతో చేయవలసిందే. నిన్నటి దానిపై నేడు నేటి దానిపై రేపు కాలం గడుస్తుంటుంది. అలాగే గత జన్మ నుండి ఈ జన్మ , ఈ జన్మనుండి మరో జన్మ మనం చేసుకుంటున్న చేతలను బట్టి ( కర్మ ) జరుగుతుంటాయి . అందుకే స్వామి వివేకనందుడు "మీ కర్మ కు మీరే బాధ్యులు" అని చెప్పారు. ఇప్పుడు మానవులమైన మనం చనిపోయిన తరువాత మళ్ళీ మానవుడిగా 99% జన్మించడం లేదని మన పురాణాలు చెప్తున్నాయి.



జాన్మానాం నర జన్మ దుర్లభం

మనం ఏ కోరికలతో జీవితాన్ని
వదిలేస్తామో..! ఆ కోరికలు నెరవేర్చే
ప్రాణిగా పుడతాము వీటన్నిటికి
భగవంతుడు కేవలం సాక్షి భూతుడు .





ఆచార్య గారి జీవితానికి వద్దాం.

ఆచార్యులవారి జీవిత ఆత్మ కథ జ్యప్వ లోతుగా శరీరము , మనసు, బుద్ధి కారణజన్మ ,ఆత్మ ఆంతర్యము మరియు ఇతర విషయాలపై ఆధ్యాయనం చేశారు. వారి జీవితం మొత్తం ఇవన్ని లోతుగా ప్రశ్నిస్తూ , పరిశీలిస్తూ , గ్రహిస్తూ ధర్మం, జ్ఞానం, సముపార్ధిస్తు ధర్మపరంగా చేస్తూ జీవిస్తున్నారు.





శ్లోకం: పలికెటిది భాగవతమట
పలింకించు విభుండు రామభద్రుండట
నే పలికిన భవహరమగునట
పలికెద వేరోండు గాథ పలుకగనేల..?

అన్నట్లు ఇది రాసేవాడు, రాయించేవాడు, చదివించే వాడు అంతా ఆత్మారాముడే ..
ఆత్మారాముని ప్రవచనాల సముదాయం ఈ సుదర్శనం .
ఈ జీవితం చదివిన వాళ్ళందరి జీవితాలు ఉద్ధరించ బడునుగాకా..!

హరి ఓం తత్ సత్ ...

# వ్యక్తి అభివృద్ధికి కుటుంబం ప్రారంబం.

వ్యక్తి జీవితానికి తల్లిదండ్రులు ఇచ్చే ఒక గొప్ప వరం జన్మ. ఇక జీవితానికి మొదటి పునాది జ్ఞానం. వేసే మొదటి మెట్టు కుటుంబం. అక్కడి నుండి జీవితానికి ఎన్ని మెట్లు వేసుకుని, ఎంత ఎత్తు ఎదుగుతారో అనేది ఆ వ్యక్తిపై ఆధారపడి ఉంటుంది. కాని వ్యక్తి ఎదుగుదలపై కుటుంబం యొక్క ఎదుగుదల ఆధారపడుతుంది.



ఆచార్యగారి తాత గారి పేరు నల్లబోయిన వెంకయ్య. కాని ఆయన సమాజానికి బట్టల సత్యయ్య గుర్తింపుపొందాడు బట్టల వ్యాపారం చేసే వారు అందుకే ఆయన్ని బట్టల వెంకయ్య అనే వారు ఆయన వ్యాపారం కొరకే చూడకుండా, కొనే వారి స్థితి గతులు గ్రహించి అమ్మేవారు, కాబట్టి ఇంటిపేరు మారిపోయి ఆయన్ని బట్టల వెంకయ్య అని పిలిచేవారు.



ఆచార్యగారి నాన్న సత్తయ్య

ఆచార్యగారి నాన్న సత్తయ్య ను కూడా బట్టల సత్యయ్యగా గుర్తింపుబడ్డాడు. తండ్రిని మించిన తనయుడిగా, తండ్రి మార్గంలో నడిచాడు. ఆయన ఎప్పుడు సాధుసంతుల సాంగత్యంలో తిరిగే వారు దానితో తండ్రి పెట్టిన దుకాణం కాస్త మూతబడి పోయింది. ఈ పరిస్థితులలో తల్లిదండ్రులు చనిపోయినారు. ఉన్న ఒక్క చెల్లేలు పెంటమ్మను అమ్మమ్మగారి చెల్లెలు రంగమ్మ చేరదీసి సిరి నారాయణగారితో వివాహం చేసింది. ఇక వారి నాన్న గారికి ఏ బాధ్యతలు లేక అడిగేవారు, పట్టే వారు లేక దేశదిమ్మరై ఎప్పుడు



భజనలు సత్‌సంఘములలో తిరగే వారు. ఆయన ప్రతిరోజు ఏదో ఒకటి తిని ఎక్కడో ఒక చోట పడుకునేవారు. రంగవ్వ ఇంటికి తీసుకు వెళ్ళి, నలుగురిని పిలిచి, ఈ విధంగా నడచుకోవడం మంచిది కాదని నచ్చ చెప్పి తన దగ్గర ఉంచుకోనింది.



ఆ రోజులోర్లో వారి బంధువు ముత్యాల వాసుదేవయ్య గారు నిజాం ప్రభుత్వంలో కోశాదికారిగా పని చేసేవారు.

వారు గొప్ప శ్రీమంతులు. వారు నాన్నగారిని ఇల్లరికం తీసుకుని,వారి ఏకైక పుత్రిక రంగనాయకమ్మతో వివాహం చేశారు. వారిద్దరిని బోయులు పల్లకిలో తీసుకెళ్ళేవారు. వారు అంతులేని భోగ భాగ్యాలతో చిలుకగోరింకల్లా జీవించారు. కాని 2సంత్సరాలలోనే రంగనాయకమ్మగారువ్యాధిగ్రస్తులై మరణించారు .



ఆ తరువాత వారిని అత్తగారు వదిలేశారు .

ఈ పరిస్థితులలో నాన్నగారిని సాధుసత్పురుషుల సాంగత్యం వైపు నడిపించింది .

మళ్ళీ రంగవ్వ వారి అత్త పెంటమ్మ ఇతర బందువులు నాన్నగారిని తీసుకొచ్చి , నచ్చ చెప్పి ఆచార్యగారి అమ్మ లక్ష్మినర్సమ్మతో వివాహం చేశారు.ఇక వారు బట్టల దుకాణంలో ఉద్యోగానికి చేరారు . కుటుంబంలో ఉన్నా కూడా



సాధుసంతులతో సహవాసం విడువలేదు . అప్పుడప్పుడు ఉద్యోగం మానేసి , సాధువులతో పాటు వెళ్ళి పోయేవారు. వారిని ఇంటికి కూడా తీసుకుని వచ్చే వారు. చాలిచాలని జీతంతో , వారి అమ్మ వారందరికి వంటవార్పు చేసేది. అమ్మమ్మ లక్ష్మమ్మ , మేనమామలు, కుడుముల బాలయ్య , నరసింహ ఆర్థికంగా అన్నిటికి అమ్మ వెంట ఉండి ఆదుకునేవారు.కాలం గడుస్తున్న అన్ని సర్ధుకు పోయిన వారికి సంతానం లేదని భాదపడుతుండేవారు.



ఆచార్యగారి అమ్మ గారికి అప్పటికే 33 ఏళ్ళ వయసు వచ్చింది. ఇంకా సంతానం కలగలేదని బాద కుటుంబంలోని ప్రతి ఒక్కరిలో కలిగింది.ఇక సంతానం కలగదనే నమ్మకంతో ,వారి నాన్న గారిని మూడవ వివాహం కొరకు ఒప్పించారు.వారి తల్లిగారి బంధువారి బంధువుల అమ్మాయి రాములమ్మ తో వివాహం జరిపించారు. ఈ సారి కూడా రెండు సంవత్సరాలు గడవకమునుపే అకస్మాత్‌గా అనారోగ్యంతో ఆమె కూడా తనువు చాలించారు.

# జన్మజన్మల రహస్యం– జన్మకు ఒక కారణం




ప్రతి వారి పుట్టుక వెనుకాల వారి తల్లి తండ్రి , తాత అవ్వ ఆత్మీయుల ఆవేదన ఆర్తితో కూడిన వారి శ్రమ , వారి పూజాఫలాలు రహస్యంగా దాగి ఉంటాయి. మరొక ప్రక్క ఆ బిడ్డ ద్వారా వారి కుటుంబానికి రాబోవు తరాలను అందించడం సమాజంలో తనదైన పాత్రపోషించడం , ఈ సృష్టి నిర్వాహణలో భాగం పంచుకోవడం జరుగుతుంది.

ఆచార్యగారి అమ్మ లక్ష్మి నర్సమ్మ , నాన్న సత్తయ్య భగవంతుని పై గట్టి నమ్మకం ఉంచి సంతానం కొరకు ఆవేదనతో , ఆర్తితో భగవంతుని పరిపరి విధాలుగా ప్రార్ధనలు చేసే వారు. వారు తిరగని గుడిలేదు , చేయని వ్రతం లేదు . ఎవరు ఎక్కడ ఏమి చెప్తే అక్కడ ఆ విధంగా చేసేవారు. మా అమ్మ తడి బట్టలతో 41రోజులు " ఆంజనేయ స్వామి వ్రత దీక్ష " చేసింది.ఆరుట్ల ఆంజనేయ స్వామికి,



బుగ్గల రామయ్య తండ్రికి ,
కుల దైవం కృష్ణమూర్తికి ,
ఇలవేల్పు యాదగిరి లక్ష్మీనర్సింహస్వామికి ,
కేదార్నాథ్, బద్రీనాథ్ , కాశీ విశ్వనాథ్ ,
పూరి జగన్నాథ్ అమ్మ వైష్ణవిదేవి
ఇలా ఇద్దరు నిరంతరంగా భగవంతున్ని ప్రార్ధన చేయడమే వారి జీవితంగా మారిపోయింది . భగవంతుడు గ్రుడ్డివాడు కాదు ఆలస్యమైన భక్తులను ఏ రోజైనా ఆదుకుంటాడు.



" భగవాన్‌కే పాస్ దేర్‌హై అందేరా నహిహై "
అని ఆయన నమ్మకం .

# భగవంతుని కరుణా కటాక్షం

భగవంతుడు ఏ విధంగా కరుణిస్తాడు? మనలాగ కనపడతాడా? మన మాటలు మాట్లాడతాడా? ఏ విధంగా కటాక్షిస్తాడు? అనేది భక్తులు అర్దం చేసుకోవాలి.



ఒక రోజు ఆచార్యగారి నాన్న గారు ఉద్యోగానికి సైకిల్ పై బయలు దేరినారు . చార్మినార్ దగ్గర ఒక సాధువు తనను ఆపి " ఓ మహరాజ్ నేను మీ ఇంటికి వస్తాను నన్ను తీసుకు వెళ్ళు " అన్నారు . అప్పుడు ఆచార్యగారి నాన్న ఆశ్చర్య పడ్డారు, ఆనంద పడ్డారు. " రండి స్వామిజీ రండి " అని ఒక రిక్షాలో ఇంటికి తీసుకువెళినారు శాలిబండ ఎత్తుగా ఉన్న ప్రదేశం రిక్షాపోలేక స్వామిజీ దిగి నడవ సాగాడు.

అలా వారు ముందకు సాగుతుంటే వారి వెనుక ఇద్దరు, ముగ్గురు , ఐదు, పది అలా పిల్లల గుంపు వారి వెనుక నడవడం మొదలు పెట్టారు.





వారు ఇల్లు చేరుకోగానే , వెనక్కి తిరిగి " మీరందరు ఇక వెళ్ళిపో వచ్చు " అని ఆదేశించారు. ఆ గుంపుల పిల్లలు ఏక కాలంలో అదృశ్యమైనారు.

స్వామీజీని ఇంటిలోకి తీసుకెళ్ళి , పూజాగదిలో కూర్చో బెట్టి , పాద పూజ చేసి పాలు వేడి చేసి ఇచ్చారు. వారి సేవలకు తరించిన స్వామీజీ " మీరు చాల నమ్మకంతో సేవ చేశారు, నేను చాల సంతోషించాను కళ్ళు మూసుకుని ప్రార్థంచి దోసలి పట్టండి అని అన్నారు. ఇదిగో ఒక పండు ఇస్తున్నాను. ఇది భార్య భర్తలు తినండి ఒక సంవత్సరం లోపల " భరత వంశం కీర్తి దశ దిశల చాటే కుమారుడ్ని కంటారు అని ఆ పండు ఇచ్చి , ఆశీర్వదించి వెళ్ళిపోయారు.



అదే రోజు రాత్రి ఆచార్యగారి తల్లి గారు వారి తల్లిగారి కుటుంబంతో కలిసి యాదగిరి గుట్టలో లక్ష్మినర్సింహ స్వామికి పల్లకి సేవలు చేసి, గర్భగుడి ముందర నిద్రపోయింది. తెల్లవారు జామున 2:30 గం .లకు లక్ష్మినరసింహా స్వామి కలలో కనపడి " నీవు చాల సేవలు చేశావు , సంతోషంతో నీకు "నీ వంశాన్ని తరింపజేసే ఒక పుత్రరత్నాన్ని ఇస్తున్నాను నీ జన్మ ధన్యమైయ్యింది "అని అదృశ్యమయ్యాడు.తెల్లవారిన తరువాత ఆచార్య అమ్మనాన్నలు వారి అనుభవాలను పంచుకుని గగుర్పాటు పొందారు. అంతా ఆ లక్ష్మి నర్సింహస్వామి దయ అని ప్రార్థించి ఆ ఫలాన్ని భక్షించారు. సరిగ్గా సంవత్సరంలోనే 28 డిసెంబర్ 1949న వారి కి ఆచార్యగారు జన్మించారు.





## బిడ్డ పుట్టిన సంబరాలు – మరువలేని మురిపాలు



బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ,తండ్రికి తోడుగా, అండగా , అమ్మమ్మ గారు , అత్తగారు, ఇతర ,ఆత్మీయ బందు మిత్రులు, సంబరాలు చేసుకుంటారు మరియు సహాయ పడుతుంటారు. మరువలేని మధురఘట్టాలుగా మళ్ళీ మళ్ళీ తలచుకుంటారు. అమ్మ నాన్నల ఆయాసం సంతానం లేని పరితాపం గమనిస్తున్న బంధువులందరు ఏక కాలంలో అమ్మ నాన్న దగ్గరకు చేరుకున్నారు. గొప్పగా సంబరాలు జరుపుకున్నారు.

ఆచార్యగారు జన్మించే రాత్రి మరో వీదిలో తండ్రిగారు చెప్పించిన 41వ హరికథ నడుస్తుంది. భక్తులందరు భగవన్నామ స్మరణలో తాదాత్మం చెందారు. సామూహికంగా భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు.



వారి అమ్మమ్మ, పెద్దమ్మ, మేనత్త అందరు ఒక వైపు అండగా నిలిచారు.

అమ్మ నాన్న ఉంటున్న ఒక చిన్న పాటి వాడలో ఆ అర్ధరాత్రి అందరు గుమిగూడి వారివారికి తోచిన తీపి మిఠాయిలు పంచుకున్నారు. కేరింతలు కొట్టారు, పాటలుపాడారు. ఆనందంగా భగవంతునికి అనేక రకాలుగా ప్రార్థించారు.



శిశువును పోషించుటకు వారివారి సలహాలు, సహకారాలు అందించడం పరిపాటి అయ్యింది.
ఊయాలలో శిశువు చేస్తున్న చిరునవ్వులు, కళ్ళచూపులు మెళుకులు అందరు చిన్ని కృష్ణయ్య మా వాడ వచ్చాడయ్య అని పాటలు పాడుకున్నారు. ఆ పసికందును నడిచి నడియాడే వరకు ఎక్కడ తింటున్నాడు..? ఎక్కడ తిరుగుతున్నాడు..? ఎక్కడ ఉంటున్నాడు..? ఎవరికి తెలిసేది కాదు.



అందరు ఒక కుటుంబంలా అందరు ఈ చిన్ని కృష్ణ నావాడంటే ..! నావాడంటు, పోటీ పడుతు లాలించి, పాలించేవారు.అందులో జయశంకర్ పూజారి రోజు హనుమంతుని గుడికి తీసుకెళ్ళి సిందురం పెట్టే వారు, భజనలు చేయించేవారు.

కుంటి బాలమ్మ ఆచార్యగారికి వారికి కావలిసిన ఆహార విషయాలన్ని జాగ్రత్త చేసేది.



స్నానపానియాలు సమకూర్చేది.
ఇంట్లో అన్ని జాగ్రత్తలు చూసుకునేది.
బడికి పంపించేవరకు ఈమె
బ్రతికి ఉన్నన్నాళ్ళు ఎనలేని సేవ చేసింది
ఆ మరువలేని మాతృమూర్తి

# నామకరణం – జీవితంలో దాని ప్రభావం

ఒక బిడ్డ పుట్టిన జన్మ నక్షత్రాన్ని బట్టి ఏ పేరుతో భవిష్యత్ బాగుంటుందోనని, ఆ జన్మ నక్షత్రాలతో కూడిన అక్షరాలతో పేరు పెట్టాలని అందమైన పేర్ల జాబితాను తయారు చేస్తారు. బందుమిత్రులను కూడా సంప్రదిస్తాము. తల్లి వైపువారు, తండ్రి వైపు వారు ఏ పేరు కలిగిన దైవమును ఆరాధిస్తారో ..! ఏ పేరుతో వారి పెద్దలు గొప్పగా ఎదిగారో..! , ఏ పేరుతో ఏ రకమైనటువంటి ప్రభావం కల్గినదా అని అనుభవాలను పంచుకుంటారు.






అందంతో ముడి పెట్టి ,అందమైన పేరు అందరు కలిసి ఎంచుకుంటారు.

భారతీయ సంస్కృతిలో ఏ పేరు పెట్టినా ఆ పేరు వెనుకాలఉన్న దైవ శక్తి బలం వాళ్ళు వాళ్ళ పూర్వికుల ఆరాదించుకుని సముపార్జించుకున్నా దైవబలం . ఇవన్నీ కూడా ఆ బిడ్డ భవిష్యత్‌కు బలాన్ని చేకూరుస్తుంది.

ఉదా: శ్రీనివాసుడు అని పేరు పెట్టుకున్నప్పుడు ఆ కుటుంబంలో ఉన్న వారందరు ఏడు కొండలవాన్ని ప్రార్థించి సముపార్జించుకున్న బలం ఈ బిడ్డకు బలాన్ని ఇస్తుంది. కృష్ణయ్య అని పెట్టుకున్న పేరు ఆ కుటుంబంవారు ఎంత శ్రీ కృష్ణున్ని ఆరాధించారో ఆ బలం అంతా " కృష్ణయ్య" కు బలం చేకూరుస్తుంది.



ఆచార్యగారికి సుదర్శన్ నామం వారి తండ్రిగారు చేసుకున్న పూజలు , ప్రత్యేకించి శ్రీ కృష్ణాష్టమికి ప్రత్యేక వేడుకలు . ఈ రోజు వాటికి తోడుగా ఆచార్యగారు ప్రతిరోజు చేసుకుంటున్న శ్రీ సుదర్శన మహామంత్ర జపము . ఆయనకు అనంతమైన దైవ శక్తిని ఇస్తున్న స్వయ అనుభవము . వాస్తవంగా ఆచార్య వారి తాత , ముత్యాల వాసుదేవయ్య గారు ఆచార్య గారు పుట్టక పుట్టిన సంతానం జగతికి సేవ చేస్తు తరించాలని " జగత్ దాసు " పేరు పెట్టారు.



వారి ఆశీస్సులతో ఆచార్య గారు ఈ లీడ్ ఇండియా ఉధ్యమం ద్వారా భగవంతుడు జగత్ సేవ చేయించుకుంటున్నా

నరులు నారాయణ ప్రతి రూపాలు

# జోతీషం ఎంత వరకు నిజం అవుతుంది...?

జోతీష శాస్త్రము కూడా భారతీయ శాస్త్రాలల్లో ఒకటి మన పూర్వికులు వ్యక్తి జీవన విధానంలో , పంచాంగ శాస్తము కూడా ముఖ్యమైన పాత్ర పోషించేది. కాలంలో జరుగుతున్న తిథి వార నక్షత్రాలు, మాసాలు ,సంవత్సరాలు. వీటిన్నిటిని బట్టి, జన్మనక్షత్రాలనుబట్టి ముహుర్తాలు చేయవలసిన పనులను బట్టి నిర్ణయిస్తుంటాము. ఈ లెక్కలు చేసే జ్యోతీష్యన్ని బట్టి కూడా ఫలితాలు ఆదారపడి ఉంటాయి.

ఆచార్య గారి తండ్రి గారు గొప్పగా చదువక పోయిన మంచి చదువరి . సాధుసత్పురుషుల సహవాసంలో జోతీషం కూడా నేర్చుకున్నారు.



వారి మిత్రులైన జోతీష్యులు ఆచార్య గారు గొప్పగా చదువుతారని, నలుగురి మన్ననలను పొందుతారని , చక్కగా వృద్ధిలోకి వస్తారని వారంత వారి వారి దోరణిలో వివరాలను ఇచ్చారు. ఆచార్యగారి తండ్రిగారు అవన్ని విశ్లేశించి వారితో చర్చించి ఆచార్యగారి జాతకాన్ని సవివరంగా వ్రాశారు. దాదాపు వారు వ్రాసినట్లుగానే ఆయన జీవితంలో అన్ని జరిగినాయి .

ఆచార్య గారు కొన్ని ముఖ్యమైన వాటిని తండ్రి పెట్టిన ముహుర్తాల ఆధారంగా చేసే వారు. అంతేకాకుండా ఆచార్య వయసు 50సం.ల వరకు రాసి తరువాత ఒక గురువుగా మారతానని రాశారు. ఈవిషయాలు సరిగ్గా అలాగే జరిగింది.

ఆచార్యగారు తన 50వ ఏట పి.ఎచ్.డి హ్యుమెన్ వ్యాల్యూస్ అందుకున్నారు. అక్కడ నుండి ఆచార్య గారు వేసవి చేసే బాలభారతి కార్యక్రమాలు , లీడ్ ఇండియ కార్యక్రమాలుగా దేశవ్యాప్తంగా వెళ్ళినాయి. వివరాలు ముందు ముందు చూద్ధాం






# ఆపదల నుండి రక్షించేది ఎవరు..?

ఆచార్యగారి తాత ముత్యాల వాసుదేవయ్య గారు స్వర్గస్తులైన



వారి పదవ దశదిన సంస్కారానికి వారి తల్లిదండ్రులతో సహా మూసినది పరివాహ ప్రాంతం. శ్మసాన వాటికలో ఆచార్య తండ్రి గారు శాస్త్రోక్తంగా అస్తికలను మూసినదిలో కలుపుతున్న వేళ. బంధువులు గుంపులు గుంపులుగా కూర్చుని పలు విషయాలు చర్చించుకుంటున్నారు. బాలుడైన ఆచార్య గారిని తల్లిగారు ఎత్తుకుని, ఒక బావికి ఆనుకుని మాట్లాడుతు కూర్చున్నారు. ఆమెకు తెలియకుండా ఆచార్య గారు ఆమె బుజములపైకి ఎక్కి, చేదుడు బావి మధ్యలో ఉన్న గిలకను అందుకుని నవ్వుతు ఊగినారు ఆ సమయంలో ఆచార్యగారు బావి గిలకను వదిలినచో నేరుగా బావిలో పడే ప్రమాదం ఉండెను. అక్కడ ఉన్నవాళ్ళందరు



ఈ దృశ్యాన్ని చూసి భయక్రాంతులై, ఏ విధంగా రక్షించాలని ఆలోచించారు. ఆ సమయంలో ఒక అజ్ఞాత వ్యక్తి చప్పుడు చేయకుండా అమాంతం ఆచార్యగారిని వెనుక నుండి అమాంతము పట్టుకుని అమ్మకు అందించాడు. అమ్మకు ప్రాణం తిరిగి వచ్చినట్లు అనిపించింది.



" అమ్మా ..! పిల్లవానికి భగవంతుడు జలగంఢం తొలిగించాడు " అని అక్కడ ఉన్నవాళ్ళందరు అన్నారు.

2.ఆచార్య చిన్ని కృష్ణయ్య లా చిందులు వేస్తు, ఆటలు ఆడుతు, పాటలు పాడుతు, కొంటె చేష్ఠలు చేస్తు, కేరింతలు కొడుతుంటే ఆ వాడ అంతా ఆనంద హేళిలో మారు మ్రోగుతుండేది. ఆ వాడలో ప్రతివారు ఆచార్యగారిని



మా ఇంటికి రా మా ఇంటికి రా..! అని ఆహ్వానించి కబుర్లు చెప్పు ఆటలు ఆడుతూ ఉండేవారు. ఆచార్యగారు ఎక్కడ ఉన్నది అనేది ఎప్పుడు ప్రశ్ననే...?

ఒక రోజు ఆచార్య కుటుంబపై ఈర్ష కలిగిన వారి దగ్గరి బందువు ఎత్తుకు పోయారు. మూత్రం రాకుండా ఒక ఎలక్ట్రిక్ వైర్ చుట్టి, ఇంటిలో దింపి వెళ్ళిపోయాడు.

కొంత సేపటికి కడుపు ఉబ్బ , మూత్రం రాక శరీరం నల్లబడుతుండడం గమనించిన ఇంట్లోవారు ఆ ఎలక్ట్రిక్ వైర్ తీసే ప్రయత్నంచేశారు. కాని ఎవరు ఏమి చేయలేక అందరు ఆందోళన పడ్డారు. వాడంతా గుమ్ముగూడింది ఏమి చేయాలి..? ఎలా చేయాలి ..? అని ప్రశ్నించుకున్నారు వెంటనే జయశంకర్ ఎత్తుకుని అర్ధరాత్రి డా. వాగ్రే (ఎఫ్. ఆర్ .సి .ఎస్ లండన్) వారి వద్దకు అర్ధరాత్రి సమయంలో తీసుకువెళ్ళారు.



“వైద్యో నారాయణో హరి ” అన్నట్లు ఆయన జాగ్రత్తగా ఆ వైర్ కత్తిరించారు.ప్రమాదం నుండి బ్రతికించాడు.

ఈ విధంగా ప్రతి ప్రమాదం నుండి ఆచార్యగారి జీవితంలో భగవంతుడు ఎన్నో భయంకరమైన ప్రాణాపాయముల నుండి కాపాడినాడో ముందు ముందు చదువుతారు.

## బాల్య దశలో పడే జీవితపు పునాదులు



బాలలు ఏ విధమైన కుటుంబ వాతావరణంలో పెరుగుతారో , వాళ్ళ భవిష్యత్తు జీవితంలో ఆ విధంగా మారుతుంది. ఎక్కడ తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు భక్తి తత్పరతతో సాంప్రదాయబద్ధంగా ఉంటారో, వారి పిల్లలు భక్తి పరులై సజ్జనులవుతారు . ఎవరైతే ప్రేమ పూర్వక వాతావరణంలో ఉంటారో, పరస్పరం ఏ మర్యాదలతో సహజీవనం చేస్తారో, పిల్లలు పెద్ద అయ్యాక ఆ మర్యాదలు కొనసాగిస్తారు. మరియు ప్రేమ పూర్వకంగా జీవిస్తారు . ఏ తల్లి దండ్రులు పిల్లల ముందు విమర్శించుకుంటారో ..!అమర్యాదగా ప్రవర్తిస్తారో..! ఆ ఇంటి పిల్లలు విమర్శకులౌతారు, పోరాట బాటన పడతారు. ఏ పిల్లలను తల్లిదండ్రులు గారాబించి వాళ్ళు ఏమి కష్టపడకుండా అన్ని వారికి సమకూరుస్తారో ..! వాళ్ళు పెద్ద అయిన తరువాత వారి పని వారు చేసుకోలేక ఇతరులపై ఆధారపడుతారు . అసమర్థులుగా మారడానికి అవకాశం ఉంటుంది.



ఏ పిల్లలైతే చిన్న నాటి నుండి ప్రొద్దున్నే నిద్రలేచి కష్టించి పని చేసుకుంటారో వారు జీవితంలో ఏ పోటినైనా ఎదుర్కొని విజయం సాధించగల్గుతారు.

## 1. భగవత్ గీత అన్వేషణ

ఆచార్య తండ్రిగారు ఆచార్యగారిని తెల్లవారు ఝామున నిద్రలేపేవారు. రాత్రి నానబెట్టిన బాధం పలుకులను, సాన పీటపైన పాలుగా మార్చి ఇచ్చేవారు. శాలిబండ నుండి నాల్ దర్వాజ వరకు 1.5 కి.మి రన్నింగ్ చేయించేవారు. అక్కడ హనుమంతరావు హింది పండిత్గారి



దగ్గర భగవత్‌గీత నేర్పించేవారు. ఇద్దరూ మళ్ళీ పరుగెత్తుతు ఇంటికి వచ్చే వారు. పాలు గ్రుడ్లు త్రాగే వారు.




ఆచార్య తండ్రిగారు యాదవ సంఘం వారికి నిరంతరం సేవ చేసేవారు. ప్రతి శ్రీ కృష్ణ జన్మాష్ఠమి వేడుకలల్లో ఆచార్యగారితో గీతా శ్లోకాలు చదివించేవారు. ఉపన్యాసాలు ఇప్పించేవారు. తరువాత ఆచార్యగారు గీత యజ్ఞములలో పాల్గొనే వారు. చిన్మయ యువకేంద్రమునకు అధ్యక్ష్యునిగా ఎదిగారు. స్వామిజీకి అత్యంత ప్రీతిపాత్రుడైనారు. గీత వారి జీవితంలో సత్య అన్వేషణ గా మారింది.

## 2. పరిశీలనాతత్వం

ఆచార్యగారు ప్రతి ఆదివారం వారి తల్లిగారి దగ్గర అణాపైసలు అడిగి అద్దెకు చిన్న సైకిల్ తీసుకుని శాలిబండ నుండి ఈధి బజార్ సుమారు 4–5 కి.మి సైకిల్ త్రొక్కి మేనత్త పెంటమ్మ గారి దగ్గరకు వెళ్ళే వారు.



ఆమె వారికి ప్రేమతో ప్రత్యేక వంటకాలు చేసి తినిపించి, కావలసిన వన్ని ఇప్పించి పంపించేది ఇలా ప్రతి ఆదివారం సాగే ఈ ప్రయాణంలో వచ్చేటప్పుడు పోయేటప్పుడు కొత్తదారులు అన్వేషించాలి అని ఒక కుతుహలం కలిగి ఒక దాని తరువాత ఒకటి పాతపట్నంలో ఉన్న వీధులన్ని గాలించారు. మరి కొద్ది రోజుల్లోనే కొత్తపట్నం లోని వాడలనన్ని తిరిగారు. ఈ కొత్త వీధులను అన్వేషించే కుతుహులం, జీవితంలో ప్రతి దాన్ని పరిశీలించే తత్వంగా మారింది.

## 3. మొట్ట మొదటి ఆధాయం జీవితానికొక అనుభూతి.

జీవితంలో మొట్టమొదటి సారి జరిగే ఉద్యోగం, సంపాదన , వివాహం,ప్రయాణం ఇలా అన్ని జీవితంలో మధురస్మృతులుగా మిగిలిపోతాయి.



ఆచార్య వెంకట్రావ్ మెమోరియల్ హైస్కూల్ లో 5వ తరగతి చదువుతున్నప్పుడు, ఒక రోజు వారి స్కూల్ ఫ్యీజ్ కట్టే విషయంలో వారి అమ్మ నాన్న వాదించుకున్నారు.
ఆ దృశ్యం ఆచార్యగారి హృదయాన్ని కదిలించింది.ఆచార్య వాళ్ళు మళ్ళీ ఆ విధంగా తగువులాడకుండా ఉండాలంటే ఏమి చేయాలని ఆలోచించారు . వెంటనే వారి వాడలో హనుమంతు అనే 3వ తరగతి అబ్బాయికి ట్యూషన్ చెప్పడానికి కుదుర్చుకున్నారు .



మరుసటి నెల నుండి వారి ఫీజ్ వారే కట్టుకున్నా
అప్పటి నుండి మొదలు పెట్టిన ట్యూషన్స్ దాదాపు 25 సంవత్సరాలు బి.కాం స్టూడెంట్స్ వరకు టూషన్ చెప్పారు . దీనితో బోధించే ప్రవృత్తి వారి జీవన ప్రవృత్తిగా మారింది .

### చిన్ననాటి కష్టాలు జీవిత లక్ష్యాలు



ఆచార్యగారు ఏ కష్టాన్నైనా ఎదుర్కొనే ధైర్య సాహసాలను పెంపొందించడానికి ఆత్మ రక్షణకు కృష్ణ పహిల్వాన్ దగ్గర కర్రసాము కత్తి సాము నేర్చుకున్నారు.
అవి వారి జీవితంలో ఎన్నో సందర్భాలలో ఎదుర్కోవడానికి ఉపయోగపడినవి.



వారి ఇంటికి ప్రక్క వారి ఇంటి మధ్యన మెయిన్ రోడ్డును ఆనుకుని 29 గజాల ప్రభుత్వ స్థలమును వారి తండ్రి గారు మున్సిపాల్టి నుండి కొన్నారు .
ఆ స్థలంలో ఇల్లు కట్టడానికి పర్మిషన్ తీసుకుని కడుతుంటే , ప్రక్కవారు ఈ స్థలం ఒక మతస్తులకు చెందినదని ఆ మతస్తుల చేత ప్రతి సారి సమస్య సృష్టిస్తుండేవారు.

ఈ సమస్యను దాదాపు 10సం. లుగా బరిస్తు వచ్చారు.
ఆచార్యగారు పెద్ద అయిన తరువాత , ఉద్యోగం రాగానే .
ఈ సమస్యను ఒక లక్ష్యంగా తీసుకుని ,
ప్రభుత్వ అనుమతి తీసుకుని , మిత్రుల సహాయంతో
రాష్ట్ర పోలీస్ ఉన్నత అధికారులతో ముందే విషయం
వివరించి సహాయం సిద్ధం చేసుకున్నారు.
దానికి తోడుగా వారి సన్నిహిత స్నేహితులతో



ఎట్టి పరిస్థితులలో ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి తయారై నిర్మాణం
ప్రారంభించారు. యధాతదంగా ప్రక్క ఇంటివాడు గోల చేయడం ప్రారంభించారు.



ప్రాంతీయ ఎం.ఎల్.ఎ మరియు ఎం.పి
40-50 మందితో వచ్చి నిర్మాణాన్ని ఆపడానికి
ప్రయత్నం చేశారు. లోకల్ పోలీస్ కూడా
ఆ
ఆదేశించింది. ససేమిరా ఆపనని తేల్చి చెప్పారు .
ఆచార్యగారు అనుమతి పత్రాన్ని చూపించారు
.పథకం ప్రకారం రాష్ట్ర ఉన్నత పోలీస్ అధికారులు, లోకల్ పోలీసులకు చెప్పారు.
రక్షణ కొరకు ఒక బెటాలియన్ పోలీసులను నిర్మాణం పూర్తి అయ్యే వరకు అక్కడే ఉంచారు. అప్పటి నుండి ఆచార్యగారికి ఆ ప్రాంతంలో ఒక గుర్తింపు వచ్చింది.

## భయమే ఒక పెనుభూతం దాని తొలగింపే ఒక అద్భుతం



లెక్కలంటే ఆచార్యగారికి తెగని భూతం.
ఎప్పుడు రెండంకెల కంటే ఎక్కువ మార్కులు
వచ్చేవి కావు. లెక్కల తరగతి రాగానే భయంతో
బల్లల క్రింద దాక్కునే వారు.
7వ తరగతి పాస్ అయి 8వ తరగతిలోకి
అడుగు పెట్టగానే లెక్కల మాస్టర్
శ్రీ వి.వి రమణారావు గారు పరిస్థితి మొత్తం గమనించారు .
బడి తరువాత ప్రతి రోజు తనతో పాటు ఆచార్యగారిని తన ఇంటికి తీసుకెళ్ళేవాడు .
ఇంటికి వెళ్ళగానే వారి భార్య మంచి మంచి ఉపహారం ఇచ్చేవారు.




ఆ తరువాత మాస్టర్‌గారు తన ప్రక్కన
కూర్చోబెట్టుకుని కూడికలు ,
గుణకారాలు భాగాహారాలు నేర్పించారు .
ఆచార్యగారిలో భయాన్ని తొలిగించారు
బాగా అభ్యాసం చేయించి ఆసక్తిని,
అద్భుతమైన పిపాసను పెంచారు.ఆ తరువాత ఆచార్యగారు నూటికి నూరు మార్కులు తెచ్చుకోవడం నాలుగు అంకెలలో ఉండే లెక్కలను ఏక కాలంలోకూడే అద్భుత ప్రతిభ పెరుగుటకు కారకుడైయ్యాడు. జీవితంలో మరిచిపోలేని మాస్టర్ ఆయ్యాడు .

**అనుకున్నది జరగకపోతే ఆలోచన పని చేయదు.**




ఆచార్యగారు 1965లో హైయర్ సెకండరీ తనతో పాటు చదివే 12 మంది మిత్రులకు ట్యూషన్స్ చెప్పారు. తెల్లవారి లెక్కల పరీక్షకు సిద్ధం అవుతుండగా రాత్రి 12 గం .
ఒక మిత్రుడు పేపర్ అందించి నగరంలో రేపటి లెక్కల పేపర్ లీక్ అయ్యింది ఇదిగో ఇదే ఈ పేపర్ వస్తుంది అని పేపర్ ఇచ్చి వెళ్ళాడు . ఇక అన్ని మానేసి , ఆ పేపర్ వారందరి చేత చేయించారు.




ఈలోపు రాత్రి 2గం మరో మిత్రుడు
మరో పేపర్ లీక్ అయ్యిందని ఇంకొక పేపర్ వస్తుందని
ఇచ్చి వెళ్ళాడు. కథ మళ్ళీ మొదటికి వచ్చింది.
ఇంకా ఆ పేపర్‌ని పట్టుకుని ,
ఉ.7గం .వరకు కుస్తీ పట్టారు. తాయారై ఉ.9 గం .
పరీక్ష హాల్‌కి వెళ్ళారు. ప్రశ్నా పత్రం చూసి చదివే సరికి ఒక్కటి రాలేదు . అన్ని ప్రశ్నలు కొత్తగున్నాయి. ఏ ప్రశ్న అర్థంకాక ఆలోచన పని చేయక భయము కమ్ముకుని వళ్ళంత



చమట పుట్టింది. నిస్సహాయ స్థితిలో బల్లపైనే ఒరిగిపోయారు.
సమయం గడిచిపోతుంది.



ఇంతలో వారి హిందీ మాస్టర్
పి. సుబ్బారావు గారు
ఇన్వీజ్‌లేషన్‌కి వచ్చారు .ఆచార్యగారిని తట్టి లేపారు. వారికి పరిస్థితి అంతా వివరించారు. అప్పుడు ఆయన "ఆబ్ జెక్టుటైప్‌లో సహాయం చేస్తాను,



ధైర్యం తెచ్చుకుని మళ్ళీ ఒక్క సారి చదువు , చేయగలిగినంతా చేయ్యి "అని ధైర్యాన్ని ఇచ్చారు. మెల్లిగా లేచి ఒక్కొక్క ప్రశ్నను తిరిగి చదివి అర్థం చేసుకున్నారు. ఆచార్యగారు లెక్కలు చేయడం మొదలు పెట్టాను . సమయం అయిపోయే సరికి చేయవలిసి ఆరు ప్రశ్నలే కాదు మొత్తం 9 ప్రశ్నలకు జవాబులు రాశారు . ప్రశ్నా పత్రంలో ఉన్న తప్పులను ప్రత్యేకంగా గుర్తించారు. వారి దగ్గర చదివిన 12 మందిలో 10 మంది పాస్ అయినారు.

## పట్టుదలతో పరిశ్రమిస్తే అసాధ్య ఏది లేదు



ఆచార్య అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో తరగతి బాలురలో అభివృద్ధి చెందినవారితో స్నేహం చేసే వారు, వారి కుటుంబ సభ్యునిగా మారే వారు. కాని వారు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటే మాట్లాడలేక కొన్ని సార్లు పది మందిలో పలచదనం అనుభవించే వారు , ఎలాగైనా పట్టు బట్టి ఇంగీష్ నేర్చుకోవాలి అనుకున్నారు .




1965లో హెచ్.ఎస్ . సి పబ్లిక్ పరిక్ష రాయగానే వేసవి సెలవులల్లో మే. జూన్ రెండు మాసాలు ప్రతి రోజు ఉ.8గ, నుండి రాత్రి 8గ. వరకు లంచ్ విరామం తప్ప భారత్ గుణవర్ధక సంస్థ శాలిబండ గ్రంథాలయంకు వెళ్ళే వారు . రవింద్రనాద్ ఠాగుర్ రాసిన " గీతాంజలీ " అనే పుస్తకానికి నోబుల్ బహుమతి ఎలా వచ్చింది దాన్నే చదవాలి అని ప్రారంభించారు.




దాని ఉన్నతమైన ఆంగ్ల పదాల భావము అర్థమైయ్యేది కాదు , అక్కడే డిక్షనరి ( నిఘంటువు ) తీసుకుని రాని ప్రతి ప్రతిపధానాకి స్పెల్లింగ్ నేర్చుకుంటు రాసుకుంటు అర్థం చేసుకునే వారు. రాత్రి ఇంటికి వచ్చి ప్రతి పదానికి ఐదు వాక్యాలు రాసేవారు.




ఈ విధంగా ఠాగూర్ రాసిన పోస్టాఫీస్ , రెక్ , గార్డెనర్ ఇత్యాది పుస్తకములు చదివి ఠాగూర్ ప్రభోదించినట్లు " వేర్ దా మైండ్ ఈస్ విత్ అవుట్ పియర్ అండ్ దీ హెడ్ ఇస్ హెల్డ హై" ఎక్కడ మనసులో నుండి భయం తొలిగిపోతుందో అక్కడ తల గర్వంగా ఎత్తుకుని తిరగగలుగుతాం.ఆ సిద్ధాంతమే ఆచార్య జీవితాన్ని నడిపిస్తున్న అంతరంగ రహశ్యం .



## గ్రామాలనుండి నేర్చుకున్న పాఠాలు


A Village in India

ఆచార్యగారు ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో వారి అమ్మమ్మ గారి గ్రామము కొంగర రావిర్యాల కు వెళ్లడం అలవాటుగా మారింది. ప్రొద్దున లేవగానే వారి బావ మరిది సత్తయ్యగారితో మేకలు, గొర్రెలు కాయడానికి చెట్లు గుట్టలతో కూడిన అడవులకి వెళ్ళేవారు . వాళ్ళందరికి ఆచార్యగారు ఒక ఆకర్షణ .



ఒక రోజు ఆచార్యగారికి మిట్టమధ్యాహ్నము దాహం వేసింది .ఆ గుట్ట చుట్టు ప్రక్కల్లో నీళ్ళు ఎక్కడా కనిపించలేదు. ఒక చోట నాచుతో కూడిన నీళ్ళ గుంత ఒకటి కనిపించింది. ఆ నీళ్ళే త్రాగాలి మరే మార్గం లేదు అని వారి బావమరిది అంటారు. అవి అనారోగ్యంతో జబ్బులు కలిగిస్తాయి నేను త్రాగను అన్నారు . రెండు గంటలు ఆగారు కాని మరే మార్గము కనిపించలేదు. వారి బావ మరిది బ్రతిమిలాడారు .



ఏమి కాదు నేను చెసినట్లు చేయ్యి అన్నాడు సత్తయ్య భుజము మీద ఉన్న టవల్ తీసి ఆ నీళ్ళపైన వేసి నోటితో నీళ్ళను పీల్చి త్రాగుతున్నాడు . ఆచార్యగారు చాల సేపు ఆలోచన చేశారు, ప్రతిఘటించారు. కాని తప్పని సరై అలాగే చేశారు .ఈ విధంగా ఆచార్యగారు గొర్రెల కాపరులతోపాటు నీళ్ళు త్రాగారు, గొర్రులు మేకలు కాసారు. గ్రామీణ వాతావరణాన్ని బాగా అర్ధం చేసుకున్నారు.

నీటిని వృధా చేయకండి..!



ఆచార్య గారు వ్యవసాయం చేసారు. బావిలో నీళ్ళు త్రాగే బొక్కెనలు లాగారు. నాగళ్ళతో భూమిని దున్ని విత్తనాలు వేశారు. నీటిని పంటకు పంపించే సాగుబాటు నేర్చుకున్నారు. పంట పండించిన తరువాత కోతలు కోయడం, ధాన్యం వేరుచేసి ఆ ధాన్యాన్ని బస్తాలల్లో నింపి మిల్లుకు పంపించి అక్కడ వాటిని బియ్యం చేసే పద్ధతి, కూరగాయలు కోసి రైతుబజారుల్లో అమ్మే పద్ధతంతా కూడా ఒక మరువలేని విజ్ఞాన గని. ఇతంతా ఆచార్యగారు వారి సతీమణి పద్మావతితో కలిసి 10సం.లు లీడ్ ఇండియా భారతరత్నాస్ స్కూల్ పెట్టక ముందు ఆ స్థలంలో కొద్ది పాటి వ్యవసాయం చేయడానికి ఉపయోగపడినది. కూలీల ఇక్కట్లు రైతుల బాధలు స్వయంగా చూశారు



కాబట్టి వారి స్థితిగతులు అర్థం చేసుకుని వారికి చేయగలిగినది చేసే లక్ష్యం వారి వెంట ఉంది.

# స్నేహితుల సహవాసంలో వాళ్ళు వీళ్ళు అవుతారు , వీళ్ళు వాళ్ళు అవుతారు .



ఆచార్యత్ ఫాదం దత్తం
ఫాదం స్వమే ధయాత్
ఫాదం సహ బ్రహ్మచారణచ
ఫాదం కాలం క్రమేణచ

అన్న వేద వాక్కుని బట్టి
జ్ఞానం పొందుటకు 4 రకాలు




1. ఆచార్యత్ ఫాదం దత్తం ఆచార్యులు (టీచర్లు) ద్వారా 25% జ్ఞానం వస్తుంది.



2. ఫాదం స్వమే దయాత్ సొంతంగా ఆలోచన చేయడం ద్వారా 25% జ్ఞానం వస్తుంది.



3.పాదం సహ బహ్మచారణచ , (సమకాలీనులతో) స్నేహితుల సహవాసంతో ... తోటి వారి ప్రభావంతో 25% జ్ఞానం వస్తుంది.




4.పాదం 25% ఫాదం కాలం క్రమేణచ కాలం ద్వారా 25% జ్ఞానం వస్తుంది.



ఈ విధముగా స్నేహితులు సమాకాలీకుల ప్రభావం మనుషులను మారుస్తుంది. అలవాట్లు ప్రవృత్తులను గుణగణాలను మారుస్తుంది.




ఆచార్యగారు వేసవి సెలవుల్లో
వారి అమ్మమ్మగారి గ్రామానికి వెళ్ళి నప్పుడు
ఇంకా గొర్రె కాపురులందరు చుట్టలు,
బీడీలు త్రాగేవారు. ఒకరి ఎంగిలి ఒకరు
పంచుకునే వారు. వాటితో
అనేక ప్రయోగాలు చేసే వారు . వారు ఆచార్యగారిని భలవంత పెట్టారు. సరదాగా ఇది ఎలా ఉంటుందో చూద్దాం అని ఆచార్యగారు బీడీలు త్రాగారు. ఆ విధంగా వాళ్ళతో ఉన్నన్నాళ్ళు రోజుకు రెండు మూడుసార్లు త్రాగేవారు .



ఆచార్యగారు హైద్రాబాద్ వచ్చిన తరువాత
ఆ అలవాటు ప్రకారం ఒక రోజు మరుగుదొడొడ్లో
కూర్చుని త్రాగారు దానికి పై కప్పు సగమే ఉండటంతో
వరండాలో కూర్చున్న వారి నాన్నగారు పొగను
గమనించారు. బయిటకు వచ్చిన తరువాత సిగిరెట్ త్రాగావా ..? అని అడిగారు. ఆచార్యగారు త్రాగలేదు అని అబద్ధం చెప్పారు. రెండు మూడు సార్లు అడిగినా అదే సమాధానం చెప్పారు.



వారి నాన్నగారు మరుగుదొడ్లోకి వెళ్ళి అక్కడ
పారవేసిన సిగరెట్ ముక్కను చూశారు.
దగ్గరకు పిలిచి హా...అని గాలి ఊదమన్నారు.
ఆచార్యగారు మళ్ళీ అదే సమాధానం చెప్పారు .
కోపం వచ్చిన తండ్రి తలుపులు బిగించి , బెల్టు తీసుకుని సత్యం చెప్పే వరకు కొట్టారు. అది వారి నాన్న గారు కొట్టిన ఏకైక సంఘటన .అది వారి జీవితాన్ని మార్చివేసింది. సత్యం శాశ్వతంగా నాటుకుంది.






శిక్షలేకుంటే శిక్షణీలేదు .

## దుర్బుద్దులు దుర్వసనములు మనిషిని పతనం చేస్తాయి.



మనిషి మనసు ఆకర్షణకు లోనైన తరువాత అనుభవించాలి అని అనిపిస్తుంది ఒక సారి అనుభవించిన తరువాత తిరిగి తిరిగి అనుభవించడం వల్ల ఆ అలవాటు వ్యసనంగా మారుతుంది. అటువంటి వ్యసనాలను మనిషి గ్రహించి, నిగ్రహించుకుని వాటిని విడిచి పెట్టగలిగినట్లైతే బాగుపడతారు . వాటిని విడిచి పెట్టక పోతే అవి మనిషిపై సవారి చేసి పతనం చేస్తాయి. మద్యపానం, ధూమపానం, వ్యభిచారం, జూదము ఈనాడు ఇవన్ని ఒక ఎత్తు అయితే ఈనాడు పిల్లలు మొబైల్ ద్వారా ఇంటర్నెట్ ద్వారా పబ్బుల ద్వారా ఇత్యాది అనేక రకాలైన వ్యసనాలు శారీరకంగా, మానసికంగా తెలియకుండా భవిష్యత్ని పతనం చేస్తున్నవి జాగ్రత్త తస్మాత్ జాగ్రత్త .



ఆచార్యగారు ఒక పేద కుటుంబంలో పుట్టి కష్టాలను గమనిస్తు అభివృద్ధి చెంది వాటిని అదిగమించాలనే లక్ష్యంతో తన కంటే అభివృద్ధి చెందిన వాళ్ళు , దనికులు, ప్రసిద్ధి గాంచిన వారితో స్నేహం చేసే వారు.

ఆచార్యగారి మిత్రుడొకరు చాల ధనికుడు. ఆరోజుల్లో రోజుకు 100రూ. అతడి రోజువారి ఖర్చులకని వాళ్ళ నాన్న ఇచ్చేవాడు . అవి తీసుకుని మనసుకి నచ్చిన



హొటల్లో మనసుకి నచ్చిన తిండ్లు తినే వారు. సినిమాలు చూసేవారు. గుర్రాల రేసులకు వెళ్ళే వారు. జూదం ఆడేవారు. మద్యం త్రాగే వారు కాని వ్యభిచారానికి మాత్రం దూరంగా ఉండేవారు. వీటన్నిటికి వారి మిత్రునికి ఆచార్యగారే కార్యదర్శి, కోశాధికారి, నమ్మిన బంటు .



మిత్రుడు ఏమి చెబితే అది చేసే వారు.
సాయంకాలం లెక్కలు ఇచ్చేవారు.
ఈ విధంగా ఆచార్యగారు జీవితంలో 3సం.లు ప్రపంచంలో ఉన్న బోగభాగ్యాల రుచి చూశారు .



ఒకరోజు ఆచార్యగారి ఇంట్లో ఎవ్వరులేరు .
ఇక ఇద్దరు మిత్రులు గొర్రె మాంసం,
పంది మాంసం , కోడి మాంసం, చేపలు,
రొయ్యలు పకోడి , కారా, బీరు,
బ్రాంది, విస్కీ అన్ని ఆశ కొద్ది తెచ్చుకుని
మధ్యాహ్ననికి ఇల్లు చేరుకున్నారు . ఒక ప్రక్క వండుతున్నారు, తింటున్నారు,
త్రాగుతున్నారు. కాక్ టైల్ ప్రయోగం బీరు బ్రాంది విస్కీ కలిపి త్రాగారు .



కొద్ది సమయం తరువాత మత్తులోకి
వెళ్ళారు, అయినా త్రాగుతూనే ఉన్నారు.
తింటున్నారు. స్టౌవ్ పైన ఉడికేవి ఉడుకుతూనే
ఉన్నాయి. ఇద్దరు స్పృహ తప్పి పడిపోయారు.
అర్ధరాత్రి ఆచార్యగారికి మెలుకువ వచ్చింది , తలుపులు తెరిచి ఉన్నాయి.
స్నేహితుడు కనిపించలేదు . చూసి మళ్ళీ పడుకున్నారు.



తెల్లవారి ఉదయం 9గం.
ఆచార్యగారి తల్లిగారు ఊరి నుండి వచ్చారు.
ఏమిటి పరిస్థితి, ఏమిటి ఇవన్ని .?
అని ఆచార్యగారిని నిల దీసింది .
వారు ఉన్నది ఉన్నట్లు సత్యం చెప్పాను . వారి అమ్మపై తనపై ఒట్టు వేసి మళ్ళీ త్రాగుడు
జోలికి వెళ్ళొద్దు ఇది మనిషి సంసారాలను పతనం చేస్తుంది అని ఆచార్యగారితో ప్రతిజ్ఞ
చేయించింది. ఆచార్యగారు ఆనాటి నుండి ఇక ఆ దుర్వెసనాలన్నిటి కి స్వస్తి చెప్పారు.
బాగు పడ్డారు.



కాని వారి స్నేహితుడు మాత్రం ఎంత చెప్పినా మధుపానం
మానేయలేదు. పెండ్లి అయినా పిల్లలు పుట్టినా , ఆ
అలవాటు పెరుగుతు పోయింది కాని తరగలేదు.
కుటుంబ సభ్యులదగ్గర, మిత్రుల దగ్గర డబ్బులు
అడిగేవాడు త్రాగేవాడు . తోటి వారు అందరు గ్రహించి మానేసినాక కూడా అతను
బిక్షమడిగి త్రాగేవాడు, త్రాగి రోడ్లవెంట పడిపోయేవాడు . ఆ విధంగా ఒక సారి
తిరుపతిలో పడిపోయిన విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది . ఆయన్ని ఇంటికి
తీసుకొచ్చి ఆచార్యగారి పిలిచారు.

మీ చిన్ననాటి స్నేహితున్ని మీరు ఎలాగైనా ఈ దుర్వెసనాల నుండి దూరం చేయండి అని అడిగాడు .ఆచార్యగారు ఆ స్థితిలో ఉన్న మిత్రునికి అన్ని విధాల నచ్చ చెప్పి " శ్రీరామ రక్ష మంత్రోపదేశం " చేసి , 21రోజులు దీక్ష ఇచ్చారు. భగవంతుని దయ వలన అప్పటి నుండి ఆ మిత్రుడు దుర్వెసనాలు అన్నిటిని శాశ్వతంగా వదిలేశారు. కుటుంబాన్ని చక్కగా అభివృది చేశారు. వారంత ఇప్పుడు ఆనందంగా ఉన్నారు..



## పరిస్థితే పరిష్కారం చేస్తుంది - సమర్ధతను పెంచుతుంది.

ఏ సమస్యకైన కాలం పరిష్కారం చేస్తుంది. అలాగని చేయకుండా కూర్చుంటే ఏమి చేయలేము. చేస్తేనే సమర్థత వస్తుంది, ధైర్యం పెరుగుతుంది. చేసేటప్పుడు ఒకే పద్ధతిలో చేయకుండ భిన్నంగా ఆలోచన చేసి, భిన్నంగా చేస్తేనే సత్ఫాలితాలు తొందరగా వస్తాయి. ఆ అనుభవము ఆభివృద్ధికి దారి తీస్తుంది.



నగరంలో ఆచార్యగారి మిత్రులందరు డబ్బులు కట్టి స్విమ్మింగ్పూల్లకు పోయి నెలల కొద్ది ఈత నేర్చేవారు. ఆచార్యగారి దగ్గర డబ్బులు లేవు కాని ఎలాగైనా నేర్చుకోవాలనే కుతుహలం ఉండేది .

ఆచార్యగారు ఎండాకాలం సెలవుల్లో ఊరికి వెళ్ళి నప్పుడు ఒక రోజు బావి గడ్డపై నిల్చున్నారు. వెనుక నుండి వారి అన్న మల్లన్న గారు వచ్చి బావిలోకి త్రోసేసారు. వెనుక ఆయన కూడా దూకారు. ఆచార్యగారికి ఈతరాక కొట్టుమిట్టాడుతు ప్రాణబయం మునుగుతు, ఈదుతున్నంతసేపు చూశాడు .



తరువాత నడుం పట్టుకుని వడ్డుకు తీసుకెళ్ళి కాళ్ళు చేతులు ఆడించమని చూపించాడు . నడుంకి నీటిలో మునగని ఒక తాటిబోదు ను కట్టి తాను తోడుగా ఉంటూ ఆచార్యగారిని ఈదమన్నారు. పైకి తీసుకెళ్ళి మళ్ళా దూకించాడు. ఈ విధంగా చేసి, నాలుగురోజుల్లో నే ఈత నేర్పించారు. ఈ ధైర్యంతో జూ పార్కు దగ్గర ఉన్న మీర్ ఆలం ట్యాంక్ ఈత పోటిలో విజేతగా నిలిచారు.



50 అడుగుల ఎత్తు నుండి అవలీలగా దూకే ధైర్యం వచ్చింది.

కాని వారి మిత్రులు స్విమ్మింగ్ ఫూల్ ఈత నేర్చుకున్నరు ఈదుతారే కాని కొన్ని అడుగుల ఎత్తు నుంచి దూకే ధైర్యం లేదు. ఈ ఈత ద్వారా ఆచార్యగారు అనేక జీవిత పాఠలు నేర్చుకున్నాను.వారి దగ్గర పని చేసే వారికి ఈ పని రాదు అంటే బావిలోకి త్రోసివేసినట్లు పనిలో త్రోసివేస్తాను . ఈత నేర్చినట్లు వారు పని నేరుస్తారు . ఇది మేనేజ్‌మెంట్‌లో ఒక గొప్ప టెక్నిక్ గా వాడతారు.

## సాహసం సంస్మరణీయం

జీవితంలో ఎవరు ఎన్ని రంగాలలో ప్రయాణాలు, వ్యాపారాలు , క్రీడలు , ఏ రంగమైనా ఎవరు ఎంత సాహస కృత్యాలు చేస్తారో వారి వ్యక్తిత్వాలు వికసిస్తాయి. “ ధైర్యే సాహసేలక్ష్మి ” అన్నట్లు అవి శాశ్వతంగా తలచుకునే అంత మధుర స్మృతులుగా మిగిలిపోతాయి.



ఆచార్యగారు కొంతమంది మిత్రులతో 1967లో ప్రిన్స్ క్రికెట్ క్లబ్‌ను స్థాపించారు. క్రికెట్టే జీవితం అన్నట్లు బాగా ప్రాక్టీస్ చేసి కాంపిటెషన్‌కి వెళ్ళే వారు .

ఉస్మానియా యూనివర్సీటి ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ లో వారు సిటి కళాశాలకు ఆడుతు టీం క్లిష్ఠ పరిస్థితిలో ఉన్న దాన్ని రక్షించుటకు ఒపినింగ్ బ్యాట్స్ మెన్‌గా వెళ్ళి , నాట్ అవుట్ బ్యాట్స్ మ్యాన్‌గా తిరిగి వచ్చారు. 106 బంతులలో 36 పరుగులు చేశారు. అయినా వారి జట్టు ఒడిపోయింది. కాని ఆచార్యగారు జీవితంలో గెలిచారు.

ఎందుకనగా ఈ క్రికెట్ ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా , ఇండియన్ ఆడిట్ అండ్ ఎకౌంట్స్ (పి అండ్ టి ) డిపార్టుమెంటులో ఉద్యోగం దొరకుటకు ఉపకరించింది.

1968లో ఆచార్యగారు హైదారాభాద్ ఎల్.బి స్టేడియంలో భారత్ మరియు న్యూజల్యాండ్ ఆట చూద్దామని కొందరు మిత్రులతో కలిసి వెళ్ళారు.కాని టికెట్లు లభించలేదు . అయినా ఎలాగైనా తప్పక చూడాలని ప్రతి ప్రవేశ ద్వారం చుట్టు తిరిగారు.



ముఖ్య ప్రవేశ ద్వారం వద్ద వేగంగా రెండు కార్లు దూసుకు వచ్చాయి. కార్లు ఆగగానే సెక్యూరిటి సిబ్బంది హడావడిగా ద్వారాలన్ని తెరిచేశారు. అదే అదునుగా సాహసంతో ఆచార్యగారు వాళ్ళ మధ్య కలిసిపోయి , లోపలికి ప్రవేశించారు . వాళ్ళతో పాటు వెళ్ళారు. వాళ్ళతో పాటే కూర్చున్నారు , వాళ్ళు ఏమి తింటే అది తిన్నారు. వాళ్ళు ఎలా తింటే అలా తినడం నేర్చుకున్నారు. వాళ్ళంతా హైదారాబాద్ అసోసియేషన్ సభ్యులని తెలుసుకున్నారు.వాళ్ళందరు సాయంకాలం వెళ్ళిపోయినా, డ్రసింగ్ రూంలో ఉన్న



నవాబ్ పటోడి , ఎం.ఎల్ జయసింహా , కార్ సాన్ ఘావరీ , ఏక్ నాద్ సోర్కర్ వీళ్ళతో కలిశారు . వాళ్ళ ఆటోగ్రాఫ్‌లు పొందారు. ఈ రోజుకు ఆ సాహసకృత్యం వారి జీవితంలో ఒక సంస్మరణీయం .

## రెసిడెన్సియల్ శిక్షణా శిభిరాలు పిల్లలను మారుస్తాయి

ఆచార్యగారు హైస్కూలో చదువుతున్నప్పుడు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారం రోజుల శిక్షణపొందారు .అడవిలో ఉండటానికి గుడిసెలు వేసుకోవాలి , వారి తిండిని వారే తయారు చేసుకోవాలి. ఈ విధంగా ఎవరి పనులు వారే చేసుకోవాలి. ఈ శిభిరంలో ట్రెజర్ హంట్‌లో దాచిన సొమ్మును అనేక గుర్తుల ద్వారా రహస్యాన్ని కనిపెట్టడం . మరియు అనేక రకాలైన సాహస కృత్యాలు చేయించారు. వీటి ద్వారా కొత్త వారితో స్నేహితం చేయడం, తోటి వారిని అర్థం చేసుకుని సర్ధుకుపోవడం బాగా నేర్చుకున్నాను. ఈ రోజుకి కూడా ఆచార్యగారిని ఎక్కడ వేసిన సర్దుకుపోయే తత్వాన్ని ఆనాటి శిభిరం అందించింది.

BHARAT SCOUT & GUIDE

ఆ రెసిడెన్సియల్ క్యాంప్స్ చిన్మయ ఆధ్యాత్మిక శిభిరములకు ఆచార్యగారిని ప్రేరేపించినాయి .



అక్కడ స్వామి చిన్నయానందతో పాటు డా. వి కేసరి హనుమాన్ డా. యోగాచార్య సీతారామయ్య , డా. సత్యమూర్తి, డా. ఆనంద ప్రభు లాంటి గురువుల సన్నిధిన ఆధ్యాత్మిక బీజములు బలోపేతములైనవి, గొప్ప అనుభవలను ఇచ్చినవి . తరువాతి కాలం లో బాల భారతి శిక్షణా శిభిరములకు మూలమైనవి .

**ఉద్యమాల నాయకత్వం -జీవిత నాయకత్వానికి దారి తీస్తుంది.**



అది 1969 , ఆచార్యగారి వయసు 19 సం. లు బి.కాం, మొదటి సంవత్సరం బద్రుక కళాశాలో చదువుతున్నారు. అప్పటికే హింది విద్వాన్ చదవడం వల్ల హింది రెండవ భాషగా తీసుకున్నారు.కళాశాలలో హింది సంఘానికి అధ్యక్షుడయ్యారు.అప్పుడే , ప్రత్యేక రాష్ట్ర తెలంగాణా ఉద్యమం ప్రారంభమయింది . ఆచార్యగారు చురుకుగా పాల్గొనడంతో ఉస్మానియా యూనివర్సిటి జాయింట్ యాక్షన్ కమిటి సభ్యునిగా చేర్చుకున్నారు.




వారు ఉపన్యాసాలు ఇస్తు , పాటలు రాస్తు , పాటలు పాడుతుండేవారు దానితో వారికి ఉద్వేగ బరితగా ప్రసంగించేవారు.

ఆచార్యగారిని 9 జిల్లాలకు ప్రత్యేకంగా పిలిచేవారు ఆచార్యగారు మాట్లాడుతున్నప్పుడు విద్యార్థులు రక్తంతో ప్రతిజ్ఞ వ్రాసేవారు , కంట తడి పెట్టే వారు . అప్పటి తెలంగాణ ప్రజాసమితి (టి.పి.ఎస్) ఉద్యమ నాయకులు డా. మర్రి చెన్నా రెడ్డి , మదన్ మోహన్ , మల్లికార్జున్ , శ్రీధర్ రెడ్డి, జై పాల్ రెడ్డి మొదలగు వారితో ప్రత్యేక సమావేశాలలో



పాల్గొనే వారు. వారు సమావేశాలు నిర్వహించడం ర్యాలీలు తీయడం,లాఠి చార్జ్ , ఫైరింగ్ ,టీయర్ ఎదుర్కోవడం ఇవన్ని మామూలే . ఈ ఉద్యమములో ఆచార్యగారి ప్రక్క వాడు బుల్లెట్‌కు బలైయ్యాడు.ఆచార్యగారిని భగవంతుడు రక్షించాడు.

అందుకేనేమో ఆనాటి తెలంగాణా ఉధ్యమం ఈనాటి లీడ్ ఇండియా ఉధ్యమానికి చాల దోహద పడింది.

## భగవంతుని దయకు గుడియే కాదు జైలుకూడా ఒక మందిరమే




తెలంగాణ ఉధ్యమంలో పాల్గోన్నందుకుఆచార్యగారిని వారి బృందాన్ని రెండు నెలలు చంచల్గూడా జైల్లో వేశారు. ఆ జైల్లో కరుడు కట్టిన ఖైదీలతో , అమాయకులను చంపిన ముద్దాయిలతో , రౌడి షీటర్లతో ఆచార్యగారిని వాళ్ళకు ఆచార్యగారి బృందానికి జైల్లోనే ఘర్షణలు జరిగేవి. హోం మంత్రికి , డి.ఐ.జి లకు పిర్యాదు చేయడం వల్ల ఆచార్యగారి బృందానికి రాజకీయ ఖైదీలుగా ప్రత్యేకమైన సదుపాయాలు ఏర్పరిచారు. ఈ లోపు




మహాశివరాత్రి పర్వదినం వచ్చింది. ఆచార్యగారి బృందం భోజనం చేయము. పండ్లు , పాలు సమకూర్చాలని జైలు అధికారులకు నివేదించారు.వారు కావలిసివన్ని ఆచార్యగారి బృందానికి సమకూర్చారు. ఈ లోపు ప్రతి విద్యార్ధి తల్లిదండ్రులు, పలు ప్రాంతాల ప్రజలు , నాయకులు, విద్యార్ధి సంఘులు తెచ్చిన పండ్లు ఒక గుట్టలుగా ఏర్పడినవి . రాష్ట్ర నాయకులందరు ఆచార్యగారి బృందంతో



పాటు జైల్లో పండుగ చేసుకున్నారు. భజనలు ధ్యానంతో ఆ పరమశివుని అనుభూతి జైలే ఒక కైలాసంగా అనిపించింది.



## నేను కోరే మార్పు మొదట నాలోనే రావాలి

గాంధీజీ పది సూత్రముల పట్టిక ఆచార్యగారిలో మార్పులకు నాందిగా మారింది.




1. నేనే మార్పు కావాలి .
2. నేను ఏది ఆలోచన చేస్తానో అదే అవుతాను.
3. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ జీవితం ఉంటుంది
4. నేర్చుకునేప్పుడు నేను ఎల్లకాలం జీవిస్తాను అని నేర్చుకో..!
5. నీ ఆరోగ్యమే నిజమైన సంపద
6. కొంతం హాస్యం నవ్వు కూడా వెంట ఉంచుకో..!
7. నీ జీవితమే ఒక సందేశం .
8. నీ చర్యలే నీ ప్రాముఖ్యతలు
9. మనకు మనము మార్చుకో గలగడమే మనలో గొప్పతనం
10. ఎప్పుడు నీవు ఎదుటివారి స్థితిలో ఉండి వ్యవహారం చేయ్యి..1



వీటి అన్నిటికి తోడు గాంధీజీ లోని సత్య అహింసతో పాటు క్రమశిక్షణ ఆచార్యగారిని బాగా ఆకర్షించింది. జాతీయ ఉద్యమంలో తీరక లేకుండా తిరుగుతు, రాత్రి 2-3 గం. అయినా తన దగ్గరకు వచ్చిన విరాళముల లెక్కలు వ్రాసి పడుకునే వారు. ఇదే పద్ధతి బాలభారతిలో , లీడ్ ఇండియా ఉద్యమంలో ఇప్పటికి కొన సాగుతుంది.

**స్వామి వివేకానుందుడు కోరిన వంద శిష్యులలో ఆచార్య ఒకరు**



" నాలాంటి వారిని ఒక 100మందిని ఇచ్చినచో నేను ప్రపంచాన్ని మార్చగలుగుతాను" అన్న స్వామివివేకనందుని మాట ఆచార్యగారిని ఆకర్షించింది. నేను ఆ వంద మందిలో ఒకడ్ని కావాలనే కృతుహలాన్ని ప్రేరేపించింది.

ఆచార్యగారు వివేక వర్ధిని ఎక్సల్సియర్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నప్పుడు, వక్తృత్వ పోటీలో రెండవ బహుమతిగా " స్వామి వివేకనంద జీవిత చరిత్ర " అనే పుస్తకాన్ని ఇచ్చారు.

స్వామిజీ జీవితంలోని ప్రతి సంఘటన వారికి ఒక పాఠంగా మారింది.



వారి ఏకాగ్రత, ధైర్యం, శ్రద్ధ, పట్టుదల,
దేశభక్తి , దైవభక్తి వారి గుండెలో
గూడు కట్టుకున్నాయి.
దానికి తోడు వారి నాన్న గారు ఇచ్చిన
"వివేకానందుడి అమృతవాక్కులు"
స్ఫూర్తిని నింపాయి.
రామకృష్ణ మఠంలో సభ్యునిగా చేరి
స్వామి రంగనాదానందగారి ఉపాన్యాసాలు వినడం, భజనలు చేయడం వారి
కణకణములో స్వామిజీ నిలిచిపోయారు.





వివేకానందుడు కోరిన వంద శిష్యులలో తాను
ఒకడిగా ఆయన బ్రతికి లేకున్నా
ఏకలవ్యడిగా సాధన చేసి,
వారే నేను నేనే వారుగా రూపాంతరం చెందారు.

ఆచార్యగారు మాట్లాడుతున్నా వచ్చే మాటలన్ని వివేకానందుడి స్ఫూర్తి వాఖ్యాలే , అదే స్ఫూర్తితో, ఉద్వేగంతో ఈ రోజు లీడ్ ఇండియ శిక్షణ పొందిన ప్రతి యువత , మొదలు మాట్లాడలేని వారు, మైకాసురులుగా మారడం. వివేకనందుని స్ఫూర్తి కొనసాగడం జరుగుతుంది. పడుకుంటున్న పులి పిల్లలను తట్టిలేపి, మీరు మేక పిల్లలకాదు పులి పిల్లలు అని " సర్వశక్తులు మీలో కలవు సంశహించక ముందుకు నడువు " " నీవు తలచుకుంటే ఏదైన చేయగలవు ఎన్నైన చేయగలవు. ఏది అసాధ్యం కాదు "





"గొప్ప లక్ష్యం పెట్టుకో
సాధించే వరకు విశ్రమించకు "
అన్న స్వామి వివేకానందుని మాటలు
లీడ్ ఇండియన్స్ మాటలుగా, పల్లెపల్లెలో
జనజాగృతం చేస్తున్నాయి.
లక్ష్యల కొద్ది యువత వివేకనందులై వెలుస్తున్నారు.
రామకృష్ణ పరమహంస , శారదామాతల ఆశిస్సులు పొందుతున్నారు.

స్వామి వివేకనందుడు పాటించిన బ్రహ్మచర్యం.ఆచార్యగారిని ఆకర్షించడమేకాక

లీడ్ ఇండియాలో మణికుమార్ ,

నరోత్తం, నరేష్ వంటి ఇంకా

ఎంతో మంది ట్రైనర్లు పాఠశాలలకు ,

కళాశాలలకు వెళ్ళి, బ్రహ్మచర్యం గురించి

లీడ్ ఇండియ ఉధ్యమంలో



ఒక ముఖ్యమైన భాగంగా వారి అనుభంతో ఆచరణ ప్రచారం చేస్తున్నారు.

## బ్రహ్మచర్య ప్రభావం

ఆయుర్వేద సిద్ధాంతం ప్రకారం ప్రతి నిత్యం మనం తినే ఆహారం రక్తంగా మారుతుంది.




రక్తం మాంసంగా మారుతుంది .

మాంసం కండరాలుగా, నరాలుగా ,

ఎముకలుగా, ఎముకలలోని గుజ్జుగా,

తరువాత వీర్యకణాలుగా, లేదా అండంగా,

తరువాత ఓజెస్సుగా , అదే మనిషి తేజస్సుగా

మారుతుంది. ఎవరు ఎంత వరకు సనాతన భారతీయ చతుర్వర్ణశ్రమ పద్ధతిలో, బ్రహ్మచర్య ఆశ్రమాన్ని పాటిస్తారో, అనగా నేటి అధునాతన జీవితంలో విలువలతో కూడిన ఒక గొప్ప వాడ్ని అవ్వాలి అనే లక్ష్యం పెట్టుకుని ఆలక్ష్యం నెరవేర్చే వరకు శ్రమిస్తారో వారు ఖచ్చితంగా అభివృద్ధిని సాధిస్తారు.



స్వచ్ఛమైనమనసు :

పవిత్రమైన ఆలోచనలు ,

సానుకూలమైన ఆలోచనలు చేయడం.

స్వచ్ఛమైన మాట :

ప్రేమ , సత్యంతో మాట్లాడటం .

స్వచ్ఛమైన పనులు :

మంచి అభివృద్ధి చెంది

నలుగురికి ఉపకరించే పనులు చేయడం , , ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండటం , స్త్రీలను గౌరవించడం ముఖ్యము , లక్ష్యం నెరవేరే వరకు, ఒక లక్ష్యము దిశగా తాను చేయవలసిన పనుల మాత్రమే చేస్తు లక్ష్యం సాధించి, తమకాళ్ళపై తాను నిలవడం.

తాము నచ్చిన వరుడు , వదువుతో పెళ్ళాడి తనకు కావలిసిన సంతానం పొందుటకు నిమిత్తమాత్రముగా సంభోగించడం. మిగతా సమయంలో ఆదర్శమైన భారతీయ జీవన విధానం ప్రకారం,



గృహస్థ ఆశ్రమం, వానప్రస్థాశ్రమం, సన్యాస ఆశ్రమం పద్ధతిలో జీవించిన అమోఘమైన ఫలితములు పొంద వచ్చును. దీని వలన ఏకాగ్రత , అమోఘమైన మానసిక శక్తులు ,



వాక్ శక్తి, దృశ్య శక్తి, గ్రహణాశక్తి, జ్ఞాపక శక్తి, సృజనాశక్తి ఇవి అన్ని అందరికి అనుభవంలోకి వస్తాయి. ఇంకా ఎంత సాధన చేసినచో అంత దివ్య శక్తులు వస్తాయి. ఆచార్యగారి అనుభవాలు మీరు ముందు ముందు చదువుతారు.

## ఆచార్యగారి జీవితం లో జరిగిన ఒక అగ్ని పరీక్ష

స్వామి వివేకనందుని స్ఫూర్తి తో " యువత ఇనుప కండరాలు, ఉక్కు నరాలు వజ్రతుల్యమైన కఠోరమైన మనసు నిర్మించుకోవాలి " అన్న వాక్కులను తీసుకుని ఆచార్యగారు 4 సం . నిరంతరమైన వ్యాయామం చేశారు. " ఐరెన్ మ్యాన్ అఫ్ వివేక వర్ధిని " బిరుదు పొందారు.



ఆలోచనలను నిగ్రహించుకుని, లక్ష్య సిద్ధిగానే జీవించే కఠోరమైన మనసు ను నిర్మిచుకున్నారు.

వారితో పాటు కళాశాలలో చదువుతున్న విద్యార్ధులను ప్రేరేపించారు. వారు బ్రహ్మచర్య దీక్షతో జీవించే వాధానతో ఆదర్శంగా ఉండేవారు. వారికి రామాయణంలో రాముడు సీతమ్మవారి ఆభరణాలను గుర్తుపట్టమని లక్ష్మణుడి ముందు ఉంచగా అమ్మవారి పాదాలకు ధరించే పట్టీలు తప్ప నేను ఏమి గుర్తించలేను అన్నా ..ఎందుకు అనగా వారి పాదలు తప్ప నేను వారిని చూసేవాడిని కాదు అన్నాడు. అదే లక్షణం వారి లక్షణంగా మారింది.

అ అమ్మ వారి జాడ వెతుకుటకు హనుమంతుడు రావానాసురుని అంత:పురంలోకి



అర్ధ రాత్రివేళ ప్రవేశించి
అందగత్తెలైన ఆడపిల్లలు ,
ఆదమరిచి నిద్రిస్తున్నా !
వారిని ఒక్కొక్కరిని పరిశీలించి చూసినా !
ఏ మాత్రం చలించకుండా కేవలం అమ్మవారి జాడనే లక్ష్యంగా వెతికిన బ్రహ్మచారి హనుమంతుడే వారికి మనకు అందరికి ఆదర్శం .

ఆచార్యగారు చిన్మయ యువకేంద్రానికి నాయకుడిగా నడిచారు.

రామకృష్ణ మఠంలో వారంతా బాధ్యత వహించి, పనులు పంచుకుని ఆనాటి రంగనాదస్వామి దగ్గర నుండి ఈనాటి వరకు వివేకానందుని శిష్యునిగా నడుచుకుంటున్నారు.

మచ్చుకగా కొన్ని ఆసక్తి కరమైన సంఘటనలు ఆప్త మిత్రునిగా జాన్ జిగ్రీ దోస్త్‌గా పంచుకుందాం .

**నిజ జీవితంలో జరిగిన ఒక పరీక్ష గమనించండి..!**



ఆచార్యగారి ఇంట్లో
ఒక దంపతులు అద్దెకు ఉండేవారు .
వారికి వీరికి కలిపి నీళ్ళ కొరకు
ఒక్క కుళాయి ఉండేది. భర్త (35)
ఒక ఉపాధ్యాయుడు ఆయన కూడా
ట్యూషన్స్ చెప్పేవాడు. కొన్ని సార్లు ట్యూషన్స్‌లో ఒకరికి ఒకరు సహాయం చేసుకునే వాళ్ళు. కాని అతని భార్య (24 ) ఆచార్యగారిని బాగా గమనిస్తుండేది,



మాటలల్లో ద్వందార్ధాలతో వారిని చూస్తు ప్రేరేపిస్తుండేది.
ఆచార్యగారు ఒక రోజు సాయం కాలం
ఆయన కొరకు వారి ఇంటికి వెళ్ళారు.
సార్..ఉన్నారా...? అని అడిగారు.
ఆమె లేరు కూర్చోండి, వస్తాడు అన్నారు. వారి దగ్గర ఉన్న టిఫెన్ తీసుకువచ్చి ఇచ్చారు.
ఆచార్యగారు తింటున్నారు.




అప్పుడు ఆమె " నీవు చాల మంచి వాడివి
మంచిపనులు చేస్తుంటావు .
నీవు అంటే నాకు చాల ఇష్టం " అంటు
ఉన్మాదంగా దగ్గరకు రాబోయింది .

వెంటనే ఆచార్యగారు గద్దించి అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని వారి అమ్మగారితో చెప్పారు. ఆ తరువాత ఒక నెలలోనే వాళ్ళను ఇల్లు ఖాలి చేయించారు. ఆమెకు ఇటువంటి భావన ఉందని ఆచార్యగారు ఊహించలేదు. ఈ విధమైన సంఘటనలే వారి జీవితంలో రెండు సార్లు జరిగినాయి. ఈ విధంగా భగవంతుడు వారి బ్రహ్మచర్య వ్రతాన్ని భగ్నం కానివ్వలేదు.

## సన్యాస ఆశ్రమం నుండి గృహస్తు ఆశ్రమానికి పిలిచిన శ్రీ కృష్ణుడు.



భగవంతుడు సర్వాంతర్యామి కాబట్టి
మనము మాట్లాడే ప్రతి మాటలు వింటాడు .
అవసరాన్ని బట్టి , ఆర్తిని బట్టి
ఏదో రీతిగా మాట్లాడతాడు.
నిశ్శబ్ధంగా అన్ని చూస్తుంటాడు.

ఈ సంధ్బంలో ఆర్తిని రగిలించి , భగవంతుని అర్ధం చేసుకునే ఒక భజన పాడుకుందాం.



పల్లవి: కృష్ణ గోవింద గోపాల గాతే ఛలో
మాన్‌కో విషయంకే విశేష్ హటాతే చలో
"కృష్ణ గోవింద "

1. చరణం: దేక్‌నా ఇంద్రియం కో నగోమ్‌రే బగో..
ఇన్ కో సాయంకే దిన్ రాత్‌తోరే లగే..
అఫ్‌నీ రాత్‌కో మురంహే లగాతే చలో..
"కృష్ణ గోవింద "

2. చరణం: కాం కర్త రహెూ నాం జఫ్‌తీ రహెూ...
కృష్ణ ప్యారేకా తుం ధ్యాన్ ధరితీరహెూ..
పాపుకి వాసనయాయి మిటాతీ చలో..
"కృష్ణ గోవింద "



స్వామి చిన్మయానంద ప్రేరణతో ,
ఆచార్యగారికి 18సం. ల వయసులో
ఒక సంవత్సర కాలం పాటు " భగవత్ గీత
వారి భవిష్యత్‌కు ఏ విధంగా మార్గదర్శం చేస్తుంది"అని ఆచార్యగారు వారి మిత్రుడు
పాండురంగాచారి తదేక దీక్షతో, లెక్కలు , సైన్స్ చదివినట్లుగా, ప్రతి శ్లోకము ,
ప్రతిపదార్థ తాత్పర్యములు , విశ్లేషణలు, వాఖ్యానాలు చదివి అర్థం చేసుకుని
చర్చించుకొనుచు, తుమ్మెదల్లా గీతా మకరందాన్ని అంది పుచ్చుకున్నారు .
ఆచార్యగారిని వారి అమ్మ నాన్న పెండ్లి చేసుకోమని పోరు చేసే వారు.



కాని ఈ గీత చదివిన తరువాత
పెండ్లి చేసుకున్నచో పిల్లలు సంసారం
అనే సముద్రంలో కొట్టుకు పోతాము .
కాబట్టి పెండ్లి చేసుకోకుండా
హిమాలయాలకు వెళ్ళి సత్ గురువులను అన్వేషించి సన్యాసం తీసుకుని, సాధన చేసి ,
మోక్షం పొందాలని నిర్ణయించుకున్నారు. అమ్మానాన్నలకు చెప్పకుండా ..!
బట్టలన్ని పెట్టెలో పెట్టుకుని మరుసటి రోజు ఉదయం 6. గం
జమ్ముతావి ఎక్స్‌ప్రెస్ హైద్రాబాద్ స్టేషన్‌లో పట్టుకుని వెళ్ళుటకు సర్వం సిద్ధం
చేసుకున్నారు .




ఆ రోజు సాయం కాలం మోఘల్‌పురా పార్కులో
కూర్చొని , " అమ్మనాన్న ఎన్నో ప్రార్థనలు చేసిన
తరువాత ఎంతో కాలానికి పుట్టాను.
వారి మిత్రునితో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. వాళ్ళు
నన్ను కంటికి రెప్పలా కాపాడుకుంటు ,భవిష్యత్‌కు ఎన్నో కలలు కంటున్నారు. మరి
నేను వారికి చెప్పకుండా అకస్మాత్తుగా వెళ్ళి పోతే వాళ్ళు ఏమై పోతారు..? వాళ్ళను బాధ
పెట్టిన పాపం నాకు చుట్టుకోదా..?



నేను చేసేది ధర్మమేనా..? అని అనేక
ప్రశ్నలు ఆచార్యగారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.
ఈ లోపు వారి మద్యన
ఒక పెద్ద మనిషి వచ్చి కూర్చున్నారు.వారు దివ్యమంగళ స్వరూపంగా ఉన్నారు.



తెల్లటి జుట్టు , మెరిసే వస్త్రాలు, బంగారు చాయ , గంభీరమైన కళ్ళు , నుదుటిపై పెద్ద నామం , చిరునవ్వు చిందేహాసంతో వారి ప్రశ్నలకు సమాధానం చెప్తూ వారిద్దరిని ముగ్ధమోహనం చేశాడు.

**మనిషి మోక్షం ఎలా పొంద వచ్చు**

వారి మధ్య కూర్చున్న ఆ దివ్యమంగళ స్వరూపుడు పలికిన పలుకులు అమృతవచనాలు. మనిషి మోక్షం పొందటానికి, తన కోరికలను అన్ని తీర్చుకుని , ఏ కోరిక లేక భగవంతుడు ఒక్కడే సత్యం,




ఈ జగత్తు అంతా మాయ అని గ్రహించి, భార్య బిడ్డలు, గృహము, వాహనాలు, చదువు, ఉద్యోగాలు, డబ్బు అంతా మాయే. ఏదీ మన వెంటరాదు. ఈ జన్మ మనం చేసిన గత జన్మల పాపపుణ్యముల ఫలం . ఈ జన్మలో వాడినన్నిటిని కడిగివేసుకోవాలి. ఈ జన్మంలో తల్లిదండ్రులు, గురువులు, సమాజము, దేశము, ప్రకృతి వీటన్నిటి నుండి మనం పొందే దానికంటే ఎక్కువ ఇచ్చి , ఋణశేషము లేకుండా చేసుకోవాలి.




మనలో దాగిన ప్రవృత్తులను గ్రహించి, నివృత్తి చేసుకోవాలి . కామ, క్రోధ, లోభ , మోహ , మదమాత్సర్యాలు వ్యక్తికి తెలియకుండా ఎప్పుడు ఏ కామప్రేరణ చేస్తుందో, ఎప్పుడు ఏ విషయంలో కోపం వచ్చి , శాంతిని భంగం చేసుందో తెలియదు. ఇవన్ని ఎన్నో జన్మల నుండి వస్తున్న అంతర్గత శత్రువులు. వీటిని జయించడానికే వివాహము భార్య పిల్లలు. వీరిని ఎట్టి పరిస్థితిలో వదిలేయలేము .ఈ విధంగా సంసార జీవనంలో సహజంగా వీటిని జయించడం జరుగుతుంది. అందుకు సన్యాస ఆశ్రమం కన్నా , గృహస్థ ఆశ్రమంలోనే సులభంగా మోక్షం పొంద వచ్చును . తల్లిదండ్రులకు, సమాజానికి సేవ చేయవచ్చును. అదే మీ ధర్మం అని చెప్పి , ఎలా వచ్చేరో అలాగే అదృశ్యం అయినారు.



ఆచార్యగారు తేరుకుని " ఎవరు ఈయన..? ఎక్కడ నుండి వచ్చారు..?" అని అటు ఇటు పరుగెత్తి వెతికారు కాని, ఆయన ఎక్కడా కనిపించలేదు. ఆయన " సాక్ష్యాత్ శ్రీ కృష్ణపరమాత్ముడే కంటాక్షించి ధర్మ మార్గాన్ని చెప్పాడు" అని ఈ రోజుకు వారు ఆ సంఘటన తలచుకుంటే రోమాంచితం కలుగుతుంది. ఆయన చెప్పిన ప్రతి మాట ఆచార్యగారి అనుభవంలోకి వచ్చింది, వస్తుంది.

## నిజ జీవితంలో ఈనాడు వానప్రస్థం సన్యాసం ఎలా..?

ఈ రోజు ఆచార్యగారి 68వ జన్మ దినోత్సవంజరుపుకుంటున్న రోజు



(ఈ సంఘటన రాస్తున్న రోజు)

ఒక సారి వారి జీవితం వెనక్కి తిరిగి చూస్తే, భగవంతుడు వారిని కంటికి రెప్పలా కాపాడిన సందర్భాలు ఎన్నో కనిపిస్తాయి.

ఏ రోగం రొష్టి లేకుండా ! వైద్యశాలలు మందులు తెలియకుండా..!వారి అమ్మ నాన్నలకు మనసారా సేవ చేసి, నిరంతర భగవన్నామ స్మరణతో, సత్యంగా, ధర్మంగా, నిప్పులా ఆచార్యగారిని జీవింపచేశాడు.ఆచార్యగారు డబ్బుకు విలువ ఇవ్వరు కాని వారి నలుగురి పిల్లలకు ఉన్నత విధ్యలు అందించగలిగారు. వాళ్ళ కాళ్ళపై వాళ్ళు అగ్రగాములై, అమెరికాలో భారతీయ విలువలతో జీవిస్తున్నారు.




భగవంతుడు ఆచార్యగారిని డా.అబ్ధుల్కలాం లాంటి భారతరత్నతో కలిసి పని చేయించాడు. పద్మభూషణ్ వరప్రసాద్గారు, పద్మశ్రీ డా. కాకర్ల సుబ్బారావుగారు, జి. పుల్లారెడ్డిగారు, జస్టీస్ ఈశ్వరయ్యగారు లాంటి జడ్జిలు, ఐ.వి. సుబ్బారావుగారు లాంటి ఎందరో ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ లు, డా. పార్థసారధిరెడ్డిగారు, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిగారు, డి.జె,రమేష్లాంటి పారిశ్రామిక వేత్తలు. చుక్కా రామయ్య లాంటి విద్యావేత్తలు ఎందరెందరో లీడ్ ఇండియా ఉ ద్యమానికి నాయకులౌతున్నారు.

రాష్ట్రంలో టీచర్లకు , హెచ్. ఎమ్ లకు 10 లక్షల మంది లీడ్ ఇండియన్స్ లుగా మారి లీడ్ ఇండియా ఆచార్యులుగా చిరపరిచయం జరిగింది. ఈ రోజు 20 కోట్ల మందిని మార్చే మిషన్ 2020 నడిపిస్తున్నారు.




ఆచార్యగారు సన్యాసం తీసుకుని కాషాయం దరించక, తెల్లదుస్తులతోనే సర్వం సన్యసించి, నీటిలో తామర ఆకులా , ప్రకృతి మాయ ఏది అంటకుండా , పరమాత్మ ధ్యానంలో , జీవితం తరువాత పరమాత్మలో ఎలా కలిసిపోవాలనే దిశగా భగవంతుడు నడిపిస్తున్నాడు , ఆయన నమ్మిన భగవంతుడు ఆనాటి ఆ కృష్ణపరమాత్మ ఈ నాటి ఆత్మజ్ఞాన ప్రేరణ .

**మన జీవితాలల్లో వమంచి – చెడులు ఎలా జరుగుతాయి..?**

చాల మంది మంచి జరిగితే మన అదృష్టం , చెడు జరిగితే మన దురదృష్టం అంటుంటారు. మనం ఇప్పుడు అన్ని మంచి చేసినా ..! కొన్ని సార్లు చెడు జరుగుతుంది. చెడు చేసే వాళ్ళకు మంచి జరుగుతుంది. చెడ్డ వాళ్ళకే మంచి కాలం, కలికాలం అంటారు.అసలు ఇవి ఎలా జరుగుతాయి ..? అనే పరిశోధననే ఆచార్యగారి జీవిత సాధనగా మారింది.

ఆచార్యగారు ఒక్కడే కుమారుడు అవ్వడం వల్ల వారి అమ్మ నాన్న లకు వారు ముద్దుల కుమారుడు ,గారాలపట్టి . వారు ఆచార్యగారికి బాగా మాంసం పెట్టే వాళ్ళు, గ్రుడ్లు తినింపించే వాళ్ళు చాల ప్రేమగా చూసుకునేవాళు ృ. ఆచార్యగారు కొద్దిగా ఎదిగిన తరువాత , గాంధీజీ పుస్తకాలు చదివిన తరువాత, పశువులను చంపడమే హింసకాదు మనిషి మనసును నొప్పించడం కూడా హింసనే అనే లోతు తెలిసింది. వారి మనసు మారింది.

షిరిడి సాయి జీవిత చరిత్రలో కూడా “
మనం తినే తిండిలో , వంట చేయడంలో ,
గాలి పీల్చడంలో , నడవడంలో ,
ఇల్లు ఊడ్చడంలో ఎన్నో జీవులను చావడం
వలన పంచసూనలు 5 రకాల పాపాలను చేస్తున్నాం” అని అంటారు.

మరి ఇవన్నీ చేయకుండా ఎలా జీవించేది మరి దీనికి మార్గం ఏమిటి ..? అని ఆచార్యగారు లోతుగా అధ్యయనం చేసారు.

భగవత్‌గీతలో మనం ఏ రకమైన హింసలు చేస్తే,
ఆ రకమైన కర్మలు మనకు కలుగుతాయి అని
తెలుసుకున్నారు.

ఒక కోడి తల నరికినప్పుడు ఎంత కొట్టుకుని
తనువు చాలిస్తుంది.చనిపోయే ముందుర అది
ప్రాణభయం చేత కణకణము కంపించి భయంతో
నిండుకుంటుంది. కాబట్టి " యథా: అన్నం తదామన: "
ఏ రకమైన ఆహారం భుజించినచో , ఆ రకమైన మనసు ఏర్పడుతుంది. అదే విధంగా
సైన్సులో 'న్యూటన్స్ సిద్ధాంతం చదువుకుంటాము . "ప్రతి చర్యకు సమానమైన
వ్యతిరేకమైన ప్రతి చర్య జరుగుతుంది"
అని చదువుకున్నాము.

కాబట్టి పశుహింస వలన,
ఇతరుల హింస వలన మనకే కాదు,
మన పిల్లలకు కూడా ఏదో రకంగా జరిగే హింసనే , మనకు వచ్చే కష్టాలు. మంచి చేసుకోవడం వలన వచ్చే సుఖాలు. ఇదే మన కర్మకు కారణం . ఈ విధంగా మన తలరాత మనేమే వ్రాసుకుంటాము.

ఇది అర్ధం అయిన తరువాత ఆచార్యగారు
మాంసాహారము మానేశారు. వారు చెప్పకుండానే
వారి భార్య కూడా మానేశారు, ఇక వారి పిల్లలకు
తెలియనే తెలియదు.వారి పిల్లల నుండి వాళ్ళ భర్తలు, పిల్లలు
అందరు శాఖా హారులుగా మారిపోయారు. అమెరికాలో ఉంటున్నా ..!
శాఖాహారులుగానే ఉంటున్నారు.

## కర్మకు కారణంఏమిటి..? మన సంభంధాలు ఎలా

ప్రతిరోజు శాస్త్రజ్ఞులు ఎన్నెన్నో కొత్త విషయాలు కనిపెడుతున్నా..! మనిషి లాంటి మరమనిషి (రోబోస్) కనిపెట్టినా..!

చంద్రమండలంలో అడుగు పెట్టినా..!

ఏ కర్మకు ఏమిటి కారణం..?

భార్య తన భర్తనే ఎలా

వివాహం చేసుకుంటుంది..? తరువాత ఫలానా పిల్లలే ఎలా కలుగుతారు..? పిల్లలు పెద్దవారైనాకా ఏ చదువులు ఎలా లాభిస్తాయి..? రేపటి దానికి రూపం లేదు అనే దానికి సమాధానం ఏమిటి..? వీటన్నిటికి సైన్స్ దగ్గర సమాధానం లేదు. కాని మన సనాతన భారతీయ కర్మ సిద్ధాంతం డంఖా మ్రోగించి ప్రపంచానికి చాటి అందించింది.

ఋణాను బంధ రూపేనాం ం పశుపత్ర సుతాలయా..

ఋణక్షయ క్షయయాతి తార పరివేధన

మన జీవితంలో జరిగే ప్రతి సంభంధము , భార్య భర్తలు , మనం నివసించే ఇల్లు , వాకిలి ఆఖరకు మనంఇంట్లో పెంచుకునే కుక్క, పిల్లి ఏవైనా మనతో ఎలా సంబంధాలు ఏర్పడుతాయి..? ఈ సంబంధాలు ఎంతవరకు నిలుస్తాయి..? పరిశోదించండి. కర్మ సిద్ధాంతం అర్ధం చేసుకుని, ఎప్పుడు మనం దుష్ కర్మ చేయకుండా , సుకర్మ చేయడమే మన జీవనం. జీవన విధానం .

ఆచార్యగారు జి .పుల్లారెడ్డి విద్యాసంస్థలలో పని చేస్తున్నప్పుడు వారి అల్లుడు టి.సుబ్బారెడ్డి గారి దగ్గర

" డాబర్ మ్యాన్ జాతి కుక్క "

6 పిల్లలను కన్నది.

ఆచార్యగారు ఒకటి కావాలని

సుబ్బారెడ్డి గారిని అడిగారు. వారు మీకు కావల్సింది తీసుకోండి అన్నారు .ఆచార్య ఆ కుక్క పిల్లలను గమనిస్తే , ఏ కుక్క పిల్లను తీసుకోవాలో నిర్ణయించుకోలేక పోయారు. ఎందుకంటే అన్ని ఒకే రంగు మచ్చలు, గుర్తులు, సైజులు, ఒకేలాగ ఉన్నాయి. ఆఖరకు "రామా నీ దయ " అంటు ఒక కుక్క పిల్లను తీసుకున్నారు .

ఇంట్లో  వారి భార్య దానికొరకు ప్రత్యేకంగా
మాంసం తెప్పించి వండి పెట్టేది. కాని అది తినేదికాదు.
ఒక వేళ తిన్నా , విరోచనాలతో పడిపోయేది.
పాలు, బ్రెడ్ ఇచ్చినప్పుడు అది ఆరోగ్యంగా
ఉండేది. ఈ విధంగా అది వారందరితో పాటు శాఖాహారిగా పెరిగింది, ఈ కుక్క
పిల్లతో పాటే పుట్టిన మరో కుక్కపిల్ల పెంచుకున్న వారి దగ్గర అది మాంసహారిగా
పెరిగింది .ఇక ఆచార్యగారి ఇంటో పెరుగుతున్న డాబర్ మ్యాన్ కి " టోని " అని ముద్దు
పేరు పెట్టుకున్నారు. అందరు బయిటకు వెళ్ళిపోయినా ,
ఒంటరిగా ఉండే వారి భార్య పద్మావతిగారికి
ఈ టోని కుడిభుజం, మరో ప్రక్క భగవత్ గీత తోడు ,
ఆమె పూజామందిరంలో కూర్చొని
భగవత్ గీత చదివినా ..! వారు ధ్యానం చేసినా ..!
టోని ధ్యాన మందిరం ముందు కూర్చుని రెండు కాళ్ళు చాచి, తల వాటిపైన పెట్టుకుని
కళ్ళు మూసుకుని అది ధ్యానంలో నిమగ్నమై పోయేది. ఈ విధంగా అది బ్రతికినన్నాళ్ళు
శాఖహారం తింటు, ధ్యానం చేస్తు దాని కర్మ విధిని తన జీవితాంతం నిర్వహించింది.

అలాగే పిల్లలకు వివాహం చేయ దలచినప్పుడు ఎన్నో
పెండ్లిచూపులు జరుగుతాయి. ఎవరికి ఎవరితో
వివాహబంధం ఉందో ..! వాళ్ళు ఒకరిని ఒకరు
చూసుకున్నప్పుడు ఆ చూపులోనే ఒకరికి ఒకరు
ఆకర్షితులౌతారు. పెద్దలు అవునన్న , కాదన్న ఎన్ని కారణాలు చూపించినా, ముందుకు
వెళ్తారు వివాహం చేసుకుంటారు.దాని తరువాత వచ్చే సంతానం యొక్క మంచి చెడులు
అనుభవిస్తారు. అంటే ఆ వివాహనిర్ణయానికి కారణం
" బుద్ధికర్మను సారిణి " అనగా
ఆ నిర్ణయం బుద్ధిఎలా నిర్ణయిస్తుంది
అంటే వివాహంతరువాత సంతానం
వాటితోబాటు సంసారంలో జరగవలసిన
కర్మలో కారణంగా పెండ్లి చూపుల సమయంలో పెండ్లి కొరకు బుద్ధి ప్రేరణ కలిగిస్తుంది.

## ఆచార్యగారు వారి భార్యను ఎలా పెండ్లి చేసుకున్నారు..?

### వారి బుద్ధి వారిని ఎలా ప్రేరణ చేసింది.

ఆచార్యగారు వారి అవ్వగారి ఇంటికి , వేసవి సెలవుల్లో వెళ్ళేవారు. అక్కడ వారికి 8 మంది మరదళ్ళు ఉండేవారు. అందరు వారితో ప్రేమగా చతురోక్తులు వేస్తు , సరదాగా ఉండేవాళ్ళు . కాని పద్మావతిగారు మాత్రం ఆనాటి నుండి వారికి దూరంగా ఉండేది . భయం భయంగా ఉండేది.

పిల్లలుగా ఉన్నవారికి ఏ ఆలోచనలు లేని రోజులలో కూడా ఆమె అందరికి భిన్నంగా ఉండేది. అందుకే ఆచార్యగారు కూడా ఎక్కువ శ్రద్ధ చూపే వారు కాదు. కాని ఆమె సిగ్గు కంటే భయం ఏదో కొంత తెలియనటువంటి ప్రత్యేకత మాత్రం వారి మనసున మిగిలి ఉండేది . రాను రాను ఆచార్యగారి అమ్మ ఆ అమ్మాయినే కోడలిగా చేసుకోవాలని అనుకుంది. వారి అన్నదమ్ములతో వాళ్ళ కుటుంబ సభ్యులల్లో చర్చలు జరిగేవి. వాళ్ళందరు ఆచార్యగారి నాన్న గారితో చర్చించారు. కాని వారి నాన్న గారు ఒప్పుకోలేదు " నాకు ఒక్కడే కొడుకు ఈ అమ్మాయి జచదవలేదు, మాకు పనికి రాదు , నేను బాగా చదివిన అమ్మాయిని, నా కుమారుడికి సహాయంగా ఉండే పెద్ద కుటుంబంనుండి పట్టణ ప్రాంతం నుండి ఎన్నుకుంటాను, ఈ పల్లె పిల్లలు నాకు అక్కర్లేదు" అని చెప్పారు. ఇక వారి అమ్మ తన మాట వినమని , వారి నాన్న తన మాట వినమని ఎవరికివాళ్ళు ఒత్తిడి చేసేవాళ్ళు. 9వ తరగతి నుండి ఈ పోరు ప్రారంభమయింది.అప్పుడు ఈ క్రింది పద్యం రాసుకున్నారు.

పద్యం: పోదోయి ఈ పోరు పోదోయి...

పొద్దున్నే లేవగనే ఈ పోరు పోదాయి " పోదోయి "
అమ్మ అనును అవ్వగారి పిల్ల
నాన్న అనును అవతలి వారి పిల్ల " పోదోయి "
అమ్మ చూపును రక్త సంబందం .
నాన్న చూపు అవతలి వారి బలగం.. " పోదోయి "
కూర్చున్నాను గోడపై పిల్లి వలే ఇటు చూడ అమ్మ అటు చూడ నాన్న " పోదోయి "
ఇటు చూడ అమ్మ గారి సంబందం అటు చూడ బందు వర్గం ........ " పోదోయి "

ఆచార్యగారు చదువులో బాగా రాణిస్తున్నారు.
మంచి నడవడి కలిగిన వాడిగా,
మంచి పేరు వచ్చింది . వారి నాన్న గారి
పేదరికమును చూసి, వారి అవసరాలకు
అప్పులు ఇచ్చి , అనేక రకాలుగా అనేకులు
వారు, వారి వారి పిల్లలు ఇవ్వాలని కుతుహుల పడ్డారు. ఆచార్యగారు వారందరితో ఉద్యోగం వచ్చే వరకు పెండ్లి చేసుకోనని గట్టిగా చెప్పారు . ఆచార్యగారు కోరుకున్నట్లుగానే ఆగష్టు 1969 లో " గవర్నమెంట్ ఆఫ్ ఇండియా , పి.ఎన్.టి ఎకౌంట్స్" లో స్థిరమైన గుమస్తా ఉద్యోగం లభించింది. ఉద్యోగం వచ్చిన వెంటనే వారి నాన్న గారు ఉస్మానియా జనరల్ హస్పిటల్‌లో , ఒక సివిల్ సర్జన్ గారి కూతురితో సంబంధం కుదిర్చారు. బుధవారం నాడు నిశ్చితార్థం పెట్టుకున్నారు. అంతకు మునుపు శనివారం రాత్రి ఆచార్యగారి మేన మామలు, ఆ గ్రామ సర్పంచి, 10 మంది పెద్దలు ఇంటికి వచ్చారు. రాత్రంతా వాళ్ళ మేనమామగారి అమ్మాయి పద్మావతిగారిని పెండ్లి చేసుకోవాలని బలవంత పెట్టారు. కాని ఆచార్యగారి తండ్రి ఎట్టి పరిస్థితిలో చేసుకోమని భీష్మించుకు కూర్చున్నారు. ఆఖరకు వాళ్ళు నీ ఇష్టం ఏమిటో చెప్పు అని ఆచార్యగారిని అడిగారు. ఆచార్యగారు "మా అమ్మనాన్నల నిర్ణయమే నా నిర్ణయం " అని బయిట పడ్డారు.వారి మేన మామలు మరియు బావమరుదులు నీవు అవతలి పిల్లను ఎలా చేసుకుంటావో ..! చూస్తాం అని వాదనకు దిగారు.
ఈలోపుగా ఆచార్యగారి మామగారి
రెండవ కూతురు అకస్మాత్తుగా చనిపోయిన
మరణవార్త వచ్చింది. హుటాహుటినా
రెండు టాక్సీ కారులు తీసుకుని అందరు
వారి అత్తవారింటికి వెళ్ళారు. అక్కడ వాతావరణం అంతా దీనంగా దు:ఖంతో నిండిపోయింది . మద్యాహ్ననికి అంత్యక్రియలు పూర్తి అయినాయి. అందరు తిరుగు ప్రయాణానికి సిద్ధమౌతున్నారు. ఈ లోపు వారి మామగారు అకస్మాత్తుగా ఆచార్యగారి కాళ్ళపై పడి చిన్న పిల్లవాడిలా భోరుభోరుమని ఏడ్వసాగారు .

అంతలో అందరు వారిని చుట్టుముట్టారు. తరువాత వారి
అమ్మ ,నాన్న ఏడ్వడం, బావమరుదులు ఏడ్వడం,
అక్కడ ప్రజలు ఏడ్వడం, దానితో
ఆచార్యగారికి దు:ఖం ఆగలేదు. అది వర్ణించలేని దీన స్థితి .
మేన మామగారు మరింత బోరుబోరున ఏడుస్తు "నాకు దక్కింది ఒక్క అమ్మాయే ఆ అమ్మాయిని చేసుకుంటానని నాకు మాట ఇవ్వు "అని గట్టిగా పట్టుకున్నాడు . దానితో చుట్టు ఉన్న వారుకూడా ఆచార్యగారిని మాట ఇవ్వమని బలవంత పెట్టారు. వారు వారి నాన్న వైపు చూస్తు ,ఏమి మాట్లాడలేక పోయారు.
కొద్ది సమయం తరువాత ఆచార్యగారి
గుండె కరిగిపోయింది. వారి మామను పైకి లేపుతు
"సరె నేను మీ అమ్మాయినే పెండ్లి చేసుకుంటాను
మీరు లేవండి" అని మాట ఇచ్చారు.
ఆ తరువాత అందరు కార్లో కూర్చున్నారు.
ఆచార్యగారు నాన్న గారు ఏమంటారు. వారిని ఎలా అన్వయించాలి అని పరిపరి విధాలుగా ఆలోచన చేసారు.కొద్దిసేపటికి ధైర్యం తెచ్చుకుని నాన్న మామయ్య మనకు చాల కాలం నుండి సహాయం చేస్తు వస్తున్నారు , ఆయన చాల మంచివారు. ఆ పరిస్థితిలో ఆయన అలా అడిగే సరికి కాదనలేకపోయాను.నేను మీ వైపు చూశాను, మీరు మౌనంగా ఉండిపోయారు. వాళ్ళందరిని బాధ పెట్టి ,
మనం సాధించేది ఏముంది చెప్పండి .
మీ ఆశీర్వాదం ఉంటే మీకు కొరతలేకుండా
మీరనుకున్నట్లు గొప్పగా ఎదుగుతాను.
నాకు పద్మావతికి పెండ్లి జరిపించండి.
మీరు వెళ్ళి , ఈ పరిస్థితి అంతా అర్థం చేయించి, ఆ డాక్టర్ నిశ్చితార్థం ఆపించండి అని తండ్రిగారిని దీనంగా ఒప్పించారు.
వారి అమ్మ "మంచి నిర్ణయం నాన్న మామగారు చాల సహాయంచేశారు.పద్మావతి చాల మంచి అమ్మాయి, మీరు నలుగురికి ఆదర్శదంపతులౌతారు" అని ఆచార్యగారు తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడినారు.

వారి నాన్న వారిద్దరని ఇంటి వద్ద దించేసి, నేరుగా డాక్టర్‌గారి ఇంటికి వెళ్ళిచాల కష్టం మీద నిశ్చితార్థం ఆపించారు. అయినా వాళ్ళు వదలకుండా వారి నాన్న గారిని కొంత ఇబ్బంది పెట్టారు.

ఈ విధంగా

"పద్మావతిసుదర్శనలా వివాహం"

ఏడుజన్మల అనుబంధం అయ్యింది.

పిబ్రవరి 18 ,1971 నాడు వారి కళ్యాణం

ముక్కోటి దేవతల దీవెనలతో కన్నుల పండుగగా జరిగింది.

**సనాత భారతీయు పద్ధతిలో ఉత్తమ సంతానం ఎలా పొంద వచ్చు ..?**

1970 నుండి ప్రభుత్వాలన్ని ఫ్యామిలి ప్లానింగ్ చేయించుకోవలెనని ముమ్మరంగా ప్రచారం చేశాయి.

అప్పుడే పెండ్లి అయిన ఆచార్యగారికి సనాతన భారతీయులు ఏ విధంగా సంతానాన్ని కనే వారు, ఈ కుటుంబ నియంత్రణ ఎక్కడ నుండి వచ్చింది...? దీని భారతీయ పద్ధతి ఏమిటి..? మన వేదవిజ్ఞానం, పురాణాలు ఏమి చెబుత్తున్నాయి అని పరిశోధించడం మొదలు పెట్టారు.

దశరథ మహారాజు ముగ్గురు భార్యలను చేసుకున్నప్పటికి , చాల కాలం సంతానం కలగక బాధ పడ్డారు.

వశిష్ఠుల వారు చెప్పిన "పుత్రకామేష్ఠి యాగం"

చేసిన తరువాత , ముగ్గురు భార్యలకు

రామ, లక్ష్మణ, భరత, శత్రుఙ్ఞులు జన్మించారు.

అప్పటి రామాయణం మొదలుకుని

సాద్గురు సాయినాథుని వరకు కావలసిన సంతానాన్ని పొందిన ఉదంతాలను పరిశీలించడం మొదలు పెట్టారు.

సుఖమహార్షి, అభిమన్యుడు తల్లి గర్భంలోనే ఏ విధంగా విద్యను అభ్యసించారు.అని వేదం ,పురాణాలు, చరిత్ర ,మొదలు అధునాతన కామ శాస్త్రం వరకు పరిశోధించారు.

ఒక రోజు దిన పత్రికలో హరిద్వార్ నుండి వచ్చిన ,
స్వరూపానంద్ బాబాజీ అనేక సిద్ధులు పొందిన
వారని, వారు పాతపట్నం అలియాబాద్‌లో ,
నీటిపై యోగాసనాలు చేస్తారని చదివి ,
ఆచార్యగారు మిత్రులతో పాటు వెళ్ళి వారి ప్రదర్శనలు చూశారు. తరువాత వారితో మాట్లాడి వారికి ఆకర్షితుడై అనేవ విషయాల గురించి దీర్ఘంగా వారితో చర్చించారు. ఖరేవాలే బాబా కొన్ని సిద్దులు మీకు ఉపయోగ పడతాయి
నేను మీకు భోదించగలను అని అన్నారు .
ఆచార్యగారు మరి కొంత మంది మిత్రులు
కలిసి రామ మందిరంలో వారికి
విడది ఏర్పాటు చేశారు . వారి ద్వారా
ఉన్నతమైన యోగాసన శిక్షణ పొందారు .

భార్య భర్తల జన్మ నక్షత్రాలను బట్టి , ఋతుకాలాన్ని బట్టి , ఇష్ట దైవానికి పూజించి , పున్నమి వెన్నెలలో ఆవు పిడకలతో పాలుకాసి , చంద్రునికి నైవేద్యం ఇచ్చి , హనుమంతున్ని,సంతానలక్ష్మిని ప్రార్థించి , తనకు కావలసినటువంటి సంతానాన్ని సంకల్పం చేసుకుని , కావలసిన సద్గుణ సంపద , అందమైన ఆకారం , రంగు , కావలసిన సంతానాన్ని సకల్పించ వలేను.గాలిన దీర్ఘంగా పీల్చి కుంభించి ,మూలబంధంతో మనసుని నిగ్రహించుకుని, ఖేచరి ముద్ర వేసి ,సాధన చేయవచ్చును
అని అనేక విషయాలు వారం రోజులు పాటు
ఆచార్యులవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.
ఆచార్య అన్ని చేసారు కాని
ఖేచరి ముద్ర చేయలేక పోయారు.

ఇది ఒక గొప్ప మరుగున పడిపోయిన మహావిద్య . ఈ విధంగా ఆచార్యగారు ఈ విద్యపై 8 సం. పరిశోధించారు. “ సిద్ధి సమాధి యోగా అకాడమి ” వ్యవస్థాపకులు ఋషి ప్రభాకర్ గురుజీ , రవి గురుజీ తో కలిసి ఆచార్యగారు చేసిన పరిశోదనను జోడించి ప్రీమెడికల్ ఎడ్యూకేషన్ తల్లి గర్భంలో ఉన్నప్పుడు సత్ సంతానానికి విద్యాబోదన పొందే విధానం .ఈ రోజు అది ఒక అపురూప కానుక గా ఎంతో గొప్పగా ఎదిగింది.

## అసాధ్యమును సాధ్యము ఎలా చేయవచ్చు ..?

1969లో పి. ఎన్.టి ఎకౌంట్స్‌లో ఆచార్యగారు ఎల్.డి.సిగా ప్రభుత్వ ఉద్యోగం పొందారు. ఈ సంస్థలో ఆఫీసర్‌గా ఉన్నత పదవి ఎలా పొందడం..? అనే సమాచారాన్ని సేకరించారు.

చార్టడ్ ఎకౌంటెంటెన్స్ (సి.ఎ) ,
కాస్టు ఎకౌంటెంట్స్
(ఐ.సి.డబ్లూ. ఎ. ఐ) ,
సమానమైన పరీక్ష సబార్డ్‌నేట్ ఎకౌంట్సు సర్వీస్ (ఎస్. ఎ.ఎస్)
ఇది ఉత్తీర్ణులైనచో అయినచో గుమాస్థా నుండి ఎకౌంట్స్ ఆఫీసర్ అవ్వ వచ్చునని తెలుసుకున్నారు. అది దేశ మొత్తానికి జరిగే పోటి పరీక్ష . దేశ మొత్తం మీద ఎన్ని ఖాలీలు ఉంటే , అంత మందినే మెరిట్ ర్యాంక్ ద్వారా ఎంపిక చేస్తారు.

ఉత్తిర్ణత 5% కేవలం లోపలనే ఉంటుంది.
ఇది ఇంటర్మిడియట్ , ఫైనల్ రెండు
విభాగాలుగా జరుగుతాయి.ఆచార్యగారు ఆ పరీక్ష
వ్రాయాలని నిర్ణయించుకున్నారు.కాని దానికి 3సం .
పనిచేసిన తరువాతనే అర్హత వస్తుందని తెలుసుకున్నారు.
ఆ 3 సం. తనకు ఇచ్చిన పని తాను చేసుకుంటు , అదికారులను ఇంకా కొత్త పని ఇవ్వమని అడిగేవారు. ఆ పని తీసుకుని పనిచేసి వారందరి మన్ననలునుపోందేవారు.
3 సం. పూర్తికాగానే దరఖాస్తు పెట్టుకున్నారు.కాని వారి పై అధికారి ఎంత చెప్పినా ఆ దరఖాస్తును పరీక్ష విభాగానికి పంపలేదు .
అప్పుడు ఆచార్యగారు యూనియన్ లీడర్లా ద్వారా
వత్తిడి చేస్తే, ఆ అధికారి తాను 15సం .తరువాత కాని
ఈ పరీక్ష ంవ్రాయలేదు, ఈ పరీక్ష వ్రాయడానికి
కేవలం 6 సార్లు మాత్రమే అనుమతి ఇస్తారు,
ఇతను 3సం రాలకే పరీక్ష వ్రాస్తే తరువాత అవకాశంఉండదు అని పంపలేదు అని అన్నారు. అప్పుడు ఆచార్య ఫరవాలేదు పంపండి అని దరఖాస్తు చేయించుకున్నారు. అప్పటికే ఆచార్యగారికి ఇద్దరు పిల్లలు పెద్దవారైనారు, తల్లి,తండ్రి, భార్యపిల్లలను వదలేసి, కె. ప్రకాశ్‌బాబుగారితో కలిసి బయిటగది తీసుకుని, 3 నెలలు సూర్యోదయము సూర్యాస్థమయం చూడకుండా కఠోర తపస్సు చేసి పరీక్ష వ్రాసారు.

ఆచార్యగారు పరీక్ష లో
అన్ని సబ్జక్టులను పాస్ అయినారు
కాని పరీక్షకుపాస్ కావలసినన్ని
మొత్తం మార్కులు రాక
ఉత్తీర్ణత పొందలేకపోయినారు. మరో సంవత్సరం అదే విధంగా 3 నెలలు సెలవు తీసుకుని, రూం తీసుకుని అదే విధంగా కష్టపడ్డారు. పరీక్ష వ్రాశారు. ఈసారి పాస్ అయినారు .అదే విధంగా ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్ష కూడా, 3 నెలలు సెలవు పెట్టుకుని కుటుంబాన్ని వదిలి, అదేవిదంగా కష్టపడినారు.

మొత్తం మార్కులు రాక ఫెయిల్ అయినారు.
రెండవ సారి అదే విధంగా కష్టపడి చదివి రాసి,
ఎస్.ఎ.ఎస్ 1977 బ్యాచ్‌లో పాస్ అయినారు .
పాస్ అయిన తరువాత ప్రమోషన్‌కు
ఆంధ్రప్రదేశ్‌లో ఖాలీలు లేవు, ఖాళీలు వచ్చే వరకు ఆగినచో , ఆల్ ఇండియా లెవల్లో ఎకౌంట్స్ ఆఫీసర్ సీనియారటీలో వెనుక పడతారు. అమ్మనాన్నను ఎలాగో వారిని ఒప్పించి అందరిని వదిలేసి మధ్యప్రదేశ్ వెళ్ళారు. ఆచార్యగారి తండ్రి గారు చింతించి రోగగ్రస్తులైనారు. ఆ విషయం తెలిసిన ఆచార్య గారు తండ్రిపైన ఉన్న మమకారంతో విధంగానైనా హైద్రాబాద్ రావాలని కృషి చేశారు.
అదృష్టవ శాత్తు ఐ.డి.పి. ఎల్ హైదారాబాద్ లో
ఎకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగాలు పడినాయి.
దానికి ఆచార్యగారు ధరఖాస్తు పెట్టుకున్నారు.
ఇంటర్వూలో తాను ఇది వరకు పని చేసి మన్ననలు పొందిన ఎస్. బాలసుబ్రమణ్యన్ (ఐ.ఎ అండ్ ఎ.ఎస్) ఉన్నారు. వారు బోర్డు సభ్యులకు ఆచార్య గారి పనితనం అంకితభావం గురించి చెప్పారు. వారంతా ఆచార్యగారు ఎన్నుకున్నదే కాక 4 అడ్వాన్స్ ఇంక్రిమెంట్స్ ఇచ్చి, హైదారాబాద్‌లో పోస్టు చేశారు.ఈ విధంగా మనం పడిన కష్టానికి ఏనాటికైన ఫలితం లభిస్తుంది.

# వ్యక్తిగత అవసరాలకు, ధర్మ నిర్వాహణకు

వైవిధ్యం దాని పరిష్కారం.

ఐ.డి.పి.ఎల్ లో పని సాఫీగా సాగుతు , సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్‌గా ప్రమోషన్ వచ్చి ఎకౌంట్స్ డిపార్టుమెంట్ ద్వారా ఆర్థిక పరంగా ఐ.డి.పి.ఎల్ కు మంచి సేవలు చేసే అవకాశం వచ్చినది. కాని కంపనీ ఉత్పత్తులు వ్యాపారము తగ్గి , మూసివేసే స్థితికి వచ్చింది. మరణించిన శవాన్ని నక్కలు

పీక్కుతిన్నట్లు పైనుండి క్రింది వరకు

అందరు పీక్కుతినే అవినీతి పరులకు

ఆచార్యగారు ఒక కొరకరాని కొయ్యగా మారారు.

దొంగ మందుల బిల్లులు(మెడికల్ బిల్స్) దర్యాప్తి చేసి నివేదిక పంపవలసినదిగా డిల్లి కేంద్ర కార్యాలయం నుండి ఆచార్యగారికి రహస్య ఆదేశాలు అందినవి. ఈ దర్యాప్తు జరుపుటకు అందరితో పాటు 5గం. ఇంటికి వెళ్ళి భోంచేసి తిరిగి 7గం.వచ్చి , తెల్లవారి జామున 2-3గం.ప్రాంతంలో ఎవరికి తెలియకుండా రహస్యంగా పని చేసి, 16 లక్షల అవినీతి నివేదికను కేంద్రకార్యాలయానికి అందిచారు. ఈ రహస్యం విచారణ ఆచార్యగారు చేశారు అని తెలిసి , వారి పై దౌర్జన్యం చేసి , దారిలో వారిపై రౌడీల చేత దాడి చేయించారు.అయినా వారు తన ధర్మాన్ని తాను నిర్భయంగా చేస్తు వచ్చారు .

కొన్నాళ్ళకు కంపని ఉత్పత్తి మొత్తం మూతపడి

అందరు ఉద్యోగులందరు రావడం మానేసి ,

ఎల్.ఐ.సి, చిట్‌ఫండ్స్ , పార్టుటైం ఉద్యోగాలు

ఎవరికి తోసినవి వారు చేసుకుంటున్నారు.

ఆచార్యగారికి " రోజు రావడం ఖాళిగా కూర్చోవడం నెల జీతం మాత్రం సక్రమంగా తీసుకోవడంతో బాధ ప్రారంభమయ్యింది. ఇది ప్రభుత్వ ఉద్యోగం వదులుకోలేరు. మరో ప్రక్క పిల్లలు ఉన్నత విద్యలకు, వివాహాలకు వచ్చారు. డబ్బు అవసరం కాని " నేను తీసుకునే డబ్బు పని లేకుండా తీసుకోవడం వల్ల ప్రభుత్వానికి , ప్రజలకు ఋణగ్రస్తుడ్ని అవుతున్నాను" అనే ఆవేదన ఆచార్యగారిలో అణువణువున ప్రారంభమయ్యింది. ఆ కంపనీకి వి.ఆర్.ఎల్ పెట్టి పదవి విరమణ చేశారు.

"ఒక మూడు నెలలో సొంతం పాఠశాల పెట్టి ,

వచ్చిన ఆధాయంతో కుటుంబ భాధ్యతలను

సర్ధుకుందాం" అని నిర్ణయించుకున్నారు.

1993లో ఐ.డి.పి.ఎల్ నుండి ఆగస్టు లో బయిటకు వచ్చారు.

వ్యక్తిగతంగా కష్టమైనా వారి కుటుంబ పరంగా ఇబ్బంది అయినా ఆచార్య

తన ధర్మాన్ని నిర్వర్తించిన తృప్తి మిగిల్చింది. ఉద్యోగం లేదా భాగస్వామ్యం లేదా సొంతం

25 ఏళ్ళు ప్రభుత్వ ఉద్యోగాల నుండి విడుదలై, సొంతంగా పాఠశాల పెట్టుకుని, ఇక మీదట నలుగురికి ఉద్యోగాలు ఇవ్వాలనే సంకల్పం నిలపుకుని , పాఠశాల కొరకు అద్దె భవనాలు వెతుకుతున్నారు. ఈ విషయం తెలిసిన జి.పుల్లారెడ్డిగారు ఆచార్యగారిని పిలిపించారు. “ మా పాఠశాలను నడుపుట కొరకు నీకు కావలిసిన వేతనం ఇస్తాను” రా అని అడిగారు. అప్పుడు ఆచార్య గారు “ నేను ఉద్యోగిగా చేరను భాగస్వామిగా చేరతాను ” అన్నారు. అప్పుడు జి.పుల్లారెడ్డిగారు కాదుకాదు భాగస్వామి ద్వారా నేను చాల నష్టపోయాను, ఇక మీదట భాగస్వామ్యం చేయనని నిర్ణయించుకున్నాను అని అన్నారు . అప్పుడు ఆచార్యగారు 25సం. ఉద్యోగం చేశాను , ఇక మీదట ఉద్యోగం చేయనని నిర్ణయించుకున్నాను అన్నారు. ఈ విధంగా ఇద్దరు ఒక ఒప్పందానికి రాలేక పోయారు.అయినా జి.పుల్లారెడ్డి పట్టుదలతో కారు పంపించి ఆచార్యగారిని అల్పాహారానికి పిలిచి “ ఏదైన ఒక మాట చెప్పు నీకు ఏమి కావాలో తీసుకో” అని పట్టుదలతో రెండు నెలలు మంతనాలు సాగించారు. చివరకు ఆచార్యగారు కార్ల్‌మార్క్స్ సిద్ధాంతంతో “ చేయగలిగినంత పని చేయాలి అవసరం ఉన్నంత డబ్బు తీసుకోవాలి” . అనే పద్ధతి ప్రకారం “మీ విద్యాలయాలు మా విద్యాలయాలుగా భావిస్తాను , కష్టపడతాను , అభివృద్ధి చేస్తాను, మాకు కావలిసిన పారితోషకం తీసుకుని, మిగిలనది మీకు ధర్మంగా లెక్కలు అప్పగిస్తాము . విద్యాలయాల నిర్వహణలో పూర్తి స్వాతంత్ర్యం అధికారం ఇవ్వాలి. మాపై నమ్మకం ఉంచాలి ” అని ఆచార్యగారు చెప్పిన ప్రతిమాటకు పుల్లారెడ్డిగారు ఒప్పుకున్నారు.

ఆచార్యగారు 1993 నుండి 1999 వరకు కేవలం 76తో మంది ఉన్న జి.పుల్లారెడ్డి హైస్కూల్ లో ప్రినిపాల్/కరస్పాడెంటుగా బాధ్యతలు చేపట్టారు.జి.పుల్లారెడ్డి హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్యను 76 మంది నుండి 1800 మందికి వరకు పెంచారు.అదనంగా జి. పుల్లారెడ్డి ఫార్మసి కాలేజ్, జి. పుల్లారెడ్డి డిగ్రీ అండ్ పి.జి కళాశాలలను జి. నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలల స్థాపనకు, ఎదుగుదలకు కారకులయ్యారు. 25 సం . ఎకౌంట్స్ విభాగంలో పనిచేసిన ఆచార్యుల వారు 5సం .లో ఒక విద్యావేత్తగా ఎదిగిన అనుభవం ఒక కొత్త మలుపుని ఇచ్చింది.

**ప్యాషన్ జీవన దశను మారుస్తుంది.**

గురుతుల్యులు శ్రీ సాయిగంగా మహాదేవ్ గురూజీ విద్యార్థి పసనూరి శ్రీనివాస్ శంకర్ ఈ- కామర్సులో బిజినెస్స్ మొట్టమొదటి సారి హైటెక్ సిటిలో వారి పేర

వారికి ఆచార్యగారు అత్యంత ప్రీతి పాత్రుడు. వారు లేని సమయంలో వారు ఆచార్యగారి ద్వారా పని చేయాలని బోధించి వెళ్ళారు. అందుకు వారు ఆచార్యగారిని ఆ కంపనీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , చీఫ్ ఆఫరేటింగ్ ఆఫీసర్ (సి.ఒ.ఒ ) గా నెలకు లక్ష్య యాభై వేల గౌరవవేతనంతో భాగస్వామిగా 1999లో చేర్చుకున్నారు. ఆ సమయంలో ఆచార్యగారు ప్రపంచ భోగభాగ్యాలను చూశారు.కాని అవి వారికి తృప్తిని ఇవ్వలేదు. అది తగదని తెలిసి వారు బయిటకు వచ్చారు.

కొంత కాలంగా మానవ విలువలతో కూడిన వారి పి.హెచ్.డి భారతీయ సనాతన సంస్కృతిపై ఆధారపడి ఉంది . దీనిని అమెరికా, ఏరోపా సంస్కృతులతో మార్చి పరిశోధించమని యూనెసెఫ్ వారు రెండు సంవత్సరాల ప్రాజెక్టు ఇచ్చారు. ఆ విషయం చెప్పడానికి ఆచార్యగారు జి .పుల్లారెడ్డిగారి దగ్గరకు వెళ్ళారు. ఆ సమయంలో " ఒయాసిస్ స్కూల్ " విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి మూసివేసే దశకు వచ్చింది. అప్పుడు ఆయన ఆచార్యగారిని జి పుల్లారెడ్డి విద్యాసంస్థలు అభివృద్ధి చేసినట్లుగా అదే ఒప్పందంతో ఒయాసిస్ స్కూల్ "ను అభివృద్ధి చేయమని అడిగారు. వారి మాట కాదన లేక 2001లో " ఒయాసిస్ స్కూల్ " ప్రిన్సిపాల్ కరస్పండెంటుగా బాధ్యతలు చేపట్టారు .తరువాత ఆ భాద్యతలతో వారు అమెరికా వెళ్ళలేక పోయారు ఈలోపు 2003లో రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారితో పరిచయం ఏర్పడటం లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్ స్థాపించి, ఒయాసిస్ స్కూల్ 'కు రాజీనామ చేసారు కాని జి .పుల్లారెడ్డిగారు ఒప్పుకోలేదు దానితో లీడ్ ఇండియా 2020 " మీ అభివృద్ధే దేశాభివృద్ధి " శిక్షణా కార్యక్రమములను ఒయాసిస్ స్కూల్ కేంద్రంగా చేసుకుని, ఈ రాష్ట్రవ్యాప్తంగా శిక్షణలు ఇస్తు , మరో ప్రక్క ఒయాసిస్ స్కూల్ 1800 మంది విద్యార్థుల సంఖ్య వరకు అభివృద్ధి చేసి, శంషాబాద్‌లో మరోక శాఖపెట్టి ,అక్కడ 1100 మంది విద్యార్థులను అభివృద్ధి చేయడం జరిగింది.

2013లో లీడ్ ఇండియా 2020 ఉధ్యమానికి తోడుగా , లీడ్ ఇండియా భారత్‌రత్నా చైన్ అఫ్ స్కూల్స్ ప్రారంభంచేసి, ఒయాసిస్ స్కూల్ నుండి డిసంబర్ 2015న పదవి విరమణ చేశారు.

2001 నుండి 2015 వరకు అటు ఒయాసిస్ స్కూల్స్ అభివృద్ధి , ఇటు లీడ్ ఇండియా ఉధ్యమం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి ప్రయాణంలో జీవితానికి ఒక గొప్ప గుర్తింపును తెచ్చినాయి. ఎంతో తృప్తిని ఇచ్చాయి. ఇది కేవలం దైవ అనుగ్రహం .

## ప్రాణం కన్నా ధర్మం మిన్న

జి. పుల్లారెడ్డి ట్రస్టు అడ్మనిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎ.ఒ) పని చేస్తు , విద్యాలయాలకు ప్రిన్సిపాల్/కరస్పాండెంట్‌గా బహువిధ బాధ్యతలు నిర్వహిసున్న సందర్భంలో జి. పుల్లారెడ్డి విద్యాసంస్థల 5 ఎకరాల భూమి , మహిదీపట్నం రెండు పార్టీలవారి తగాదులలో ఉండేది.

1వ సంఘటన: ఒక ఆదివారం రోజు, ఒక పార్టీ ఇంట్లో లేని సమయంలో తన బలగాన్ని పెట్టి తగాదాల్లో ఉన్న భూమి పెన్సింగ్ తీయించారు. సాయంకాలం గదిలో కూర్చుని ఆచార్యగారు పుల్లారెడ్డిగారు మాట్లాడుకుంటున్నారు. అప్పుడు కేవలం ఒక వాచ్ మెన్, ఒక ఆయా మాత్రమే వారి వద్ద ఉన్నారు . వారిద్దరు పరుగెత్తుతు వచ్చి పెన్సింగ్ తీసేసిన పార్టీవారు కర్రలు గడ్డపారలతో " పుల్లారెడ్డి ఎక్కడ..? ఎ.ఒ ఎక్కడ..? చంపేస్తాం" అని పరుగెత్తుకొస్తున్నారు సార్ అన్నారు ." మేము వెళ్ళిపోయాము, మేము ఎవ్వరం లేము " అని చెప్పండి అని వాళ్ళను పంపించి వేశారు. తలుపు వేసి లైట్లు ఆపి, మీరు ధైర్యంగా ఉండండి! అని పుల్లారెడ్డిగారికి ధైర్యం చెప్పి , ఆచార్యగారు లేచి వెనుకవైపు నుండి తలుపులు బిగించి గట్టిగా పట్టుకున్నారు . వాళ్ళు అవతలి వైపు నుండి కర్రలతో బాదారు. లేరు అనుకుని కొద్ది సమయానికి వెళ్ళిపోయారు . తరువాత మెల్లిగా ఆయా వాఛ్ మెన్ వచ్చారు.డ్రైవర్‌కి ఫోన్ చేసి కళాశాల వెనుక వైపుకి కారు తెప్పించుకుని, చీకటిలో మెల్లమెల్లగా ఇద్దరూ బయటపడ్డారు.ఆచార్యగారి సమయస్ఫూర్తి, ధైర్యం భగవంతునిపై నమ్మకం వారిని కాపాడినాయి.

2వ సంఘటన: మరొక తాగాదాలో ఎప్పుడు కోర్టులో కేసు ఉన్నా ఎప్పుడు పోలీస్ వాళ్ళు దర్యాప్తుకు వచ్చినా ఆచార్యగారు పత్రాలు చూపించి మాట్లడే వారు .వాళ్ళు రాకుండా ఎప్పుడు నీవే వస్తావు ఎందుకు..? అని రావద్దని బెదిరించేవాళ్ళు అయినా వెళ్ళే వారు. తరువాత వాళ్ళు ఆచార్యగారి భార్య బిడ్డలకు ఫోన్ చేసి , మీ నాన్న ఆపీస్‌కి వస్తే , చంపేస్తామని బెదిరించేవాళ్ళు.ఆచార్యగారి భార్య పిల్లలు ఎంత ఆపినా, ఏమి కాదు , మీరు ఏమి బయపడవద్దు , మనకు దేవుడు ఉన్నాడు అని తెగించి మొండిగా వెళ్ళే వారు. ఒక రోజు ఆ పార్టి యజమాని ఆచార్యగారి దగ్గరకు వచ్చాడు. మేము భూమి లావాదేవిలు చేస్తాము , మాకు అడ్డు వచ్చిన వారిని చంపడానికి మాకు కిరాయి హంతకులు ఉంటారు. హతమార్చి వాళ్ళు జైలికి వెళ్తే వాళ్ళ కుటుంబాలను మేము పోషిస్తాము .

నీకు ఎంత డబ్బు కావాలో చెప్పు ఇస్తాము. మొండికేసి వచ్చావంటే , మా వాళ్ళు ఇక్కడే నిన్ను చంపేస్తారు అని బెదిరించాడు. ఆచార్యగారి మొండిగా " ఏరోజు ఏవిధంగా నా చావువ్రాసిఉంటే. ఆరోజు ఆవిధంగా చస్తాను. ఇది దేవుడు వ్రాసిన రాత , దానిని మనిషి ఏమి మార్చలేడు. న్యాయమైన మా హక్కు కొరకు పోరాడడటమే నా ఉద్యోగ ధర్మం" అని నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. నీవు మూర్ఖుడివి కాలం మూడింది. ఆఖరిసారి చెప్తున్నాం, నా మాట విను, నీ పిల్లలు అనాదలు అవుతారు అని హెచ్చరించి వెళ్ళిపోయారు.

కొద్ది రోజులైన తరువాత ఒక రోజు సాయంత్రం 6 గం . అందరు వెళ్ళిపోయినా ఆచార్యగారు తన గదిలో వారి పనివారు చేసుకుంటున్నారు. నలుగురు గూండాలు, బారెడు మీసాలు, గడ్డాలు, కర్ఖశమైన కళ్ళు ముఖం, విభిన్నమైన వేశధారణతో వచ్చారు. ఇద్దరు బయిట గేటు దగ్గర నిల్చున్నారు, ఇద్దరు ఆచార్యగారి వంక వస్తూ , ఒకడు తలుపు దగ్గర నిల్చున్నాడు, మరోకడు అరుస్తు వారి వైపు వస్తు కత్తి తీశాడు. " అరే అచ్చా భోలేతో సున్తనహీ ఆజ్ తేరేకో మార్ డాలేంగే " ( నీవు మంచిగ చెప్తే వినవురా.. ఈరోజు నిన్ను చంపేస్తాము ) అంటు ముందుకు దూసుకొచ్చాడు. ఆచార్యగారు భగవంతునికి సమర్పణ అయిపోయి, దృశ్యశక్తి సాధనను వినియోగిస్తు , వారి కళ్ళలోకి ప్రసరింప చేస్తు , " భయ్యా ఏక్ మినిట్ మేరా ఏక్ బాత్ సునో , మేరా పాస్ హతియార్ నహి ఏక్ బార్ సునో ఫిర్ జోక్నహే కరో సునో సునో సునో ప్లీజ్ ప్లీజ్ " (సోదరా ..! ఒక్క నిముషం వినండి , నా దగ్గర ఏమి ఆయుధం లేదు ,మీరు నేను చెప్పేది వినండి, తరువాత మీరు ఏమి చేయాలనుకుంటారో చేయండి.) అని వాళ్ళను చూస్తు అన్నారు. ప్రక్క తలుపు దగ్గర ఉన్నవాడు రెయ్ రేయ్ టహరో ఓ కుచ్ బక్రాహై (వాడేదో వాగుతున్నాడు విను ) అన్నాడు . ఆచార్యగారు "భయ్యా ఆఫ్ భీ ఆవో ..జర్రా బయిటో , ఏక్ బార్ సునో , ఏక్ బార్ సునో, మెహర్ బాని కరో ఖుదాఆప్‌కో అచ్చా కరేగా" (కొంచం మీరు కూడా ఇలా రండి! వచ్చి కూర్చోండి, దయచేసి రండి! భగవంతుడు మీకు మేలు చేస్తాడు రండి ! కూర్చోండి ఈ ఒక్కమాట వినండి ! ) అని అన్నారు. దేవుని దయవల్ల సానుకూలంగా స్పందించి వారంత వచ్చి కూర్చున్నారు. వాళ్ళకు పాపం, పుణ్యం, కర్మ ఫలం, చంపడం వల్ల వాళ్ళ పిల్లలకు ఏర్పడే కష్టాల గురించి, వాళ్ళను చూస్తు మనసు మారుస్తు దృశ్య శక్తి ప్రసరింప చేస్తు ధర్మ ప్రభోదన చేశారు.

కొద్ది సమయం తరువాత వాళ్ళు " సాథ్ అజ్ అప్ కో మార్‌కే గల్తికకాం వో జాతాత , మాఫ్ కర్నాదో " (ఈ రోజు మిమ్ముల్ని చంపి , మహా పాపం చేసేవాళ్ళ ం మమ్ముల్ని క్షమించండి ) అని అన్నారు.

గీతా శ్లోకం: అనన్యాశ్చింతయంతో మాంయే జనఃపర్యుపాసతే

తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమం వహామ్యహమ్

అనన్యా: చింతయంతః–మాం –యే– జనా: పర్యుపాసతే

తేషాం – నిత్యాబియుక్తానాం –యోగ క్షేమం –వహామి.

అర్థం: పరమేశ్వరుడు నన్నే నిరంతరము అనన్య భక్తితో చింతన చేయుచు నిష్కామ భావంతో సేవించువారి యోగ క్షేమములను నేనే వహించుందును.

అని భగవంతునికి సమర్పణం చేసుకుని , సంపూర్ణ సాధనం శక్తితో , ఆత్మశక్తి జాగృతి చేసి దృశ్య శక్తిగా, వాక్ శక్తిగా మార్చి , సంపూర్ణంగా భగవంతునికి సమర్పణ అయిపోయినప్పుడు ఆ భగవంతుడు ఏవిధంగా రక్షిస్తాడో అనుభవించిన గడియలు ఈ రోజుకు తలచుకుంటే గగుర్పాటు కల్గిస్తాయి అంటారు ఆచార్యగారు .

శ్రీరామ రక్ష సర్వజగత్ రక్ష .

## గాంధీజీని బాపూజీ అని ఎందుకు అంటాం..?

గాంధీజీ గొప్ప వకీలే కాదు, మన దేశ స్వాతంత్ర్య సేనాని వారి విజయాలన్నిటికి మూలంగా వారు సాధించుకున్న ఆత్మ శక్తి . స్వాతంత్ర్య సంగ్రామం జరుపుతున్న సమయంలో , ఏ కష్టం వచ్చినా భగవత్‌గీతను తెరిచి చూసేవాడు , ఆ తెరిచినటువంటి పేజిలో ఆ సమస్యకు పరిష్కారం దొరికేది. భగవత్ గీత మనము స్నానం చేసి, మడి ఆచారాలతో మందిరంలోనే చదవాలనుకుంటాం . కాని గాంధీజీ గీతాతత్వాన్ని ఎరిగిన వారు కాబట్టి..

శ్లోకం : నశరీర మలత్యాగాత్ నరో భవితి నిర్మలహ:

మానసేతి మలోత్యాక్తాత్ తతో భవతి నిర్మలహం"

" బాహ్య శరీరాన్ని ఎన్నీ సబ్బులు షాంపులతో స్నానం చేసి మనుషులందరు నిర్మలమైనామని భావిస్తారు. కాని బాహ్యశరీరాన్ని నడిపించే మనసు లోపలి మాలిన్యాలను శుభ్రం చేయడం వలన నిజమైన నిర్మలత్వము అనుభవం పొందవచ్చును" అని సమయం లేనప్పుడు బాత్‌రూంలో కూర్చుని, భగవత్ గీత చదివేవారు.

రెండవ అధ్యాయంలోని స్థిత ప్రజ్ఞ లక్షణాలు రోజు చదివేవాడు స్థిత ప్రజ్ఞునిగా జీవిస్తు నాయకత్వం వహించే వాడు.

పాట: రఘుపతి రాఘవ రాజారాం పతీతపావన సీతారాం

ఈశ్వర్ అల్లా తేరేనాం సభ్‌కో సమ్మతి వే భగవాన్

అని రామనామం స్మరిస్తు ఉండేవాడు. రామ్ రహీం అని హిందు ,ముస్లీం, సిక్కు ఈసాయిలందరిని ప్రేమతో చూసుకునే వారు. అందుకే అందరు ఆయన్ని బాపూజీ అని పిలిచేవారు. ఆఖరకు చనిపోయే ముందుకూడా హే..రాం అంటు తనువు చాలించి మనుషులందరు తనువు ఏరకంగా చాలించాలో చూపించిన మహాత్ముడు. ఇంతటి మహాత్ముని సిద్ధాంతాలే ఆచార్యగారి జీవితాన్ని నడిపించాయి. వారి జీవితంతో గాంధీజీని ముడి పెట్టుకోవాలనే ప్రగాఢమైన కోరిక కలిగింది. ఆచార్యగారికి పెండ్లి అయి, సంతానం కలిగిన తరువాత వారి పిల్లలందరికి నేర్పించారు " బాపు" అని, ఆచార్యగారు వారి పిల్లలు నాన్న అని పిలిచిన వారు మాత్రం బాపు అని పిలుస్తారు. వారి మనుమరాలు కూడా బాపు అని పిలుస్తుంది. ఈ బాపు సాంప్రదాయాన్ని కుటుంబాలల్లో కూడా కొనసాగిస్తారా ..? ఆలోచించండి..!

## దీక్ష జీవితాన్ని మారుస్తుంది

బాల్యంలో జరిగే కొన్ని సంఘటనలు, భవిష్యత్ జీవితంలో గొప్ప మలుపుని ఇస్తాయి. ఆచార్యగారు ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్నప్పుడు మార్గం మధ్యలో "వనవాసి రామాలయం" ఉంది. ప్రతి రోజు అక్కడ ఆగి, ఆ ఆలయం వైపుగా చూస్తు " ఓ రామా..! ఎందుకు నీ దేవాలయం ఒక్క శ్రీరామనవమి రోజు కళ్యాణానికి మాత్రమే తీస్తారు. రోజు ఎందుకు నీకు పూజలు చేయరు " అని చాల దీనంగా బాధతో భగవంతున్ని ప్రశ్నించేవారు కొన్ని సార్లు ఏడ్చేవారు. కళాశాలలో చదువుకున్న రోజులలో ఆచార్యగారు మిత్రులతో కలిసి , ఆ దేవాలయం అధ్యక్ష్యున్ని కలిసి "ఎందుకు మీరు నా రామునికి ప్రతిరోజు పూజలు చేయడం లేదు...? అని వారిని ప్రశ్నించారు . వాటి తాళం చేతులు ఇవ్వండి..! మేము పూజ చేస్తాము" అన్నారు. కాని అతను మీరు ఏమైనా ఆర్.ఎస్.ఎస్ వాళ్ళా ..? మీకు ఈ విషయాలు తెలియదు వెళ్ళిపోండి ..! అని దురుసుగా మాట్లాడారు. ఆచార్యగారు ఇంటికి వచ్చి ,వారి నాన్నగారికి ఈ విషయం చెప్పారు.

అందుకు వారి నాన్న గారు " నీవు కుర్రవాడివి అక్కడ అంతా రాజకీయాల కంపు, ఆ ఆలయం జోలికి నీవు వెళ్ళకపోవడమే మంచిది " అని చెప్పారు . కాని ఆచార్యగారు అటువైపుగా వెళ్ళినప్పుడు , ఆ ఆలయం జ్ఞాపకం వచ్చినప్పుడు , నేను నా రాముని కోసం ఏమి చేయలేనా..! అని బాధపడేవారు. ఈ విధంగా వారు పెరిగిన కొద్ది , ఈ బాధ వారిలో పెరుగుతు వచ్చింది.

అవకాశం వచ్చినప్పుడల్లా ఆ సమస్య పరిష్కార మార్గాన్ని వెతుకుతుండేవారు. ఒక ప్రక్క ఆ దేవాలయంలో త్రాగుడు, జూదము , పనికిరాని పదార్థాలు పడేయడం పరిపాటి అయ్యింది. ఒక రోజు ఆ దేవాలయంలో త్రాగిన దుండగులు, ఒక బాలికపై అత్యాచారంచేయడానికి ప్రయత్నం చేశారు. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో ఉన్నవారంతా ఒక్కసారిగా భగ్గుమంది.ఆ దేవాలయం ధర్మకర్తలందరిని దూషించారు. వెంటనే ఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, పెద్దవాళ్ళందరిని తీసేసి కుర్రవాళ్ళకు అధికారం ఇచ్చారు. కొంతమంది పెద్దవాళ్ళు సలహామండలిగా ఏర్పడినారు. వారంత ఒక కమిటి వేసి ఏకగ్రీవంగా వారి నాన్నగారితో మాట్లాడి ముఖ్య సేవలకై ఆచార్యగారికి ముఖ్య కార్యదర్శి భాధ్యతలు ఇచ్చారు . ఆ విధంగా ఆచార్యగారిని ఆ రాముడు తన సేవలకు ఆహ్వానించాడు.

అది 1985 ఆచార్యగారు ఆ దేవాలయ అభివృద్ధి గురించి, రాత్రిపగలు ఆలోచన చేయడం, అందరిని సంప్రదించడం, అన్ని రామాలయాలు తిరగడం, ఎంతోమంది స్వాముల వద్ద సలహాలు ఆశీస్సులు తీసుకోవడం ప్రారంభించారు.

ఐ.డి.పి.ఎల్ రామాలయానికి తంజావుర్ నుండి 101 సం. కలిగిన " శ్రీ శ్రీ శ్రీ రామానందేంద్ర సరస్వతిస్వామి గళ్ " వస్తున్నారని తెలిసి, ఆచార్యగారు వారిని దర్శించడానికి వెళ్ళారు. వారి జనరల్ మేనేజర్ నాగరాజ్‌గారు ,ఆచార్యగారిని స్వామివారికి పరిచయం చేసి, వనవాసి రామాలయం గురించి తెలిపారు. స్వామీజీ ఆచార్యగారి దగ్గర నుండి జరిగిన అన్ని విషయాలు వివరంగా తెలుసుకున్నారు. ఈ వనవాసి రామాలయం చాల గొప్ప చరిత్రాత్మకమైన పురాతన మందిరం. నీవు దీని జీవనోద్ధరణకు పూనుకున్నావు, నీవు తరించెదవు , నేను నీకు దీక్ష ఇస్తాను చెప్పినట్లు చెసేదవా...? అని ఆచార్య కళ్ళలోకి చూశారు. ఆచార్య తన్మయత్నంగా చేతులు ఆకాశం వైపు చూపిస్తు " రామా నీ దయ " అని నేను దీక్షకు సిద్ధమే స్వామి అని మాట ఇచ్చారు.

తరువాత రోజు తెల్లవారు జామున 4గం.లకు శ్రీ గణపతి, శ్రీరామ మంత్ర దీక్ష ఇచ్చారు. ఆ దీక్ష తో ప్రతి రోజు, అయ్యప్ప స్వామి దీక్షమాదిరి, ఉదయం 4గం. చన్నీటి స్నానం చేసి , దైవారాధన చేసి , దీక్ష జపము పూర్తి చేస్తు స్వామికి నైవేధ్యము చేసి, అదే సేవించి దేవాలయం కార్యక్రమాలు చేపట్టడం అనవాయితిగా మారిపోయింది.

వనవాసి రామాలయం దినదిన ప్రవర్ధమానంగా మార్పును సంతరించుకుంది. భక్తులు శ్రద్దతో పని చేయడం, ప్రణాళికా బద్ధంగా పనులు ముందుకు సాగడం, మొదలు పెట్టాయి. చిన్నజీయర్ స్వామీజి ఆ ఆలయాన్ని సందర్శించి " బాలవికాస్ " కార్యక్రమాలు ప్రారభించారు. వారు విరాళంగా 97.50 పై.లు ఆచార్యగారికి వారు దేవాలయ అభివృద్ధికి మొట్టమొదటి విరాళంగా ఇచ్చారు.

**ఈనాటి హైదరాబాద్, రామాయణం కాలంనాటి కుంజవనం.**

శ్రీశ్రీశ్రీ విద్యానంద భారతి శంకరా చార్య స్వామిజీ; వేదోక్తనంగా భిన్నమైన విగ్రహములను గోవు తోక దారం కట్టి, వాటి చేత విగ్రహములను తీసారు. వాటిని కృష్ణానదిలో శాస్త్రోక్తకంగా నిమజ్జనం చేశారు . పంచలోహములతో కూడిన యంత్రం దేవాలయం యొక్క వివరాలు ఈ విగ్రహం దొరికినవి క్రింది విధంగా వివరాలు వాటిపై వ్రాసి ఉన్నవి.

స్థల పురాణం 300 సం.క్రితం విగ్రహములు స్థాపించబడినవని, దీని పేరు " వనవాసి రామాలయం" అని స్థల పురాణం . శ్రీరామ చంద్రుడు లక్షణ సమేతుడై పంచవటి నుండి రామేశ్వరం వెళ్ళు మార్గంలో " కుంజవనం" అనబడు ఈ హైద్రాబాద్ " రామ్ బకస్ బండా" అను ఈ స్థలమున ఒక రోజు నివసించినందుకు దీని పేరు వనవాసి రామాలయం అని వ్రాసిఉండేను.

ఈ విధంగా ఆ విగ్రహములన్ని తీసి వేసిన తరువాత అప్పటికే రోడ్డు నుండి 5-6 అడగుల లోతుకు దిగిపోయిన దేవాలయమును, అన్ని దేవాలయ నిర్మాణాలన్ని తీసివేసి ఒక ప్రక్కకు పెట్టి , పూజలు ప్రారంభించ బడినవి.

## దేవుడ్ని చూడగలమా..? దేవుడు ఏరకంగా సహాయం చేయును.

యత్ర యత్ర రఘునాధ కీర్తనం
తత్ర కృతమస్త కాంజనం
వాష్ప వారి పరిపూర్ణ యోజనం
మారుతిం నమతి రాక్షకాంతకం

ఇది రామాలయం కాబట్టి, ఎక్కడెక్కడ శ్రీరామ చంద్రుడి కార్యం జరుగుతుందో అక్కడ హనుమంతుడు ఆ కార్యం నిర్వహిస్తాడు సఫలం చేస్తాడు అని భక్తుల ప్రగాఢ నమ్మకం. కాబట్టి వనవాసి రామలయం నిర్మాణం కూడా ఆ స్వామివారే వస్తారని ఆచార్యగారి ప్రగాఢ విశ్వాసం . అందుకే మొదట హనుమంతుడ్నే మేల్కొలపవలసినదే అని తలంచి.దేవాలయ ఖాలి స్థలంలో 24గంటలు అఖండ " హనుమాన్ చాలీసా " జపము చేయాలనే సంకల్పం కలిగినది. ఆచార్యగారు వారి బృందం చాల మందిని, చాల దేవాలయాలల్లో భజనలను చేసే వారిని ఆహ్వానించారు. వారంత ఒక గంట,రెండు గంటలకొరకు వచ్చి వెళ్తాము. కాని 24గంటలు కొరకు రావడం కుదరదని చెప్పేశారు . ఎవరైన హనుమాన్ చాలీసా 11 సార్లు , 108 సార్లుకాని చేస్తారు. నీవేంటి 24గంటలు పెట్టుకున్నావు ..? అని ఎగతాలి చేశారు. వారి మాటలు ప్రవర్తనాలు ఆచార్యగారి మనసును ఏ మాత్రం కదిలించలేక పోయాయి. ఆయనకు తెలిసింది ఒకేఒక్క మంత్రం " రామా నీ దయ " ఆయన నమ్ముకున్నది ఒకే ఒక్కరిని ఆ శ్రీరామ చంద్రుడ్ని , దీనంగా కన్నులెత్తి ఆకాశం వైపు చూసి, మనసున ఆ శ్రీరాముడ్ని నిలుపుకుని " రామా నీ దయ " అని తన ధర్మపత్ని తో , దేవాలయం కమిటి వాళ్ళతో కలిసి పూజ చేసి , హనుమాన్ చాలీసా ప్రారంభించారు.

ఆచార్యగారు ధ్యాన నిమగ్నుడై ఆ హనుమంతులవారికే ఈ కార్యక్రమాన్ని అప్పచెప్పి ఇది ఎలా చేస్తావో అంతా నీదే భారం అని భక్తితో " హనుమాన్ చాలీసా" భజిస్తు కూర్చున్నారు.ఆచార్యగారు కళ్ళు మూసుకుని హనుమాన్ చాలీసా చదువుతున్నారు. ఆయన అంతరంగ ప్రపంచంలో భజన సంకీర్తనలకు పరవశిస్తూ హనుమంతుడు వారి మనసున నిండుగా ఒక గొప్ప కాంతి మధ్యలో దర్శనమిస్తు నృత్యం చేస్తు కనిపిస్తున్నాడు .

రాత్రంతా ఎక్కడ నుండి వచ్చారో భక్తులు, వనవాసి దేవాలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. హనుమాన్ చాలీసా దిక్కులు పిక్కటిల్లేలా మారుమ్రోగుతుంది. 24గంటల హనుమాన్ చాలీసా మహాఅద్భుతంగా జరిగింది . తెల్లవారిన తరువాత కూడా పట్టరానంత జనం వచ్చారు. సాయంకాలం వరకు కనీవినీ వెరగని రీతిలో మహాగొప్పగా ఆ కార్యక్రమం జరిగింది . అదే ఆ దేవాలయ పునర్ నిర్మాణానికి గట్టి బీజం వేసింది. కార్యక్రమం పూర్తైన తరువాత ఆచార్యగారి ధర్మపత్ని పద్మావతిగారు హారతి ఇచ్చి ఆచార్యగారితో కలసి దేవాలయం బయటకు వస్తున్నారు. ఒక పిచ్చి పిల్లవాడు నృత్యం చేస్తు వారి ఎదురుగా పరుగెత్తుకుని వచ్చి ప్రేమతో బయిటకు ఆహ్వానించాడు. ఇంటికి వెళ్తు పద్మావతిగారు ఆచార్యగారితో ఆ బాబు మనం లోపలికి వెళ్ళేప్పుడే కూడా అక్కడే ఉన్నాడు . హనుమాన్ చాలీసా 24గం. చేసి ఉంటాడు అని చెప్పినారు. కాని దేవాలయ పునర్ నిర్మాణమే లక్ష్యంగా ఉన్న ఆచార్యగారు ఆమె మాటలను అంతగా పట్టించుకోలేదు .

ఒక రోజు ఆచార్యగారు సతీసమేతంగా ఆనాటి దీక్షా విరమణకొరకై పూజ ముగించుకుని బయిటకు వచ్చారు. ఆచార్యగారి భార్య వారితో ఈ రోజు ఆ పిల్లవాడు " మీరు పూజలో ఉన్నప్పుడు మన ఇంటికి వచ్చాడు, అమ్మా ఆకలివేస్తుంది అన్నం పెట్టండి " అని అన్నాడు. నేను బోజనం పెట్టాను, బోజనం చేసి వెళ్ళిపోయినాడు .ఆ పిల్లవాడ్ని చూస్తే విచిత్రంగా ఉంది , ఒళ్ళు గగుర్పాటు కల్గింది అంతేకాదు అన్నం తినే విధానం. ఆ చూపులోని దైవత్వం , హనుమత్ స్వరూపంగా ఉంది అన్నారు. ఆచార్య గారి మనసులో కూడా ఆ పిల్లవాడ్ని మొదటిసారి చూసినప్పుడు అదే భావన కలిగింది.మనసులో హనుమంతుడే ఆ రూపంలో వచ్చి ఈ కార్యం దిగ్విజయం చేసి ఉంటాడు అని నమస్కరించుకున్నారు.

మరుసటి రోజు ఆచార్యగారు, స్కూటర్ పై హనుమాన్ చాలీసా చెప్తు వస్తున్నారు . వారి కాళ్ళ సందులో ఉన్న బ్రీఫ్ కేస్ క్రింద పడిపోయింది.వారు బండి ప్రక్కకు ఆపి, దిగక మునుపే ఒక పిచ్చిపిల్లవాడు ప్రేమగా చూస్తు , చిరునవ్వుతో ఆ బ్రీఫ్ కేస్ వారికి అందించి వీపు నిమురాడు.అతని చేతిలో ఉన్న పుస్తకంలో కూడా ఆచార్యగారు చదివే , హనుమాన్ చాలీసా పంక్తి నే ఉంది. ఆచార్యగారు వారి కళ్ళలోకి చూశారు.

నిన్న కనిపించిన హనుమంతుడే ఇతను అయి ఉండవచ్చును కదా ..! అని వారి మనసులో ఒక మెరుపులా అనిపించింది. క్షణం ఆలశ్యం చేయకుండా వెంటనే దిగి . వారి పాదాలను పట్టుకున్నారు. పట్టుకున్నవాడు పట్టుకున్నట్లే ఉన్నారు కాని ఆ పిల్లవాడు అదృశ్యం అయిపొయాడు . ఆచార్య నిజంగా దన్యజీవి, దైవదర్శన ఆనందం వర్ణనాతీతం . అప్పుడు హనుమాన్ చాలీసా ఏకాహం దిగ్విజయం చేసింది. ఈ దేవాలయం నిర్మాణం కూడా వారే చేస్తారనే నమ్మకం కుదిరింది.

ఈ సంఘటన తరువాత వారి సతీమణికి ఆ హనుమంతునిపై అపారమైన నమ్మకమూ ఎనలేని భక్తి ఏర్పడినాయి. నిరంతరం హనుమత్ చాలీసా పారాయణం చేసేవారు. ఇంటిలో ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చినా , 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసేవారు. ఆ ప్రత్యక్షదైవం హనుమంతుని యొక్క కరుణాకటాక్షమే అప్పటి నుండి ఇప్పటి వరకు ఆచార్యవారిని వారి కుటుంబాన్ని నడిపిస్తుంది .ఇప్పటికి ప్రతి పౌర్ణమికి 108 సార్లు హనుమాన్ చాలీసా చేయడం పరిపాటిగా మారింది. ఇది ఒక అనిర్వచనీయమైన అద్భుత హనుమత్ లీల.

### దివ్యశక్తి ప్రసారం

భగవంతునిపై పరిపూర్ణ విశ్వాసం, భక్తి ప్రపత్తి, ఆర్తితో కలిగి ఎవరైతే ఆరాధిస్తారో ..! వారిని ఆ స్వామి అనుగ్రహిస్తాడు. ఎన్నో విధాలు గా ఆదుకుంటాడు .భగవంతుడు సంతుష్టుడైనప్పుడు భక్తులను పరీక్షించడానికి కోరిన ప్రతి కోరికను నెరవేరుస్తాడు. వద్దంటే ఎన్నో సిద్ధులను ఇస్తాడు. తెలియకుండా మాయలో ముంచేస్తాడు.

దేవాలయ నిర్మాణం పనులు దాదాపు పూర్తి కావచ్చినవి. విగ్రహాల కొరకు ఆర్డర్ ఇవ్వబడినవి . విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు ముహూర్తాల కోసం పండితులను అడుగుతున్నారు. ఆచార్యగారు రామానామ ధీక్ష ద్వారా ఊహాతీతమైన అనిర్వచనీయమైన భక్తి తెప్పలు తెప్పలుగా అంతరాత్మ లోతుల్లో నుండి తొలుస్తు కళ్ళు మూసినా తెరిచిన కేవలం ఒక దివ్యమైన కాంతిలో జీవించడం ప్రారంభమైయ్యింది.

శరీరంపై ద్యాస పోయింది . నుదిటి భాగం అంతా శూన్యమై   కాంతి పుంజం ఆయనను నడిపిస్తుండేది. తెలియకుండా ఎక్కడికో వెళ్ళి పోయే వారు. ఆచార్యగారు ఒక రోజు నేరుగా చెన్నకేశవులు గారి ఇంటికి వెళ్ళారు.ఎవరో ముందుగానే చెప్పినట్లుగా వారు ఎదురువచ్చి , లోపలికి ఆహ్వానించి మర్యాదగా కూర్చోబెట్టినారు. ఆచార్యగారు రామాలయం నిర్మాణం ,వివరాలు వారి ముందు   ఉంచారు. ఆయన వినయంతో స్వామి మీకు కావలిసింది రాసుకోమ్మని బ్లాంక్ చెక్కు ఇచ్చారు . ఇటువంటి సంఘటనే సికింద్రాబాద్ కార్ఖానా లో జరిగింది.

ఆచార్యగారు తనను తాను మరిచిపోయి పూర్తిగా దైవత్వంలో మునిగిపోయి తాను వెళ్ళవలసిన చోటు మాత్రమే కనిపిస్తుండేది. వారి వెనుక కమిటి వాళ్ళు రావడం జరుగుతుండేది. ఒక రోజు లారెన్స్ కంపనీ అధినేత సాగి కృష్ణం రాజుగారి ఇంటికి చేరుకున్నారు. ఆ రోజు ఆయన వారి కొరకే ఎదురు చూస్తునట్లు ఎదురొచ్చి , వారిని పూజా గదిలోకి తీసుకొచ్చి, 1లక్ష రూ. విరాళం ఇచ్చి నమస్కారం చేసి పంపించారు.

ఆచార్యగారు దీనంగా దైవంతో  నాకు ఎందుకు ఇటువంటి లీలలు కల్గిస్తున్నావు..? నాకు ఇవన్ని అవసరం లేదు. నాకు కావలసినది నీవు ఒక్కడవే అని బిగ్గరగా అరిచే వారు , ఏడ్చే వారు , తనలో తాను మాట్లాడుకుని నవ్వే వాడు , ఆచార్యగారి పరిస్థితి చూసిన ఇంట్లో వాళ్ళు అందరు , వారికి పిచ్చి ఎక్కిందని భయపడ్డారు.వారికి దీక్ష ఇచ్చిన గురువుగారి పరిస్థితిని విన్నవించుకున్నారు. ఆయన సహృదయంతో వారి మఠం నుండి రాంభావ్ స్వామీజీని తంజావూర్ నుండి పంపించారు .

రాంభావ్ స్వామీజీ కొన్ని రోజులు ఆచార్యగారు తో పాటు   ఉండి వారిని గమనించారు.వారి ఇంట్లో  వారం రోజులు ఉచ్చిష్ఠ మహా గణపతి హోమం చేసారు. ఆచార్యగారు నిరంతరం వారితో "ఇవన్ని అవసరంలేదు , తీసివేయండి! ఈ సిద్ధులన్ని మాయ , అవసరంలేదు తీసివేయండి...! " అని ప్రార్థించారు. అతి కొద్దిరోజుల్లోనే వారు చేసిన యజ్ఞఫలంగా ఆచార్యగారిలోని సిద్ధులన్ని కూడా అదృశ్యమై యదార్థ భక్తి నిలచిపోయింది. సామాన్య స్థితి ఏర్పడినది.

## దేవాలయ ప్రతిష్ఠ – హృదయ ప్రతిష్ఠ

అప్పటికే దేవాలయం బాగా ప్రసిద్ధి చెందింది. చిన్మయ మిషన్ స్వామి చిన్మయానంద , వ్యాసాశ్రమ పీఠాధిపతి స్వామి విద్యానందగిరి, శుఖబ్రహ్మ ఆశ్రమ పీఠాధి పతి విద్య ప్రకాశానందగిరి , మహారాష్ట్ర నుండి హరిద్వార్ నుండి ఎంతో మంది ప్రముఖ స్వామిజీలు ఈ దేవాలయాన్ని ఆశీర్వదించారు. 18/02/1989 విగ్రహ ప్రతిష్టాపన ముహుర్తంగా పండితులు నిర్ణయించారు. దేవాలయ కమిటి వారి వద్ద కేవలం 22వేలు మాత్రమే మిగిలాయి. దేవాలయ కమిటి వారు ఆచార్యగారిని మీరు ఒక ప్లాన్ పద్ధతి ప్రకారం వెళ్ళరు, ఎక్కడెక్కకో వెళ్తారు, ఎవరినెవరినో తెస్తారు, అకస్మాత్తుగా పెద్ద పెద్ద కార్యక్రమాలు మా పై రుద్దుతారు అని నిందించారు. సరే మీరు ఒక పద్ధతి ప్రణాళిక ప్రకారం చేయండి అని ఆచార్యగారు ఇంటిలో కూర్చుని బాధపడుతు భగవంతునికి అప్పగించారు. " నీ ప్రతిష్ఠ నీవే ఎలా చేసుకుంటావో నీ ఇష్టం " అని ప్రార్థనలో లీనమైయ్యేవారు.

ఈ విషయం తెలిసి ప్రతీష్ఠాపన ఖర్చు అంతా నేను పెడతాను, ఆచార్యగారిని బాధించకండి అని చెన్నకేశవరావు ముందుకు వచ్చారు. పాటేల్ పరమేశ్వర్‌యాదవ్ ఇంకా ఎంతో మంది భక్తులు వారికి తోడైనారు. కమిటి వారు ఆచార్యగారిని క్షమించమని అడిగి తిరిగి మందిరానికి తీసుకువెళ్ళారు . ఆ తరువాత ఎక్కడ నుండి ఎవరు ఇస్తున్నారు అని తెలియకుండా సహాయం ప్రవాహంలా రావడం ప్రారంభమైయ్యింది . ప్రకాశం జిల్లా కారంచేడు నుండి శ్రీరాంగారు, శ్రీరామభక్త సమాజం తరపున 60 మందిని తీసుకుని దిగారు. 11రోజులు నిత్య అన్న సంతర్పణ జరిగింది. మరో ప్రక్క 11 రోజులు నిరంతర "హరే రామ హరే కృష్ణ భజన " జరిగింది . సాయంకాలం రామ లీలలు జరిగాయి. ప్రతిష్ఠాపక ముహుర్తానికి వేదఘోషతో రామనామ సంకీర్తనతో ప్రతీష్ఠాపన కనివిని ఎరుగని రీతిలో జరిగింది.

ఒక ప్రక్కకు డబ్బులేదు, మరో ప్రక్కకు ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరుగుతుంది. ఆచార్యగారు ఆ రాముడ్ని తలచుకుంటు, ఒంటిగా ఒక ప్రక్కన కూర్చొని " రామా నీ దయ, అపారము, అనూహ్యము ,అనిర్వచనీయము అని పరిపరి విధాలుగా, ఆర్తితో హృదయంలో ఉప్పోంగుతున్న నవ్వుతో ఏడుస్తు, చూస్తు కళ్ళు మూసుకుంటు ధ్యాన స్థితిలోకి వెళ్ళిపోయారు. దేవాలయ ప్రతిష్ఠ జరిగింది, ప్రసార వితరణ ప్రారంభమైయ్యింది. ఎక్కడ ఏమి జరిగినా ..! కూర్చున్న చోటినుండి లేచే పరిస్థితి లేకుండా ధ్యాన నిమగ్నమయినారు. వరసగా అందరు రామ నామ స్మరణ చేస్తు ఆక్కడ దేవాలయానికి వెళ్ళి నమస్కారం చేస్తూ ఇటు ఆచార్యగారికి నమస్కారం చేస్తున్నారు. దేవాలయ ప్రతీష్ఠాపన ఆచార్యగారి హృదయ ప్రతీష్ఠాపనగా జరిగింది. స్వామిజీ అనుగ్రహం, దీక్షాఫలితం, నిరంతరంగా జరిపిన ఆ రామనామ స్మరణ, అప్రయత్నంగా ఈ రోజుకు శ్వాసతో కలసిపోయి, హృదయంతో మిళితం అయిపోయి వారిలో రామనామం స్మరణం జరుగుతుంటుంది. భౌతికంగా వారి చుట్టు జరుగుతున్నా భౌతిక పరిస్థితుల నుండి ఆత్మారాముని దిశగా వారిని నడిపించడానికి " రామా నీ దయ " ఊత పదంగా నిరంతరం దానంతట అదే వచ్చేస్తుంది . భౌతికంగా వారిని రక్షిస్తుంది. ఆచార్యగారి చుట్టు ఉంటున్న లీడ్ ఇండియన్స్ ఎంతో మందికి ఇది అలముకున్నది. లీడ్ ఇండియా అనే వారందరిని రక్షించేటి కవచం " రామా నీదయ " .

ఆ " కోదండరాముని" నుండి "అంతా రామ మయం,ఈ జగమంతా రామమయం" అనే స్థితిలోకి నడిపిస్తుంది. " రామ్, రహీం, సిక్కు, ఈసాయి. సభకా మాలీక్ ఏక్ హై" అనే తత్వంలో జీవించడం అదే స్థితి, అదే గతి, అదే ఆచారణ, అదే ప్రచారం

**రామదాసు నిందలు సత్యమేవ జయతే**

కలికాలం కాబట్టి సత్యం, అసత్యంగా . అసత్యం, సత్యంగా సమర్థించబడుతుంది. అసత్యమే ప్రభలంగా , సత్యమని నలుగురి సమర్థన పొందుతుంది. కాని ఆఖరకు "సత్యమేవ జయతే "అన్నట్లు సత్యం జయిస్తుంది. సమాజ సేవలో ఎవరు గడపదాటి నలుగురి కొరకు, సమాజం కొరకు పని చేస్తారో ..! వా ళ్ళు ఏదో ఒక సమయంలో నిందలపాలౌతారు. కాని అది చేసేది ఎంత సత్యంగా చేస్తున్నామో ..! మన ఆత్మ సాక్షిగా తెలిస్తే చాలు. నలుగురు వేసే నిందల కొరకు బాధపడకూడదు.

ఆచార్యగారి జీవితంలో కూడా అలాగే వనవాసి రామాలయం నిర్మాణం విషయంలో , ఓయాసిస్ స్కూల్ విషయంలో , లీడ్ ఇండియా విషయంలో జరిగాయి.

వనవాసి రామాలయం పూర్తి అయిన తరువాత, ఆచార్యగారు పిల్లల చదువుల కొరకు శాలిబండలోని ఇల్లు అమ్మి , బోయినపల్లిలో ఇల్లు కట్టుకున్నారు. దాని తరువాత దేవాలయ పాత ధర్మకర్తలు కొంతమంది నిర్మాణంలో వారు డబ్బు దోచుకుని ఇల్లు కట్టుకుని వెళ్ళిపోయారని నిందించారు. మరో బృందం వారితో ఆచార్యగారిని నిందించిండం తప్పు ,"ఆచార్య అగ్ని లాంటివారు , మీరు ఆయన ఉన్నప్పుడు ఎందుకు అడగలేదు " అని రెండు బృందాలు తగువులాడాయి. ఒక దశలో బాగా కొట్లాడుకుని రక్తం వచ్చేలా కొట్టుకుని పోలీస్ స్టేషన్‌కి వెళ్ళారు.పోలీస్ వాళ్ళు ఆచార్యగారికి కబురు చేశారు.ఆచార్యగారు మీరు ఎవరిపై చర్యలు తీసుకోవద్దు నేను అందరితో మాట్లాడి సర్దుబాటు చేస్తాను అని చెప్పారు. వనవాసి రామాలయ పునర్ నిర్మాణానికి విరాళాలు ఇచ్చినవారందరు అట్టి విరాళాలు ఆచార్యగారు కాని కమిటి సభ్యులు ఎవరైనా ..! కాని వాటిని స్వార్ధానికి వాడుకున్నట్లు ఏవిధమైన ఋజువులు ఉన్నచో సమావేశమునకు రాగలరని చాటింపు వేశారు . " దేవాలయం డబ్బు స్వార్ధానికి వాడుకున్నట్లు ఎవరైనా ఆరోపణ చేస్తే , దేవాలయంలో శ్రీ రాముని సాక్షిగా గంగా జలం తులసితో ఒట్టు తినాలి ఆచార్యగారు ప్రమాణం చేశారు. డబ్బు తిన్నట్లైతే ఏడు తరాలవాళ్ళు నశిస్తారు లేదా నిందలు ఋజువు చేయలేక అపనిందలు వేసినవాళ్ళు నాశనం అవుతారు.
అని బహిరంగ లేఖరాసి కరపత్రంఅందరికి పంచిపెట్టారు. ఆ రోజు దేవాలయంలో దాదాపు 300 మంది వచ్చారు.నిందలు మోపిన వాళ్ళు ఎవ్వరు రాలేదు , వచ్చిన వారంతా చర్చించి " ఆచార్య చేసిన సేవలు ఎవ్వరు చేయలేదని , అలాంటి ఆయనను నిందించడం చాల పొరపాటని తీర్మానం చేశారు. " సంతాకాలు చేసి " పోలీస్ స్టేషన్‌కి పంపించారు. కొన్ని రోజుల తరువాత నిందించిన వాళ్ళు, ఆ ప్రదేశంలో ఒక్కరు మిగలలేదు ఇల్లు అమ్ముకుని ఉద్యోగాలు పోయి రోడ్డున పడ్డవారు,అనేక నష్టాలతో భాదపడినవారిని చూసి , ఆచార్యగారు భగవంతుడా వారి తప్పులను క్షమించి సౌఖ్యాన్ని కలిగించమని ప్రార్ధించారు.ఆచార్యగారి పిల్లలందరు గొప్ప చదువులు చదివి గొప్పవారిగా సుఖసంతోషాలతో ఆనందంగా ఉన్నారు. ఆచార్యగారిని ఆ దేవుడు రాష్ట్రపతి అబ్దుల్‌కలాంతో కలిసి లీడ్ ఇండియా ఉద్యమం ద్వారా దేశానికి సేవ చేసే భాగ్యాన్ని కలిగించారు.

## ప్రాణాన్ని వదిలేసి జీవితం చాలించే మోక్షం మార్గం ఏమిటి..?

పుట్టినవాళ్ళు మరణించక తప్పదు కాని చనిపోతు మోక్షం పొందే మార్గం ఏమిటి..? దీని కొరకే అన్ని మతములు , ఆరాధనలు, సాధనలు. మనం భారతంలో భీష్ముడ్ని చూశాము. అర్జునుడు కొట్టిన బాణాలతో అంపశయ్యపై పడుకుని కృష్ణున్ని చూస్తు “విష్ణుసహస్రనామం” చదువుతు విష్ణువులో కలిసిపోయి మోక్షం పొందిన సంఘటన మనకు తెలుసు . ఇది అసలైన ఆధ్యాత్మిక విద్య . అలాగే పరమహంస యోగానంద , పోతులూరి వీరబ్రహ్మంగారు, ముమ్ముడివరం బాలయోగి, పూజ్య రాఘవేంద్ర స్వామి సమాధి ద్వారా మోక్షం పొందిన ఉదహరణలు మనందరికి ఒక గొప్ప కను విప్పు .సర్వమానవాళికి అవి స్పష్టమైన సాధనా మార్గాలు .మన సాధనకు అవి స్పష్టమైన మార్గాలు.

1965లో హెచ్ .ఎస్ సి. పరీక్ష ఫీజు అడుగుట కొరకు ఆచార్యగారు వారి నాన్న గారి దగ్గరకు వెళ్ళారు . ఆ సమయంలో వారు కొనుగోలుదారులకు బట్టలు చూపిస్తున్నారు . ఆచార్యగారు వారి స్థానంలో కూర్చున్నారు. వీపు ఏదో తగులుతుంది. దిండు తీసి చూస్తే అది వారినాన్నగారి “ డైరి ”ఇదేమిటని ఆ డయిరిని విప్పగానే ఆ పేజిలో “ 31 మే 1985 శుక్రవారం ఏకాదశి, సంధ్యాసమయం సమాధి పరిసమాప్తి ముహూర్తం ” అని వ్రాసుకున్నారు. అది చూసి ఆచార్యగారి గుండె ఆగిశిపోయింది. ఎందుకు ఇలా నాన్నగారు వ్రాసుకున్నారు ..?వారు నాన్నగారిని ప్రశ్నించారు “ నీవు పిల్లవాడివి ఇతరుల డైరీలు చూడకూడదు ” అని ఆయన వారి వీపుపై నెమ్మదిగా తట్టి ఇటువంటి ప్రశ్నలు అడగరాదు. అని గద్దించారు.ఆ రోజు నుండి ఆ డేట్ ఆచార్యగారిని తినేసింది.కక్కలేరు మ్రింగలేరు. ఎంతోమంది జ్యోతిష్యులను స్వాములను దీని అర్థం ఏమిటి..? ఎలా సాధ్యం ఏమి చేయాలి ..? అని అడిగే వారు. కాని ఏ ఒక్కరు వారికి సమాధానం చెప్పలేదు. వారి ఆవేదన తీరలేదు. జనవరి కొత్త సంవత్సరం రాగానే 1985 నాన్నగారు “ నేను షిరిడి వెళ్ళి రావాలి తీసుకువెళ్ళు ” అని ఆచార్యగారిని అడిగారు . వారు వెంటనే షిరిడి సాయినాద్‌తో పాటు ఘాన్‌ఘనాపుర్ దత్తాత్రేయ క్షేత్రము, స్వామి బీదర్ జలనర సింహ స్వామి అవన్ని చూపించారు. దాని తరువాత వారి ప్రవర్తన మారిపోయింది.

ఆచార్యగారి పిల్లలను దగ్గరకు తీసుకుని ఎంతో సంభరపడే వాళ్ళు కాని వారిని దగ్గకు తీసుకోవడం మానేశారు. ప్రతి రోజు సాయంకాలం ఆచార్యగారు ఆఫీసునుండి వచ్చేవరకు తలుపు దగ్గర కూర్చుండి వారితో కబుర్లు చెప్పే వారు కాని అది కూడా మానేశారు.క ఆ విధంగా తన సాధనను లోతుగా పెంచుకుంటు ఆహారం తగ్గించారు కాల క్రమేనా మొత్తం మానేశారు. పాలు, పండ్ల రసం కూడా మానేశారు. బాగా బక్క చిక్కారు. ఎంతచెప్పినా స్పందించేవారు కాదు. ఇక శరీర ధ్యాస రానురాను తగ్గిపోయింది. అంతకు మునుపు ఆచార్యగారు చిన్ననాటి నుండి చూసిన వారి నాన్న , తెల్లవారు 3గం.లేచి వర్షాకాలం చలికాలం కూడా చన్నీళ్ళతో స్నానంచేసి , దాదాపు 4-6 వరకు పూజలు చేసి , రామనామ కీర్తనలు గట్టిగా పాడేవారు . వాడ వాడంతా వారి అరుదైన కీర్తనలు వినేవారు. ఈ రోజులలో అవి ఎక్కడ వినరావు అనేవారు. వారు పడుకునే పడక ఎదురుగా ఒక చిన్న రామమందిరం కట్టుకున్నారు. అందులో సీతారామ లక్ష్మణ హనుమత్ మట్టి విగ్రాహాలను పెట్టుకున్నారు. ప్రతి సం. వాటిని ఊరేగింపుతో వనవాసి రామాలయంనకు తీసుకెళ్ళి బాజా బజంత్రీలతో ఊరేగింపుగా తీసుకొచ్చేవారు.

ఇక చేతకాక మంచం నుండి లేవలేని పరిస్థితి ఏర్పడింది. ఆచార్యగారు 3నెలలు మార్చ నుండి సెలవు పెట్టి తన తండ్రిగారి సేవ చేస్తు ఉండే వారు. తెల్లవారు జామున వేడి నీటితో శరీరం అంతా స్పాంజ్ బాత్ (తడి బట్ట ) తూడ్చేవారు , టేప్ రికార్డర్ ద్వారా రామ భజనలు వినిపించే వారు . ఆ భజనలతో పాటు భజించేవారు.41రోజులు 31మే ఆఖరు అయ్యేటట్లు గురుచరిత్ర పారాయణం ప్రారంభించారు. ఆచార్యగారు ఆయనకు సేవ చేస్తు ఆయన్ని వదలకుండా ప్రక్కనే పడుకునేవారు.

30 మే 1985 రాత్రి తెల్లవారు జామున 3గం.లకు ఆచార్యగారి కలలో వారి నాన్నగారి దగ్గరనుండి ఒక జ్యోతి వెళ్ళిపోయి, ఆ రామునిలో కలిసిపోయినట్లుగా శరీరం మంటల్లో తగలబడుతున్నట్లుగా కల పడింది. దిగ్గున లేచారు. అదే సమయంలో వారి నాన్న గారు లేచి వారిని లేపడానికి ప్రయత్నిస్తున్నారు.శరీరం తాకి చూస్తే పూర్తిగా చల్లబడిపోయింది. అప్పటికే వారి మిత్రుడు డా.శరాబు అనంతంను వెంటనే పిలిపించారు. వారు వచ్చారు ఎంత ప్రయత్నించినా వారి నాడి దొరక లేదు.

అముదంతో కాళ్ళు చేతులు బాగా రాశారు. మెల్లిమెల్లిగా సూర్యోదయం కలిగిన కొలది మళ్ళీ మామూలు స్థితికి వచ్చారు. మద్యాహ్నం గురుచరిత్రపారాయణం పూర్తి అయ్యింది, బ్రహ్మణ సమారాధన, అన్నశాంతి చేశారు. మాములు స్థితికి వచ్చారు.

సాయంకాలం 4గం. బాలభారతి శిభిరం ముగింపు సమావేశానికి మినిష్టర్ గారు వస్తున్నారు ఆచార్యగారిని రావలసిందిగా అరుణ్‌కుమార్‌ఆచార్యగారు ఆచార్య గారిని అడిగారు. అప్పుడు ఆచార్యగారు వారి నాన్న గారిని " బాగున్నారా..? నేను శిభిరంనకు వెళ్ళి రానా ..? " అని అడిగారు.ఆయన వద్దు వద్దు అని సైగ చేసి దగ్గరగా పిలుచుకుని, శరీరంమంతా తడుముతు తన హృదయానికి హత్తుకుని నిండుగా ఆశీర్వదించారు . ఆ క్షణం వారు ఆచార్యగారిలో మమేకమైనట్లు అపురూపమైన అనుభూతి కల్గినది. ఆచార్యగారు వారి అమ్మగారిని అడిగి, అరుణ్‌కుమార్ ఆచార్యకు ఫోన్ చేసి వస్తాను అని ప్రక్క ఇంటి వారి దగ్గరకు వెళ్ళారు. అంతలో వారి అమ్మ గారు ఆచార్యగారిని రమ్మని కేక వేసింది.వారు వచ్చేసరికి వారి నాన్న గారు "రామా రామా రామా రామా " అని అనలేక అంటు ఆయాసపడుతున్నారు. ఆచార్యగారు వెంటనే ఆయన్ని చేతులు తీసుకుని "రామా రామా రామా రామా" అంటు బిగ్గరగా నివేదించారు. వారి అమ్మ గారు , పిల్లలు వారితో కలిసి రామా రామా అంటు రామునికి నివేదించారు . అంతలో వారి అమ్మ గారు ఉదయం వారు 7 గుళ్ళ నుండి తెచ్చిన తీర్థం వారి పిల్లలందరి చేత పోయించి ఆచార్యగారిని పోయమని చెప్పింది. వారు అది పోసేలోపుగా " ఇది ఘాన్‌ఘనాపూర్ తీర్థం ఇది కూడా పోయండి" అని చెప్పు ఒక ఆజ్ఞాత వ్యక్తి ఆ తీర్థం అందించారు " ఆచార్యగారు ఆ తీర్థం తీసుకుని పోయగానే వారి నాన్నగారు "రామా రామా "అంటు ఆచార్యగారి ఒడిలో ఒరిగిపోయారు . ఘాన్‌ఘనాపూర్ తీర్థం అని చెప్పి ఇచ్చింది ఎవరో..! ఈ రోజుకి అర్థం కాలేదు . కేవలం వారి కుటంబ సభ్యులు, మేనత్తలు మాత్రమే ఉన్నారు. ఆ విధంగా ఆయన సాధన చేసుకుని సంపూర్ణంగా రామునిలో నిలిచిపోయారని ఆచార్యగారి నమ్మకం .వారి నాన్నగారి జీవితంలో చూసిన ప్రత్యక్షమైన భక్తి ,జ్ఞాన, వైరాగ్య సాధన పరాకాష్ఠ ఆచార్యగారిని ఈ రోజుకు నడిపిస్తున్న జ్ఞాన గుళిక .

## మాతృవందనం .

ప్రపంచంలో ఏదైనా దొరుకుతుందేమో ..! కాని స్వచ్ఛమైన , నిస్వార్ధమైన పవిత్రమై తల్లి ప్రేమ ఎక్కడ ఎవరికి దొరకదు. భగవంతునిలో ఉన్న సర్వసద్గుణ సంపద అందరు అమ్మలో చూడవచ్చు . అందుకే అమ్మ కంటికి కనిపించే దైవం . దొంగైనా దొరైనా ఎట్టి వారైనా తమ తల్లి ప్రపంచంలోనే అందరికన్నా మిన్న అయిన ప్రాణ స్నేహితురాలు , ఆచార్య గారిని కూడా వారి అమ్మ అమితమైన ప్రేమతో బుగ్గలు గిల్లుతు , అన్ని విషయాలు పంచుకుంటు ఆత్మీయంగా ఒక ప్రాణ స్నేహితుల్లా ఉండే వారు.

ఆచార్య గారి అమ్మమ్మ లక్ష్మమ్మ , తాత మల్లయ్య . లక్ష్మి నరసింహా స్వామి ద్వారా పొందిన వర పుత్రిక వారి అమ్మ గారు. అందరికంటే చిన్నదైనా , అందమైన గారాల ముద్దు బిడ్డ. చిన్న నాటి ఆ ఇంటి కి రాణిగా ఆమెకు ఏ చిన్న కష్టం వచ్చినా అందరు ఆదుకుంటారు. పెళ్ళి అయిన తరువాత కూడా అలాగే ఆదుకుంటు వచ్చారు. ఆమెకు సంతానం లేదని అందరు లక్ష్మీనరసింహస్వామి పూజలు చేసే వారు. ఆ స్వామి వర ప్రసాదంగా ఆ చిన్న రాణికి 35వ ఏట కల్గిన వరపుత్రుడే మన ఆచార్యగారు వారిని చూసుకుని ఆ తల్లి ఎంతో మురిసిపోయేది. ఆమె కళ్ళన్ని ఎప్పుడు ఆచార్య గారి వైపే ఉండేవి.

ఆచార్యగారికి తల్లి విలువ తెలిసిన నాటి నుండి,ఉదయం లేవగానే రాత్రి నిద్రించే ముందు మాతృదేవోభవ అని ఆశీర్వాదం తీసుకునేవారు. ముఖ్యంగా 1982లో బాలభారతి శిభిరంలో మాతృదేవోభవ గురించి చెప్పు నాటి నుండి వారు తల్లి దండ్రులకు పాదపూజలు చేయిస్తున్నారు .అది రాను రాను మాతృవందనం అనే కార్యక్రమం మారింది. ఆ తరువాత కాలంలో అది " లీడ్ ఇండియాలో మదర్ సెషన్ " గా మారింది. ఆచార్యగారు ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే సమయం వరకు మధ్యలో ఏ మంచి జరిగినా ..! రోజుకు అనేక సార్లు ఆచార్య అమ్మ దీవెనలు తీసుకునే వారు . ఆమె చాల సంతోషిస్తు "నీవు చాల గొప్పవాడివి అవుతావురా నాన్న " అంటుండేది. ఈ రోజు వారికి ఏవి ఉన్నా..! అవి అమ్మా నాన్నల దీవెనలే అంటుంటుంటారు.

వనవాసి రామాలయం దగ్గర ఉన్న ఇల్లు వారి అమ్మ గారి పేరుతోనే ఉండేది . ఆమె పెళ్ళి అయినప్పటి నుండి దాదాపు 60 సం. గా ఉన్న ఆ పాత పట్టణాన్ని ఆచార్యగారి కోరిక మేరకు ఇల్లు అమ్మడానికైనా పాత పట్టణం నుండి కొత్త పట్టణం వెళ్ళడానికైనా ఏ రకమైన పేచీలు పెట్టక ఆచార్య గారు ఆయన పిల్లల సంతోషం కొరకు తన జీవితాన్నే త్యాగం చేసిన త్యాగ మూర్తి వారి మాతృమూర్తి.

**ఒక నిరక్ష్యరాసి కవికాగలదా..?**

ఆమె చదువురాని ఒక నిరక్ష్యరాసి అయినా భాదతో భక్తితో అర్తితో భగవంతున్ని వేడుకునేది. మనుమడు అమెరికా వెళ్ళిపోయి , చేతిలో డబ్బులన్ని ఖర్చు అయిపోయి, చాల కష్టాలను ఎదుర్కోంటున్నాడు అని తెలిసినప్పుడు. భక్తితో భగవంతున్ని ఈ విధంగా ప్రార్ధించింది.

పల్లవి: ఓ రామయ్య రావయ్య
మా చిన్ని సీనయ్య కష్టాలను తీర్చయ్య....

1.చరణం : కానరాని దేశాలకు వెళ్ళాడు
కళ్ళముందు లేకుండా ఉన్నాడు
సర్వాంతర్యామివి నీవయ్య
సీనయ్యను సల్లగా చూడయ్య
" ఓ రామయ్య "

2.చరణం : ఏడు సంద్రాలను దాటి వెళ్ళాడు
ఇతర దేశాలలో ఉన్నాడు
నీ నామం మరువని వాడయ్య
నీ దాసుడ్ని కాపాడు రామయ్య.....
" ఓ రామయ్య "

3.చరణం: అమ్మవు అయ్యవు దైవం నీవు
అందరికి ఇలవేల్పువు నీవు ...
అమ్మగ ఆకలి తీర్చయ్య
అయ్యగ ధైర్యమునివయ్య
" ఓ రామయ్య "

ఆమె 86 ఏళ్ళ వయసు వచ్చి బలహీనపడినా ఆమె ఆతృత అంతా రోజు ఆచార్యగారితో విన్న వించే విషయం " ఏమిరా..! డబ్బు మీద ఆపేక్షలేదు నలుగురురి బంధువులతో కలవవు పెండ్లి ,పేరంటాలకు వెళ్ళవు . ముగ్గురు ఆడ పిల్లలకు చదువులు పూర్తి కావలసి వచ్చినవి పెళ్ళిళ్ళు ఎలా చేయాలనే ఆలోచన ఆవేదన లేదు " ఎప్పుడు దేశం సేవ అని రోజు కొన్ని సంవత్సరాలముగా ఆచార్యగారిని ప్రశ్నించేది. ఇక ఆచార్య గారు ఆవేదనతో " ఓరీ భగవంతుడా....! మా అమ్మ తన జీవితం ఆఖరి చరమ దశకు వచ్చినా..! నీ పట్ల భక్తి భావన కలగజేయవు ఏమిటి..? నేను నా భార్య పిల్లలు వెంటరాము అనే ఆర్తి ఇవ్వవేమిటి..? ఈ పెళ్ళిళ్ళు సంసారం పట్ల వైరాగ్యం కలగ చేయవు ఏమిటి...? " అని ఆర్తితో భగవంతున్ని ప్రార్ధించేవారు. ఆఖరుకు సుందరాకాండ 41 రోజులు పారాయణం ప్రారంభించారు.భగవంతుని దయతో అమ్మ ఏ రోజు రామాయణం చదవని మనిషి రామాయణం అంతా కూడా ఆసు కవిత్వంతో ఈ విధంగా రామాయణం అంతా చెప్పింది.

రామా నీ దయ రామా నీ దయ .....

## అమ్మ ఋణం తీర్చుకోగలమా..?

ఎన్ని పూజలు చేసినా ఎన్ని శాస్త్రాలు చదివినా అమ్మ ఋణం తీర్చుకోగలమా..? గాంధీజీ శివాజీ అంతటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన తల్లులు ఎంతో మంది. తల్లి చూపిన ప్రేమకు అమ్మ చేసిన త్యాగాలకు వెలకట్టలేము. అంతే కాదు మన చర్మంతో చెప్పులు కుట్టించినా తల్లి ఋణం తీర్చుకోలేము. ఆచార్యగారు తన తల్లికి ఆధ్యాత్మిక భక్తి భావం తృప్తి ఆనందం కలగడానికి అనేక తీర్ధ యాత్రలకు పంపించారు . చిన్న జీయర్ స్వామిజీ దగ్గర ఉపదేశం ఇప్పించారు. ఇదే ఆఖరు వరకు ఆమె చేసుకున్న సాధనం .

ఆచార్యగారు తండ్రికి చేసిన సేవల లాగానే తల్లికి కూడా ఆఖరి రోజులలో మొత్తానికి సెలవు పెట్టి , అన్ని సేవలు తానే చేయాలని ఆతృతతో చేసేవారు. ఆఖరకు వారి భార్య స్నానం చేయుస్తున్న సమయంలో కూడా , చిన్నప్పుడు అమ్మ నాకు స్నానం చేయించింది, అలాగే నేను ఇప్పుడు చేయిస్తాను, అని తాను స్నానం చేయించి , తల్లి ఆశీస్సులు పొందేవారు.ఇవే ఆచార్య గారి జీవితాన్ని నడిపిస్తున్న నావలు అంటారు.

## జీవితం చివరకు తనవు చాలించడం ఎలా...?

పుట్టినాము కాబట్టి ప్రతి ఒక్కరం చావడం తథ్యం . కాని చావు అనగానే భయం కలుగుతుంది.అది కేవలం జీవితం మీద ఉన్న అనుబంధం . ఆ బంధాన్ని తెలుసుకుని తెంపుకుని, తనువు ఎలా చాలించాలన్నదే సాధన .

శరీరం శిధిలమౌతుంది. అవయవాలు అరిగి కరిగి అనేక బాధలకు గురి చేస్తుంది.మనసును జ్ఞానేంద్రియములను నిగ్రహించుకుని ఈ శరీర బాధలనుండి తప్పించుకుని , అంతరాత్మతో కలిసి ఈ తనువు చాలించడమే జ్ఞానం, ఇదే మోక్షం ఇదే సర్వ శాస్త్రముల సారము.

నాన్న గారు చేసిన ఈ సాధనను గమనించిన అమ్మ , తను కూడా అలాగే ఆచార్య గారి చేతుల్లో ఆఖరకు తనువు చాలించాలని కోరుకున్నారు.భగవంతుని దయ వలన ఆఖరు నిముషం, ఆచార్య ఒడిలో ఆచార్యతో పాటు రామ నామ స్మరణ చేస్తు తనువు చాలించారు.

ఆచార్య గారి ధర్మపత్ని పద్మవతీగారు లీడ్ ఇండియ భారత్ రత్నాస్ స్కూల్ పెట్టాలని నిర్మాణం చేయించే బాధ్యత తన మీద వేసుకుని రాత్రి పగలు కష్టపడి , 03/07/2013 నాడు నిర్మాణం చేయిస్తునే ఆచార్యగారి చేతుల మీద వారితో పాటు రామ నామ స్మరణ చేస్తు తనువు చాలించిన ధన్య జీవి.

పద్మావతిగారికి అన్ని వేళల్లో అండ ఉండి. ఆమెతో పాటు ధ్యానం చేసే “టోని” (ఢాబర్ మ్యాన్ వారి ఇంటి కుక్క ) అనారోగ్యంతో ఉండగా ఆచార్యగారు తన చేతుల మీద ఎత్తుకుని డాక్టర్‌గారి దగ్గర టేబుల్ మీద పడుకో బెట్టక మునుపే, ఆచార్యగారిని దీనంగా చూస్తు రామమంత్రం చెప్పక పోయినా..! దీర్ఘశ్వాస వదిలి తనువు చాలించింది.బహుశా ఆచార్యతో పాటు “ రామా నీ దయ ” అని అని ఉంటుంది.

## అన్ని స్థిర పడిన తరువాత అందరం ఏమి చేయాలి...?

చదువు ఉద్యోగం , వివాహం, సంతానం అన్ని స్థిరపడిన తరువాత అందరు చేసేది, ఇక నా పిల్లల అభివృద్ధే నా జీవిత లక్ష్యం పెట్టుకుని జీవిస్తారు. కాని జీవిత వృత్తాంతంలో మొదటి 25-30 సం,లు . చదువుకు , వివాహం కొరకు గుర్రంలాగ పోటీ ప్రపంచంలో పరుగెత్తుతాము . మిగతా 25-35 సం. అనగా 60 ఏళ్ళ వరకు కుటుంబానికి గాడిద చాకిరి చేస్తాము .

ఇక మిగిలి పోయిన బ్రతుకంతా ఆ కుటుంబానికి కుక్కలా పడి ఉంటాం. పట్టుకోవడానికైనా ..! మందుమాకుకైనా ..! పలకరించే మాట కైనా...! మనుషులకు సమయం ఉండదు. అందుకే వృద్ధాశ్రమాలు పెరిగి పోతున్నాయి. అవునా ...? కాదా...? పరిశీలించండి.

ఇవన్ని పరిశీలించిన ఆచార్య గారు నా చదువు, ఉద్యోగం, వివాహం, సంతానం వాటిలో స్థిర పడ్డారు. తరువాత నేను ఏమి చేయాలి..? అని ఆలోచన మొదలు పెట్టారు." నేను ఏది చేసినా , స్థిరమైన ఆలోచనతో వ్యక్తి, కుటుంబం , సమాజం , దేశం సమస్యలను తీర్చే వారి మార్గంలో పని చేయాలి...? నేను అభివృద్ధి అవుతు దేశాభివద్ధికి కృషి చేయాలి..? అని ఆలోచన చేశారు. దాదాపు 1సం.పాటు తండ్రితో, గురువులతో పెద్దలతో అనేక మంది మిత్రులతో చర్చించారు. ఆఖరకు బాలలు భగవత్స్వరూపులు అనే యదార్థాన్ని గ్రహించి , వారి ద్వారా సనాతన భారతీయ సంస్కృతి సంస్కారాలను విద్యా విలువలతో జోడించాలని , యోగా మిత్రులు ప్రో. జి .వెంకటరెడ్డి, వి.గుర్నాదం మరియు తదితరులు గురుతుల్యులు బద్రి సుదర్శన్ , డా. కేసరి హనుమాన్ , డా.యోగాచార్య ఎ. సీతారామయ్య, డా. టి.వి నారాయణ తదితరుల సలహ సహకారాలతో " బాల భారతి శిక్షణా సమితి,1982లో ఒక లాభాపేక్షలేని సంస్థను స్థాపించారు.దీని వలన విద్యార్ధులు విలువలను పాటిస్తారు, ఏ రోజుకైనా భారతదేశాన్ని విశ్వ గురువుగా చేస్తారు, అన్న నమ్మకం. ఇదే నమ్మకం కలిగిన వెంకటరెడ్డిగారి మిత్రుడు ప్రో. వై అరుణ్ కుమార్ 1985 నుండి ఇప్పటి వరకు ఆచార్యకు కుడి భుజమై ఈ మహాయజ్ఞానికి ఒక గొప్ప సమిధగా నడిపిస్తున్నాడు.

**మొదటి అడుగు వెయ్యి మైళ్ళ ప్రయాణానికి నాంది.**

ప్రతి మనిషి జీవితంలో ఏదో సాధించాలనుకుంటాడు . ఏది సాధించాలన్నా ! ఒక లక్ష్యం ఉండాలి.మనసులో అలలగా వచ్చే ఆలోచనలన్ని వ్యర్థం అవుతాయి .కాని లక్ష్యసాధనకు వచ్చే బలమైన ఆలోచనే మొదటి అడుగు. అడుగులు వేస్తు ప్రయాణిస్తున్న సమయంలో అనేక అడ్డంకులు, అవరోధాలు , ఆకర్షణలు , పెట్టుకున్న గమ్యం నుండి మనిషి ప్రయాణాన్ని ఆపుచేస్తుంటాయి, దారిని మళ్ళి స్తుంటాయి , అనుకోని చిత్ర విచిత్రాలు జరగడం సహజం. నలుగురు మధ్యన నిందించడం, దౌర్జన్యం చేయడం ఇంకా ఏవైనా కావచ్చు. ఏది ఏమైనా లక్ష్యం చేరే వరకు ఆగేది లేదు, అని గమ్యం చేరే వారే ధీరులు అదే విజన్ అదే విజయం . ఆచార్యగారు 1982 లో ప్రారంభించిన , వారి మొదటి అడుగు బాలభారతి ప్రయాణం , ప్రజల అధ్యక్షుడు డా. ఎ.పి. జె అబ్దుల్ కలాం విజన్ 2020 తో కలిపి , దేశానికి ఈ రోజు కలాంగారు లేకపోయినా ..! లీడ్ ఇండియా మిషన్ 2020 గా , 20 కోట్ల విధ్యార్ధులకు శిక్షణ ఇచ్చే దిశగా , ఎన్ని అడ్డంకులు వచ్చినా..! ఆగకుండా , అలుపులేక సాగిస్తున్న ప్రయాణం ఒక్కోక్కటి ఒక్కొక్క ఒక మరుపురాని మైళ్ళ ఘట్టముగా ఈ మరుపురాని మైళ్ళ ప్రయాణ గాథ మీ మదిని తొలికిస్తుంది. మీ జీవితానికి ఆలోచన కలిగిస్తుంది చదవండి...!

**బాల భారతి మొదటి శిబిరం, దొంగల దోపిడి, ప్రాణాంతక పాము.**

ఆచార్య , వెంకట రెడ్డి ,గురునాథం మరియు ఇతర మిత్రుల కుమారులు 22 మంది విద్యార్ధులతో బాల భారతి శిక్షణ శిభిరం గురుకుల ఆశ్రమ పద్ధతిలో 21 రోజులు చిన్మాయ ఆశ్రమం షాద్‌నగర్ లో ప్రారంభించారు.

ఆచార్య ఆఫీస్ ముగించుకుని శిభిరంకు కావలిసిన కూరగాయలు పండ్లు ఖరీదు చేసుకుని, సైకిల్‌పై 52 కి.మి దూరంలో ఉన్న షాద్ నగర్‌కు ప్రయాణమైనారు.తిమ్మాపూర్ దాటిన తరువాత చెట్ల పొదలలో నుండి వచ్చిన నలుగురు దొంగలు చుట్టు ముట్టి , నీ దగ్గర ఉన్న డబ్బు ఇవ్వమని అడిగారు. నేను పిల్లలకు శిభిరం నిర్వహించుటకు గాను వెళ్తున్నాను దానికి సంబందించి కేవలం రూ.150/ ఉన్నాయి . మీకు కావాలంటే తీసుకోండి కాని అది మంచిది కాదు అని చెప్పారు .వాళ్ళు ఆచార్యగారి జేబులన్ని చూశారు , వారికి 150రూపాయిలు మాత్రమే కనిపించింది.

అప్పుడు వారితో ఆచార్యగారు శిభిరం దగ్గరలోనే ఉంది. మీరు నాతో పాటు రండి ..! నలుగురం కలిసి పిల్లలకోసం మేము చేయగలిగినది చేస్తునాం. రండి మీరు కూడా చేస్తే చాలా బాగుంటుంది చేయండి ..! అని వారితో ప్రేమగా మాట్లాడారు . వాళ్ళు కొంత దూరం ఆచార్యగారితో పాటు నడుస్తు శిభిరం గురించి ఎన్నో విషయాలు ఆసక్తిగా తెలుసుకున్నారు . ఊరు దగ్గరకు రావడంతో తిరిగి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఒక చోట దెబ్బ తగిలినప్పుడు దానిపైననే మళ్ళీ దెబ్బలు తగులుతుంటాయి . అలాగే ఆచార్య గారి దొంగలనుండి తప్పించుకుని సైకిల్ ఎక్కి కొంత దూరం వెళ్ళగానే సైకిల్ పంఛర్ అయ్యింది.అంతే ఈసురో..! అంటూ ఈడ్చుకుంటు ఆకలి బాధతో 4.కి.మి నడుచుకుంటు అర్ధరాత్రి 12గం,లకు ఆశ్రమం చేరుకున్నారు.

ఆచార్యగారు కాస్త తిన్న తరువాత మిగిలిన బృందం కలిసి , నిర్వాహకులతో తెల్లవారి జరగబోయే కార్యక్రమాల గూర్చి , ఇంకా చేయవలసిన పనుల గూర్చి చర్చించుకుంటున్నారు . అంతలో ఒక పెద్ద పాము పిల్లలు పడుకున్న హాల్లోకి వెళ్ళడం ఒకరు చూసి వచ్చి చెప్పారు . వారంతా లేచి గది లోపలికి చూస్తే , ఆ పాము చాప ప్రక్కన గోడకు ఒక పిల్లవానికి మధ్యలో ఉన్నది . .నలుగురు నాలుగు కర్రలు తీసుకుని నాలుగు వైపుల నిల్చున్నారు. ఆచార్య గారు , వెంకట రెడ్డి గారు లోపలికి వెళ్ళారు. వెంకట రెడ్డి చాల ధైర్యవంతుడు , బాల భారతి శిక్షణ శిభిరం అన్నిటికి క్రమ-శిక్షణలో నడిపిన కార్యదీక్ష దురంధరుడు . వారు కన్ను మూసి తెరిచే లోపుగా పాము తోకను పట్టి బయిటకు దూకి నేలకు కొట్టి చంపాడు. ఒక్కసారి అందరం ఊపిరి పీల్చుకున్నాం స్నానాలు చేసి సామూహిక ప్రార్ధనలు చేశాం " ఓ భగవంతుడా ...! ఈ శిభిరాలు మేము నిర్వహించలేము ఈ దొంగల బెడద పాముల ప్రమాదాల గురించి తల్లిదండ్రులకు చెప్పలేము, లేని బాధ్యతలను తీసుకోలేము. నిండుగా మేము సమర్పణ అయిపోతునాం. మాకు ఏమి తెలియదు నీవే నిర్వహించుకోవాలి " అని ప్రార్థించాము. ఈ ప్రార్ధనలు లీడ్ ఇండియ శిభిరంలలో కూడా ఈ నాటికి ఒక పరిపాటి. ఆనాటి నుండి ఈనాటి వరకు ఎక్కడ ఏ ప్రమాదం లేకుండా, పదులలో జరిగిన బాల భారతి శిభిరాలు, ఈ రోజు వేలలో జరుగుతున్న లీడ్ ఇండియా శిక్షణలలో ఎక్కడా ఏ ప్రమాదం రాకుండా జరగకుండా భగవంతుడే రక్షిస్తున్నాడు . రామా నీ దయ .

## నిస్వార్థ సేవయే నిజమైన పరిష్కారం

వ్యక్తి , కుటుంబం , వ్యవస్థ , దేశంలో ఏ రకమైన, ఎటువంటి జఠిలమైన, సమస్యలనైనా, నిజమైన నిస్వార్థమైన సేవ పరిష్కరిస్తుంది. మనం కేవలం దీనిని నమ్మి నడుం బిగించి నడిచినచో ..! మీ పాదాల క్రింద ఏ సమస్య అయినా నలిగి పో వలసిందే , మీరు విజయం సాధించవలసిందే ..! భగవతుని అనుగ్రహం పొంద వలసిందే. ..!

1988 బాల భారతి శిక్షణ శిభిరం ముగింపు సభకు తిరుమల తిరుపతి దేవస్థానం (టి. టి. డి ) చైర్మన్ డి. సీతారామయ్య, సభ్యులు ఐ.ఎల్ ఎన్ శాస్త్రి గార్లను పిలిచాము . పిల్లలో కలిగిన మార్పులు వారిని ఆకర్షించాయి . వారు వెంటనే ఇవే శిభిరములు టి.టి.డి వారి బాలమందిరం అనాధబాలల కొరకు తిరుపతిలో 15రోజుల శిభిరం చేయమన్నారు. శ్రీ .జి పుల్లా రెడ్డిగారు ఈ శిభిరం నిర్వహణకు వెళ్ళే 15 మందికి రవాణ ఖర్చులు నేను భరిస్తాను, మీరు వెళ్ళండి , ఇది భవిష్యత్‌కి మంచి బాట వేస్తుంది అన్నారు. ఇక వెంటనే ఆచార్యగారి బృందం తిరుపతి చేరుకున్నారు .

వారందరికి పద్మావతి గెస్టు హౌస్‌లో ఎ.సి గదులు , పంచబక్షపరమాన్నాలు అన్నిటికి మించి స్వామి వారి ప్రత్యేక దర్శనాలు , ప్రత్యేక ప్రసాదాలు, మాకు కావలిసిన చోటకి తిరగడానికి రెండు కార్లు ఇచ్చారు. కాని ఇవి ఏవి మమ్ముల్ని ఆకర్షించలేదు . ఎందుకనగా శిభిరం నిర్వహించదలిచిన బాల మందిరం పిల్లలు, వారు తొడిగిన గుడ్డలు చిరిగిపొయి , ఉండే వసతి ఉండలేని స్థితిగా, మల మూత్రశాలలు ఈగలు, దోమల పెంటగా ఉన్నాయి. చాల మంది పిల్లలు గజ్జితో , జబ్బులతో బాధపడుతున్నారు. వారికి రాత్రి మిగిలిన పదార్థలు ఫలహారాలుగా ఇస్తున్నారు. ఈ పరిస్థితిని చక్క చేయ వలసిందిగా ఆచార్యగారు అధికారులని అడిగారు. కాని వారి నుండి ఎలాంటి స్పందన లేదు . రెండవ రోజు అందరు గెస్టు హౌస్, భోజన సదుపాయాలు వదిలి పిల్లలతో ఉ ండటం ప్రారంభించాము. పిల్లలకు స్నానాలు చేయించి, చిరిగిపోయిన బట్టలు కుట్టి తలలు దువ్వి , ఆచార్యగారు వారి బృందం ఏది తింటే వారికి అదే పెట్టి, వాళ్ళు వీళ్ళు కలిసి , వసతి గదులను శుభ్రం చేశారు . మలమూత్రశాలలు శుభ్రం చేయుటకు చీపుర్లు , డెటాల్, ఫినాయిల్, సబ్బులు , పిల్లలకు మంచి బట్టలు పడుకోవడానికి దుప్పట్లు అధికారులను అడిగారు. మీరు ఇవ్వక పోతే మేము బజారులోకి వెళ్ళి , భిక్షం ఎత్తి పిల్లలకు సమకూరుస్తాం అని హెచ్చరించారు .

ఈ లోపు మీడియా వాళ్ళు , పై అధికారులు స్పందించారు. వారు అడిగనవన్ని ఇచ్చారు. 15 రోజుల శిభిరంలో పిల్లలోదాగిన భయం తొలిగి ప్రేమ అంకురించింది. అనగారిపోయిన స్థబ్దత ఒక్కసారి పెళ్ళుబుకింది . అందరు చక్కగా భజనలు చెప్పడం, యోగాసనాలు చేయడం, 15 రోజుల శిభిరం అన్నిటి నుండి జీవితానికి ఒక లక్ష్యం పెట్టుకుని, మేధాశక్తిని మేల్కోలిపి , మాకు తల్లిదండ్రులు లేకున్నా ..! మీరే మాకు తల్లిదండ్రులు, ఆ ఏడుకొండల వెంకటేశ్వరుడే మా అందరికి అండ అనే నమ్మకానికి వచ్చారు. వారి పనులు వారు చేసుకుంటు, బాల మందిరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆచార్యగారికి మాట ఇచ్చారు. ఆఖరినాడు ముగింపు సభలో దేవస్థానం బోర్డు సభ్యుల అందిరి ముందు 100మంది పిల్లలు వారిదైన శైలిలో సంగీత , నృత్య ప్రదర్శనంలతో వారి జీవితాలలో కలిగిన మార్పులను చెప్పి , అందరిని ఒక్కసారి ఏడిపించారు. ఆచార్యగారి బృందం తిరిగి వస్తుంటే , వెళ్ళ కూడదని బస్సులకు అడ్డం పడినారు.వారి ప్రేమ ఈ రోజుకు జీవితంలో ఒక గొప్ప తృప్తిని ఇచ్చే సంఘటన అంటారు ఆచార్య.

## దేవుడి కరుణ, దేవస్థానం ఆతిథ్యం ఎలా ఉంటాయి..?

దేవుడు కళ్ళు లేని వారికి చూపునిస్తాడు, కుంటివాడ్ని నడిపిస్తాడు. దేవుడి కరుణ తో చేయలేనిది ఏమిటి..? కేవలం మనకు ఆయనపై నమ్మకం ఉండాలి అంతే . దేవుడి కరుణా కటాక్షం వల్లన లీడ్ ఇండియ శిక్షణ ద్వారా , పుట్టు గ్రుడ్డి అయిన బొల్లా శ్రీకాంత్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డు విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు . కాలు తెగిపోయినా ఆసియా బ్లేడ్ రన్నర్ అయిన పవన్ కుమార్ లు ఎదుగుటకు ప్రత్యక్షంగా తీర్చిదిద్దే భాగ్యం భగవంతుడు ఇచ్చాడు.

తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక స్థానం . ఇక వారికి ఆచార్య వారి బృందం ప్రత్యేక అతిధులు.బోర్డువారు వారికి అందరు కలిసి వేదమంత్రాలతో స్వామి వారి పట్టు వస్త్రాలతో సన్మానాలు చేశారు . స్వామి వారి ప్రత్యేక దర్శనంతో వారందరికి తృప్తిని తీర్చారు. తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. పండితులు ప్రత్యేక ఆశీర్వ వచనాలు ఇచ్చారు. స్వామివారు వస్త్రాలు, ఆభరణాల బాండాగారం , అద్దాల మేడ , లడ్డుల తయారి కర్మాగారం, స్వామివారు కొండపై దిగిన పెనుగొండపై ఉన్న పాదుకా దర్శనం, పాప వినాశనం , అన్ని దేవాలయాల సముదాయం ప్రత్యేక బస్సులలో ప్రత్యేక దర్శనాలు ఇప్పించి,

ఆచార్య బృందం వారి కుటుంబ సభ్యులందరి జీవితాలల్లో ఎవరికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన నేను ఆదకుంటానన్న ఆ స్వామివారి ఆనాటి అభయం వారందరం ఈనాటికి అనుభవిస్తున్నాము.

**ఒక మంచి పని మరెన్నో మంచి పనులకు మూలమౌతుంది.**

ప్రపంచంలో 20% మంది చెడ్డవారు చేసే చెడు పనుల ప్రభావం 80% మంది మంచి వారు చేసే మంచి పనులను కప్పివేస్తాయి . కాబట్టి మంచి పనుల ప్రభావాన్ని మనం ఎంత విస్తరిస్తే అంత మంచి జరుగును , అదే మన కర్తవ్యం .

తిరుమల తిరుపతి దేవస్థానం వారు బాల మందిరం అనాథ బాలలకు బాల భారతి 15రోజుల శిక్షణా శిభిరం ఇవ్వమని తరువాత సంవత్సరం కూడా ఇవ్వమని ఆదేశాలు జారి చేశారు. మొదటి సం. జరిగిన దానికన్న రెండవ సం. అధికారులు చక్కనైన ఏర్పాట్లు చేశారు . పిల్లలు ఇంకా ప్రతిభలు చాటారు. మీడియా దీనిని రాష్ట్రమంతా చక్కగా ప్రచారం చేసింది. సప్తగిరి టి.వి, మ్యాగ్జైన్‌లో ప్రముఖంగా ప్రశంసించారు.

మళ్ళీ మూడవ సం. కూడా ముందుగానే ఆహ్వానించారు .కాని ఆచార్య బృందం పిల్లలను హైద్రాబాద్ పంపించ వలసిందిగా దాని ద్వారా వాళ్ళు బయిట ప్రపంచాన్ని చూస్తారు అని తిరుమల తిరుపతి దేవస్థానం వారిని అడిగారు. దానికి వారు అంగీకరించి పిల్లలను పంపించారు. ఓయాసిస్ స్కూల్ హైద్రాబాద్‌లో శిక్షణ ఇచ్చి హైద్రాబాద్ నగరం చూపించి పంపించారు. ఆ పిల్లలందరు మంచి వృద్ధిలోకి వచ్చి , చాల మంది టి.టి.డి దేవస్థానంలో ఉద్యోగం పొందారు. కొంత మంది చిన్న చిన్న వ్యాపారాలు పెట్టారు. కొంత మంది సంగీత , నృత్య కళాకారులైనారు.వారు జీవితంలో మీ మేలు మేము మరిచిపోలేమని చెప్తుంటారు.మనం చేసింది బహుస్వల్పం కాని భగవంతుడు వారికి సమకూర్చింది అనంతం . ఇది సేవ ద్వారా వచ్చే మేవా (పాలకోవా)

పిల్లలలో కలిగిన మార్పుని చూసి ఆచార్యగారిని హిందుదర్మ సంరక్షణా సమితి డైరెక్టర్‌గా ఒక సంవత్సరం అవకాశం ఇచ్చారు. ఈ శిభిరాలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ద్వారా ఇంకా చాల పటిష్ఠంగా ఆధ్యాత్మిక విషయాలను చేర్చి, రాష్ట్రమంతా టి.టి.డి వేసవి శిభిరాలకు నాంధి పలికారు.అవి ఈ రోజుకి ప్రతి సం.ము వేల మంది బాలలు వేద సంస్కారాన్ని అందిస్తున్నాయి ఇది అంతా ఆ స్వామి దయ.

## బాల భారతికి భగవాన్ శ్రీ సత్య సాయిశ్వరుల ఆశిస్సులు లీలలు

1994 లో రావిరాలలో జరిగిన లీడ్ యూత్ క్యాంప్ ముగింపు సభకు అరుణాచార్యగారి గురువులు , అయ్యగారు , బ్రహ్మజ్ఞాని సాయి గంగా మహదేవ్‌గారు- భగవాన్ సత్యసాయి శ్వరుల మరో రూపం. వారిని ఆహ్వానించారు . వారు లీడ్ అన్న పదానికి నిర్వచనం ఇచ్చారు. LEAD అనగా

| | | | |
|---|---|---|---|
| L | = | LEADERSHIP | (నాయకత్వం) |
| E | = | EXCELLENCE | (నైపుణ్యం) |
| A | = | AWARENESS | (జాగృతి) |
| D | = | DEVELOPMENT | (అభివృద్ధి) |

"Lead Youth to Lead India to Lead the World by 2020"

LEAD - Loss of Evil, Awareness of Divinity (రాక్షసత్వాన్ని పోగొట్టుకొని, దైవత్వాన్ని పెంపొందించుకో)

బాల భారతి శిభిరానికి హజరై భవిష్యత్‌లో ఈ బాల భారతి దేశ సమస్యలకు పరిష్కారం ఇస్తుంది, అని చెప్పారు. ఆచార్యగారి ఆలోచనలు దేశానికి ఒక భవిష్యత్తుని ఇస్తుంది అని అందరు ఆచార్యగారిని సమర్థించాలని చెప్పారు. ఆచార్యగారి ఉధ్యమంలో పనిచేసే , ఈ బాల భారతి నిస్వార్థంగా సేవ చేసే వారందరు ముక్తులౌతారు. వారందరికి మరోక జన్మ ఉండదు అని ప్రకటించారు.

బాల భారతి నిర్వహించే ముఖ్యులైన ఆచార్య గారు కూడా డా. వెంకట రెడ్డిగారు డా. అరుణ్‌కుమార్ గారు లాగా డాక్టర్ అవుతారని అని భవిష్యత్ వాణి వినిపించారు. వారు ఇప్పుడు దేహంతో లేక పోయినా వారి అదేశానుసారం వారి భక్తగణం డా. సత్యసాయి శ్రీలక్ష్మి , సత్య సాయి భూలక్ష్మి , డా. రవి శంకర్ , శ్రీనివాస్ ఇత్యాది ఎందరో ఈ రోజుకు గొప్ప సేవ చేస్తున్నారు . వారి భవిష్యత్ వాణి ద్వారా ఆచార్యను ప్రజల అధ్యక్షుడు డా. ఎ.పి.జె అబ్దుల్ కలాంగారితో కలిపి బాల భారతి ని లీడ్ ఇండియ 2020 జాతీయ ఉధ్యమంగా మార్చి , వ్యక్తి సమస్యలే దేశ సమస్యలుగా, మీ అభివృద్ధే దేశాభివృద్ధిగా , యువ శక్తి దేశ శక్తిగా చేయుటకు అంతర్లీనంగా వారి ద్వారా పలికిన బాబా ఆశీస్సులే.

**ఆశీస్సులు ఎలా పని చేసాయి.**

భగవంతుడు కనిపించడు , కాని అన్నిట తానే అయి నడిపిస్తుంటాడు. అలాగే భగవంతుడు ఆశీస్సులు కూడా కంటికి కనిపించకుండా , మనిషి మస్తిశ్కానికి అర్థం కాకుండా లోక కళ్యాణార్థం మంచిని చేస్తుంటాయి. అలాగే వారి అవతార స్వరూపులైన భగవాన్ సత్య సాయిశ్వరుల ఆశీస్సులు ఆచార్య చేసే బాల భారతి స్వరూపాన్ని లీడ్ఇండియా విశ్వ రూపంగా మార్చేసింది. ఆచార్యగారు సాయిగంగా మహాదేవ్‌గారి పిలుపు మేరకు బాల భారతి వారందరిని భగవాన్ సత్యసాయిశ్వరుల ఆశీస్సుల కొరకు పుట్టపర్తికి తీసుకెళ్ళారు.ఆచార్య గారు ఒక్కడు తప్ప అందరు సిద్ధమైనారు , ఆయన రాక పోతే ఎవ్వరం వెళ్ళం అన్నారు . అందుకు తప్పని సరై ఆచార్య గారు కూడా వెళ్ళారు. ఆచార్య గారు రామ భక్తుడు, " అంతరామ మయం, జగమంతా రామ మయం" అని నమ్ముతారు. భగవాన్ సత్యసాయిశ్వరులని కూడా గౌరవిస్తారు, కాని సత్యసాయిశ్వరులు లీలల చేసి భక్తులను ఆకర్షించే దానికన్న , ఆత్మ జ్ఞానం చెప్పి ఆకర్షిస్తే బాగుండు అని అనుకునే వారు.

పుట్టపర్తి వెళ్ళిన తరువాత బాబా వారిని దర్శనం చేసుకున వచ్చును కాని సంభాషణ వినుటకు వీలు అవ్వదు కారణం వారు మౌనవ్రతంలో ఉన్నారని చెప్పారు. తెల్లవారి మేము దర్శనానికి వెళ్ళే సరికి బాబావారి ఆత్మ జ్ఞానం గురించి ప్రభోదనలు ప్రారంభించారు. మానవ విలువల గురించి , రోజు ఉదయం సాయంకాలం ఒక వారం రోజులు ప్రభోదించారు. తరువాత అందరిని ఆశీర్వదిస్తు ఆచార్యగారికి ప్రతి రోజు ఉదయం సాయంకాలం పాద నమస్కారాలు ఇచ్చేవారు. ఆఖరి రోజు ఆచార్యగారు " స్వామి మిమ్ముల్ని నేను తప్పుగా అర్థం చేసుకున్నాను క్షమించండి ...! ఇక నా శేష జీవితమంతా మీరు ప్రభోదించిన మానవ విలులకే అంకితం పరిపూర్ణంగా ఆశీర్వదించండి " అని పాదనమస్కారాలు చేశారు.అదే ఆచార్యగారి జీవితానికి ఒక గొప్ప మలపు.

## అసాధ్యాన్ని సాధించేది ఎలా..?

సాధ్యాసాధ్యాలు మనిషి మనసుని బట్టి మరియు తము నమ్మిన దైవ భక్తిని బట్టి జరుగుతుంటాయి . నేను సాధించగలను అని ఎవరు ఎంతవరకు నమ్మి నడిచిన అంతవరకే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరు.తాను చేసే దానికి తన మానసిక శక్తికి ఆధారం దైవ శక్తి అని నమ్మిన అనంత శక్తి సంపన్నులై అసాధ్యమును సుసాధ్యాం అవుతుంది.

" షట్ బాగంత్ మనుష్యానాం సప్తమం దైవ చింతనం "

అనగా మనిషి చేసేది అంతా ఆరు వంతులైనట్లైతే అది సాధించేది ఏడవ వంతు దైవాను గ్రహం వలన మాత్రమే. లేదంటే ఏ కారణం చేతనైనా ఆ కార్యం సాధ్యం కాకపోవచ్చు. బాల భారతి 1995 లో ముగింపు సమావేశానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రో. రామకృష్ణయ్య , డీన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రో.మల్లాది శ్రీరామ మూర్తి గారిని ఆహ్వానించారు. వారు పిల్లలతో జరిగిన మార్పులను చూసి ఆశ్చర్యపోయారు . శిక్షణ ద్వారా విద్యార్థులలో విలువలు నాటుకుంటున్నాయి. మేము ఎన్ని కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని సెమినార్లు చేసినా ఎన్ని శిక్షణలు ఇచ్చినా విలువలు ఈ విధంగా నాటుకోవడం లేదు. ఈ వినూత్నప్రయత్నాన్ని మీరు మా పరిశోధనా విభాగానికి ఇవ్వండి మీకు పి.ఎచ్.డి వస్తుంది అని అన్నారు. యూనివర్సిటీలో ప్రత్యేక అనుమతిని ఇచ్చి, బాలభారతిలో జరుగుతున్న ప్రక్రియలను వాటి ప్రభావాలను విశ్లేషించి పి.ఎచ్.డి థీసీస్ సమర్పించవలసిందిగా అనుమతినిచ్చారు . దీనికి పో.మల్లాది శ్రీరామ మూర్తి గారే గైడ్‌గా ఉండి , డా. అరుణాచార్య ద్వారా " విద్యార్థులలో మానవ విలువలను పెంపొందించు మార్గం " అను శీర్షికతో పి.ఎచ్.డి థీసీస్ తయారు చేశారు. మానవ విలువల పరిశోదనపై సాహిత్యమే తక్కువ అక్కడక్కడ కొందరు చేసినా అవి శాస్త్రీయ నిరూపణకు నిలిచేవి కావు.

## ప్రపంచానికి మానవ హక్కులు -మానవ విలువలు

ప్రపంచంలో ప్రతి ప్రాణిని సంరక్షించుటకు ప్రపంచ వ్యాప్తంగా అలాగే పెంపుడు జంతువుల పరిరక్షణ, వన్య మృగాల రక్షణ చట్టాలు అనేక హక్కులు ఉన్నాయి. ఆ ప్రాణులన్ని ప్రకృతి ధర్మాలను బట్టి జీవిస్తుంటాయి. ప్రాణులన్నిటిలో ఉత్కృష్ఠమైన ప్రాణి మానవుడు. ఈ మానవుడు ప్రకృతి ధర్మాలకు అతీతంగా తమ తెలివితేటలువాడి తమ స్వార్ధానికి ప్రకృతిని చెడు చేస్తుంటాడు. ఆ పాడు చేసే దానికి శిక్షలు ఉన్నా వాటికి అతీతంగా ఇష్టానుసారం చేస్తుంటాడు . అలా చేయకుండా ఆపడానికి అతనిలో మానవ విలువలు పెంపొందించడమే ఏకైక మార్గం . ఇక ప్రపంచంలో మానవ హక్కులకు (హుమన్ రైట్స్ ) కు చట్టాలు ఉన్నాయి. ప్రణాళికలు ఉన్నాయి . కోట్ల కొద్ది దనం ఉంది . అన్ని ఉన్నా ప్రపంచమంతా మానవ హక్కుల పరిరక్షణకు నిరంతర సమరం జరుగుతునే ఉంది.బాల కార్మికులు పెరుగుతునే ఉన్నారు. స్త్రీలపై అత్యాచారాలు,ఉగ్రవాదుల దారుణహొమాలు ఇలా అంతట ఎన్నో దారుణాలు జరుగుతునే ఉన్నాయి. వీటన్నిటి ఆపడానికి కేవలం మానవ విలువలను మనుషులలో పెంపొందించడమే ఒక మార్గం . కాని మానవ విలువలను పెంపొందించడానికి చట్టాలు లేవు, నిర్థిష్ఠమైన ప్రణాళిక లేదు, కనీసం భావితరం విద్యార్దులలో విలువలు పెంపొందించడానికి మిగిలిన సబ్జక్టులాగ దేశమంతా ఒకే నిర్దిష్ఠమై సిలబస్ , బోదనా పద్ధతి, రూడి చేసే విధివిధానాలు ఏమి లేవు ఇవి ఇష్టాను సారం గాలిలో వదిలి పెట్టబడ్డాయి . ఈ భర్తిలను గ్రహించి ఆచార్యగారు మానవ విలువలపై బాల భారతి , లీడ్ ఇండియా ద్వారా పరిశోదనను ప్రారభించారు.

ఇక ఉస్మానియా యూనివర్సిటీ కొరకు పి,ఎచ్.డి కొరకు మానవ విలువలపై సాహిత్యాన్ని పరిశోదనలను విశ్లేశించారు. కాని వారికి దొరికిన శాస్త్రీయంగా నిరూపించబడిన సిధ్ధాంతాలు బహు అరుదు అందుకు బాల భారతి ద్వారా

" రామొ విగ్రహవాన్ ధర్మస్సాధుస్సత్వ పదాఽవ్రకమ:
రాజా సర్వస్య లోకాస్య దేవానాం మఘవానయన

అని రామునిలో కలిగిన షోడసగుణములను - సత్యము, ధర్మము, శాంతి , ప్రేమ , అహింస , కరుణ ఇత్యాది గుణములను పిల్లలలో పెంపొందించే మార్గన్ని ప్రవేశ పెట్టారు.

ఒక్కొక్క గుణం సనాతన భారతీయ గురుకుల విధానంలో ,వేదం, ఉపనిష్యత్ , పురాణాలు చరిత్రలలలో ఆ ఆ గుణాలు పెంపొందించుటకు ఉన్న సాహిత్యాన్ని , సంఘటనలను సేకరించి అటు పెద్దలతో , ఇటు విధ్యార్దులతో , ఉపాధ్యాయులతో చర్చలు, సెమినార్లు , ప్రశ్నా పత్రాలు , ఆధునాతనమై పరిశోదానా విదానాలన్నిటిని క్రోడికరించారు.ఆఖరుకు విలువలు భోదించ బడువు అవి గ్రహించబడును అని నిరూఎపించారు .

**VALUES ARE CAUGHT NOT THOUGHT**

ఈ సిద్ధాంతం ప్రకారం బాల భారతి శిభిరంలో ఎన్నో ప్రయోగాలు చేశారు. ప్రతి ఒక్కరు ఏ ఏ విలువలు విద్యార్ధులలో పెంపొందించాలని అనుకుంటారో ..! వాటిపై ఆచార్యగారితో సహ అందరు వాటి గురించి విద్యార్డులకు మీరు సత్యంతో, క్రమశిక్ష ణతో ఉండండి అని చెప్పకుండా మనం అందరం చేయడం ఒక్కటే మార్గం. మనం చేస్తున్నది వారు చూసి గ్రహించి , సహజంగా వారికి ఆసక్తి కలిగి ప్రశ్నించినప్పుడే ప్రశ్నకు తగినంత మాత్రమే జవాబు చెప్పాలి. వారిలో కలిగిన సహజమైన ఆసక్తితో వారు స్పందించి వారంతట వారు సత్యంగా ఉన్నా , క్రమశిక్షణతో ఉన్న సందర్భాలను గుర్తించి వాటిని తిరిగి తిరిగి చేయు నట్లు అనేక స్థాయిలలో ప్రశంసించాలి. వీటి ద్వారా సహజంగా వారి అంతరంగములలో విలువలు పెంపొందుతాయి.

వీటన్నిటిని చేయించుటకు ఆచార్యగారికి జ్ఞాన మార్గంలో ఒక చక్కనైన విధానం పద్దతి అందినవి. దానిని అనేక శిభిరములలో పరిశీలన చేసి , డా. అరుణ్ కుమార్ ఆచార్య శాస్త్రీయ పద్దతిలో ఉస్మానియా యూనివర్సిటీకి పి.హెచ్.డి థీసీస్ సమర్పించారు.ఇది బాబావారు ఇచ్చిన ప్రసాదం కాబట్టి అరుణ్‌కుమార్‌తో కలిసి ఆచార్య మొట్టమొదట బాబాకు సమర్పణ ఇచ్చి, తరువాత యూనివర్సిటీకి సమర్పించారు.బాబా వారు దానిని గ్రహించి ఆచార్యగారికి పాదనమస్కారాలు ఇచ్చి , “ ఇది అంతర్జాతీయంగా మానవులను మారుస్తుంది, నీవు దీనికి అంకితమైపో..! నేను నీలో ఉండి నడిపిస్తాను ”అన్న బాబా వారి ఆశీస్సులే ఇప్పటికి నడిపిస్తున్నాయని ఆచార్య నమ్మకం .

## ఆచారణనే ప్రచారం

ఎవరు ఏది ఆచరిస్తారో ..! అదే వారి విలువగా ఆచారంగా ప్రచారం అవుతుంది. ఇంట్లో తల్లిదండ్రులను బట్టి పిల్లలు, విద్యాలయాలలో ఉపాధ్యాయులను బట్టి విద్యార్ధులు అనుకరిస్తారు . ఆ ఆ విలువలు పెంపొందుతాయి. సనాతన భారతీయ విద్యావిధానంలో రాముడు కృష్ణుడు కూడా గురుకుల విద్య అభ్యసించారు. వారందరిలో గురువుల ఆదర్శ జీవన విధానం వారిని గొప్పవారిగా చేసినాయి. అందుకు ఆచార్యదేవో భవ అనే మౌలిక విలువలు నేటి ఆధునిక సమాజంలో కూడా పెంపొందించవలసి ఉన్నది. దీనికి భీష్మాచార్య, ద్రోణాచార్య, కృపాచార్య అనే ఆచార్యత్వాన్ని అధునిక విధ్యార్ధులో పెంపొందించుట కొరకు ఆచార్య అని పిలుస్తాము. ఇప్పుడు లీడ్ ఇండియా ఉధ్యమంలో ఉపాధ్యాయులకు , విద్యార్ధులు " ఆచార్యదేవోభవ "అని అభినందిస్తున్నారు. వారి జీవితంలో విలువలను ఆచారిస్తు విద్యార్ధులు ఆచార్యులుగా మారుచున్నారు . ఆచార్యులుగా వారి పేరు ప్రక్కన ఆచార్య అని పేరు మార్చుకుంటున్నారు.

## అరుణాచార్య ఆదర్శం

డా. యజ్ఞం బట్ల అరుణ్‌కుమార్ , రసాయనక శాస్త్రంలో పరిశోదనలు చేసి , జీవితమే ఒక పరిశోదనగా మార్చుకుని, భౌతిక , సామాజిక , ఆధ్యాత్మిక సాధలో జీవిస్తున్నారు. మిత్రులతో కలిసి హైద్రాబాద్ నుండి ఐ.ఐ.టి రామయ్యలాగ ఎక్కువ మంది విద్యార్ధులను ఐ.ఐ.టి కి పంపించాలని హైద్రాబాద్ టుటోరియల్స్ లో శిక్షణలు ఇచ్చేవారు .వారి చిత్త శుద్ధి కఠోర పరిశ్రమతో , మొదటి సంవత్సరంలోనే 50% విద్యార్ధులకు ఐ.ఐ.టి లభించింది .దానితో వారి ప్రాముఖ్యత పెరిగి , వద్దంటే డబ్బు వచ్చి కూర్చుంది. జీవితంలో కావలసినంత డబ్బు సంపాదించుకునే అవకాశం వచ్చింది. పరీక్షగా అదే సమయంలో డా. వెంకటరెడ్డి గారు. మిత్రుడు అరుణ్ కుమార్‌గారిని 1985 బాల భారతి శిభిరములు పరిశీలించుటకు రమ్మన్నారు. అదే ఆచార్యగారితో మొదటి పరిచయం. విద్యార్ధులో వచ్చిన మార్పులుగమనించి, మేము ఐ.ఐ.టి లలో చేసే దాని కన్నా , ఇలాంటి విలువలతో విద్యార్ధులను తయారు చేయడం చాల గొప్ప విషయం అన్నారు. అప్పటి నుండి హైద్రాబాద్ టుటోరియల్ వదిలేశారు.

అప్పటి నుండి ఇప్పటి వరకు ఆచార్యగారికి కుడి భుజమై, ఆచార్య ధర్మ సూక్ష్మములు విశ్లేశించి, మార్గ దర్శనం చేసే ప్రాణ స్నేహితుడైనాడు. బాల భారతి మొదలు ఈ రోజు లీడ్ ఇండియా మిషన్ 2020 వరకు అన్ని సందర్భాలలో, ఆపధలలో సత్యము, ధర్మములకు ఆచార్యకు సాక్షి అయి, ఆచార్య పిలలందరకు మార్గదర్శి అయి, మెంటరై, చెప్పినవన్ని ఆచరిస్తు, ఆచార్యగా అరుణాచార్యగా లక్షల మంది లీడ్ ఇండియా విద్యార్థులు, ట్రైనర్స్, ఉపాధ్యాయులను ఆచార్యులుగా మారుస్తున్న అరుణ్‌కుమార్ ఆచార్య అందరికి ఆదర్శం.

## శిక్షణా పరిశోదనల అభివృద్ధి – లీడ్ ఇండియ పునాది.

బాల భారతి నుండి లీడ్ ఇండియా శిక్షణ పరిశోదనలలో "మీ అభివృద్ధే దేశాభివృద్ధి" పాఠ్యాంశములను తయారు చేయడంలో, శిక్షణా శిభిరములు నిర్వహించడంలో, పరిశోధనలు కొనసాగించడంలో, ఆచార్యగారికి అరుణాచార్య విశిష్ఠమైనటు వంటి విశ్లేషణ పొందుబాటు, శాస్త్రీయమైన రూప కల్పనలో వారి పాత్ర అనిర్వచనీయమైనది.

## అంకిత భావం

1985 నుండి ఈనాటి వరకు తన వృత్తి ధర్మాన్ని 100% శాతం నిర్వహిస్తు, కళాశాల వేళలు అయిపోయిన తరువాత, సాయంకాలం 4గం.ల నుండి ఆనాటి బాల భారతి పనులైనా ..! లీడ్ యూత్ కాంప్స్ పనులైనా..! లీడ్ ఇండియా 2020 పనులైనా ..! సమయంతో లెక్కలేక, ఆచార్య గారు ఇచ్చిన పనులు పూర్తి చేసి అప్పగించడం ఆయనకు మాత్రమే చెల్లు తుంది.

ఆచార్య గారు లెక్కలోకి తీసుకోని, సూక్ష్మమైనా విషయాలను మొదలుకుని, ముఖ్యమైన విషయముల వరకు ఎప్పటికి అప్పడు నిర్వహించుటకు, ఒక మొబైల్ ఆఫీస్ (భుజానికి తగిలించుకునే ఒక సంచి) ఎప్పుడు వారిని అంటుపెట్టుకుని ఉంటుంది. ఆ సంచిలో ఆఫీస్ కి కావలిసిన పనిముట్లు, ఒక గుండు సూది మొదలు, స్టాప్లర్, రబ్బర్ బ్యాండ్స్, పెన్సిల్, రబ్బర్, తెల్లకాగితాలు, కార్బన్ కాగితాలు, డ్రైఫ్రూట్స్, మంచినీళ్ళు, ఆఫీస్‌లో ఉన్న వన్ని ఆ సంచిలో ఉంటాయి. లీడ్ ఇండియ ట్రస్టు బోర్డు మీటింగ్ అయినా..! కలాంతో కలిసే రాజభవన్ అయినా..! రాష్ట్రపతి భవన్ అయినా..! వారితో వారి మొబైల్ ఆఫీస్ ఉండవలసిందే. ఏ సమయంలో ఏది అవసరం వస్తుందో తెలియదు.

నేను ఇతరులపై ఆధారపడను ,ఈ సంచి గురించి ఎవరు ఏమనుకున్నా నేను పట్టించుకోను. అరుణాచార్యమాటల్లో చెప్పాలంటే నేను ఆచార్యగారితో కలిసి నడుపుతున్నది ఒక జాతీయ ఉద్యమం. దానికై నేను ఎప్పుడూ ఆదర్శంగా ఉంటాను. నా జీవన విధానమే నా ప్రాక్టికల్ ఫిలాసఫి అంటారు. ఆచారణే ప్రచారానికి నిలువెత్తు నిదర్శనం మన అరుణాచార్యగారు.

## అనిర్వచనీయమైన త్యాగ నిరతి

ప్రతి ఒక్కరు తన వ్యక్తిగతమైన , కుటుంబపరమైన పనుల తరువాతనే , సమాజం పని అని ప్రాముఖ్యతను నిర్ధారించుకుంటారు. కాని గొప్ప సంఘసంస్కర్తలు వ్యక్తిత్వాన్ని , కుటుంభాన్ని త్యాగం చేసి సమాజం కొరకు జీవిస్తుంటారు.వారిని సమాజం మరువలేదు.

అలాగే 1988లో టి.టి.డి వారి బాలమందిరం అనాద బాలలకు శిభిరం ప్రారంభించవలసిన రోజే , అరుణాచార్యగారి ఏకైక సోదరి వివాహా నిశ్చితార్ధం. కుటుంబంలో తల్లిదండ్రులకు అండగా ఉన్న పెద్ద కుమారుడు ఆయన. అరుణాచార్యగారు నిర్వహించ వలసిన బాధ్యత ఒక వైపు , అనాధ బాలలకు సేవ మరోక వైపు ఈ పరిస్థితిలో మీరు ఏమి చేస్తారు...? కాని ఆయన తోబుట్టిన ఇద్దరు తమ్ముళ్ళ కు సోదరి నిశ్చితార్ధ బాధ్యత అప్పగించారు. తల్లిదండ్రులను ఒప్పించి వారి ఆశీర్వాదం పొంది టి.టి.డి శిభిరానికి వచ్చేసారు. కుటుంబసభ్యులు ఆయన్ని ఆనందంగా పంపించారు అది అరుణాచార్యగారి ఉన్నతమైన కుటుంబం .

## లెక్కలు జాగ్రత్తలు

2+ 2= 4 . 3 లేదా 5 కావడానికి వీలు లేదు . ఇది లెక్కల సత్యం. వ్యక్తికైనా , కుటుంబానికైనా , సంస్థ కైనా , తల్లి కైనా, బిడ్డకైనా లెక్కలు లెక్కలే. జీవితం తరువాత చిత్రగుప్తుని దగ్గర ఉన్న లెక్కలకు తలవంచవలసినదే. అలాగే జాగ్రత్తలు ఇంట్లో అయినా , బయిట అయినా, డబ్బులైనా, వస్తువులైనా , ప్రతి దాన్ని ఎంత జాగ్రత్తగా చూసుకుంటే అంత మన అవసరాలు తీరుతాయి. ఆచార్యగారు ఇంటిలో అయినా, బయిట అయినా డబ్బుకు విలువవివ్వరు, కాని వ్యవస్థ లెక్కలలో ప్రతి పైసా లెక్కవేసి, జాగ్రత్తగా మిక్కిలి అవసరానికి ధర్మయుక్తంగా వినియోగించబడుతున్నదా ..! అని యమధర్మరాజులాగ కఠినంగా వ్యవహరిస్తారు.

వారి ప్రవృత్తికి తోడుగా అరుణాచార్యగారు చిన్న చిన్న విషయాలను, వస్తువులను జాగ్రత్త పరిచి కొన్ని సంవత్సరాల తరువాత, ఆచార్య ఎప్పుడు ఏ విషయం అడుగుతారో ..! అని ప్రతి లెక్కను , ప్రతి విషయాన్ని జాగ్రత్త పరిచి అందిస్తారు. ఆచార్య మొట్టమొదటిగా రాసిన బాలభారతి బాల శిక్ష , ఓ హిందు మేలుకో కర్తవ్యం తెలుసుకో , జి పుల్లా రెడ్డిగారి గురించి రాసినా సీక్రెట్ ఆఫ్ సక్సెస్, పుస్తకాలు ఈ రోజు ఆచార్య గారి దగ్గర లేవు, కాని అరుణాచార్య గారి అమ్ములపొదలో దొరుకుతాయి.

## పకృతిలోలాగ బాలభారతి మార్పులు

ప్రకృతిలో మార్పులు సహజం. రాత్రి , పగలు ,కాలం, ఋతువులు, పశువులు, పక్షులు, మనుషులు , జీవితాలలో మార్పులు నిరంతరం జరుగుతుంటాయి. మార్పు ప్రకృతి నియమం, పరమాత్ముని అను గ్రహం.అలాగే బాల భారతిలో అంత సహజంగా మార్పులు జరుగుతున్నాయి. అది తెలుగు రాష్ట్రాలైనా, హింది రాష్ట్రాలైనా , విద్యార్థులైనా ఉపాధ్యాయులైనా, ఆ నాటి బాల భారతి నుండి ఈ నాటి లీడ్ ఇండియ వరకు మార్పులు అదే విధంగా వస్తున్నాయి. అది పరమాత్మ అనుగ్రహం అది ఒక పవిత్రమైన వేదిక, కులాలకు మతాలకు అతీతం,అందరి హృదయాలలో ప్రేమయే ఒక నియమంగా , సత్యమే ఒక నిష్ఠగా , ధర్మమే ఒక ఆచరణగా , దైవత్వమే మానవత్వ ంగా , పిన్నలను , పెద్దలను భక్తి , బాధ్యత , భయంతో, ధైర్యము , త్యాగము స్పష్టత నిస్వార్థత ఈ విలువలన్ని లీడ్ ఇండియ ఉద్యమాన్ని నడిపించే చక్రాలు. వీటి ద్వారా పరమాత్ముడు వేల కొలది శిభిరముల లో లక్షల కొలది విధ్యార్ధులను మార్పు ప్రతినిదులుగా మార్చి , తెలుగు రాష్ట్రాలలో ఒక పల్లెటూరినుండి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన దీని విత్తనాల ప్రభావం ఆసక్తి దాయకం . చదివి గమనించండి ..!

## చూడటమే నమ్మడం

మనిషి నమ్మకం అనేక విధాలు. తన జ్ఞానంతో , సమాచారంతో , విన్నదానితో , నమ్మ వచ్చు ,నమ్మకపో వచ్చు కాని ప్రత్యక్షంగా చూసినది తప్పకుండా నమ్ముతాడు. బాలభారతి నుండి లీడ్ ఇండియా 2020 వరకు, నిరంతరంగా జరుగుతున్న మార్పును ఎవరు ఎప్పుడు ఎక్కడ ప్రత్యేక్షంగా చూస్తారో..! వాళ్ళంతా బాలభారతి లీడ్ ఇండియా లో వారికి తోచిన తన్ ,మన్ , ధన్ సేవలతో నిర్వాహణ బాధ్యత వహిస్తారు.

## లౌకికం పారమార్థికము పరస్పర వ్యతిరేకం

లౌకికము, వ్యవహారికము , భౌతికము, వాటిని కొలిచే ప్రమాణాలన్ని భౌతికంగా ఏదో ఒక రకమైన లాభం చూపవలసినదే . లాభాలు అనగా ధనం కావచ్చు , పేరుప్రతిష్ఠలు కావచ్చు ఏదో ఒక రకమైన మేలుకావచ్చు, ఏవి ఏమైనా అవి స్వార్థము లౌకికము .

పారమార్థికము అభౌతికం, అదృశ్యం, అనంత అనుభూతి . ఇది వ్యక్తి తన సాధన ద్వారా అనుభూతి పొందవలసినదే , భక్తి సేవ ఈ పారమార్థిక జ్ఞానాన్ని తృప్తిని అనుభూతిని ఆత్మానందాన్ని కలిగిస్తాయి.

డా. బండి పార్థసారది రెడ్డిగారు కందుకూరు ఖమ్మం జిల్లా ఒక పల్లే టూరు లో పుట్టి తల్లి ద్వారా క్రమశిక్షణ,భక్తితత్పర పొంది ఉపాధ్యాయులైన తండ్రిద్వారా ఈ రోజు వేల కుటుంబాలు తలుచుకునే తండ్రి దైవంగా మారాడు. ఆయన రసాయన శాస్త్రంలో హెటిరో కణముల ప్రత్యేక గుణములను గుర్తించి హెటిరో డ్రగ్స్ మందుల కంపినిని స్థాపించికోట్ల కొద్ది మానవుల రుగ్మతలను నయం చేయుచున్నారు 15000 కుటుంబాలకు పోషణను ఇస్తున్నారు. అనేక దేశాలల్లో హెటిరో కంపిని విస్తరించింది. ఆ కంపినీ వెళ్ళిన ప్రతి చోట ఒక చక్కని సాయి బాబా మందిరం అందరికి పుష్టికరమైన ఆహారం అందించడం వారి భక్తికి తార్కాణం. మరణమే శరణ్యమనే క్యాన్సర్ హెచ్.ఐ.వి వ్యాదుల నుండి రక్షించుటకు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన మందులను మానవాళికి అందిస్తున్నారు. ఫార్మా మందుల కన్నిటికి మార్గ దర్శిగా నడిపిస్తున్నారు. బంగారు తెలంగాణా చేయుటుకు ఫార్మాసిటికి పునాది వేసి వేలు పట్టుకుని నడిపిస్తున్నా నాయకుడు. వచ్చిన దనంతో సాయి స్ఫూర్తి ట్రస్టు ద్వారా జన్మభూమి ఋణం తీర్చుకుంటున్నారు , పేద రైతులకు , నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారు.సాయిస్ఫూర్తి ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజి సత్తుపల్లి ద్వారా, గ్రామీణ యువత తనలా విశ్వ నేతలవ్వాలని అనేక సేవలు చేస్తున్నారు. ఇది వారి సేవాతత్పరతకు నిదర్శనం

1989 లో బాలభారతి శిభిరంలో వారి కుమారుడు మారాడని బాలభారతి నుండి లీడ్ ఇండియా వరకు ఒక ట్రస్టీగా నిరంతరం సేవ చేస్తున్నారు .

2004లో కలాంగారి 74వ జన్మదినోత్సవం నిర్వహణకు లీడ్ ఇండియ ఉద్యమాన్ని ప్రజలకు ప్రభుత్వానికి చాటుట కొరకు ఎల్.బి. స్టేడియంలో , 50వేల మంది విద్యార్థుల సమక్షంలో , అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి డా. వై.ఎస్ రాజశేకర రెడ్డిగారిని , మెగాస్టార్ చిరంజీవిని తీసుకువచ్చి, దాని నిర్వహణకు విరాళం ఇచ్చి , ఈ ఉద్యమానికి ప్రాణం పోసిన ప్రాణదాత. అంతేకాదు లీడ్ ఇండియ 2020 కార్యక్రమాలను నిరంతరం పోషిస్తు , క్లిష్టసమయాలల్లో రక్షిస్తు , ఈ రోజు కలాం లేక పోయినా ..! వారి కలలను సాకారం చేయుటకొరకు లీడ్ ఇండియా మిషన్ 2020 ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా 2 నెలల్లో 2 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి , తెలంగాణ 31 జిల్లాలకు విస్తరింప చేయడానికి హెటిరో సి.ఎస్ ఆర్ ద్వారా దేశమంతా ఈ ఉద్యమాన్ని నడిపించడానికి నడుంబిగించిన సారధి మన డా. బండి పార్ధసారధి.

## విలువలతో కూడిన నాయకత్వమే దేశాన్ని నడిపిస్తుంది.

ఒక దేశం అభివృద్ధి జరగడం జరగకపోవడం. దేశంలో ఉన్న సమస్యలకు కారణం ప్రత్యక్షంగా దేశ రాజకీయ నాయకులు . వారు చట్ట సభలలో చట్టాలు చేసి , ప్రజలకు ప్రభుత్వానికి సమన్వయంచేసుకుని , దేశ సమస్యలను తీరుస్తు , ప్రజలే నిజమైన నాయకులుగా నడిచే వారే ప్రజాస్వామ్యనాయకులు. పరోక్షంగా ఉపాధ్యాయులు. అవినీతి పెరిగి పోతున్నా..! నీతి తరిగి పోతున్నా ..! ప్రధానంగా దేశంలో పోషిస్తున్న అన్ని పాత్రలు పోషించే వారంత , తమ తమ ఉపాధ్యాయుల శిక్షణ ద్వారా వెళ్ళిన వారే కాబట్టి ఉపాధ్యాయులే కారకులు.

కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిగారు ప్రముఖంగా కె.ఎల్. ఆర్ గా పరిచయం. గ్రామ స్థాయిలో జరుగుతున్న అవతవకలను సరిదిద్దే ప్రయత్నంచేసి , ఒక యువ నాయకుడై యువతను జాగృతం చేసారు. చదువులో రాణిస్తు రాష్ట్రంలో మంచి ర్యాంకు సంపాదించి ఎం.ఎస్.సి పట్టబద్రులైనారు. తన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని , కాలేజ్ లెక్చరర్ అయ్యారు. నెల జీతం కొరకు బానిసలై బ్రతికే కంటే నలుగురిగి ఉపాధి ఇచ్చే పారిశ్రామికవేత్త అవ్వాలనుకున్నారు. ఆనాటి రైతుల సమస్యలకు హృదయం చలించి తన చదువుకి సంబంధించినది కాకపోయినా..! తన బుద్ది కుశలతతో భూమి నుండి నీళ్ళు తీసే బోర్‌వెల్ కర్మాగారాన్ని స్థాపించారు.

లాభాల కొరకు చూడకుండా వ్యవసాయదారుల కష్టాలను తీర్చాలని, ప్రజల నీటి దాహం తీర్చాలని , ఊరురా ఉచితంగా బోర్‌వెల్స్ వేసి ప్రజల నాయకుడైనాడు కె.ఎల్ .ఆర్ . తనలాగ ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఎందరినో ఆఫ్రికా తీసుకువెళ్ళారు. ఒక ప్రక్క వారందరిని పారిశ్రామిక వెత్తలుగా మార్చారు. ఆఫ్రికా వాళ్ళు మన వాళ్ళే అనుకుని , వాళ్ళ దాహం తీర్చి ,కులం , మతం , భాష, ప్రాంతం, దేశం విభేదాలు లేని మానవత్వ నాయకుడిగా , ఇటు గ్రామ ప్రజల దగ్గరు నుండి , అటు ఆఫ్రికా ప్రభుత్వాల వరకు మన్ననలు పొందారు.

1996లో రావిరాలలో జరుగుతున్న లీడ్ యూత్ క్యాంపు మార్పు ప్రభావం ప్రత్యక్షంగా చూసి , ఆనాటి నుండి ఈనాటి లీడ్ ఇండియా 2020 జాతీయ ఉ ధ్యమనానికి నాయకత్వం వహిస్తున్నారు. తనదైన శైలిలో 2008లో కరీంనగర్ జిల్లాను దత్తత తీసుకుని 2.50 లక్షల మందికి శిక్షణ ఇచ్చి , ఒక గొప్ప దశ దిశను మార్చిన నాయకుడు మన కె.ఎల్. ఆర్ . వారు లీడ్ ఇండియ ఫౌండేషన్ సెక్రటరి జనరల్‌గా ఉన్నా " నేను రాజకీయాలలోకి వెళ్ళి రాజకీయ ప్రక్షాళన చేయాలి అనేది ఆకాంక్ష అని సెక్రటరి జనరల్ బాధ్యతల నుండి తప్పుకున్నారు.

ఈ విషయాన్ని ఆచార్య కలాంగారి మార్గదర్శాన్ని అడిగారు. దానికి కలాంగారు " లీడ్ ఇండియా రాజకీయేతర సంస్థగా నడిపించండి ..! లేదా తప్పనిసరి పరిస్థితిలో కె.ఎల్.ఆర్ లాంటి విలువలు కలిగిన నాయకులను అన్ని రాజకీయ పార్టీలనుండి చేర్చుకోండి ..! ఏ ఒక్క రాజకీయ పార్టీ రంగు ఉధ్యమానికి అంటకుండా జాగ్రత్త పడండని" మార్గదర్శం చేశారు.

రాజకీయాల్లో చేరిన కె.ఎల్ .ఆర్ గారు తన సేవ మాత్రం నిరంతరంగా చేస్తునే ఉ న్నారు." లీడ్ ఇండియా 2020 మీ అభివృద్ధే దేశాభివృద్ధి అనే శిక్షణనే ఏనాటికైనా ఈ లీడ్ ఇండియన్స్ దేశాన్ని లీడ్ చేస్తారు. ప్రపంచాన్ని లీడ్ చేస్తారు అనేది వారి ప్రగాఢ నమ్మకం" అని రాజకీయాలల్లో నుండి తిరిగి లీడ్ ఇండియా సెక్రటరి బాధ్యతలను చేపట్టారు.

లీడ్ ఇండియా 2020 ట్రస్టులో ఒకరిద్దరు ట్రస్టీలు ఆచార్యగారిపై ఆర్థిక అభియోగాలు పెట్టి వారిని ట్రస్టునుండి తప్పించి, వారే చేపట్టి వ్యక్తిగత లబ్ధి పొందే రాజకీయాలు ఎన్నో చేశారు. ఒక సంవత్సరంకాలం శిక్షణాశిభిరాలన్నిటిని వృదా చేశారు అప్పుడు కె.ఎల్ ఆర్ గారు దాన్ని తీవ్రంగా తీసుకుని , ఆచార్య గారు ఈ సంస్థకు తల్లిదండ్రిలాంటి వారు ,వారిపై అభియోగాలు పెట్టడం సరికాదని నిలదీశాడు. నిరూపించండి లేదా తప్పుకోండి అని సవాల్ వేసారు .

వారంతా " ఆచార్య గారు ఏ రోజు అవినీతికీ పాలుపడ్డారని మేము అనడం లేదు . వారు గాని లీడ్ ఇండియ ట్రస్టీస్ కాని ఎవ్వరు ఏ రోజు అవినీతికి పాలుపడ్డారని మేము అనలేదు . కాని కొన్ని లెక్కలు వ్రాసే పద్ధతిలోనే అభ్యంతరాలు చేశాము . మేము పెట్టిన అభియోగాలు వాపసు తీసుకుంటున్నాం" అని తీర్మానించారు.

కె.ఎల్.ఆర్ గారు నేటి ప్రజలలో 20 కోట్ల మంది విద్యార్థులకు 2020లోపుగా ఈ శిక్షణ అందిస్తానని దీక్ష పూని నిరంతరం దాని కొరకే ఆలోచన చేస్తు అనేక ప్రయోగాలు చేస్తు భగీరధ ప్రయత్నం చేస్తున్నారు.

ఆచార్య తనతో పాటు లీడ్ ఇండియా ట్రస్టీలో ఆనాటి నుండి ఈనాటి వరకు కలాం లాంటి సత్యము , ధర్మము, దేశ భక్తి, దైవ భక్తి కలిగినవారితోనే ట్రస్టు నిర్వహిస్తున్నారు. కె.ఎల్.ఆర్ గారు రాజకీయ నాయకుడైనా సత్యము, ధర్మము, క్రమశిక్షణ, దయ , జాలి, "కులం, మతం, వ్యక్తిగతం అభివృద్దే మన మతం" అనే దయార్ధ హృదయుడు అంతే కాదు ప్రజల కష్టాల వైపు నుండి ధైర్యంగా ఉన్నది ఉన్నట్లుగా నిగ్గదీసి అడిగే అరుదైన రాజకీయకుడు మన కె. ఎల్ ఆర్ గారు

ఆయన్ని ఈ ఉద్యమాన్ని నడిచే నాయకుడని నమ్ముతున్నారు ఆచార్య. వారు ఉద్యమాన్ని నడిపిస్తున్నటువంటి విషయాన్ని ఆచార్య అనేక పర్యాయాల పరిశీలించి వారి యదార్ధ నాయకత్వాన్ని ధృవీకరించారు.

## కలాంస్థాయికి దగ్గరైన న్యాయం.

డా. ఎ.పి.జె అబ్దుల్ కలాంగారు రాష్ట్రపతిగా, రాజకీయాలకు అతీతము గా రాష్ట్రపతి స్థాయికే వన్నె తెచ్చిన మహనీయుడు. రాష్ట్రపతి భవన్‌ను సందర్శన శాలగా మార్చి, దేశ రక్షణ పరిశోధనను ప్రజల మేలుకు అందించి, పిల్లలందరికి చేరువై , చాచా నెహ్రునే మరిపించిన మహాత్ముడు. సత్యము , ధర్మము, క్రమశిక్షణ , అతి సామాన్యమైన నిరాడంబర జీవనం ,గొప్ప ఆలోచనలతో దేశం కొరకు గొప్ప కలలు గన్న స్వాప్నికుడు. దేశమే తానై జీవించిన ప్రజల అధ్యక్షుడు ఆదర్శమూర్తి మన కలాంతాత.

అట్టి ప్రజల అధ్యక్షునికి ఆచార్యగారిని చేరువ చేశారు ఆ భగవంతుడు. కలాంగారు ఆచార్య గారు చేసిన 30 సం. ల పరిశోదను పరిశోదించారు. ఆచార్య గారి పరిశోదనను దేశానికి పరిచయం చేశారు. వారి పరిశోదనను దేశానికి ఒక ఉద్యమంగా నడపమన్నారు. ఒక సంస్థను స్థాపించమన్నారు దానికి తన సంపూర్ణ సహకారాన్ని ఆఖరు వరకు అందించారు. చనిపోయే రెండు రోజుల ముందు కూడా ఆచార్యగారితో ఫోన్లో మాట్లాడారు.

ఇక ఆచార్య కలాం స్థాయికి తగిన బాలభారతి లీడ్ ఇండియా చూసి ఆకర్షితులై స్వచ్ఛందంగా నిస్వార్ధంగా ఉన్న తన అనుభవంలోని సత్యవంతులు ధర్మవంతులైన వారితో లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్ స్థాపించారు .

బాలభారతి వేసవి శిభిరంలో తమ మనుమరాలులో జరిగిన మార్పులను గమనించి తన సంపూర్ణ సహకారాన్ని అందించిన జస్టిస్ వి.భాస్కర్‌రావుగారు అప్పట్లో ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సిట్టింగ్ జడ్జి . "లీడ్ ఇండియ 2020 ఫౌండేషన్ ట్రస్టు బైలాస్ రచించారు.ఆ తరువాత అధ్యక్షులుగా పనిచేశారు.పదవీ విరమణ తరువాత కూడా వారు లీడ్ ఇండియా సేవలు అందించారు". శివానంద స్వామి ఆశీస్సులు అందించారు , ఎనలేని సేవ చేశారు.

అలాగే ఇప్పుడు జస్టిస్ వి . ఈశ్వరయ్య గారు , ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిట్టింగ్ జడ్జిగా కలాం 74వ జన్మదినోత్సవ వేడుకలలో పరిచయమయినారు. 2008లో లలిత కళాతోరణంలో , కలాంగారితో కలిసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా పౌర హక్కులతో పాటు బాధ్యతలను కూడా వివరించారు. బి.సి ల నేషనల్ కమీషన్ చైర్‌పర్సన్‌గా కలాంగారు ఎం .ఎచ్ .ఆర్.డి మినిస్ట్రీకి స్పందన కలిగించి , దేశంలోనే నవోదయ స్కూల్స్ లో లీడ్ ఇండియా శిక్షణలను ఇప్పించారు .

దేశంలోనే న్యాయ మూర్తులలో చరిత్రాత్మకమైనటువంటి తీర్పునిచ్చి , తన ధైర్యాన్ని , సత్యాన్ని , ధర్మాన్ని, క్రమశిక్షణ ,శాంతి ప్రేమ విలువలతో , అరుదైనా న్యాయ మూర్తిగా దేశానికి ఎనలేని సేవచేశారు. ఆచార్య గారు వారిని అధ్యక్ష్యులుగా ఆహ్వానించిన పిమ్మట , శిభిరంలో జరిగిన మార్పులను ప్రత్యక్షగా గమనించి ఆనాటి నుండి ఈనాటి వరకు లీడ్ ఇండియా ఉధ్యమానికి వెన్నె ముకై నిలబడి "దేశానికి చేయగల గొప్ప సేవ లీడ్ ఇండియ శిక్షణ "అని నమ్ముతున్నారు. అహర్నిషలు కృషి చేస్తున్నారు. పల్లే పల్లేకు పాఠశాలకు , కళాశాలకు వెళ్తున్నారు . అటు విద్యార్ధులకు ఉపాధ్యాయులకు గొప్ప స్పూర్తిని ఇస్తున్నారు.,ఎంతో మందిని లీడ్ ఇండియ ఉధ్యమంలోకి పరిచయం చేస్తున్నారు.ఇది నిశ్శబ్దంగా నడుస్తున్న ఉధ్యమం .

## లీడ్ ఇండియా దిగ్గజాలు

ఈ నాడు మీడియా అంటే దేశంలో జరుగుతున్న ఉధ్యమాలకు ఊపిరి, రాజకీయాలకు ఒక పెద్ద గొడ్డలి పెట్టు, జరుగుతున్న మార్పులకు ఒక ప్రదర్శిని , ప్రజల మనోభావాలను ప్రతిభింబిచే ఒక దర్పణం .

మనిషిని రక్షంచే వ్యాక్సిన్స్ కూడా చేయలేని అసమర్ధుల దేశం ." ఎప్పుడూ బిక్షమడిగే బిక్షగాళ్ళ దేశం" అని జనీవా సభలో కించ పరిచిన సంఘటనతో డా. కె.ఐ వరప్రసాద్ రెడ్డి గారి హృదయానికి గట్టిగా గాయం చేసింది.భారతీయునికి కోపం వస్తే అద్బుతాలు సృష్టిస్తాడు అన్న దేశం ఆత్మ గౌరవం నిలపడానికి వారు ఎంతో మంది దగ్గరకు తిరిగారు. కాని డి.ఎన్. ఏ రికాంబినేషన్ టెక్నిక్ చేయడానికి జాతీయ పరిశోధనాశాలలు చేతులెత్తేశాయి. ప్రభుత్వాలు, ఫార్మా కంపినీలు మనం ఏమి చేయలేమన్నాయి. ఆ ధర్మాగ్రహంతో తాను ఒక ఎలట్రానిక్ ఇంజనీర్ అయినప్పటికి , సంబంధించిన శాస్త్రజ్ఞులను సమకూర్చుకుని వారి ద్వారా ఆ విజ్ఞానాన్ని పెంపొందించుకుని , పట్టుదలతో పరిశ్రమించి , మాతృదేవోభవ అని మాతృమూర్తి ఆశీస్సులతో శాంత బయోటిక్స్ స్థాపించారు.

హెచ్.వన్ .ఐ, వ్యాక్సిన్ ఆవిష్కరించారు .పెంటావరెంటో వ్యాక్సిన్ తక్కువ ధరలో అభివృద్ధి చెందాలని దేశానికి అందించారు. ప్రపంచ భావితరాల బాలలకు ఆయుశ్శు పోశారు. లైసెన్స్లకు అడ్డంకులు వేసిన అవినీతిపరులను ఒడించి సత్యమేవ జయతే అని నిరూపించారు , అంతర్జాతీయ సంస్థగా మార్చగలిగారు.

ఒక వ్యాక్సిన్ ధర 2వేలకు ఉన్న దానిని ఎక్కువ లాభం ఆపేక్షించకుండా , మానవ మనుగడ కొరకు కేవలం 25రూపాయలకు అందించాడు. పద్మవిభూషణ్ బిరుదు పొందాడు. ఆచార్యగారిని కలాంగారిలాగ ఆకర్షించిన అనన్య దేశ భక్తుడు.

డా. వరప్రసాద్ రెడ్డిగారు లీడ్ ఇండియ అధ్యక్ష్యుడిగా ఎన్నో సేవలు అందించాడు. మిత్రులందరిని దగ్గరకు చేర్చి జాతీని జాగృతం చేసే కార్యక్రమం లీడ్ ఇండియ ఉద్యమం పరిచయం చేసి దాదాపు రూ. 47 లక్షలు విరాళాలు సేకరించి మణిశంకర్ సినీ దర్శకుల ద్వారా ఒక లఘు సినిమా లీడ్ ఇండియ 2020 ఉద్యమానికి అందించారు. లీడ్ ఇండియ 2020 ఉద్యమానికి ఆ సినిమా జనాన్ని ఆకర్షిస్తుంది.

**ఈనాటి కాలంలో సత్యంతో డబ్బు సంపాదించ వచ్చా...?**

1992లో లీడ్ యూత్ క్యాంప్స్‌కి యువతను జాగృతం చేసే విషయంలో సత్యం తో విజయం సాధించిన పారిశ్రామిక వేత్త గురించి వెతుకుతున్నారు. డి.జె. రమేష్ విజయ్ ఎలక్ట్రికల్స్ సి.ఎం.డి. " బెస్టు ఇన్‌కంట్యాక్సు పేయర్ " అవార్డు వచ్చినదని తెలిసి వారిని ఆహ్వానించారు . సత్యాన్ని పాటిస్తు , పారిశ్రామిక వేత్తగా విజయం సాధించినది విధానం యువతకు తెలిపి వారిలో ప్రేరణగా నింపింది. అప్పటి నుండి దాదాపు ప్రతి సంవత్సరం వారిని ఆహ్వానించారు . వారిని చూసి ప్రేరణ పొంది. సత్యాన్ని పాటిస్తు పారిశ్రామిక వెత్తలైనారు వారిలో చెప్పుకొ దగినవారు జె.వివేకానంద్ డెక్కన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ వారు , శిభిర విధ్యార్థులలో జరుగుతున్న మార్పులను చూసి , వారి తమ్ముని కుమారులను బాల భారతి శిభిరంలో వేశారు. ఆ పిల్లలలో మంచి మార్పులు పొంది రమేష్ గారితో పాటు వారి కుటుంబ సభ్యులందరు లీడ్ ఇండియా అభిమానులే.లీడ్ ఇండియా అధ్యక్ష్యునిగా సేవ చేశారు. 2004లో కలాంగారి 74వ జన్మ దినోత్సవానికి అప్పటి ఓలంపిక్ రజత పథక విజేత రాజ్‌వర్ధన్ సింగ్ రాథోడ్‌ను ఆహ్వానించారు. 50వేల మందితో జరిగిన బృహత్ కార్యాక్రమానికి విరాళం ఇచ్చి , మిత్రుల దగ్గర విరాళం సేకరించి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. విజయ్ ఎలక్ట్రికల్ బిల్డింగ్‌లో లీడ్ ఇండియ 2020 కొరకు ఉచితంగా కార్యాలయం ఇచ్చారు. కృష్ణా జిల్లా మొత్తం ఒక లక్ష ముప్పై వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. 2 సం.లు ఉధ్యమాన్ని పోషించారు. ఆనాటి నుండి ఈ నాటి వరకు ఏనాటికైనా సత్యానికి , ధర్మానికి లీడ్ ఇండియాకు నాయకుడే.

## వ్యాపారంతో పాటు సేవ సాధ్యమేనా..?

స్వలాభం కొరకు వ్యాపారాలు పెట్టి డబ్బు సంపాధించినా ఎంతో తృప్తినిస్తాయి...? ఒక దశలో విపరీతంగా డబ్బు పెరిగిన తరువాత , ఆ డబ్బు ఏ విధంగా ఉ పయోగాంచాలనే ప్రశ్న తలెత్తుతుంది. కొందరు పెట్టుబడులతో కొత్త వ్యాపారాలు పెట్టుకుంటారు. కొందరు పలుకుబడి కొరకు డబ్బు వెచ్చిస్తారు. కొందరు సేవా కార్యక్రమాల కొసం దానధర్మాల కొసం వినియోగిస్తారు.

శ్రీ జి. పుల్లా రెడ్డిగారు స్వీట్స్ కింగ్ " నాకు వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బు సమాజం ద్వారా వచ్చింది. నేను ఈ డబ్బును సమాజం కొరకు తిరగి ఇవ్వాలి " అనే సిద్ధాంతం నమ్మి లాభాలల్లో నికరంగా కొంత శాతం జి.పుల్లా రెడ్డి ట్రస్టు నిర్వహించే విద్యా, సేవ ,దాన ధర్మలకు వినియోగించేవారు. ఆచార్యగారికి గురువు సన్నిహిత మిత్రుడు మార్గదర్శి ఆయన . బాల భారతి లీడ్ ఇండియా కార్యక్రమాలకు పూర్తి ప్రోత్సాహాన్ని ఇచ్చిన దాతలు. ఆచార్య గారు ఇచ్చిన శిక్షణలన్ని వారి సౌజన్యంతో ఒయాసిస్ స్కూల్‌లో జరిగేవి. ఈ నిర్వాహణలో ఏ రకమైన అడ్డంకులు వచ్చినా ..! వారు అండగా ఉండి ..! వాటిని తొలింగించే ఉపాయం చెప్పేవారు. కలాంగారు ఆచార్యను లీడ్ ఇండియా ఉధ్యమం ఒక జాతీయ ఉధ్యమంగా నడపమన్నప్పుడు, ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్‌గా రాజీనామ చేస్తే ఆ కాగితం చించివేసి రాజీనామ అవసరంలేదు, నేను నీకు తోడు ఉంటాను, మీరు ఇక్కడే ఉండి నిర్వహించమన్నారు. వారు చనిపోయే ఒక రోజు ముందుకూడా ఆచార్యగారిని పిలిపించుకుని ఉధ్యమానికి మెలుకువలు ఇచ్చావారు ఆచార్య గారితో పాటు లీడ్ ఇండియా ఫౌండేషన్ ట్రస్టీగా సేవలందించిన ఆదర్శ మూర్తి . వారి విలువలను ఆచార్యగారు వారి గుర్తుగా ఈ రోజుకు ఎన్నో లక్షల మంది విద్యార్థులలో జీవింప చేస్తున్నారు.

## లీడ్ ఇండియా విలువలకు మారు పేరు

2010 గుంటూరు ఎ.పి.ఎస్.ఆర్. ఇ.ఐ విద్యార్థులలో మార్పులను చూసి తమ సంస్థ అంజనా ఫౌండేషన్ ద్వారా ఈ నాటికి గుంటూరు జిల్లాలో సేవలందిస్తు శ్రీ. జి.వి అంజనేయులు వినుకొండ ఎం.ఎల్.ఎ ఈ ఉద్యమానికి ఒక గొప్ప ఊపిరి. వారి ధర్మపత్ని లీలావతిగారు ఒక ట్రైనర్ స్థాయి నుండి ఈ రోజు లీడ్ ఇండియా ట్రస్టీగా సేవలు చేస్తున్నారు. వారికి తోడుగా రిటైర్డు హెచ్.ఎం పాపారావుగారు గుంటూరు కో-ఆర్‌నేటర్‌గా సేవలు కొనసాగిస్తున్నారు. పల్నాటి జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా ఉద్యమం నడవడానికి నడుంబిగిస్తున్నారు. శివశక్తి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లో కూడా లీడ్ ఇండియా శిక్షణ ఇప్పించడానికి సంసిద్ధమౌతున్నారు. శిక్షకుల నియామకంజరుగుతుంది.

## సేవ నిరంతర ప్రవృత్తి

వ్యక్తి నిరంతరం సేవ చేయుట వలన అది వారి ప్రవృత్తిగా మారుతుంది. దానితో వారు కష్టసుఖాలను లెక్క పెట్టక అది ఒక నిరంతర యజ్ఞంగా జీవితంలో కొనసాగిస్తారు . ఆ సేవా ప్రవృత్తి కలగడం అదృష్టం , అందులోని తృప్తి అనిర్వచనీయం .1993లో ఆచార్య గారు జి.పుల్లారెడ్డి విద్యాసంస్థ నిర్వహిస్తున్నప్పుడు సిద్ధ సమాధి యోగా శిక్షణలో సహపాటిగా ఆచార్యకు పరిచయం అయ్యారు జె. జగన్ మోహన్ రెడ్డి . వారు మెకానికల్ ఇంజనీరింగ్ పరిశ్రమను నిర్వహిస్తు , లయన్స్ క్లబ్‌లో నాయకత్వ శిక్షణ ఇస్తున్న ప్రముఖ జాతీయ స్థాయి నాయకులు. ఇంజనీరింగ్ ఒక వృత్తి అయితే , సేవ వారి ప్రవృత్తి లీడ్ యూత్ క్యాంప్పుకి ఆహ్వానించినప్పుడు విద్యార్థులలో వచ్చిన మార్పులకు ఆకర్షితులై ఆచార్యకు సన్నిహితులైనారు.. శిభిరంనకు వెంటనే 10,000 రూపాయిలు విరాళంగా అందించారు . బాల భారతి శిక్షణలో వారి పిల్లలను చేర్చి భార్య తో సహా చేరి శిక్షణ పొందారు. బాల భారతి లీడ్ ఇండియాగా మారినప్పుడు ఆచార్యగారు వారిని ట్రస్టీగా పెట్టుకున్నారు. లీడ్ ఇండియాతో లయన్స్ క్లబ్‌కు ఒప్పందాన్ని కుదుర్చారు. ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి వ్యాసరచనా పోటీలకు నాంది పలికారు . లీడ్ ఇండియా శిక్షణా శిభిరాను అనేక జిల్లాలల్లో పరివేక్షించి, వేల మంది లీడ్ ఇండియా ట్రైనర్స్‌ని తయారు చేశారు. 04-02-2013 నాడు ఎల్.బి. స్టేడియంలో కలాంగారితో చరిత్రాత్మమైన సభ ను నిర్వహించారు . ఆచార్య గారు వారిని నేషనల్ కో.ఆర్డ్‌నేటర్‌గా పదహొన్నతి చేశారు . వారు వేసిన ముద్ర లీడ్ ఇండియాకు ఎప్పుడు మరువలేని మలుపు.

## సేవకు హద్దులేమిటి..?

పది మందికి మంచి పని చేయాలనిపించే దృడమైన సంకల్పమే సేవ. ఇది చేసినందుకు తృప్తిని, ఆనందాన్ని ఇస్తుంది . ఇక ఈ సేవ చేస్తున్న వారికి ఏ ఇతర చింతన లుండవు కష్టమైనా ఇష్టంతో చేస్తారు.ఏ హద్దులు లేకుండా చివరి వరకు చేస్తారు. కృష్ణన్న తన అన్న కుమారులు ఇద్దరిని బాల భారతి శిక్షణలో చేర్పించడానికి వచ్చారు అక్కడ జరుగుతున్న తరగతులను గమనించారు. పిల్లలు ఏవిధంగా స్పందిస్తున్నారో గమనించాడు. అవన్ని ఆయన్ని ఆకర్షించి , " నేను కూడా శిభిరానికి సేవ చేస్తాను " అని అన్నారు కాని మా నియమం ప్రకారం " మీ పిల్లలు ఉన్నారు కాబట్టి , మీరు వారితో కలిసి ఉన్నా ఇతర పిల్లల పట్ల పక్షపాతం వహించే ఆస్కారం ఉంటుంది కాబట్టి మీరు సేవ చేయడానికి వీలు లేదని చెప్పారు. " లేదు నేను మా పిల్లలతోనే కలవకుండా సేవ చేస్తాను" అన్నారు. ఆచార్యగారు వారి సేవా తత్పరతను గమనించి అవకాశం ఇచ్చారు. శిభిరమునకు కావలసిన కూరగాయలు పండ్లు , ఇతర ఖరీదుల బాధ్యతను ఇచ్చారు.

ఒక తెల్లవారు జామున 4గం. యోగా చేయించే ముందర యోగా చార్య వెంకటరెడ్డిగారు మరుగుదొడ్ల శుభ్రతను పరిశీలించారు . ఆశ్చర్య భరితంగా ఇంత శభ్రత ఎవరు చేశారని విచారించారు. కృష్ణన్న రాత్రి 12 నుండి తెల్లవారు 3గం. వరకు శుభ్రం చేశాడని తెలిసింది.

కృష్ణన్నకు పిల్లలంటే చాల ప్రీతి, ఒక రోజు పిల్లలందరికి బాస్మతి బిర్యాని పెట్టాలనుకున్నాడు. రాత్రి 11గం. లకు స్కూటర్ పై 60 కి.మి దూరంలో ఉన్న తన ఇంటికి వెళ్ళి , బాస్మతి బియ్యం తీసుకొచ్చి ఉదయం 10గం . అందజేశారు. ప్రేమతో శిభిరంలో అందరిని ఆకట్టుకున్నాడు. శిభిరం తరువాత ఆచార్యులందరిని తమ ఇంటికి ఆహ్వానించారు. అప్పుడు తెలిసింది ఆయన ఒక జమిందారి బిడ్డ అని. బాల భారతి మరొక సేవకుడు హరిశ్చంద్రారెడ్డితో కలిసి హరిద్వార్ , ఋషికేష్ యాత్రలకు వెళ్ళారు. ఋషికేష్‌లో ఒక సాధువు కృష్ణయ్యకు ఓంకారం ప్రణవ మంత్రం ఉపదేశం చేశారు. అది సాధన చేస్తు అక్కడి కక్కడే జీవన ముక్తి పొందాడు . ఆయన్ని ఈ రోజుకు బాల భారతి రత్నమాలగా అందరం తలచుకుంటారు .

## తల్లిని ఎవరైనా మరిపించగలరా..?

ప్రపంచములో ఎవరికైనా తల్లి తల్లే . తల్లి చేసే త్యాగం తల్లి చూపే ప్రేమ , తల్లి చేసే సేవ తల్లి పడే కష్టాలు, ఏ కోణంలో చూసినా తల్లి తల్లే . అందుకే తల్లి కంటికి కనిపించే దైవం . " మాతృదేవో భవ" అంటాం . ఆమెను ఎవ్వరు మరిపించగలరు..? బాల భారతి శిభిరం జరిగినప్పుడు ప్రతి సంవత్సరం 15రోజులు సెలవు పెట్టి వచ్చేది, స్టెనో గ్రాఫర్ అను లక్ష్మి .

శిభిరానికి కావలసిన వ్యవహారాలను అన్ని చక్కదిద్దేది . ఆచార్య గారికి ఏ సమయమంటే ఆ సయయంలో డిక్టేషన్ తీసుకుని పని ముందుకు సాగించేది. ఎలాంటి ఆఫీస్ వర్కు అయినా రాత్రి పగలు తేడా లేకుండా చక్కగా చేసేది. ఆచార్యులందరికి ఎక్కడున్నా వారి వారి నియమం ప్రకారం కావలిసిన ఆహారాన్ని అందించేది. చిన్న పిల్లలకు స్నానాలు చేయించి, తలలు దువ్వి , డ్రెస్సులు వేసేది .ఆడపిల్లలుకు యోగా చేయించేది. భజనలు చేయించేది. తరువాత శిభిరంలో అందరికి ఒక తల్లిలా వారి తల్లిని మరిపించేది.

తరువాత తన ఉద్యోగానికి రాజీనామ చేసి , ఒయాసిస్ స్కూల్లో ఉంటు లీడ్ ఇండియాకు ఫుల్ టైం వాలంటీర్ గా సేవ చేస్తు , రాష్ట్రమంతట లీడ్ ఇండియా శిభిరాలు నిర్వహించడానికి ఆమె చేసిన సేవలు మరవ లేనివి.ఆమెలో మేము ఒక భక్త మీరాబాయిని చూశాం .

## అనుభవంతో వచ్చేది ధైర్యం.

తరగతి గదులలో ఉపాధ్యాయులు పాఠాలు నేర్పలేనివి , ఇంట్లో తల్లి దండ్రులు అందించలేననివి. అనుభవం నేర్పేది మాత్రమే ఇచ్చేది ధైర్యం .

బడికి వెళ్తున్న నరేంద్రున్ని కోతుల గుంపు తరిమివేస్తాయి , పిరికి వాడిలా పారిపోతుంటాడు. ఒక్క సారి మనసులో " ఆగు ..! ధైర్యంతో వాడిని ఎదిరించు..! పిరికి పందల పారిపోతే జీవితాంతం పిరికిలా జీవించాలి" అని అంతర్‌వాణి పలికింది . ఎదురుగా ఒక కర్ర కనిపించింది. అంతే తిరిగి ఆలోచించకుండా కర్ర తీసుకుని గట్టిగా శబ్దం చేస్తు వాటిని ఎదిరించాడు. అంతే కోతులన్ని పారిపోయాయి. వాటి వెంటబడి పరుగెత్తించాడు. అదే పిరికి నరేంద్రుడు ధైర్యవంతుడైన స్వామి వివేకానందుడిగా మారాడు .

బాలభారతి శిభిరంలో జె.వివేకనందుడు కామాండో శిక్షణ పూర్తి చేసుకుని సేవ చేయుటకై అన్నయ్యగా వచ్చాడు . ప్రతి రోజు శిభిరానికి కావలసిన కూరగాయలు పండ్లు , ఇతర ఖరీదుల బాధ్యత పడింది.మంచి కూరగాయలు తక్కువ ధరలో తెచ్చే మంచి అనుభవం వచ్చింది . ఒక రోజు దొంగ మార్కేట్లో అతని జేబు కత్తెరించి డబ్బు దోచుకున్నాడు. ఆ విషయం చెప్పే ధైర్యం లేక , ఏమి చేయలేక బిక్కు బిక్కు మంటు ఏడుస్తూ ఒక మూలకు నక్కాడు. ఇక శిభిరం సేవ చేయను , ఇంటికి వెళ్ళిపోతాను అని ఏడ్చాడు.

దానికి ఆచార్య గారు అంగీకరించలేదు .ఇది నీ అనుభవం, ఇక మీదట జాగ్రత్తగా చేయి అని హెచ్చరించాడు. అదే అనుభవం ఆ పిల్లవానికి ధైర్యాన్ని ఇచ్చాయి. వివేకనందుని స్ఫూర్తి పొందాడు. ఐ.ఐ.ఎం కలకత్తాలో ఎం.బి. ఎ చేశాడు. తనకు జె. జనార్ధన్ నడిపిస్తున్న డక్కన్ ఇంజనీరింగ్ బాడి బిల్డింగ్ లోకల్ కంపినీని అంతర్జాతీయ స్థాయి కంపినీగా తీర్చిదిద్దాడు. ఈ వివేకనందుని సోదరి అను వైదేహి ఆరోజు బాల భారతికి చేసిన

సేవలు నేను కన్న నా పిల్లలను సంస్కారవంతులుగా చేయడానకి నా జీవితానికి ఉపయోగపడతాయి అంటుంది.

ఈ వివేకానందుడు , వైదేహిల తండ్రి జనార్ధన్‌గారు, ఆచార్య త్రయం. ముగ్గురు ఆచార్యులకు మా జీవితాలు, మా కుటుంబ జీవితాలు , వ్యాపార విలువలు తీర్చిదిద్దారని అందుకు వారికి మేము జీవితాంతం ఋణపడి ఉంటామని ఇప్పటికి తాను ఏదో చేయాలని తపన పడుతుంటారు.

మనిషి ఎంత వరకు సాగవచ్చు - ఎక్సుపాండ్ అవ్వవచ్చు ఎదగ వచ్చు..!

ఒక రబ్బర్ బ్యాండును సాగదీస్తే కొంత స్థాయి వరకు సాగుతుంది వదలి పెట్టినా అది దగ్గరకు వచ్చును, మితిమీరి సాగదీస్తే అది తెగిపోతుంది.అదే విధంగా మనిషి పనిలో నిమగ్నమై కృషి చేసినా ..! శారీరకంగా , మానసికంగా, పనిని వత్తిడిని బట్టి , సాగుబడి జరుగుతుంది. విస్తారము/ విస్తరీకరణ (ఎక్సుపాన్షన్ ) జరుగుతుంది. ఆ విధంగా జరిగిన ఎక్సుపాన్షన్ దగ్గరకు (కాన్ట్రాక్షన్ ) అవ్వదు . ఆ ఎదుగుదల మనిషిలో శాశ్వతంగా నిలిచిపోవును .అటువంటి కష్టం ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే సమర్థత పెరుగుతుంది.

ఆచార్య గారి ఆత్మీయ స్నేహితులు కొట్టురు సత్తయ్య ఇద్దరు పి.ఎన్.టి ఎకౌంట్సులో కలిసి పనిచేశారు.వారు కూడా బాలభారతి కోశాధికారిగా గొప్ప సేవ చేశారు. వారు సత్యానికి, నిస్వార్ధసేవకు మారుపేరు. బాలభారతి లెక్కలను జాగ్రత్తగా దాస్తారు. వారి కుమారుడు సుయోధన్ కు కూడా బాలభారతి శిక్షణ ఇప్పించారు. ఈ పుస్తకాన్ని మీకు అందిస్తున్న మూల కారకులలో ముఖ్యుడు, ఆంగ్లంలో ఆచార్యకు అమెరికాలో అండదండగా ఉండే శ్రీనివాస్ ముఖ్యుడు . ఒక సంవత్సరం సుయోధన్ బాలభారతి శిక్షణా కార్యక్రమాలకు అన్నయ్యగా వచ్చాడు శిభిరం క్రమశిక్షణ మార్షలింగ్ బాధ్యతలను ఇచ్చారు. ఉదయం 5 నుండి రాత్రి 10 గం.ల వరకు జరిగే కార్యక్రమాలను టైం టేబుల్ ప్రకారం నడిపించాలి.బృందం అన్నయ్యలు తమ బృందంలో ఉన్న 15 మంది విద్యార్థుల డైలీ రిపోర్సు రాయాలి. ఆచార్యతో రాత్రి 11గం .ల వరకు రివ్యూ మీటింగ్స్ నిర్వహించాలి. మరుసటిరోజుకు కావలిసిన విషయాలను సమకూర్చుకుని పడుకోవాలి. ఈ విధంగా రోజుకు 3-4 గం. కంటే ఎక్కువ నిద్ర ఉండేది కాదు . దీనికి అదనంగా ఆఖరు 3 రోజులలో తల్లిదండ్రుల అవగాహన శిభిరం మరియు సాంసృతిక కార్యక్రమాలు నడిపించవలసిన బాధ్యత వీటన్నిటి బరువు బాధ్యతలతో సుయోధన్ మరియు ఇతర అన్నయ్య అక్కయ్యలు కూడా శారీరకంగా , మానసికంగా , బుద్ధి వికాసంగా జరుగుతుంది.

కొన్నాళ్ళకు సుయోధన్ ఇండియన్ ఎయిర్పోర్సులో చేరాడు . కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నాడు , కొన్ని సందర్భాలలో 3రోజులపాటు నిద్రలేక పోరాడవలసిన పరిస్థితి ఎదుర్కొన్నాడు .

అప్పుడు తోటి సహచరులు అతనితో " మేమంతా శక్తి కోల్పోయినా..! నీవు ఎలా ఉ త్సాహంగా ఎలా ఉన్నావు..? " అని అడిగారు . ఇవి అన్ని మాకు బాలభారతి శిక్షణలో బాగా అభ్యాసం అయినాయి అని చిరునవ్వుతో చెప్పేవాడట.

**ఎంత లోతుగా బాధ్యత వహిస్తే , అంత ఎత్తుకు ఎదుగుతారు.**

బంతిని ఎంత శక్తితో నేలకు కొట్టితే అంతే వేగంతో వెనుకకు ఎగురుతుంది.అలాగే ఒక వ్యక్తి తను చేసే పనిలో ఎంత లోతుగా నిమగ్నమై బాధ్యతలు వహించి దాన్ని దిగ్విజయం చేస్తాడో ..! అంత అనుభవం తన ఎదుగుదలకు ఉపయోగ పడుతుంది.

బాలభారతి శిక్షణ శిభిరం ప్రాముఖ్యత పెరిగి ఏక కాలంలో 3,4, శిభిరములు చేయవలసిన పరిస్థితి వచ్చింది. 1998లో 9వ తరగతి చదువుతున్న కనకాల మణికుమార్ , సిద్దార్ధ రెసిడెన్సియల్ స్కూల్లో జరుగుతున్నాడు. బాలభారతి శిక్షణ శిభిరంనకు మొట్ట మొదటి సారి వచ్చారు. చక్కని మార్పులు పొందాడు . ఈ శిక్షణకు ఆకర్షితులై మణికుమార్ తమ్ముడు ,చెల్లెలు కూడా తరువాత జరిగిన శిక్షణ శిభిరంలొకు హజరైనారు. వాళ్ళంతా మంచి ఉత్తీర్ణత పొందారు. మణికుమార్ ప్రతి సంవత్సరం అన్నయ్య గా సేవ చేసి మంచి అనుభం సంపాదించాడు. తాను మిలట్రీ ఆఫీసర్ అవ్వాలని కృషి చేశారు పరీక్షలన్ని పాస్ అయి మెడికల్ పరీక్షలో ఒక చిన్న కారణం చేత నిరాకరింపబడ్డాడు దానితో తన కల నెరవేర్చుకోలేక పోతున్నానని నిరుత్సాహ పడినాడు ఆచార్య చెప్పినారు..

ఈ శ్లోకం :

" కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన
మా కర్మ ఫలహేతుర్భూ: మాతే సంగోస్త్వ స్త్వ కర్మణి..!
కర్మణి- ఏవ- అధికార: తే- మా-ఫలేషు-కదాచన
మా కర్మ ఫలహేతు: భూ:- మా-తే.సగం: అస్తు అకర్మణి

అర్థం: కర్తవ్య కర్మము నాచరించుట యందే నీకు అధికారముగలుదు కాని ఎన్నడు దాని ఫలముల యందులేదు .కర్మలను మానుటయందు నీవు అసక్తుడవు కావలదు. అనగా ఫలాపేక్షరహితుడై కర్తవ్యబుద్దితో కర్మలనాచరింపుము.

ఈ గీతా ప్రభోదంతో ఊరట కలిగిన మణికుమార్ లక్ష్యం మార్చుకున్నాడు. తరువాత బాలభారతి లీడ్ ఇండియాగా మారిన తరుణంలో , ఆచార్యకు కుడి బుజమై , వారితో పాటు ఓయాసిస్స్ స్కూల్‌లో 4 నెలలు ఉండి ఉద్యమానికి కావలసిన విధివాధానాలను శిక్షణ పద్దతులను రూపొందించి గొప్ప అనుభవం సంపాదించాడు. ఎంతో మంది లీడ్ ఇండియా ట్రైనర్స్ కి ఆదర్శమైన నాయకుడైనాడు . తరువాత ఒక గొప్ప కంపనీకి హెడ్ హెచ్ . ఆర్ గా ఎదిగాడు.

ఈ విధంగా బాల భారతి రత్నాలు ఎంతో మంది. ఎక్కడెక్కడో ..! విస్తరించి వారి విలువల ప్రత్యేకతను చాటుతూ వారి కుటుంబాలు వారి చుట్టు ఏర్పాటైన సమాజం వ్యవస్థలు చెందిన మార్పులు, బాల భారతి నుండి లీడ్ ఇండియా జాతీయ ఉద్యమంగా విస్తరించినది.

**విద్య నిత్య పరిశోదన**

విద్య అంటే పుస్తకంలో ఉన్న దానిని బట్టిపట్టి విషయాన్నంతా ..! గుర్తించుకుని పరీక్షలలొ మార్కులు తెచ్చుకోవడమే కాదు . విద్య ప్రయోగాత్మక విద్య గా మారాలి అనగా మనిషి లో దాగిన చైతన్య శక్తిని, ఆలోచనా శక్తిని పెంపొందించి, చదివే విషయాన్ని విశ్లేశించి , పరిశోధించి , ఆ విషయ జ్ఞానం జీవితంలో సమాజంలో ఎక్కడ ఏ విధంగా వినియోగించబడుతుందో ..! అనుభవంతో గ్రహించడమే ప్రయోగాత్మక విద్య . దీని వల్ల వ్యక్తి మేధాశక్తి నిర్మాణం జరుగుతుంది. దేశం విజ్ఞాన వంతమైన దేశంగా వెలుగొందుతుంది. దాని వల్ల అందరు అభివృద్ది చెందుతారు.

1997లో డా. ఎ.పి.జె .అబ్దుల్‌కలాంగారు పృధ్వి , ఆకాశ్ , నాగ్ , త్రిశూల్ అగ్ని మిసైల్స్ ను రూపకల్పనచేసినందుకు వారికి " భారతరత్న " బిరుదును ఇచ్చారు. "ఫాదర్ ఆఫ్ మిసైల్ టెక్నాలజి" అని దేశం అంతా గౌరవించింది. అదే సంవత్సరం వారు " అభివృద్ధి చెందుతున్న భారత్ - అభివృద్ధి చెందిన భారత్‌గా " ఎలా ఆవిర్భవించగలదు అని 12 సం.ల పరిశోదన చేసిన విషయాలను "ఇండియ 2020 " అని ఒక పుస్తకాన్ని ప్రచురించారు. ఈ విషయాలచే ఆకర్షితులై ఆచార్యగారు మొట్టమొదటి సారి అబ్దుల్‌కలాంగారి ఆ పుస్తకం చదివి ఆయన పట్ల తన పరిశోదనను ప్రారంభించారు.

## అబ్దుల్‌కలాం రీబిల్డ్ ఇండియా ఫోర్సు ( ఏ.కె.ఆర్ ఐ.ఎఫ్ )

బాలభారతి శిక్షణ శిభిరంలో విద్యార్థులను బృందాలు శివాజీ , వివేకానందా, మహాత్మా గాంధీ, ఝాన్సీ పేర్లతో ఉండేవి వాటితో పాటు కలాం బృందం అని చేర్చారు. కలాంను వారి పరిశోదనలు, వారు సాధించిన విజయాలు వారి విలువల గురించి సమాచారం సేకరించి పిల్లలకు అందించి స్ఫూర్తి నిచ్చారు.వారు కలాం సైనికులులాగ పరిశోదనలు చేసి యంగ్ సైన్‌టిస్టు లు అయ్యి "అబ్దుల్‌కలాం రీబిల్డ్ ఇండియా ఫోర్సు" గా చిన్నారులకు తయారు చేశారు.

భారతదేశం రక్షణా విభాగం పరిశోధనలు డి. ఆర్.డి. ఒ , డి. ఆర్.డి.ఎల్ ఇత్యాది దశాభ్ధాల కొలది అవి రహస్యంగా ఉంచి వాటిని కేవలం దేశ రక్షణ నిమిత్తమే వాడేవారు . కాని అబ్దుల్‌కలాంగారు బాధ్యతలు తీసుకున్న తరువాత రక్షణా విభాగం పరిశోధనలు సమాన్య మానవుల సమస్యలు తీర్చడానికి , మరియు విద్యార్థుల విజ్ఞానం పెంపొందించడానికి దేశ వ్యాప్తంగా వాటిని వాడే విధానాన్ని అందించారు. ఒక రోజు ఎయిర్‌పోర్టులో ఒక పిల్లవాడు ఒక కాలు లేక కృత్రిమ కాలు (ఆర్టీపీషియల్ లింబు) తొడిగి , ఇతర బాలులతో సమానంగా పరుగెత్తలేక బాధ పడుతున్న విషయం కలాంగారి హృదయాన్ని కదిలించింది. దీనికి ఏమి మార్గం లేదా...? కృత్రిమ కాలు (ఆర్టీపీషియల్ లింబు ) బరువు తగ్గించలేమా..? అని ఆలోచన చేయడం మొదలు పెట్టారు. తరువాత నిజాం ఎముకల డాక్టర్ ( ఆర్థోపెడీషియన్ ) డా. ప్రసాద్ గారి తో కలిసి రక్షణ విభాగం విమానాలలో వాడే అతి తేలికైనా మెటల్ ను వాడి , స్టీల్‌ను తీసివేసి, కృత్రిమ కాలు (ఆర్టీపీషియల్ లింబు ) తయారు చేశారు. దాదాపు 12 కి.లోల బరువు తగ్గించారు. అది తొడిగి కుంటి పిల్లలు మిగతా పిల్లలతో సమానంగా ఉత్సాహంగా పరుగెత్తుతుంటే చూసి చాల ఆనందించారు.

గుండె జబ్బుతో బాధ పడే పేదలు, గుండె ఆపరేషన్ చేయించుకోలేని పరిస్థితి అప్పుడు. దానికి పరిష్కార మార్గం ఏమిటని గుండె డాక్టర్లనందరిని, హైద్రాబాద్ కేర్ హస్పీటల్ లో సమావేశ పరిచి అడిగారు. అందరు ఏవేవో కారణాలు చెప్పి , ఇది సాధ్యం అవ్వదు అని చెప్పారు. ఓపికతో ఆఖరి వరకు అన్ని విని కాదనే సమాదానాన్ని మీరు చెప్పనక్కర్లేదు దానితో ఏమి లాభం జరగదు . "అవును" అని ఒక్కరిద్దరు చెప్పినా పరిష్కార మార్గం అందిస్తే పేద ప్రజలు సంతోషిస్తారు అన్నారు.

తరువాత వారే కేర్ హస్పిటల్ డా. సోమరాజుగారితో కలిసి " కలాం రాజు సెంట్ " కనిపెట్టారు. ప్రజల దీవెనలు పొందారు. ఈ విధంగా కలాంగారు విజ్ఞాన శాస్త్రాన్ని సమాజ సమస్యలను తీర్చడానికి విద్యార్ధులలో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తిని పెంపొందించి ఇండియాను పునర్ నిర్మాణం చేశారు. ఇదే లీడ్ ఇండియా " మీ అభివృద్ధే దేశాభివృద్ధి " ఆఫ్ బఢో దేశ్ కో బఢావో శిక్షణా తరగతులలో శాస్త్రీయ జిజ్ఞాస గా మారింది.

## శాస్త్రీయ జిజ్ఞాస

దేవుడు మానవునికి మాత్రమే ఇచ్చిన గొప్ప వరం శాస్త్రీయ జిజ్ఞాస. కాని దురదృష్టం కొద్ది శాస్త్రీయ జిజ్ఞాస విజ్ఞాన శాస్త్రానికే పరిమితమయింది . ఇక విజ్ఞాన శాస్త్రం విద్యార్ధులు చదివే మిగతా విషయాలు గణాంక శాస్త్రం , సామాజిక శాస్త్రం , వాటి సిలబస్, మార్పులతో ముడిపడింది. ఈ ప్రక్రియ మూలముగా విద్యార్ధులు విజ్ఞానశాస్త్ర జ్ఞానమును పరీక్ష కొరకే నిమిత్తం చేస్తున్నారు.మనం తినే ఆహారంలో త్రాగే నీటిలో పీల్చేగాలిలో , చుట్టు ఉన్న వాతావరణంలో , ఇంట్లో బయట అన్నిటిలో విజ్ఞాన శాస్త్రం లేనిది ఏది లేదు. వీటిని పరిశీలించుటకు శాస్త్రీయ జిజ్ఞాస అవసరం . ఈ శాస్త్రీయ జిజ్ఞాస పెంపొందించుటకు విద్యార్థిలో పరిశీలించే , గమనించే , ఆసక్తి , జిజ్ఞాస అవసరం .

సైన్స్ ల్యాబ్స్‌తో సంబంధం లేకుండా డా. అరుణ్‌కుమార్ గారు అబ్దుల్‌కలాంగారి శాస్త్రీయ జిజ్ఞాస ను , అరవిందగుప్తా , ప్రొఫెసర్ సాయి ప్రకాశ్‌గారు మిగిలిన మిత్రుల సహకారంతో పూదా వారి సౌజన్యంతో తో ప్రయోగాత్మకంగా పరిశోదనలతో మేళవించి పనికిరాని వస్తువులతో , ఆటపాటల వస్తువులతో ప్రయోగాత్మకత విషయాలతో వారి కృషిని గురించి మాజీ ఉపాధ్యక్ష్యులు ప్రో. ఐ.వి సుబ్బారావు గారి ప్రేరణతో , ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నిర్వహించిన 93వ సైన్స్ కాంగ్రెస్‌లో చాల చక్కగా ప్రదర్శించి బహుమతులు పొందారు. ఆఖరుకు అబ్దుల్‌కలాంగారు ప్రత్యక్షంగా చూసి తన సందేశాలలో లీడ్ ఇండియా శాస్త్రీయ జిజ్ఞాస గురించి ప్రశంసించారు.అది ఈ నాటికి శిక్షణాకార్యక్రమాలల్లో శాస్త్రీయ జిజ్ఞాసగా కొనసాగుతుంది.

## అబ్దుల్ కలాంగారిలో విలువలు ఏ విధంగా రూపొందించబడినాయి.

చిన్న పల్లేటూరైన రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్‌కు చేరిన , చింతగింజలమ్మి చిరస్మరణీయుడిగా మారిన భారత రత్న , ఇంటింటికి పత్రికలు పంచిన పేపర్ బ్యాయ్ రాష్ట్రపతిగా మారిన , చదువు ఆగిపోయే ప్రమాదంలో ఉన్న పేద విద్యార్థి దేశ రక్షణ శాస్త్రీయ సంకేతిక శాఖ అధిపతిగా మారిన, ఆకాశంలో ఎగిరే పక్షిని చూసి తాను ఎగరాలనుకున్న స్వాప్నికుడు . బి.టెక్ ఇంజనీరింగ్ చేసి ఫాదర్ ఆఫ్ మిసైల్ టెక్నాలజిస్టు మారిన డా. అబ్దుల్ కలాం గారి జీవితం లోని మలుపులు , వారి ఎదుగుదలకు కారణాలు, వారి వ్యక్తిత్వంలో విలువలను, వారి గురించి అంతవరకు ప్రచురించిన సకల సాహిత్యమును వడబోసి వాటి సారాన్ని అంతా యువతకు అందించుట కొరకు ఆచార్య బాలభారతి బి.టెక్ విధ్యార్థులు, పి.నరోత్తమ్ , భవాని శంకర్ ప్రసాద్ , వి అజయ్‌కుమార్ ఆరు నెలల పరిశ్రమతో " జాతికి కలాం పిలుపు " కలాం కాల్ టూ ది నేషన్ అనే పుస్తకాన్ని రచించారు. వారి పట్ల అభిమానాన్ని ఈ క్రింది విధంగా రాశారు..

కలాం కాల్ టూ ద నేషన్ పుస్తకం నుండి సేకరణ ..

మీరు చేసిన ఒక్క ఫోన్ మా మనసుని కమాల్ చేసింది..!

మీ మాట – మర్యాద–
మీ మహోన్నత్వాన్ని చాటింది.
నే రాసిన పుస్తకం పై మీరు తెలిపిన
అభినందనలు
నన్ను ఆనంద సాగరంలో ముంచెత్తాయి..!
నన్ను హనుమంతునిగా మార్చయి..!
నాటి మిస్సైల్స్ మేన్ – నేటి మిషన్ మేన్‌గా
భారత జాతిని జాగృతం చేయడానికి
2020 స్వర్ణభారతికి పిలుపునిచ్చారు.
యువశక్తి మేల్కొన్న మేధాశక్తీ..!
ఎవరూ ఆపలేని అనంత శక్తీ ..!
మీ మేధస్సుతో భారతావనికి స్ఫూర్తినిచ్చారు

ఆచార్యగారు కలాంగారి సన్నిహిత మిత్రులు పద్మశ్రీ డా. కాకర్ల సుబ్బారావుగారికి ఈ పుస్తకం బాల భారతి ముగింపు సభలో అందిచారు. వారు చదివి ప్రేరణ పొంది చాల బాగుంది మీకు కలాంగారితో సమావేశం ఏర్పాటు చేస్తాను. ఆయనకు మీరే ఇవ్వండి అన్నారు. కొద్ది రోజులకే నిమ్స్ హాస్పిటల్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలలో వారికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు . అది ఆచార్యగారితో కలాంగారి మొదటి సమావేశం . ఆచార్యగారు గౌరవంగా ఆ పుస్తకాన్ని కలాంగారికి అందించి, " మీరు గాంధీజీ తరువాత గాంధీజీ లాంటి వారు , నా హృదయానికి హత్తుకున్న వారు, భగవంతుడు ఇచ్చినట్లుగా భారతీయ యువతకు మీ పిలుపుని అందించే ప్రయత్నం చేశాను . మీరు పూర్తిగా చదివి తరువాత నేను ఏమి చేయాలలో నాకు మార్గ దర్శం చేయండి " అని పుస్తకం అందించి ఆశిస్సులు కోరారు . కలాంగారు పుస్తకం తీసుకుని ఒక సారి చూసి 15 రోజుల సమయం ఇవ్వండి ..! నేనే మీతో మాట్లాడతాను అన్నారు.

ఒక రోజు రాష్ట్రపతి భవన్ నుంచి మాట్లాడుతున్నాం కలాం కాల్ టూ ది నేషన్ పుస్తకం రచయిత డా. ఎన్.బి. సుదర్శనాచార్యగారేనా..? అని అడిగారు 19/01/2003 సాయంత్రం 5గం. లకు అవును అన్నారు ఆచార్యగారు, ఇదిగో రాష్ట్రపతి గారు మాట్లాడతున్నారు అని ఫోన్ ఇచ్చారు.

కలాం ఫోన్ ఏమి చెబుతుంది..?

" సుదర్శన్ నీవు రాసిన పుస్తకం మొత్తం చదివాను , నా జీవితం గురించి ముఖ్య ఘట్టాలను , నేను రచించిన పుస్తకముల సారాంశ మంతా నేటి యువతను మేల్కొల్పడానికి మంచి స్ఫూర్తి నిచ్చారు. " అని అడిగిన తరువాత ఆచార్యగారు ఎక్కడ పుట్టారు , ఏమి చదివారు , ఏమి చేస్తుంటారు అన్ని సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ఆచార్యగారు రాష్ట్రపతితో మాట్లాడుతున్నానని జాగ్రత్త వహించి గడియారం చూస్తు వారి విలువైన సమయాన్ని వృథా చేయకూడదని సంక్షిప్తంగా సమాదానాలు ఇస్తూ వచ్చారు . ఐనా ఆపకుండా వారు 18 నిముషాలు మాట్లాడారు. మధ్యలో కలాంగారు ఆచార్యగారితో " నాకర్థంకాని విషయం ఒకటుంది చెప్తారా సార్ " అన్నారు.

ఏదో అడగండి ! సార్ అన్నారు ఆచార్యగారు. ఏ రచయిత అయినా తాను వ్రాసిన పుస్తకాన్ని తన తల్లిదండ్రులకో , ఆప్తులకో అంకితం ఇస్తారు. కాని ఈ పుస్తకాన్ని మీరు నా తల్లిదండ్రులకు , గురువులకు అంకితం ఇచ్చారు ఎందుకని అన్నారు.

నా వారికి అంకితం చేసినచో నా వారే సంతోషించగలురు. మీ తల్లిదండ్రులకు , గురువులకు అంకితం చేయడం వలన భారతమాత మరియు భారతీయులందరు ఆనందించగలరు , అనగానే కొద్దిసేపు నిశ్శబ్దంలో ఉండిపోయారు . కొద్దిసేపటికి తేరుకుని ఒ.కె అన్నారు " తరువాత దీనంగా నీవు నాకు ఒక ఋణం కల్గించావు నీ ఋణాన్ని ఎల్లా తీర్చుకోగలను అని అన్నారు. అప్పుడు ఆచార్యగారు వినయంగా సార్ .. మీ జీవితం పర్యంతరం దేశం కొరకు పాటు పడ్డారు , యువతకు స్ఫూర్తినిస్తున్నారు. నా జీవితం కూడా నా స్థాయిలో ఈ దేశయువతకే పని చేస్తున్నాను కాబట్టి మనిద్దరి లక్ష్యాలు దాదాపు ఒకటే కాబట్టి మన మధ్య ఋణబంధం ఏర్పడదు సార్ అన్నారు ,నీవు నా హృదయాన్ని జయించావు. నీ కొరకు ఎప్పుడు నా తలుపులు తెరిచే ఉండాయి . మనం మాట్లాడుకోవలసింది చాల ఉందనిపిస్తుంది. కలుద్దాం నీవు ఎప్పుడైనా నిర్భయంగా మాట్లాడవచ్చు " అన్నారు రాష్ట్రపతి గారు.ఆచార్య గారు దేవుని దయవల్ల నాకన్ని బాగానే ఉన్నాయి. మీ ఆశయాలకు అంకితమయ్యి మీతో కలిసి పనిచేసే అవకాశం ఇస్తే , అదే మహాభాగ్యముగా భావిస్తాను అన్నారు . కలాంగారు అట్లాగే ఆలోచన చేద్దాం . నీవు కూడా ఆలోచన చేయి ఏమి చేస్తే బాగుంటుందని తొందరలోనే కలుద్దాం " అని ఫోన్ పెట్టేశారు. .

## కలాం కలయిక ఏమి చేస్తుంది.

గచ్చిబౌలి లోని స్పోర్ట్సు స్టేడియమును ప్రారంభోత్సవం చేసిన నాడు, రాష్ట్రపతి అబ్దుల్‌కలాంగారు , బాలయోగి, ఆచార్యగారిని పిలుపించుకుని ఏకాంతంగా ఏకదాటిగా గంటసేపు మాట్లాడారు. దేశ విద్యావిధానం, విద్యతో పాటు విలువలు , అందులో వారు చేసిన గత 32 సంవత్సరాల పరిశోధన, కలాంగారు చేసిన 12 సంవత్సరాల పరిశోధన ఇత్యాది విషయాలన్ని చర్చించారు. తరువాత దేశంలో ఉన్న విద్యావిధాన లోపాలను పూరించడానికి వారి పరిశోధన . మీ పరిశోధన కలిపి ఏ విధంగా పూరించవచ్చు ఆలోచించండి ..! అని అన్నారు. ' అగ్ని ,మిసైల్ పరిశోధనలో సంచాలకులుగా పని చేసిన డా. ప్రహ్లాద గారిని పరిచయం చేశారు. అప్పటి నుండి ప్రహ్లాద్‌గారు సన్నిహితంగా పని చేస్తువచ్చారు. ఆచార్య 30 సంవత్సరాల నుండి మానవతా విలువలను రూపొందించుటకు ,వారి అభివృద్ధి భారత్‌కై సాధించిన కోర్ ఏరియాస్ మూల్యాంకన విషయాలను జోడించి వారి 2020 నా దృక్పథం వారు రాసిన 2020 మిషన్ అంశాలను జతచేసి వారికి సమర్పించగా ఇది అద్భుతమైన కార్యక్రమాన్ని రచించారు అన్నారు.

### విద్యార్థులకు కలాం ప్రతిజ్ఞ

జనవరి 19 2003 నాడు పిల్లలు 55వ గణతంత్ర దినోత్సవ సందర్భంలో విద్యార్థులకు 10 సూత్రాల ప్రతిజ్ఞ ను ఆచార్యకు అందించి, దీని ప్రభావము పై మీ అభిప్రాయాన్ని అందించమని అడిగారు. అదే ప్రతిజ్ఞను 26 జనవరి 2003లో రాష్ట్రపతి భవన్‌లో 100మంది విద్యార్థులను అందిస్తు దేశమంతా టెలికాస్టు చేశారు.

సంయుక్త ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి డా. ఐ.వి సుబ్బారావుగారు ఐ.ఎ.ఎస్ విద్యాశాఖ సంచాలకులు డా. మన్మోహన్ సింగ్ ఐ.ఎ.ఎస్ మరియు 200మంది ప్రముఖ విద్యా వేత్తలు ఇందులో పాల్గొన్నారు. దానిపై చర్చాగోష్టి కార్యక్రమాన్ని చేసి ఈ క్రింది సారాంశమును వారికి అందించారు.

## 2020 నాటికి అగ్రగామి భారత్‌కై మన బాధ్యత

1. చదువు, పనియందు అంకితభావం , నైపుణ్యం పెంచుతూ , సోమరితనాన్ని తొలిగిస్తూ పేదరికాన్ని నిర్మూలిస్తా- అభివృద్ధి చెందిన భారత్‌ను సాధిస్తా..!

2. పదిమందికి చదువు చెబుతా - సంపూర్ణ అక్షరాస్య దేశాన్ని సాధిస్తా..!

3. పది మొక్కలు పెంచి పోషిస్తా- కాలుష్య రహిత దేశాన్ని సాధిస్తా..!

4. చెడు అలవాట్లను నిషేధిస్తా - ఆరోగ్యదేశాన్ని సాధిస్తా..!

5. కులం,మతం, భాషా,ప్రాంత భేదాలు విస్మరిస్తూ మొదట నేను భారతీయుడనని చాటుతా - సంఘటిత భారత్‌ను సాధిస్తా..!

6. నీతి, నిజాయితీలతో జీవిస్తూ , కోరికలను నియంత్రించి అవినీతి లేని దేశాన్ని సాధిస్తా..!

7. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తిస్తూ - బాధ్యతాయుతమైన భారత్‌ను నిర్మిస్తా..!

8. దేశ రాజ్యాంగమును, జాతీయ గీతమును , జాతీయ పతాకాన్ని గౌరవిస్తా ప్రభుత్వ ఆస్తుల్ని పరిరక్షిస్తూ సుసంపన్న భారత్‌ను సాధిస్తా..!

9. దేశ సంస్కృతి, విజ్ఞానానికి వారసత్వం వహిస్తూ , ఆచరణనే ప్రచారంగా జీవిస్తూ, భారత్‌ను విశ్వగురువుగా రూపొందిస్తా..!

10. మానవతా విలువలు, శాస్త్రీయ జిజ్ఞాస, దేశభక్తితో కూడిన లీడ్ ఇండియా 2020 ఉద్యమానికి నాయకత్వం విహిస్తా, అగ్రగామి భారత్‌ను సాధిస్తా..!

### " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో "

ఈ సనాతన విద్యా విధానములో , నేటి ఆధునిక విద్య పద్ధతులతో జోడించి, మనిషి సంపూర్ణ వ్యక్తి నిర్మాణమునకు శారీరక, మానసిక , బుద్ధి వికాస, భావ సమన్వయం, సామాజిక , ఆద్యాత్మిక వికాసమునకు తగు విలువలు ఎంతో అవసరమని " విలువలు బోధించబడవు - విలువలు గ్రహించబడును...

VALUES ARE CAUGHT NOT THOUGHT

అనే సత్యాన్ని ఆచార్య గత 30 సంవత్సరాలుగా పరిశోదిచుచున్నారు. దాని పరిపక్వత ప్రక్రియ " శ్రీ సుదర్సన చక్రం " .

వ్యక్తి అభివృద్ధి అంశమును జతచేసి, వీటికి తోడుగా కలాంగారి 2020 నాటి వారి దృక్పథం – అభివృద్ధి భారత్ పరిశోధన అంశములను జోడించి " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " అన్న నినాదమును, ఒక శిక్షణ కార్యక్రమముగా రూపొందించి, కలాంగారి సలహాలకు అందించారు. దీనిని పరిశీలించి ఈ కార్యక్రమమును దేశమంతటా అన్నీ పాఠశాలలకు తీసుకువెళ్ళండని ఆదేశించారు. ఈ కార్యక్రమములను చేయుటకు ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించండి. మీకు కావలసిన దానికి వెన్నుదన్నుగా ఉంటానని అన్నటువంటి వారి మాటలు ఆచార్యగారిని ఎంతగానో ప్రోత్సహించినాయి. ఆచార్యగారు దానికి స్పందిస్తూ మీ స్ఫూర్తి ఉంటే చాలు , నేను దేవుడు దయ వల్ల చేస్తాను , ఈ కార్యక్రమమునకే అంకితమవుతున్నాను అని మాట ఇచ్చారు. దీనికి వారు "చీఫ్ మెంటర్ " గా ఉండటానికి అంగీకరించారు.

వెంటనే అప్పటి వరకు ఆచార్యగారు , అరుణాచార్యగారు మరియు కొంతమంది మిత్రులతో 1982 నుండి " బాలభారతి శిక్షణ సమితి " మరియు దాని ద్వారా 1991 నుండి నడిపిస్తున్న " లీడ్ యూత్ " శిభిరములను, కలాంగారి విజన్ ఇండియా 2020 సమ్మిళితం చేసి, " లీడ్ ఇండియా ఫౌండేషన్ "ను 28 జనవరి 2004 నాడు స్థాపించడం జరిగినది. ఇది లాభాపేక్ష లేకుండా, రాజకీయాలకు అతీతంగా , బుద్ధి జీవులందరిని జత చేసి, విద్యలో ఉండే లోపాలను పూరించుట కొరకు " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " శిక్షణను విద్యార్థులకు అందించి దాని ద్వారా అబ్దుల్‌కలాంగారి 2020 నాటికి అభివృద్ధి భారత్ సాధించే లక్ష్యంతో ఈ సంస్థ స్థాపించడం జరిగింది.

పద్మశ్రీ డా. కాకర్ల సుబ్బారావుగారు , ప్రద్మశ్రీ డా.ఐ.వి సుబ్బారావుగారు, డా.ప్రహ్లాద్ రెడ్డిగారు సలహాదారులుగా మరియు జ. జస్టిస్ భాస్కరరావుగారు, జి. పుల్లారెడ్డిగారు, డా.వై అరుణ్‌కుమార్‌గారు , శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిగారు (కె.ఎల్.ఆర్) డి.జె ,రమేష్ (విజయ్ ఎలక్ట్రిషన్స్ ) డా. పార్ధసారధిరెడ్డి(హెటిరో డ్రగ్స్ ) జె . జగన్‌మోహన్ రెడ్డిగారు ప్రారంభించి తర్వాత పద్మభూషన్ వరప్రసాద్ రెడ్డిగారు ,పద్మభూషన్ పుల్లెల గోపిచంద్‌గారు జస్టీస్ చంద్రకుమార్ గారు ఇత్యాదికులు దీనికి ధర్మకర్తలుగా సేవలు అందిస్తు వచ్చారు.

ఈ శిక్షణా కార్యక్రమము విద్యార్థులలో అందరికన్నా తక్కువ అవకాశాలున్న గిరజన, దళిత విద్యార్థులను మార్చుటకు మొదటి ప్రయోగం చేయండని జనవరి 2005లో కలాంగారు ఆదేశించారు.

అప్పట్లో సంయుక్త ఆంధ్రప్రదేశ్ గిరిజన సర్షక్షేమశాఖ ప్రధాన కార్యదర్శిగా ఛాయారతన్ ఐ.ఏ.ఎస్ గారికి, కలాంగారి ప్రతిపాదనను అందించారు. ఆమె గిరిజనులను అభివృద్ధి చేయుటకు మేము ఎంతో చేస్తున్నాం , కాని వారి అభివృద్ధి అంతంత మాత్రమే , మీరిచ్చే 7 రోజుల శిక్షణ కార్యక్రమములో వారు మారతారు అనుకోవడం లేదు అన్నారు . ఇది సమయం , డబ్బు వృదా చేయడమే కాక మరొకటి కాదు అని ఆచార్యగారిని నిరుత్సాహపరిచారు . అప్పుడు ఆయన అమ్మా..! మీరు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి..! ఒక్క పాఠశాల విద్యార్థులను ఇవ్వండి.! వారిలో మార్పు వస్తే , అప్పుడు మీరు ఈ కార్యక్రమం కొనసాగించండి...! లేదా వద్దు అని చెప్పండి అన్నారు . దానికి వారు సరే అని 200 ఆడపిల్లల బృందమును శిక్షణకు పంపారు.

ఆఖరి రోజు శిక్షణా ప్రభావాన్ని పరిశీలించడానికి తానే స్వయంగా వచ్చారు.“ మొట్ట మొదట మాటలే రాని విద్యార్థులు ఈ రోజు అందరు మైకు వదలని మైకాసురులు అయ్యారు ”అని వారి జాయింట్ సెక్రటరీ రామానంద్ గారు ఆమెకు రిపోర్టు చేశారు. దానికి తోడుగా పిలలను ఉద్దేశించి మేడామ్ ముందర ఎంతమంది మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నారో అడగండి అన్నారు. అందరు చేతులు లేపడంతో ఛాయారతన్ గారికి ఆశ్చర్యం కలిగింది. ఆమె ఎవరిని అడిగినా ..! వారు చాల చక్కగా మాట్లాడారు. తర్వాత ఆమె మాట్లాడుతూ “ కేవలం 7 రోజుల శిక్షణతో పిల్లలల్లో అనూహ్యమైనటువంటి మార్పును తెచ్చిన ఈ లీడ్ ఇండియా 2020 సంస్థకు, “నేను రిటైర్ మెంట్ అయిన తర్వాత దీనికే అంకితం అవుతాను అని” అన్నారు. వెంటనే రాష్ట్రంలో ఉన్న గిరిజన గురుకుల ప్రధానాచార్యులందరిని హైద్రాబాద్ లో సమావేశ పరిచి ఆచార్యగారిని పిలిచారు. ప్రభుత్వ గిరిజనుల విద్యార్థుల అభివృద్ధి కొరకై కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తు , మిమ్మల్నందరిని అధికారులుగా నియమించిన విద్యార్థులలో మార్పును తీసుకురాలేకపోతున్నారు. ఇదిగో చూడండి, కేవలం 7 రోజులలో లీడ్ ఇండియా 2020 ట్రైనింగ్ ద్వారా మార్పుల ఎలా రాగల్గుతున్నాయి అని వారందరిని నిలదీశారు. ఇదే వేసవిలో, మీ గురుకుల విద్యార్థులందరికి ఈ శిక్షణ ను అందించండి అని ఆదేశాలు జారి చేశారు.

6000 మంది విద్యార్థులు 2005 బృందాల వారిగా వచ్చి ఈ 7 రోజుల శిక్షణ పొందారు. మళ్ళీ 2006లో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గురుకులాల నుండి 25000 మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించడం జరిగింది.

ఈ పరిణామాలను పరిశీలించడానికి ఒక బృందాన్ని రాష్ట్రపతి భవన్‌కు తాను స్వయంగా పరిశీలించుటకు తీసుకురావాలని రాష్ట్రపతి గారు ఆదేశాలు జారి చేశారు. జాయింట్ సెక్రటరీ రాళ్ళబండ కవితా ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రూపులలో నుండి ఎన్నుకుని వందమందిని రాష్ట్రపతి భవన్‌కు తీసుకువెళ్ళాము . రాష్ట్రపతిగారు మొఘల్ దర్బారులో పిల్లలలో కలిగిన మార్పులను పరిశీలించి , ఈ పరిశోధన చాలా బాగుంది. మీరు ఇప్పుడు దీనిని జిల్లాకు 1 లక్షమందికి ఈ శిక్షణను ఇవ్వగలరా ..? ప్రయత్నించండి అని ఆదేశించారు.

శ్రీ బుర్ర వెంకటేశం ఐ.ఎ.ఎస్ , మెదక్ జిల్లా కలెక్టర్ వారు ఈ కార్యక్రమమును చేయుటకు సంసిద్దులయ్యారు. దీని కొరకు శిక్షకులకు శిక్షణ ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ (టి.ఒ.టి) 7 రోజుల శిక్షణ శిభిరములను మెదక్ లో నిర్వహించారు ఆ నిర్వాహణను బుర్ర వెంకటేశం ఐ.ఎ.ఎస్ గారు స్వయంగా పర్యవేక్షణ చేశారు.

**తల్లి విలువ అన్ని విలువలను తెలియజేయును**

ఒక రోజు ఒక పెద్ద మనిషి, ఆచార్యగారిని పిలిచి మీ శిక్షణ బాగుంది. కాని తల్లిని గురించి ఒక సెషన్ చెప్పి పిల్లలను ఏడిపించి పాదాలు నమస్కరించే ప్రక్రియ నాకు నచ్చలేదు దాని వలన వ్యక్తి ఆత్మగౌరవాన్ని కోల్పోతాడు అన్నారు. అందుకు ఆచార్యగారు సార్.. మీరు ఈ మథర్ సెషన్ పూర్తిగా విని, మాతో మాట్లాడండి అన్నారు . ఆయన సరే అన్నారు . వారు సిద్దిపేటలో మథర్ సెషన్ పూర్తిగా విని తాను కూడా తన్మయత్వం చెంది, విలువలను బోధించడమే కాక , ప్రతి మనిషి తన తల్లిని ప్రేమిస్తారు కాబట్టి , తల్లి విలువ తెలుసుకుంటే అన్ని విలువలు తెలియును. అందుకొరకు తల్లి సేవలను గుర్తుచేసి తాము తల్లిని దు:ఖ పెట్టిన సంఘటనలను నెమరు వేసుకొని, పిల్లలు పశ్చాత్తాపం పొంది మాతృదేవో భవ, పితృదేవో భవ అని కళ్ళకు కనబడుతున్న దైవం తల్లియే అని గ్రహించి ఈ జీవితకాలమంతా తల్లిదండ్రులకు సేవ చేసి వారి లక్ష్యాలను నెరవేర్చి , ఆనందపరచడమే మా ధ్యేయం అని గ్రహిస్తారు అని తన మార్పుని సమాజమార్పును చెప్పారు.

## కలాం వీడ్కోల విందు

22 జూలై 2007 నాడు , రాష్ట్రపతి లాంఛనప్రాయంగా ఇచ్చిన వీడుకోలు విందుకు జి.వెంకటేశంగారిని, ఆచార్యగారిని రాష్ట్రపతి భవన్‌కి ఆహ్వానించారు. రాష్ట్రపతి భవన్ స్వర్గదామంగా అలంకరిచబడినది. అందులో సభామండలమునకు ఒక ప్రక్క మంత్రి మండలి, మరియొక ప్రక్క గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు , కార్యదర్శులు అధికారులు , పారిశ్రామిక వేత్తలు ఇంకా ప్రముఖులు మద్యలో రాష్ట్రపతి ప్రధాన మంత్రులు అందరు ఆసీనులై ఉన్నారు . ఆ సమయంలో ఆచార్యగారిని పిలిచి అందరికి పరిచయం చేశారు. తర్వాత వారు ఆచార్యగారిని స్టూడియోలోకి తీసుకువెళ్ళి రాష్ట్రపతిగా ప్రజలందరిని ఉద్దేశిస్తు లీడ్ ఇండియా గురించి ప్రస్తావించారు.

ఇంతటి అరుదైన అదృష్ట భాగ్యాన్ని ప్రసాదించిన తరుణంలో , అక్కడ కొంతమంది ప్రముఖులు ఇది కలాంగారు అందించిన పద్మశ్రీ, పద్మభూషణ్ ల కంటే ఎన్నో రెట్లు ఇది అధికం . మీరు అదృష్టవంతులు అన్న మాటలు ఆచార్యగారు ప్రతి రోజు తలుచుకుని పొంగిపోతారు. వారిని యావత్ దేశానికి పరిచయం చేయడం , లీడ్ ఇండియా 2020 ఉధ్యమానికి అందరు భాగస్వాములు కావాలని అర్ధించడం , ఈ ఉధ్యమం వారి వారసత్వం అనడానికి నిదర్శనం .

## లీడ్ ఇండియా ఉధ్యమానికి కలాంగారి పిలుపు

పదవి విరమణ చేసిన వెంటనే 15-08-2007 నాడు, 60వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో , జి.వెంకటేశం గారు సంగారెడ్డిలో , దాదాపు 60 వేల విద్యార్ధులతో అధ్భుతంగా ఏర్పాటు చేసిన చారిత్రాత్మక సభలో , కలామ్ గారు " లీడ్ ఇండియా 2020 ఇది 2వ జాతీయ ఉధ్యమం " అని ప్రకటించారు.

మొదటి జాతీయ ఉధ్యమంగా క్విట్ ఇండియా గాంధీగారి నేతృత్వంలో స్వాతంత్ర్యం కొరకు కాగా తర్వాత దేశానికి స్వాతంత్ర్యం లాంటి జాతీయ లక్ష్యం లేకుండా కాలగమనంలో కలిసిపోతు అనేక అసమానతలకు దేశ సమస్యలకు కారణమౌతున్న ఈ తరుణంలో " అభివృద్ధే 2వ జాతీయ లక్ష్యం కావాలి దానికి " లీడ్ ఇండియా 2020 ఇది 2వ జాతీయ ఉధ్యమం " అని ఉద్ఘాటించారు .

## శిక్షణనుండి  ఉద్యమానికి

“2020 నాటికి  అభివృద్ధి భారత్‌ను  సాధించుటయే  భారతీయ కర్తవ్యం . ఈ లీడ్ ఇండియా 2020“ ఆప్ బఢో దేశ్‌కో బఢావో ” అనే మిషన్  ఓరియంటేడ్ ప్రోగ్రాముతో  యువతను మారుస్తుంది. అభివృద్ధి భారత్‌ను  సాదిస్తుంది,  అని నమ్ముతున్నాను అని అన్నారు.  ఆ రోజు  నుంచి  ఆఖరి రోజు వరకు లీడ్ ఇండియా కార్యక్రమాలు ఎప్పుడు  ఎక్కడికి పిలిచినా  నేను వస్తాను అని  నా క్యాలెండర్‌లో  మీ కొరకు ఎప్పుడు సమయం  ఉంటుంది అని అన్నారు.

నా సందేశాలను , ఫోటోలను  ఇత్యాది అన్నీ  ఉద్యమానికి స్వేచ్చగా వాడుకోవచ్చు అని వారిచ్చిన  స్వాతంత్ర్యం , ఆదరణ , అభిమానం  వారి వారసత్వం కాదా..? ఈ లీడ్ ఇండియా 2020  ఉద్యమం మనందరి కర్తవ్యంకాదా  ఆలోచించండి..!  మెదక్ జిల్లా శిక్షణలో  వచ్చిన మార్పులను తదుపరి కార్యక్రమాలను చూసి ప్రక్క జిల్లా కరీంనగర్ కలెక్టర్ ,  శ్రీ ఎం.వి. సత్యనారాయణ ఐ.ఎ.ఎస్ గారు ఆహ్వానించి,  కరీంనగర్ జిల్లా మొత్తానికి  అన్నీ  ప్రభుత్వ  పాఠశాలలో  జరపాలని ఆదేశించారు.  వారికి తోడుగా లీడ్ ఇండియా 2020  సెక్రటరి జనరల్  కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సొంత డబ్బుతో  దాదాపు 50 లక్షలు ఖర్చుపెట్టి , రాత్రింబవళ్ళు జిల్లా అంతా  పర్యటిస్తూ  అధికారులను  ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను  ఒక సంఘటిత  శక్తిగా మారి దాదాపు 2.38.000 మంది విద్యార్థులకు మరియు  20 వేల మంది ఉపాధ్యాయులకు  శిక్షణ ఇచ్చి చరిత్ర  సృష్టించారు. దాని ప్రభావాన్ని  పరిశీలించడానికి కలాంగారు   స్వయంగా కరీంనగర్  అంబేత్కర్ స్టేడియంలో  విద్యార్థులను ఉధ్దేశించి శిక్షణ  ప్రభావాన్ని పరిశీలించి ఆనందించారు. దాని తర్వాత  ముద్దాడ రవిచంద్ర ఐ.ఎ.ఎస్  కలెక్టర్  చిత్తూరు జిల్లా వారు లక్షమంది విద్యార్థులకు  ఈ ట్రైనింగ్ ఇప్పించారు.   డా.కె.వి రమణాచారి ఐ.ఎ.ఎస్ గారు తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష మందితో చారిత్రాత్మక సభను ఏర్పాటు చేసి, కలాంగారి ఉపన్యాసమును అచ్చ తెలుగులో అనువాదం  చేసి కలాంగారి మన్ననలను పొందారు.  ఈ శిక్షణా ప్రభావాన్ని  చూసి ,సాంఘీక సంక్షేమ గురుకుల కార్యదర్శి  ధమయంతి ఐ.ఎ.ఎస్ గారు.  సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థులందరిని ఈ కార్యక్రమాన్ని 2 సంవత్సరాలు అందించారు.

## విద్యార్థులపై సమకాలిన ప్రభావం

ఆచార్య పాదం పాదస్వబ్రహ్మచారచ అనగా విద్యార్దులు తోటి స్నేహితుల ప్రభావం ద్వారా జీవితంలో జ్ఞానం సంపాదించడం 25% . పెద్దలు చెప్పిన దానికన్న సమకాలిన ప్రభావం మెండుగా ఉంటుంది . ఆసక్తకరంగా ఉంటుంది.

దీనిని ఆధారం చేసుకుని 2010 లో దమయంతి ఐ.ఎ.ఎస్ సెక్రటరి ఎ.పి. ఐ.ఎ.ఐ వారి ఆద్వార్యంలో 23 జిల్లాలల్లో 300 పాఠశాలల్లో ప్రతి పాఠశాల నుండి 12మందిని విద్యార్దులను లీడ్ ఇండియా మార్పు ప్రతినిదులుగా శిక్షకుల శిక్షణ టి.ఒ.టి శిక్షణ ఇచ్చి ఆ పిల్లలతో మిగతా పిల్లలకు రాష్ట్రమంతటా అన్ని పాఠశాలల్లో 3 రోజుల శిక్షణ "మీ అభివృద్ధే దేశాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ మార్పు ప్రతినిదులు ఇచ్చిన శిక్షణ మిగిలిన పిల్లల్లో ఏ రకమైన ప్రభావం కలిగినది పరిశీలించుటకు ఆచార్య విశాఖపటణం, విజయనగరం, శ్రీకాకులం పాఠశాలలకు వెళ్ళారు. ప్రతి చోట విద్యార్థులను గమనించింది.

1.పెద్దవాళ్ళు శిక్షణ ఇచ్చిన దాని కన్నా ఆసక్తి కరంగా ఉన్నది. ఏ మాత్రం కదిలికలు లేకుండా జాగ్రత్తగా విన్నారు.

2. ప్రతి విషయాన్ని తేది వారిగా, సబ్జక్టు వారిగా పాయింట్స్ నోట్ చేసుకున్నారు.

3. బృందం వారిగా జరిగిన చర్చలల్లో టీచర్లు ఎవ్వరు లేకుండా ఇచ్చిన సబ్జక్టుపై తమ వాదనలు వినిపించారు.

4. శిక్షణ శిభిరం ఆఖరులో ఫీడ్ బ్యాక్ రిపోర్ట్సు దాదాపు 90% మార్పులు సూచించినవి.

ఆచార్య ఆసక్తిగా మద్యలో కొంత మంది పిల్లలను లేపి మీరు ఏమి వ్రాసుకుంటున్నారు..? మీరు ఏమి నేర్చుకున్నారు..? అని అడిగినప్పుడు ఆ సెషన్‌లో చెప్పిన మార్పు ప్రతినిదులకు దీటుగా యదాతథంగా సబ్జక్టు గురించి చెప్పినారు. అవి వింటు ఆచార్య హృదయం కదిలిపోయి కన్నీళ్ళ పాలై ఏడుస్తు " ఓరి ..భగవంతుడా ఎంత గొప్ప మార్పు తీసుకొస్తున్నావు " అని నిస్థబ్దత లోకి వెళ్ళిపోయారు.

రాష్ట్రమంతటా ఇదే సమకాలిన ప్రభావం అంతటా ఋజువైయ్యింది. అన్ని విద్యాలయాలల్లో విద్యార్థులల్లో చదువుపై ఆసక్తి పెరిగి, వారి విజ్ఞాన స్థాయి ఎదిగింది.

10 తరగతి పరిక్షలలో అగ్ర స్థాయి విద్యాలయాలుగా నిలిచినాయి. వాటి పునాది ప్రభావం ఈ రోజుకు ఈ విద్యాలయాలను అగ్రస్థాయిలో నడుపుతున్నాయి. వీరిలో చాల మంది ఉన్నత విద్యలో అగ్రగాములుగా రాణిస్తున్నారు.

ఖమ్మం ఎ.పి. ఎస్. డబ్లూ. ఆర్.ఇ.ఐ పాల్వంచ విద్యార్ధి నవీన్ అప్పుడు 10వ తరగతిలో ఇంటర్లో , బి.టెక్‌లో , ఎం.టెక్‌లో స్టేట్ ర్యాంకర్‌గా నిలిచి ఈ రోజు జె.ఎన్. యూ నుండి పి.హెచ్.డి చేసి ప్రోఫెసర్‌గా పని చేస్తున్నాడు . అలాగే .పి.ఎస్. రాజు ఎ.పి. ఎస్. డబ్లూ. ఆర్.ఇ.ఐ మెదక్ లో ఈ శిక్షణ పొంది ఐ.ఐ.ఐ టి భాసరలో మంచి ర్యాంక్ సంపాదించి ఇప్పుడు ఐ.ఎ.ఎస్ పాస్ అయ్యేవరకు ఎవ్వరికి కనపడనని రాత్రి పగలు కష్టపడుతున్నాడు. వీళ్ళందరి సమాచారం ఈ రోజు సేకరించకపోయినా..! వీరంత గొప్పగా వృద్ధి చెందినారని అక్కడక్కనుండి వస్తున్న సమాచారం ధృవపరుస్తుంది. ఖమ్మంలో ఆచార్య సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ సత్తుపల్లి కి.... వస్తున్నారని తెలిసి .....నాయక్ 10 గం. ఎదురుచూసి , ఆ విద్యాలయంలో ఆచార్యగారి ఉపన్యాసం అయిపోగానే మధ్యలో నుండి, నాయక్ లేచి ఆచార్య " నేను 6వ తరగతిలో మీరు ఇచ్చిన శిక్షణలో జీవితానికి ఒక లక్ష్యం పెట్టుకుని అనేవ కష్టాలు పడుతు చదువు ఆపకుండా ఎక్కడ ఒక్క రూపాయి చెల్లించకుండా ఈ రోజు పవర్ ఎక్ట్రానిక్స్‌లొ ఎం.టెక్ చదివాను. త్వరలో మీలా పి.హెచ్.డి పొందుతాను. మీకు అండగా ఉండి లీడ్ ఇండియా బాధ్యతలను చేపడతాను. " అన్నాడు. తాను 6వ తరగతిలో విన్న ఆచార్య స్ఫూర్తి మాటలను యదాతధంగా అందరికి వినిపించి అందరిని ఆశ్చర్యపరిచాడు. మరుసటి రోజు ఆచార్య కాకతీయ యూనివర్‌సిటి పి.జి కళాశాల బి.పి. ఇ.డి. విద్యార్ధులతో మాట్లాడుతున్నాప్పుడు రమాదేవి లేచి " ఆచార్య మీరు నాకు 8వ తరగతిలో ఉన్నప్పు ఇచ్చిన ఈ లీడ్ ఇండియా శిక్షణ ద్వారా గొప్ప టీచర్ అవ్వాలనే లక్ష్యం పెట్టుకుని ఇప్పుడు ఇక్కడ బి.పి. ఇ.డి. చేస్తున్నాను. ఒక గొప్ప టీచర్ నై లీడ్ ఇండియా ఉద్యమానికి ఒక సైనికురాలినై పనిచేస్తాను." అని ఆశ్చర్య పరిచింది.

ఇటువంటి లీడ్ ఇండియా ఉద్యమకారులు ఎక్కడెక్కడ ఎవరెవరు ఎంతెంత అభివృద్ధి చెందుతున్నారో కాలమే తెలుపుతుంది.

## వ్యక్తిలోని అంశములు - వాటిలో విలువలు పెంపొందించడం ఎలా..?

మనం వేసుకునే ఒక మందు గుళికలో ఏమేమి పదార్థాలు ఉన్నాయి అని తెలుసుకుంటాం . వాటి ప్రభావాలెన్ని తెలుసుకుంటాం . అలాగే వ్యక్తిలోని విభిన్న అంశములు ఏమి ..? అని మనకు మనం ప్రశ్నించుకున్నప్పుడు నాలో అంశాలు .

1. నేను " నేను " గా బయటకు కనిపించే భౌతికశరీరం ఒకటి.

2. ఈ శరీరాన్ని నడిపించేది, కంటికి కనిపించనిది, చావు లేనిది అయిన సూక్ష్మ శరీరం "నేననే " మనసు రెండవది

3. కోరికల పుట్ట అయిన మనసు , ఏ కోరికలను తీర్చలేదు.కారణం ఏ కోరిక తీర్చడానికి చేయవలసిన ఏ నిర్ణయం చేయలేదు. ఎందుకనగా నిర్ణయించేది " నేననే " " బుద్ధి " మూడవది .

4.సుఖదు:ఖాలల్లో హృదయంలో కలిగే " నా అనే " భావోద్రేకాలు నాలుగవది.

5. సమాజంలో అనేక పాత్రల ద్వారా జీవితాంతం చేసిన ఆలోచనలు మాటలు చేతల కర్మ ప్రభావము చేత ఏర్పడు " నా " కారణ శరీరం. ఐదవది.

6. పై అన్ని ఆంశములకు మూలమై అన్ని తానే అయి నడిపించు పరమాత్మ స్వరూపం మనలో అసలైన "నేను " అనే ఆత్మ ఆరవ అంశము.

ఈ ఆరు ఆంశములలో మానవుల జీవిత భాగాలను పొందు పరిచి ఏ ఏ అంశములో విలువలను ఏ విధముగా అంకురింపచేసే మూలమైనది " శ్రీ సుదర్శన చక్రము " ఆచార్యగారి ఈ పి.హెచ్.డి కొరకు ఆచార్యకు భగవంతుడు ధ్యాన మార్గములో పొందిన ప్రసాదము.

# స్నేహం పవిత్రమైన హృదయ సమ్మేళనం

ఇద్దరి వ్యక్తుల కలయిక ఒక లక్ష్యం నెరవేర్చడానికి ఏకమైనప్పుడు , వారి జీవన విధానాలు, భావాలు, ఏకమైనప్పు డు ఆ ఇద్దరి వ్యక్తుల మధ్య హృదయాలు కలిసినప్పుడు అది స్నేహమనే పవిత్రభంధంగా మారుతుంది . ఇక వారి మధ్య కులం, మతం , వయసు , చదువు , అధికారం ఇత్యాది హద్దులన్ని సమసిపోతాయి.

దేశాధ్యాక్షుడై రాష్ట్రపతి భవన్‌లో ఉండి భారత రత్నగా బాసిల్లుతున్న అబ్దుల్‌కలాంగారితో ఒక చిన్న పాఠశాల ప్రధానాచార్యులైన ఆచార్యకు భగవంతుని దయవల్ల దేశం, యువత అభివృద్ది అనే లక్ష్యం వారి మధ్య ఉన్న హద్దులన్ని తొలిగించి ఒక పవిత్ర స్నేహ బంధం కుదిరింది. ఇక మళ్ళీ మళ్ళీ కలవడం, తరచుగా మాట్లాడటం, కలిసి కార్యక్రమాలు చేయడం , అనుకున్న ఫలితాలు రావడం, ఇవన్ని వారి మధ్యన ఉన్న ఆంతర్యాలను తొలిగించి , అతి సన్నిహిత స్నేహం ఏర్పరచింది.

కలాంగారు అందరికితో మాట్లాడి పంపించి, వారి సిబ్బంధిని కూడా పంపించి, ఆచార్యగారితో కొద్ది సమయం కబుర్లు చెప్తు , గార్డెన్‌లో నడిచే వారు . ఆ తరువాత ఇద్దరు ఏకాంతంగా , సమయంతో నిమిత్తం లేకుండా మనసుకు వచ్చిన విషయాలన్ని మనస్పూర్తిగా చర్చించే వాళ్ళు , ఆయన లో రాముడు అంతర్గతంగా ఉండేవాడు . ఆచార్య గారిలో బహిర్గతంగా ఉండేవాడు. అయినా ఇద్దరు " అంతా రామమయం జగమంతా రామమయం " , " ఈశ్వర్ అల్లా తేరే నాం, సబ్‌కో సమ్మతిదే భగవాన్ " అని ఇద్దరు పాడుకునే వారు. ఆధ్యాత్మిక తాదాత్మ్యం చెందేవారు . వ్యవహారంలో వచ్చే కొన్ని విషయాలు కావచ్చు, దేశంలో జరుగుతున్న ఉద్యమాలు కావచ్చు, రాజకీయ స్థితిగతులు కావచ్చు లీడ్ ఇండియా ఉద్యమ అభివృద్ది కావచ్చు ఇలాంటి ఎన్నో విషయాలు మాట్లాడుకుని భోజనాలు చేసి, భుజముపై చేయివేసి " ఆచార్య మీలాంటి వాళ్ళు చాల అరుదు , మీరంటే నాకు ఎంతో ఇష్టం" అని హృదయ పూర్వకంగా నిట్టూర్పు విడిచి సెక్యూరిటితో "సార్ ని జాగ్రత్తగా గెస్టు హౌస్‌లో దింపి రండి " అని సాగనంపే వారు. ఈ రోజు ఆ స్నేహం నేను కరువై నా స్నేహితుని కొరకు నేను ఏమి చేయగలను అని నిరంతరం తపిస్తున్నాను అంటు ఎన్నో సార్లు కన్నీళ్ళు పెట్టుకుంటారు ఆచార్యగారు.

## డా. అబ్దుల్ కలాంగారు ఎటువంటివారు ..?

దేశాధ్యక్షుడు డా. అబ్దుల్ కలాంగారు ఒక గొప్ప మహాత్ముడు, సత్యవంతుడు, ధర్మనిష్ఠాగరిష్టుడు, క్రమశిక్షణ 360 డి., మితాహారి , శాఖహారి, మిత భాషి , శాంతికాముకుడు. గాంధేయుడు, దైవభక్తుడు , దేశ భక్తుడు సనాతన భారతీయ వేధ వాఙ్మయం, వేధ శాస్త్రాలను నమ్ముతూ ,ఆచరిస్తూ ఆంగ్ల విజ్ఞాన శాస్త్రంలో ఉన్న సాటిలైట్ లాంచ్ వెయికిల్స్ పేర్లను వేధంలో ఉన్న పంధభూతముల పేర్లు పృధ్వి , అగ్ని , ఆకాశ్ , త్రిశూల్ , నాగ్ అని మిస్సైల్స్‌కి నామకరణం చేసిన ధీరుడు.

ప్రతి ఒక్కరి దగ్గరనుండి ప్రతి విషయాన్ని ఓపికతో మొత్తం వినే వారు , ఎవరు ఏది అడిగినా కాని నచ్చని పక్షంలో చాల సున్నితంగా తిరస్కరించేవారు. వారి అంతరంగ భావన ఎవ్వరు అర్ధం చేసుకోలేరు. కారణం అవి వారి ముఖచ్చాయలో బహిర్గతం కానీయని గంభీరుడు.

ప్రతి విషయాన్ని సునిషితంగా పరిశీలించే వారు వాటి భవిష్యత్ పరిణామాలను ఊహించేవారు, వాటి గురించి చర్చించేవారు విషయ సేకరణ చేసేవారు. గణాంకాలు జోడించేవారు.ఏ ఉపన్యాసానికైనా ముందుగానే హొంవర్కు చేసుకునేవారు. సంబంధించిన వారితో జరగవలసిన వాటిని నిర్ధారించుకునే దూరదృష్టగల ధీశాలి.

ఎప్పుడు ఎక్కడ ఎవరితో విభేదాలు పెంచుకోని మనస్పర్ధలు తెచ్చుకొని ప్రశాంతతను బంగం చేసుకోని సానుకూల హృదయుడు.

### ఉచిత బహుమతులు వ్యక్తికి తెచ్చే పరిణామాలు.

సామాజిక జీవితంలో అనేక సందర్భాలలో , అనేక ఉచిత బహుమతులు ఇస్తుంటాం తీసుకుంటుంటాం. అప్పటి వరకు ఆనందంగానే ఉంటుంది కాని ఉచిత బహుమతులు తీసుకున్న తరువాత దాని పరిణామాలు తప్పకుండా వ్యక్తిని తన కర్తవ్యాన్ని / బాధ్యతను నిర్వర్తించకుండా బహుమతి ఇచ్చిన వ్యక్తికి మేలు చేయుటకు ప్రభావం కలిగిస్తుంది.

అబ్దుల్‌కలాంగారి తండ్రి గ్రామ పంచాయితి సభ్యుడిగా ఎన్నికైనారు. మరుసటి రోజు తాను ఇంట్లో లేని సమయంలో , బాలుడైనా కలాంగారికి , ఒక తెలియని వ్యక్తి ఒక బహుమానాన్ని అందించి, అది మీ నాన్న గారికి ఇవ్వమన్నారు. కలాంగారు తండ్రి వచ్చిన తరువాత ఆ బహుమతిని అందించారు.

తండ్రి వెంటనే లాగాయించి కలాంగార్ని ఒక చెంప దెబ్బ కొట్టారు. " ఎప్పుడు ఎవ్వరి దగ్గర ఏది ఉచితంగా తీసుకోకూడదు, అది లంఛం అవుతుంది, అదే అవినీతికి మూలం, నీ బాధ్యత నీవు సరిగా చేయలేవు "అని హెచ్చరించారు . ఆనాటి నుండి అబ్దుల్‌కలాంగారి జీవితంలో ఆ నీతి అలాగే నిలిచిపోయింది. ఎన్ని పదవుల బాధ్యతలు తీసుకున్నా ..! రాష్ట్రపతి అయినా ..! ఎప్పుడు ఏవ్వరి దగ్గర నుండి ఏ ఉచిత బహుమతి అంగీకరించని నీతివంతుడు. ఆచార్యగారు ఆంగ్లంలో రాసిన "కలామ్స్ కాల్ టు ది నేషన్ " పుస్తకాన్ని ముదునూరు వెంకటేశ్వర్ రావు తెలుగులో "జాతికి కలాం పిలుపు" గా అనువదించారు. ఒక రోజు వారి మిత్రుడు 95 సం.రాల వృద్ధులు స్వాతంత్ర్య యోధులు వై. సన్యాసిరావుగారిని పరిచయం చేశారు. వారు " ఆచార్య నా చిన్ననాడు స్వాతంత్ర్య ం గురించి చక్కగా ఉపన్యాసం ఇచ్చినందుకు, గాంధీగారు ఈ జేబు గడియారాన్ని బహుకరించారు. ఈ నాటి స్వాతంత్ర్య భారతంలో గాంధీలాంటి గొప్ప వ్యక్తి అబ్దుల్‌కలాంగారు . వారంటే నాకు చాల అభిమానం, వారికి నేను ఈ గడియారంను బహూకరించాలని చాల మంది నాయకుల ద్వారా ప్రయత్నించారు . కాని ఏమి ఫలించలేదు . మిత్రుడు వెంకటేశ్వర్‌రావు గారి ద్వారా మీకు కలాంగారికి కలిగిన సాన్నిహిత్యాన్ని చెప్పారు. ఎలాగైనా నాకు ఈ జన్మలో నా కోరిక తీర్చండి సార్ అని ఆచార్యగారినని బ్రతిమిలాడారు. హైద్రాబాద్ నోవాటెల్ హోటల్లో కలాంగారితో సమావేశం అయినప్పుడు ఆచార్యగారు ఈ విషయాన్ని కలాం గారికి వివరించి సన్యాసిరావుని పరిచయం చేశారు. సన్యాసిరావు కలాంగారికి అన్ని విషయాలు చెప్పి గడియారం ఇచ్చి ఒప్పించే ప్రయత్నం చాలా చేశారు , కాని కలాంగారు దాన్ని తాకి తిరిగి ఇచ్చి " ఇది మీ దగ్గరే ఉండాలి, మీ మనుమలు, మీ బంధువులు , మీ ప్రాంతం వారు అందరు మీ గురించి, గాంధీగారి గురించి చెప్పుకుని స్ఫూర్తి పొందుతారు" అని సున్నితంగా తిరస్కరించారు.

14 జులై 2004 లో లీడ్ ఇండియా ఫౌండేషన్ ట్రస్టీలను, హైద్రాబాద్ రాజ్ భవన్‌లో ఆచార్య గారు కలాంగారికి పరిచయం చేస్తున్నప్పుడు జి.పుల్లారెడ్డిగారు కలాంగారికి శాలువ కప్పి , మిఠాయి పెట్టే ఇవ్వబోయారు. కలాం గారు వాటిని తాకి , తిరిగి ఇచ్చి నమస్కరించారు. పుల్లారెడ్డిగారు ఇది తినే మిఠాయి, చాల ఫేమస్ మిఠాయి, మీరు తప్పకుండా తినాలి అని బ్రతిమిలాడారు. కలాం గారు చిరునవ్వుతో, "ఎక్సిలెంట్ కీ పిటప్ ,కీ పిటప్ " అని ముందుకు నడిచారు.

## అవినీతిపై కలాంగారి పోరు

" నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు " అనే ఆర్యోక్తి ఆనాటికైనా , ఈనాటికైనా , ఏనాటికైనా సత్యమే..! కాని ఈనాటి సమాజం సత్యానికి దూరమై , అసత్యం ప్రభలి అవినీతి ఆనవాయితిగా మారింది.

దేశంలో ఈ అవినీతి పై పోరుకు దిగారు . దేశంలోని గొప్ప వ్యక్తులు అన్నాహజారే, రామ్‌దేవ్ బాబా, శ్రీశ్రీశ్రీ రవిశంకర్ గురుజీ ఇత్యాది పెద్దలందరు ఒక కూటమిగా మారి కలాంగారి అధ్యక్షతన దేశంలో పోరు ఆరంభించాలనుకున్నారు . కాని ఆ కూటమిలో కలాంగారు చేరలేదు. ఆచార్య గారు వారితో అవినీతి అంతం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశం కదా..! వాళ్ళంత రాజకీయాలకు అతీతమైన గొప్ప నాయకులు కదా..! చేస్తే బాగుంటుంది కదా అని సూచించారు. దానికి వారు స్పందిస్తు " అవినీతి ఒక బురద లా టింది. అందులో ఎటువంటి వారైనా అడుగు పెట్టినచో బురద అంటుకుంటుంది . అవినీతిని తొలిగించాలంటే ..! అవినీతికి మూలం మనిషి మనసులోని లోభం, దురాశ . దీన్ని తొలిగించడానికి మీరు చేస్తున్న కార్యక్రమమే మంచి మార్గం " అన్నారు.

ఆచార్య కలాంగారు విద్యార్థులకు ఇచ్చిన ప్రతిజ్ఞను " నేను లంఛం తీసుకోను, లంఛం ఇవ్వను , అవినీతితో పోరాడతాను అవినీతి లేని దేశ నిర్మాణం చేస్తాను. " అన్న దానిని 2009 సాదారణ ఎన్నికల సమయంలో డా. కె.వి. రమణాచారి ఐ.ఎ.ఎస్ . అప్పటి టి.టి.డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆద్వర్యంలో అప్పటి చిత్తురు కలెక్టర్ ముద్దాడ రవిచంద్ర గారి నేతృత్వంలో ఒక లక్ష మంది విద్యార్థులకు లీడ్ ఇండియా శిక్షణ ఇచ్చి ,విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు వారి చుట్టున్న ఓటర్లకు ప్రేరణ కలిగించి " ఏ ప్రలోభాలకు లొంగక నోటుకు ఓటు అమ్మను " అని పోస్టుకార్డులపై వారి సంతకాలు తీసుకుని లక్ష పోస్టుకార్డులను ఒక పూలదండగా మార్చి విద్యార్థులు కలాంగారికి సన్మానం చేశారు. అవినీతిని ప్రక్షాళన చేయుటకు ఈ విద్యార్థుల మార్గమే ఏకైక మార్గము. అని ప్రశంసించారు. ఆనాటి వారి ప్రసంగం విద్యార్థులకు ఒక గొప్ప మార్పును తెచ్చింది. డా. రమణాచారి గారు వాటిని తెలుగులో అద్భుతంగా అనువదించారు.

మొదటి నుండి ఈ లీడ్ ఇండియా ఉద్యమం ప్రగతి ప్రయాణంలో డా. రమణాచారి గారు ఉద్యమానికి అధ్యక్షునిగా పనిచేస్తు ఎనలేని సేవ చేశారు . తరువాత రాజీవ్ విద్యా మిషన్ ద్వారా శిక్షణలు ఇప్పించారు. 13-02- 2013 న కలాంగారితో కలిసి ఎల్.బి స్టేడియంలో గొప్ప సభను ఏర్పాటు చేసి , వారు ఏ పదవిలో ఎక్కడ ఉన్నా , లీడ్ ఇండియలో వారిదైన ముద్ర వేసి, ఉధ్యమ చరిత్రకు ప్రభుత్వంలో ఒక గొప్ప మలుపు నిచ్చారు. ఇంకా వారి నాయకత్వంలో ఈ ఉధ్యమం నిరంతరంగా ముందుకు సాగుతుంది.

## కలాంగారి దృక్పదం లీడ్ ఇండియా జాతీయ ఉద్యమం

" స్వాతంత్ర్యం " దేశానికి మొదటి దృక్పదం( విజన్ ). అలాంటి దృక్పదం ( విజన్ ) నేడు లేకపోవడం వల్ల , దేశానికి అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి, అభివృద్ధి కుంటుబడుతుంది. అందు వల్ల దేశానికి రెండవ దృక్పదం ( విజన్ ) అవసరం ఉన్నది" అని " ఇండియా 2020" లో అనేక చోట్ల కలాంగారు ప్రస్తావించారు.

ఆచార్యగారు కలాం గారితో మీరు ప్రస్తావిస్తున్న ఈ రెండవ దృక్పదం ( విజన్ ) ప్రజలకు అర్ధంకాదు , ప్రజలకు అర్ధమై ప్రజలు ఈ రెండవ దృక్పదం ( విజన్ ) పెట్టుకోవాలంటే దానిని మనం" రెండవ జాతీయ ఉద్యమం" అని పిలవాల్సి ఉంటుంది . దీనిపై అనేక సార్లు ఆచార్య గారు, కలాంగారు చర్చించుకున్నారు.ఆఖరకు కలాంగారు " ఆచార్య గారు మీరు ప్రతిపాదించినట్లే నా ఈ రెండవ దృక్పదం ( విజన్ ) ను మీరు 2వ జాతీయ ఉధ్యమంగా పిలవండి..! ఈ ఉధ్యమాన్ని నడిపించండి అన్నారు. లీడ్ ఇండియా ట్రస్టీలలో ఒక ప్రముఖుడు " మీ అభివృద్ధే దేశాభివృద్ధి " శిక్షణ జాతీయ ఉద్యమంగా ఎలా కాగలుగుతుంది అని దీర్ఘంగా విమర్శించారు .ఆచార్య గారు దృక్పదంతో , ఒక దూరదృష్టితో , శిక్షణపై నమ్మకంతో , కలాంగారు ఇచ్చిన స్వాతంత్ర్యంతో " లీడ్ ఇండియా 2020" 2వ జాతీయ ఉధ్యమంగా ఉపయోగిస్తు వచ్చారు. ఈ శిక్షణల ప్రభావములను 2005 నుండి 2007 వరకు వేలకోలది మంది విద్యార్ధులను ఒకే స్థాయిలో మార్పు చేస్తున్న ఈ శిక్షణ దేశ యువతను మారుస్తుంది అని ఆచార్యగారికి నమ్మకం కలిగింది. ఇది 2020 నాటికి అభివృద్ధి భారత్‌ను సాధిస్తుంది అని తన ఆఖరి అధ్యక్ష ఉపన్యాసంలో ఆచార్య గారిని , లీడ్ ఇండియా 2020ని , దేశ ప్రజలందరికి పరిచయం చేశారు.

60వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు, కలాం గారు 50వేల మంది విద్యార్థుల సమక్షంలో "లీడ్ ఇండియా 2020 " 2వ జాతీయ ఉద్యమం అని ప్రకటించారు. వారు నిరంతరంగా ఈ శిక్షణ ప్రభావాన్ని పరిశీలిస్తునే వచ్చారు. వాటి ఫలితాలను చూసి 13/02/2013 నాడు డా. రమణాచారిగారు ఎల్.బి. స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒక చిన్న చీటి ఆచార్యకు ఇచ్చి ఈ విదంగా ప్రకటించాలను కుంటున్నాను మీరు ఏమంటారు అన్నారు. " లీడ్ ఇండియ 2020 - ఆఫ్ బఢో దేశ్ కో బఢావో శిక్షణ ఇది లోతుగా పరిశీలిచారు . ఇది అన్ని విదాల పరీక్షించి, నిరూపించబడిన జాతీయ యువజన ఉద్యమం గా ప్రకటిస్తున్నాను " అని చీటిపై రాసి ఉంది. దాన్ని ఆచార్య గారు అధ్యక్షులైన డా. రమణాచారి గారికి ఇచ్చారు. వారు చదివి నమస్కారం చేసి కలాంగారికి ఇచ్చి , తప్పకుండా ప్రకటించండి సార్ అన్నారు. కలాంగారు తన ఉపన్యాసంలో అదే విధంగా ప్రకటించారు.

అప్పటి విద్యాశాఖ మంత్రి పార్ధసారధిరెడ్డిగారితో పాటు అందరు ఈ రోజుకు ఒక జాతీయ యువజన ఉద్యమంగా కూడా ఒక గొప్ప గుర్తింపు వచ్చింది.

## సన్నిహితం ఎలా ఏర్పడుతుంది .

నిరంతర సమావేశాలు ,సమాలోచనలు తదనుగుణంగా నిరంతర కార్యక్రమాలు, వాటి ప్రభావాలు, విజయాలు, తృప్తి ఆనందం ఇవన్ని వ్యక్తులలో సన్నిహిత పరుస్తాయి. అలాగే అబ్దుల్ కలాంగారిని ఆచార్యగారిని లీడ్ ఇండియ 2020 - ఆఫ్ బఢో దేశ్ కో బఢావో శిక్షణ ప్రభావాలు వారిని అతి సన్నిహితులుగా మార్చాయి. వారి సెక్రటీస్ ఆర్.కె ప్రసాద్ , శరిడన్, శర్మ , ఫోన్ రాజ్ గార్లు అందరు ఈ ఉధ్యమానికి చాల గొప్ప ఊపునిచ్చారు.

కలాంగారు సహజంగా ఎవరినైనా ఆమడ దూరంలో ఉంచి , ఎవరు ఎంత వరకో అంత వరకే మాట్లాడేవారు, ఆ విషయం వరకే ఉంచేవారు కాని ఆచార్యగారు వారి సన్నిహితంతో ఒక వ్యక్తిగత అధికారం సంపాదించుకున్నట్లు వారిని అనేక ప్రశ్నలు వేసేవారు, కొన్ని సార్లు మీరు తప్పని సరిగా రావలసిందే అని డిమాండ్ చేసేవారు. వీళ్ళతో కలవలసిందే అని మీటింగ్స్ పెట్టించేవారు. ఆ విధంగా లీడ్ ఇండియాకు సంబందించిన హరికిషన్ ఇప్పనపల్లి , జస్టిస్ చంద్రకుమార్ , జగన్ మోహన్ రెడ్డి , లయన్స్ క్లబ్ నాయకులు సి.బి.ఐ .జె.డి లక్ష్మినారాయణ ఇలా ఎందరినో కలిపించారు.

కాని ఎన్నడు వారి పిల్లలనుకాని , బంధువులనుకాని , మిత్రులనుకాని ఏ రోజు కలపలేదు.కలాంగారే ఒక రోజు కలగచేసుకుని ఇంటిపై కూడా శ్రద్ధ వహించాలని ఆచార్యగారి సతీమణిని పిలిచి , కుటుంబ విషయాలు స్థితిగతులు ఏమిటని అడిగారు. ఆమె అన్ని విషయాలు బాగానే ఉన్నాయి. " పిల్లలందరు చదువుకుని, పెళ్ళిళ్ళు చేసుకుని , అమెరికాలో ఎవరంతంట వారు స్థిరపడ్డారు. వాళ్ళెంత అమెరికాకు రమ్మన్నా ..! ఈయన వెళ్ళరు. దాని గురించి పిల్లలకుమాకు 15 సం. నుండి తగాదాలు మీరైనా చెప్పండి! , అది తప్ప మాకు ఏ సమస్యలేదు " అన్నారు , అప్పుడు కలాంగారు ఆచార్యగారితో నేను మాట్లాడతాను అని సర్ధిచెప్పారు.

ఆచార్య గారితో సెక్రట్రీస్ , కలాం గారు మీకు ఇంత సన్నిహితులు, ఎప్పుడు మీరు లీడ్ ఇండియా గురించే అడుగు తారు గాని మీ గురించి ఏమి అడగరా..? మీకు తెలుసా.. కలాంగారు ప్రతి సంవత్సరం ఒకరికి పద్మశ్రీ , పద్మభూషణ్ అవార్డుల కొరకు సిఫారస్ (రికమెండ్) చేయవచ్చు , అడగండి అనే వారు. ఆఖరకు వారి కలాం గారితో కలసి వారి పుస్తకాలు రాసిన అరుణ్ తివారి కూడా రెండుసార్లు ఆచార్య గారిని మందలించారు. కాని ఏ రోజు ఆచార్య " నేను ఎప్పుడు ఏ అవార్డు ఆశించి పని చేయడం లేదు. నేను ఎప్పుడు ఎవ్వరిని ఏది అడగలేదు. ఈ ఉద్యమంలో ఎంతో మంది ఐ.ఎ.ఎస్ , ఐ.పి.ఎస్ లు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు సన్నిహితులైనా ఎప్పుడు ఎవ్వరిని ఏది అడగలేదు కలాంగారిని అసలే అడగను అని అన్నారు."

## వివేవనందుని వారసత్వం ఎవరం ఎలా తీసుకో వచ్చు ..?

కన్యా కుమారిలో ధ్యానం చేస్తు , గురువు ఆజ్ఞను అందుకుని 4సం. లు వివేకానంద స్వామి అమెరికా, ఐరోప్ పాశ్చాత్య దేశాలన్ని తన వేధవిజ్ఞానంతో సనాతన భారతీయ విలువలను చాటి , భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపాడు.

ఆచార్యగారు " విద్యార్ధి దశలో వివేకనందుని జీవిత సిద్ధాంతాలకు ఆకర్షితులై తాను కూడా విదేశాలకు వెళ్ళ వలసి వస్తే , వివేకనందునిలాగ దేశం కొరకు వెళ్ళాలికాని వ్యక్తిగత బోగభాగ్యాలకు వెళ్ళ కూడదని సంకల్పం తీసుకున్నారు. అందు వలన పిల్లలు వెళ్ళినా..! " నేను వెళ్ళడం లేదు " అని కలాంతో చెప్పారు.

కొంతకాలం తరువాత ఆచార్య గారికి కలాంగారు ఫోన్ చేసి " అమెరికాలో 100 భారతీయ సంఘాలు నన్ను ఆహ్వానించినవి, మీరు కూడా వస్తే లీడ్ ఇండియా ఉధ్యమంలో వారందరిని చేర్చి , వారిని భారత దేశంలో ఉన్న వారి పల్లెలలోని పాఠశాల విద్యార్ధులకు లీడ్ ఇండియా శిక్షణ ఇవ్వమని అడుగుదాం "అన్నారు. అప్పుడు ఆచార్య తప్పకుండా వస్తాను సార్ అన్నారు. దేశం కోసం వివేకనందునిలా వెళ్ళే తన కల ఈ విధంగా భగవంతుడు నిరవేరుస్తున్నందకు ఆచార్య తన్మయం చెందారు.

## ఒకసారి నచ్చితే ఎప్పటికి నచ్చుతుంది

మనిషి మనసు ఒకటి చూసి , ఒకటి విని నచ్చిన విషయం ఆనందం కలిగిస్తుంది . ఆ ఆనందం కొరకు జీవితాంతం పరితపిస్తుంది.

హరికిషన్ ఇప్పనపల్లి , కరీంనగర్ ఒక పేద కుటుంబంలో పుట్టి , ఎన్ని కష్టాలు వచ్చినా ఓర్చి , ఉన్నత విద్యనే అభివృద్ధికి ఏకైక మార్గం అనే పట్టుదలతో చొప్పదండి. ప్రభుత్వ పాఠశాల నుండి జె.ఎన్.టి.యు మెట్లు ఎక్కి , అమెరికా చేరి , అందరిలా ఉద్యోగిగా వెళ్ళినా..! ఉద్యోగాలు ఇచ్చే అధినేతగా ఎదిగారు. తనతో పాటు వేల మందిని అమెరికా చేర్చాడు. అమెరికాలోనే అగ్రగామి అయి, తిరిగి భారత్‌కు నేను ఏమి ఇవ్వగలనా అని ఇప్పనపల్లి చారిటెబుల్ ట్రస్ట్ స్థాపించి నొబుల్ బహుమతిలాగ "శాంతి ' అవార్డు " ను అబ్దుల్ కలాంగారి చేతుల మీదుగా సంకల్పించారు. దీని కొరకు వారు ఆచార్య గారిని కలిసిన వెంటనే 08 మార్చి 2008 నాడు కలాంగారితో డిల్లిలో కలిపారు.

కలాంగారికి " శాంతి అవార్డు " ఇవ్వాలని తన ఆలోచనను తెలిపారు. కలాంగారు సంతోషం వ్యక్తం చేసి, " మీ ఆలోచన గొప్పది , మీరు లీడ్ ఇండియా కార్యక్రమాలు చూసి , ఆ ఉధ్యమాన్ని ముందుకు నడపగలరా చూడండి " అన్నారు. మరుసటి రోజే ఆచార్య హరికిషన్ గారిని కరీంనగర్ ఒక లీడ్ ఇండియా 2020 శిక్షణ పొందిన ఎస్.టి. గర్ల్స్ హాస్టల్‌కు రాత్రి 11:30 గం .లకు తీసుకు వెళ్ళారు. ఒక గంట సేపు పిల్లలను ప్రశ్నించి , వారి మాటలను విని , వారిని ఆరోజు చూసిన తరువాత నచ్చిన హరికిషన్ ఈ రోజుకు ఏ రోజుకైనా ఈ లీడ్ ఇండియా " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " శిక్షణయే దేశం మార్పుకు మూలం అని నమ్ముతున్నారు నాయకత్వం వహిస్తున్నారు. " లీడ్ ఇండియా 2020 యూ.ఎస్ .ఎ చాప్టర్ " చైర్మన్‌గా ఎంతో మంది ఎన్.ఆర్.ఐ లను ఉధ్యమంలోకి తెస్తున్నారు. అమరికా ప్రభుత్వం టాక్స్ మినహాయింపు 501 కూడా తెచ్చారు. ఆచార్యగారు చేసే సామాజిక మార్పునకు "శాంతి అవార్డు" ను బహుకరించారు.ఆచార్య సహకారంతో ఎన్నో పర్యాయంలు అమెరికాలో కలాంగారి సమావేశాలు ఏర్పాటు చేశారు. కలాంగారి తధనంతరం కూడా న్యూయార్క్‌లో 27 జూలై 2016 నాడు ఆచార్యగారి ద్వారా కలాంగారి రెండ వర్ధంతి దిగ్విజయంగా చేశారు. తాను చేయగలిగినంత చేస్తు , శ్రీనివాస్ ఘనగొని , చాయా పాముల , ప్రో. రాజారావు , తెంజర్ల ప్రసాద్ లాంటి ఎంతో మంది దేశ భక్తులైన వారికి లీడ్ ఇండియా ఉద్యమ నాయకత్వం అందిస్తున్నారు.

## ఏ దేశమేగినా తల్లిభారతి తనయులకు సరిలేరు ఎవ్వరు

28 మార్చి 2008 నాడు న్యూయార్క్ నగరంలో భారతీయ సంతతి సంఘాల సామూహిక సమావేశంలో అబ్దుల్‌కలాంగారు " లీడ్ ఇండియా 2020 యూ.ఎస్ .ఎ చాప్టర్ " ప్రారంభించారు. ఆచార్య గారిని పరిచయం చేశారు, " వీరిని మీకు అప్పగిస్తున్నాను . వీరు ఇండియాలో లీడ్ ఇండియా 2020 2వ జాతీయ ఉధ్యమాన్ని నడిపిస్తున్నారు. " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " శిక్షణ లక్షల మంది పిల్లలను మారుస్తుంది.

మీరందరు అమెరికాలో ఉన్న భారతీయ ఎన్.ఆర్.ఐ లందరిని సంఘటిత పరిచి వారి జన్మభూమి ఋణం తీర్చుకొనుటకోరకు పల్లెల్లో పేదపిల్లలు ఈ శిక్షణ ఇప్పించమని చెప్పండి. ఆచార్యగారు దీని గురించి వివరణలు ఇస్తారు. గొప్ప బలమును చేకూర్చగలరు "అని అందరికి ఉధ్యమానికి గొప్ప మలుపునిచ్చారు.

తరువాత రవి కోనేరు వ్యాపార వేత్త " లీడ్ ఇండియా 2020 యూ.ఎస్ .ఎ చాప్టర్ " క్రో ఆర్డ్నేటర్గా బాధ్యతలను చేపట్టారు. ఆచార్య గారి సమావేశాలను ఏర్పాటు చేశారు . వారికి తోడుగా హరికిషన్ ఇప్పన పల్లి న్యూయార్క్, న్యూజెర్సి , వాషింగ్టన్ డి.సి, మెసెసూషెట్స్, కాలీఫోర్నియా , లాస్ ఎంజిల్స్, డల్లాస్ అనేక పటణాలల్లో ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు . తానా , ఆట , గుజరాత్ , తమిళనాడు , రాజస్థాన్ ఎన్.ఆర్.ఐ సంఘాలతో లీడ్ ఇండియను పొందుపరిచారు.

దాదాపు 75 రోజులలో 26రాష్ట్రాలలో గొప్ప సభను నిర్వహించి, తల్లి భారతి సేవలను అందించుటకు పులకరించి, ఎన్.ఆర్ .ఐ లందరు ముక్త కంఠంతో ఉ ధ్యమాన్ని నడుపుట కొరకు సంసిద్ధులైనారు. ఆచార్య ఎటు వెళ్తున్నారు..? ఎక్కడికి వెలు ్నారు..? ఎక్కడ ఉంటారు..? అంతా వారికి సస్పెన్సే , కాని నిర్వహించే ఎన్.ఆర్ .ఐ నాయకులు అది దేశానికి ఒక గొప్ప సేవగా భావించి, అందరిని పెద్ద సంఖ్యలో పెద్ద పెద్ద హొటలల్లో , దేవాలయాలల్లో , చరిత్రాత్మకమైన భవనాలల్లో సమావేశాలు ఏర్పరిచి సన్మానాలు చేసి , లీడ్ ఇండియా లీడ్ ఇండియా లీడ్ ఇండియా అంటు నినాదాలు చేస్తు దేశభక్తిని చాటారు. ఆనాడు వివేవనందునికి ఏ విధంగా సన్మానం జరిగినాయొ ..! ఊహించుకున్నారు ఆచార్యగారు. వారి లాంటి వేల మంది ఆచార్యులను తయారు చేసి ప్రపంచంలో ఉన్న ఎన్.ఆర్ .ఐ లందరిని లీడ్ ఇండియా ఉధ్యమంలోకి చేర్చి , కోట్ల కొలది విద్యార్థులకు శిక్షణలు ఇచ్చి , భారత్ను తిరిగి విశ్వ గురువుగా చేయగలమనే నూతన అవకాశాన్ని తీసుకువచ్చారు.

## బాలలందరు భారతరత్నాలే

బాలలు భగవత్ స్వరూపులు . బాలల జీవిత దశలో విలువలు నాటి వారి ద్వారా దేశానికే విలువల పునాధి వేయవచ్చు .వారిని విశ్వనేతలుగా చేయవచ్చు , భారత్ను విశ్వ గురువుగా మార్చవచ్చు.

ఈనాటి దేశ జనాభాలో బాలలు అత్యధికంగా ఉన్నారు. వారి తెలివి తేటలు వారి తల్లిదండ్రులను మించినవి. వారి సాంకేతిక నైపుణ్యాలు వారికి వరాలు .

వారిలో దాగిన సృజనాత్మకతను మేల్కొలిపిన ప్రతి బాలలు భారత రత్నాలు కాగలరు. లీడ్ ఇండియా 2020 " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " శిక్షణ గొప్ప మార్పు తెస్తున్నప్పటికి ఆ మార్పులను జీవితాంతం నిలవడం వారి తల్లిదండ్రులపై , ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంది. ఏ విద్యార్ధి మనసులో మార్పు గట్టిగ నిలుస్తుందో ఆ విద్యార్ధే గొప్పగా అభివృద్ధి చెందుతున్నారు . చాల మంది లక్ష్యాలు పెట్టుకుంటున్నారు ఎంతో కొంత ఎదుగుతున్నారు.కొంతమంది స్థబ్దతతో అలాగే ఉండిపోతున్నారు.

రైతు విత్తనాలు చల్లుతు వెళ్ళిపోతున్నాడు. ఏ విత్తనానికి వనరులు లభిస్తున్నాయో..! ఆ విత్తనం బాగా ఎదుగుతుంది. మిగతావి భూమిలో ఉండిపోతున్నాయి. వీటికి తోడుగా రైతు ఒక నర్సరీని పెట్టి , కావలసిన మొక్కలకు వనరులు అందించి కావలసిన పంట పండిస్తున్నారు. .

అలాగే గమనించిన ఆచార్య లీడ్ ఇండియా 2020 " ఉద్యమానికి తోడుగా లీడ్ ఇండియా భారత రత్నాస్, ఒక నర్సరి ,ఒక పరిశోధనా శాల ఆరంభించారు. ఏ విధంగా ప్రతి పిల్లవాడ్ని రత్నంగా మార్చవచ్చును , ఏ విధంగా " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " అంశములను పాఠశాల అంశంములతో జత చేసి, విద్యార్థులను శారీరకంగా , మానసికంగా , సామాజకంగా ,ఆద్యాత్మికంగా , అభివృద్ధి చేసి, దేశ భక్తి , దైవ భక్తితో దేశాభివృద్ధికి తోడ్పడే లీడ్ ఇండియన్స్ సైనికులుగా తీర్చ వచ్చును. అనే సిద్ధాంతంతో కలాంగారి మార్గదర్శనంలో వారి చేతుల మీదుగా 20/06/2013 నాడు లీడ్ ఇండియా భారత్‌రత్నాస్ స్కూల్ స్థాపించినారు. దేశం మొత్తం సి.బి.ఎస్.సి, స్కూల్స్‌లో అనుకరిస్తున్నారు. కాని భారత్‌రత్నాస్ స్కూల్ లో పరిశోధిస్తున్నారు. వీటి ద్వారా వ్యక్తి శక్తిగా విలువలతో నిర్ధిష్టమైన విశ్వనాయకత్వపు నైపుణ్యములతో లీడ్ ఇండియన్స్ గా ఎదుగుతారు. ఇది ఒక విద్యా ఉధ్యమం . లీడ్ ఇండియా ఉధ్యమం ద్వారా ఏర్పడు లీడ్ ఇండియన్లుకు లీడ్ ఇండియ భారత్‌రత్నాస్ విద్యా ఉధ్యమం ద్వారా ఏర్పడు లీడ్ ఇండియన్లు ఒకటై లీడ్ ఇండియన్ ఒక శక్తిగా 2020 నాటికి రూపొందించి , అభివృద్ధి భారత్ సాధించడం ఆచార్య గారి సంకల్పం.

## ఉన్ననాడు ఒక తీరు లేనినాడు ఒక తీరు

మనిషి ఉన్నప్పుడు మాములు మనిషిలానే అనుకుంటాం . మాములు విలువనే ఇస్తాం కాని మనిషి పోయిన తరువాత మహామనిషిగా విలువను గ్రహిస్తాము. మరో ప్రక్క కాలం గడిచినా కొద్ది మనిషి చేసిన గొప్ప విషయాలు అన్ని మరిచిపోతుంటాం . అబ్దుల్‌కలాంగారు బ్రతికి ఉన్నప్పుడు కంటే మరణించిన తరువాత ప్రజలందరు వారి విలువను ఎక్కువ కొనియాడుతున్నారు.

అబ్దుల్ కలాంగారు మీరు ఎందుకు పెండ్లి చేసుకోలేదు...? ఎందుకు చిన్న ఇల్లైనా కట్టుకోలేదు. ఎందుకు అందరిలాగ ఒక మొబైల్ ఫోన్ కూడా లేకుండా ఉన్నారు. అని అడిగినప్పుడు, అసలు వాటి గురించిన ఆలోచన చేయడానికి కూడా నాకు సమయం లేదు అన్నారు. రాష్ట్రపతిగా పదవి విరమణ చేసి, కేవలం రెండు బ్యాగులతో బయిటకు వచ్చారు. అదే రాష్ట్రపతి భవన్ నుండి మరో రాష్ట్రపతి తీసుకువెళ్ళిన సామాన్లు వాపసు ఇవ్వమని సమన్లు జారి చేసిన విషయం పాఠకులకు విదితమే

కలాంగారు చనిపోయిన వెంటనే వివిధ ప్రభుత్వాలు వివిదమైన అంశాలను ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులు అబ్దుల్ కలాం ఫౌండేషన్‌ను స్థాపించారు. వారి సెక్రట్రరీ ఫోన్ రాజ్ కాలం ప్రాజెక్టుకి ప్రాణం పోయడానికి ఇంటర్‌నెట్ పై ఒక సంచలనం సృష్టించి , ఎన్నికలలో పోటి చేశాడు . ఇక కలాం కాల గమనంలో కలిసిపోతున్నారు. ఆయన్ని అందరు మరిచిపోతున్నారు.

కలాంగారు ఉన్నంత వరకు ఉద్యమం నడిపించి 10 లక్షల మందికి సవ్యంగా శిక్షణ జరిగింది. అప్పటి వరకు ఆచార్యగారు ఆరాధ్య మూర్తియే..! కాని కలాం వెళ్ళగానే ఆచార్యపై ఆర్ధిక అభియోగాలు , వ్యక్తిగత అభియోగాలతో నిందలుమోపి, పరువు తీసి, కోర్టుకు ఈడ్చి, రాజకీయాలు చేసి ఆచార్య గారి మనసు కష్ట పెట్టారు, లీడ్ ఇండియాను చీల్చివేశారు . అయినా " సత్యమేవ జయతే " అని ఆచార్య గారు ఇవన్ని ప్రక్కన పెట్టి , అన్ని ప్రక్షాలన చేసి, కలాం కలలు నెరవేర్చడమే తన కర్తవ్యంగా బావించి నడుం బిగించారు.నాయకత్వం కొనసాగిస్తునే ఉన్నారు.

2020 నాటికి అభివృద్ధి భారత్ సాధించి , కలాం కలలను నిజం చేయుటకు , కలాం విలువలను నిలుపుటకు , కలాం అనుయాయులందరిని కలుపుకుని అందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి, యువ శక్తిని దేశ శక్తిగా చేయు చున్న ఏకైక ఉద్యమం లీడ్ ఇండియా 2020" ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో "

## కలాం హనుమంతుని అంశ

అందరం ఒక కార్య నిమిత్తం ఒక కారణంతో ఒక అంశగా జన్మించిన వారమే..! ప్రతి ఒక్కరం మనతాత ముత్తాత ఏవరో ఒకరి అంశలే, ఇవి మనం కొంత గమనించినచో తెలిసిపోవును .

ఆచార్య 11 సం. అబ్దుల్ కలాం గారితో కలిసి, బుజం బుజం కలిపి , మాట మాట కలిపి, చేతకు చేదోడై కలాంగారి హావభావాలను అర్థం చేసుకున్నారు. వారి అంశ హనుమంతుని అంశగా గుర్తించారు.

హనుమంతున్ని – కలాంగారిని ప్రక్కప్రక్కన పెట్టి గమనించండి..! ఇద్దరి స్వరూపాలు దాదాపు దగ్గరగా ఉంటాయి.

### శారీరకముగా

భౌతికంగా చేతులను, చేతి వేళ్ళను గమనించండి ఇద్దరి చేతులు చేతి వేళ్ళు మీరే గుర్తిస్తారు. ప్రతి విషయాన్ని పరిశీలించి గమనించే చూపులు ,ఉంగరాల జుట్టు , వారి నడక చిన్న చిన్న అడుగులు తో తాపిగా నడుస్తున్న హనుమంతుని అడుగుల్లా వారి బ్రహ్మచర్యం , బోజనం శాఖహారం, మితహారం ఇంకా ఎన్నో మీరే గమనించండి..!

### మానసికముగా

వారు మనసు ఎప్పుడు ప్రశాంతంగా ఉంటుంది. ఎప్పుడు పోజటివ్ ఆలోచనలు . సృజనాత్మకతతో , శక్తివంతమైన , బలోపేతమైన విధంగా అసాధ్యాలను సుసాధ్యం చేస్తారు. వారి గురువులు వారి గుర్తింపజేశారు. హనుమంతుడు సూర్యుని ఫలంగా ఎంచి మ్రింగినట్లుగా కలాంగారు అగ్ని బ్రహ్మెస్‌లను భారత్‌కి అందించాడు.హనుమంతుడు అమ్మవారి జాడ కనుగుని శ్రీరామునికి ప్రీతిపాత్రుడైన విధంగా, కలాంగారు మిస్సైల్ మ్యాన్‌గా ఎదిగి భారతమాత ప్రియపుత్రుడైనాడు.

### బుద్ధి జ్ఞానములు

ప్రతి విషయాన్ని పరిశీలించే బలమైన బుద్ధి , తత్వవిచారణతో చేసే మంచి చెడు నిర్ణయాలు,విషయంపై గట్టి పట్టు, ప్రకృతి పరిరక్షణ ఆయన పరిపాటి వారి ఇంటిలోని 200 ఏళ్ళ ఆశోక చెట్టుతో రోజు మాట, నెమలులతో ఆట, భూత దయ, వారి నైజం .

### గుణ గణములు – విలువలు

సత్యము , ధర్మము , శాంతి, ప్రేమ, అహింస , ధైర్యం , కరుణ , వినయం , నమ్రత, నిరంహంకారం , భక్తి జ్ఞానం , వైరాగ్యం, ఇలా ఎన్నో సద్గుణాలకు హనుమత్ స్వరూపం కలాంగారు.

కలాంగారు ఆఖరి రోజు షిలాంగ్ వెళ్తు తన ముందున్న రక్షికవాహనంపై ఒక జవాన్ తుపాకి పట్టుకుని 5గం. నిలబడినది గమనించి, తన సెక్రటీతో అతన్ని కూర్చోపెట్టడానికి అనేక ప్రయత్నాలు చేశాడు . కాని ప్రోటోకాల్ ప్రకారం ఎవ్వరు ఆయన్ని కూర్చోబెట్టలేకపోయారు. కలాంగారు కారు దిగగానే అతన్ని పిలిపించి బుజముపై తట్టి వారి సేవను కొనియాడారు. నా వల్ల నీకు కష్ఠం కలిగినది అని అతన్ని బిస్కెట్లు , జూస్ ఇచ్చిన ప్రేమస్వరూపుడు .

## దేశం

హనుమంతుడు సుగ్రీవునికి విభిషణునికి పట్టాభిషేకం చేయించారు . అలాగే కలాంగారు దేశానికి చేసిన ఘనమైన సేవలు బి.జె.పి ప్రభుత్వానికి దోహదపడ్డయి. రాజకీయ రగడాలతో ఒకరితో మరొకరు వారి లబ్ధిల కొరకు పోట్లాడుకుంటు ప్రజల సమస్యలు చర్చించకుండా పార్లమెంటు సమయాన్ని వృద్ధా చేయుచున్న సమస్యకు మీరే పరిష్కారం కలిగొనాలని షిలాన్స్ విద్యార్ధులకు ఉద్బోధిస్తు ఆఖరి ఊపిరి వదిలి గాంధీజీ లో దేశభక్తిని చాటుకున్నారు కలాంగారు.

## భక్తి

హనుమంతుడు రామునికి గొప్ప భక్తుడు అలాగే కలాంగారు కూడా రాముని భక్తుడే ఖురాన్ , భగవత్ గీత రెంటిని సమానంగా పఠించేవారు .

## నా దేశం నా కర్తవ్యం

నేనే నా దేశం .నా తల్లిదండ్రులు , కుటుంబం , తాత , ముత్తాత, తరాలు అన్ని ఈ గడ్డవల్లనే బ్రతికాయి . నా మనమలు ముని మనుమలు రాబోయే తరాలు కూడా ఈ గడ్డ వల్లనే బ్రతుకుతాయి. ఈ గడ్డ ఈ నా దేశం దాని సంస్కృతి సంబరాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలు మిద్దెలు మేడలు, వస్తువులు వాహనాలు, బుద్ధులు జ్ఞానాలు అన్ని నా దేశం ఇచ్చినవే కదా..! మరి నేను ఏమి ఇవ్వగలను..?

కాలం మారుతుంది ,17 శతాబ్ధం వరకు భారత్ విశ్వగురువు ఇప్పుడు 21వ శతాబ్ధం భారత్‌ను విశ్వ గురవుగా మారుస్తుంది. జన్ ,ధన్ , డిజిటల్ ఇండియా ,మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా అన్ని లీడ్ ఇండియాలే..! ఇండియాను మళ్ళి విశ్వగురువుగా లీడ్ చేస్తున్నవే..! కావునా నేను కాలంతో కలిసి ఇండియాను లీడ్ చేయాలి. 2020 నాటికి అభివృద్ధి భారత్‌కు కలలు కన్నాడు కలాంగారు. లీడ్ ఇండియా 2020 ఉద్యమాన్ని అందించారు, మన గుండెల్లో అగ్నిని రగిలించారు. విద్యార్ధుల జీవితానికి ఒక లక్ష్యం అందించారు.

ఇండియాలో చదువుకున్న విద్యార్థులకు " ఆఫ్ బఢో దేశ్‌కో బఢావో " అనే శిక్షణతో సుశిక్షుతులను తయారు చేస్తున్నారు ఇక దేశానికి మీరేమి చేయాలి నేను ఏమి చేయాలి అనుకుంటున్నారా..? కాదు .

నేటి దేశ జనాభాలో 12-24 సం.మద్య వయసు చదువుకుంటున్న విద్యార్థులు 20 కోట్లు ఉన్నారు. వీరందరికి 2020 నాటికి ఈ శిక్షణ ఇచ్చి , లీడ్ ఇండియన్లుగా మార్చినా..! 2020 నాటికి ఇండియ విశ్వాన్ని లీడ్ చేస్తుంది.ఇదే మీరు చేయగలిగిన పని .

## ఇదే లీడ్ ఇండియా మిషన్ 2020 - మిసైల్

బి.పార్ధసారథిరెడ్డి ఖమ్మంలో ప్రయోగం చేస్తున్నారు 2 నెలల్లో 2 లక్ష్యల మందికి శిక్షణ ఇస్తున్నారు. హెటిరో డగ్స్ సి.ఎస్ ఆర్ దేశంలోని కార్పోరెట్ కంపనీలన్నిటికి ఒక మోడల్ నిస్తుంది.

కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిగారు రంగారెడ్డి జిల్లాలో 2నెలల్లో 2 లక్ష్యల మందికి శిక్షణ ఇస్తున్నారు. ప్రజలే దీనికి నాయకులుగా నడిపిస్తున్నారు.

ఖమ్మం రంగారెడ్డి జిల్లా రెండు మోడల్స్

లీడ్ ఇండియా కాలేజ్ మార్పు ప్రతినిధులు లీడ్ ఇండియా స్కూల్ ప్రతినిదులుగా మారుస్తున్నారు. చక్కటి భావ వ్యక్తికరణతో , టీం వర్కుతో , నాయకత్వలక్షణాలను పెంపొందించుకుంటున్నారు. ఉద్యోగ వ్యాపార నైపుణ్యాలు పొందుతున్నారు.

లీడ్ ఇండియా పాఠశాల మార్పు ప్రతినిధులు విలువలతో విద్య నేర్చుకుంటున్నారు, నైపుణ్యాలు సంపాదించుకుంటున్నారు. జీవితానికి ఒక పునాది వేసుకుంటున్నారు.అదే దేశానికి పునాదిగా మారుతుంది.

ఈ మిషన్ 2020 మిసైల్ దేశంలోని అన్ని జిల్లాలకు అంటుకుంటుంది . కలాం కలలు నెరవేరును. ఆచార్యగారి దీక్ష సఫలీకృతమగును లీడ్ ఇండియా 2020 ఉద్ధమం భారత్‌ను విశ్వగురువుగా మార్చును.

లీడ్ ఇండియా..లీడ్ ఇండియా..లీడ్ ఇండియా..

రామా నీ దయ

కలాం వారసుడిని - దేశం నిర్మాతను నేనే

కలాం అంటే దేశం -కలాం అంటే మిసైల్- మిసైల్ అంటే అగ్ని - అగ్ని అంటే సత్యం , భస్మం

నేనంటే నాలోపలి ఆలోచనలు, పది మంది ఎదుట నా మాటలు , నా చేతలు అన్ని ఒకటిగా ఉన్నాయా..? వేరుగా ఉన్నాయా ..? ఎలా ఉన్నాయి..? నేను లోపల బయట ఒకటిగా జీవిస్తున్నానా..?

నా ఇంట్లో శుచి - శుభ్రత, పొదుపు - ఖర్చు, మంచి అలవాట్లు కుటుంబ లక్ష్యంతో అభివృద్ధి చెందుతున్నవా.?

పది మందిలో వరస పద్ధతి ( "క్యూ ") పాటిస్తున్నానా..? ఉమ్మివేసి పరిసరాలను పాడు చేస్తున్నానా..? చెత్త బుట్టలో చెత్త వేస్తున్నానా..?

రైలు రిజర్వేషన్ లేకుండా ప్రయాణం చేస్తు టికెట్ కలెక్టర్‌కు లంచం ఇస్తున్నానా.? ఏమి చేస్తున్నాను.

నేనే మారాలి అంటే నేనే మారాలి ..నా కుటుంబం మారాలి అంటే నేనే మారాలి.

దేశం మారాలి అంటే నా కుటుంబం మారాలి అంటే నేనే దేశం కావాలి.

నా ఆలోచన, మాట , చేత ఒక్కటైనప్పుడే అభివృద్ధి, ఆనందం .

ఏ తేడా అయినా కొంత వరకే చెల్లును. దొంగ దొరికే వరకే దొర . దొంగ నాలో ఉన్నాడా..?

నాకు ఒక రూల్ - నా కుటుంబానికి ఒక రూల్ - ఇతరులకు వేరే రూల్ ఆలోచించాలి ఎంతవరకు నడుస్తుంది.

నా విలువ నామాట నా చేతదే..!

చదివే నేను నాకు నేను పోటీపడుతున్నానా..? ఇతరులతో పోటీపడుతున్నానా..?

ఏది నిజంగా నాకు శాంతిని, అభివృద్ధిని ఇస్తుంది.

సత్యం = శాంతి. ధైర్యము, ఆనందం.

అసత్యం = ఆందోళన , అశాంతి, తాత్కాలిక ఆనందం - శాశ్వత దు:ఖం .

తప్పు జరుగుచున్న చోట చూస్తు , గమనిస్తు నాకు సంబంధం లేదని వెళ్ళిపోతున్నానా..? నా దాని వలే ప్రతిఘటిస్తున్నానా..? సహాయం చేస్తున్నానా..?

కాలం మారుతుంది- నేను మారాలి.

17వ శతాబ్దం - 21వ శతాబ్దం . దేశంలో ఎన్నడు లేని మార్పు నేడు జరుగుతుంది. రేపు ఇంకా గొప్ప మార్పు జరుగుతుంది. భారత్ తిరిగి విశ్వగురువు అవుతుంది.

నేను - నా కుటుంబం విశ్వ నేతలుగా ఎదుగుతున్నామా..?

దేశంలో 1% ధనికులు దేశాన్ని ఏలుతున్నారు.

పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడు . అసమానతలు అన్ని సమస్యలకు కారణమౌతున్నాయి.

పేదరికాన్ని మార్చాలంటే పేదవారి పిల్లలను మార్చాలి.

నిరుద్యోగాన్ని పారద్రోలలంటే లక్ష్యం – నైపుణ్యం పెరగాలి.

అవినీతి అంతం కావాలంటే నాకైనా – ఎవరికైనా ఆలోచన ,మాట, చేతలో నీతి నిండాలి. ఎదుటి వారి అవినీతిని ప్రతిఘటించాలి.

ఆడవారు ఇంటికి– దేశానికి సంస్కృతి సంరక్షకులు. వారి ఆదరణ , గౌరవం సమాన అవకాశాలు అందిపుచ్చుకొనుటకు అందరం పూనుకోవాలి.

విధ్యార్ధులకు విద్యతో విలువలు– నైపుణ్యములందించి తల్లిదండ్రులు – గురువులు – సమాజం విశ్వనాయకులను చేయాలి.

ఉపాధ్యాయులు దేశ నిర్మాతలై భక్తి ,బాధ్యత, భావము , గౌరవము పెంచుకోవాలి.

రాజకీయాలకు సేవకుడే నాయకుడనే కొత్త నిర్వచనం ఇవ్వాలి.

ఈ సమయం మంచి అదునైన సమయం – విధ్యార్ధుల ద్వారా దేశాన్ని మార్చే మీరు తలచుకుంటే చేయలేనిది ఏది లేదనే సమయం .